ఆశ్చర్య రామాయణము

బాలకాండ - ప్రథమ భాగము

లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి

ఆశ్చర్య రామాయణము

బాలకాండ - ప్రథమ భాగము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ
లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

ప్రచురణ
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2005

ASCHARYA RAMAYANAMU
Bala Kanda - Part - I

Author
Lakkavajjhala Venkata Krishna Sastry

T.T.D. Religious Publications Series No. 675
T.T.D. First Edition : 2005
Copies : 1,000

© All Rights Reserved

Published by
Sri A.P.V.N. Sharma, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

D.T.P. by
Keerthi Offset,
Tirupati.

Printed at
VIJAYAVANI PRINTERS,
Chowdepalle - 517 257,
Chittoor Dt. A.P.

✆ : 08581 - 256234

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవ జీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వరకు అనేకులు అనేక భాషల్లో అనేక కాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ, గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా ఉపాసకులకు ఉపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్న మంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచననుబట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభై వరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలో మాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికీ నిలిచి ఉన్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.

ప్రస్తుతం ఈ ఆశ్చర్యరామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులే గాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా. పైగా తన కాలానికే

రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు శ్రీమాన్ లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి గారు, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పై చెప్పబడిన నలుబది రామాయణాల సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకానికందించి ఎంతో మేలు చేశారు. మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాధారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూలం కల్పించారు. కాకుంటే ఈ గ్రంథ రచనా కాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథిక భాషలో సాగింది. అయినా అది కూడా సరళంగానే ఉందనడంలో సందేహం లేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు లక్కావఝ్ఝల రామచంద్రరావు గారు దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది. ఈ సంస్థయొక్క ధార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాన దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులగుదురుగాక యని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి,
తి.తి. దేవస్థానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్కావఝ్ఝల కృష్ణనామక భవద్దాసేన సుగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఒర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

శ్రీరస్తు.
శుభమస్తు.

విజ్ఞప్తిః

భోభో విపశ్చిదస్త్రత్రభవద్భి ర్భవద్భి ర్విదిత మేవైతత్, యత్పరాధీనేఽపి భారతే వర్షే, సనాతనధర్మవిచ్ఛేదాయ విరుద్ధాచరణైర్బహుభి ర్బహుధా కృతేఽపి క్రియమాణేఽపి కరిష్యమాణేఽపి యత్నే, వాల్మీక్యాదిమహర్షి కృపాసముల్లసద్ధర్మావబోధక రామాయణా దీతిహాసప్రచారప్రచలన పర్యంతం వర్షేఽస్మి న్కథమపి కదాఽపి న హి ధర్మలోప స్సంభవేదితి" చిరా ద్భారతవర్ష, రక్షకో ధర్మః ధర్మరక్షకో భారతవర్ష ఇతి చ", కిం బహునా" ధర్మో రక్షతి రక్షిత ఇతి మహావాక్యం తు నహి కదాఽపి మిథ్యా బభూవ, న భవతి, న భవితా చేతి, దృఢం వక్ష్యే-తత ఆదితోఽపి భారతీయా మహాజనాస్సంత్యజ్య సారదృష్టికాఽ పరవిద్యాః గిరికందరవిపి నాంతరేష్వేకాంతస్థలే ష్వనన్యచిత్తతయా పరవిద్యాసాధనేనానుపమధర్మసాధకా ఏవాభవన్, యతః" అథ పరాయయా తదక్షర మధిగమ్యతే" యేనాహం నామృతా స్యాం, కి మహం తేన కుర్యా మితి శ్రుతీ, క్రమా దక్షర ప్రాపకవిద్యాయా ఏవ పరాత్వ, మనక్షరప్రాప్తి హేతూనా మనర్థతాం చ బ్రూతః,

ఏవం చ బహువిధేషు సత్స్వప్యక్షరప్రాప్తి సాధనేషు కలిమలవిజృంభితే కలికాలే చిరాయు రనుష్ఠేయ తపోయోగ కర్మవ్రతాద్యనుష్ఠాన మచిరాయుషా మాచరితు మశక్యమితి కృపాళునా లోకహితకామేన శంకర భగవత్పాద పూజ్యేనాపి" "రామస్మరణా దన్యోపాయం న హి పశ్యామో భవతరణే" ఇత్యభిహితం - తదాచరణరూపేణ ప్రవర్తయితు కామానా మివ, ధర్మ విప్లవసమయేఽప్యస్మి న్నహర్నిశం రామోరామో రామ ఇతి రామభజనరూప మద్యాప్యాపంచమానాం జనానాం కలకలం శ్రూయమాణమేవ నివేదయతి రామకథా మహిమూన మభిరుచిం చ జనానా మితి, సర్వవ్యాపకస్య శ్రీ రామచరితాత్మకస్యై కైకాక్షర మాత్రశ్రవణ కృతామపి సకలదురితక్షయంకరస్య రామాయణస్యాఽబాలగోపాలవిదితస్య మహిమానువర్ణనే సహస్ర వదనేన వినా న కోఽపి క్షమ ఇత్యుక్తి రతిశయోక్తి ర్న భవతీతి మన్యే.

కిం బహునా, రామాయణ మితి స్వనామ్నైవ స్వమాహాత్మ్యం ప్రకటయతీ త్యత్రాపి న కశ్చి దప్యతిశయః॥ (కుత ఇతి చేదుచ్యతే) రామ మయతి ప్రాపయతీతి రామాయణం, యద్వా" రామఃఅయ్యతే ప్రాప్యతేఽనేనేతి రామాయణం, 'అథవా' రామ మయతి జ్ఞాపయతీతి రామాయణం". ఉత రామం రామకథా మయతి జ్ఞాపయతీతి వా రామాయణమితి, యద్వా రామస్యాయనం స్థానమితి రామాయణ మితి వ్యుత్పత్త్యా తస్య స్వనామనిర్వచనేనైవ రామచంద్రప్రాప్తి రూపపరమపురుషార్థతా ప్రతిపాదనా త్సిద్ధైవ రామాయణస్య సర్వోత్కృష్టతా సకలశిష్టాదరణీయతా నిఃశ్రేయస్సాధనతా చ - తాదృశం రామాయణం" మహర్షీణాం ప్రవృత్తయో లోకహితాయైవ భవంతీతి లోకే బోధయితుకామేనేవ శ్రీరామచరితమూలాచ్ఛిష్టాచారం లోకేఽనువర్తయితుమనసేవ పరమకృపాళునా శ్రీవాల్మీకినా మహర్షిణా ధర్మతాత్పర్యేణ కావ్యరూపేణ ప్రతిపాదితమితి విదితమేవ-నను రామాయణే ధర్మతాత్పర్య ప్రతిపాదన మనుపపన్నం సర్వత్ర రామాయణే రామచరితస్యైవ వర్ణితతయా ధర్మతాత్పర్యే ప్రమాణాభావా దితి చేన్న.

"రామో విగ్రహవా న్ధర్మః" ఇతి, రామస్య ధర్మ స్వరూపత్వప్రతిపాదక ధర్మద్వేషి మారీచవచనేన" యస్మిన్న చలతే ధర్మో యో ధర్మం నాతివర్తతే. ఇతి యుద్ధకాండే శుకవాక్యేన, "చాతుర్వర్ణ్యం చ లో కేఽస్మి న్స్వే స్వే ధర్మే నియోక్ష్యతీతి నారదవాక్యేన," అయోధ్యాకాండే "విద్ధి మాం ఋషిభిస్తుల్యం కేవలం ధర్మ మాస్థితం" ఇతి, రామ వాక్యేన,

ధర్మాత్మా సత్యసంధ శ్చ రామో దాశరథి ర్యది|
పౌరుషే చాప్రతిద్వంద్వః శరైనం జహి రావణిమ్||

ఇతి ధర్మస్వరూపత్వప్రతిపాదక శపథరూప లక్ష్మణవాక్యేన, యుద్ధకాండే "లోకానాం త్వం పరో ధర్మః," ఇతి బ్రహ్మవచనేన, "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే," ఇతి సర్వేషాం విష్ణ్వ వతారాణాం ధర్మప్రతిష్ఠాపకత్వ ప్రతిపాదకగీతాస్థ భగవద్వచనేన చ, "ధర్మజ్ఞత్వ ధర్మానుష్ఠా దృత్వ ధర్మస్వరూపత్వ విశిష్టస్యైవ రామస్య చరితం వర్ణిత మిత్యవగమ్యతే- తస్మాద్ధర్మే తాత్పర్య ముపపన్నం - అతఏవ భట్టాచార్యైరుక్తం, రామవ ద్వర్తితవ్యం స ధర్మః రావణవద్వర్తితవ్యం సోఽధర్మ ఇతి-కిం చ"

వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా" ఇత్యనేన రామాయణస్య వేదరూపత్వ మవగమ్యతే - వేదో ధర్మమూల మితి, గౌతమవచన పర్యాలోచనయా వేదస్య ధర్మమూలత్వా దేతస్యాపి ధర్మమూలత్వ మవ్యాహతం" తాదృశధర్మశ్చ దేశకాలాధికార్యవస్థాభేదేన వర్ణాశ్రమాది భేదేన చ బహుధా స్మృతిషు నిబద్ధః॥

వేద స్మృతి స్సదాచారః స్వస్యచ ప్రియ మాత్మనః।

ఏత చ్చతుర్విధం ప్రాహుస్సాక్షా ద్ధర్మస్య లక్షణ" మితి మనువచనేన సదాచారస్యాపి ధర్మతా ప్రతిపాదితా-తథా చ శ్రుతిః "అలూక్షాధర్మకామా స్స్యుః యథా తే తత్ర వర్తేరన్ తథా తత్ర వర్తేథాః" ఇతి॥ యత్త్వార్యాః క్రియమాణం ప్రశంసంతి సధర్మః యద్గర్హం తే సోఽధర్మ ఇతి- స తు సదాచారః శ్రుతిస్మృతీతిహాస పురాణాదిష్వేకైకో విశకలితతయా తేన తేనాఽ చరితః తేన తేన తత్తత్ఫలం ప్రాప్తమితి ప్రతిపాదితః- ఏకస్య పురుషస్య కృత్స్నం చరిత్ర మాఖ్యాయికారూపేణ క్రమేణ క్వాఽపి న ప్రతిపాదితం- తత్తు కస్యచి త్పురుషధౌరేయస్య సమగ్రధర్మానుష్ఠానకర్తుశ్చరిత్ర మేకేన నిబంధేన కర్తవ్యం తేన సర్వోఽపి సదాచారః ప్రదర్శనీయ ఇత్యభిసంధాయ లోకోపకారాయ రఘువరచరితం కావ్యరూపేణ కృతం వాల్మీకినా మహర్షిణా - తత్ర శ్రీరామ చరితవర్ణనేన సదాచారలక్షణో ధర్మ స్తాత్పర్యేణ ప్రతిపాదితః.

నను కావ్యే అసద్వస్తు నిరూపణం అసద్వస్తున స్సద్వస్తుత్వేన ప్రతిపాదన, మర్థవాద బాహుళ్యం, కావ్యాలాపాంశ్చ వర్జయేదితి నిషేధ శ్చేత్యేవమాది దోషజాతే స్థితే, ధర్మాధర్మ వివేచనం కథం కావ్యరూపేణ క్రియత ఇతి చేత్, నిషేధస్యాసత్కృతాసన్నాయకప్రతిపాదకాధర్మప్రతిపాదకప్రాకృత కావ్యవిషయత్వాత్, మహాకవిభిః కావ్యాని సన్నాయక ప్రతిపాదకాని పురుషార్థసాధకాని కృతాని సద్భిః పరిగృహీతాని చ" అత ఏవ కాళిదాసకృతానాం కావ్యానామపి స్మృతిత్వేన మహతా మంగీకారః.

ఏవం స్థితే మహర్షిణా పరమ పురుషస్య చరితవర్ణనం ధర్మప్రాధాన్యేన వేదోపబృంహకత్వేన పరమపురుషార్థసాధకత్వేన చ కృతం స్మృతితుల్య మిత్యవివాదం- తాదృశధర్మప్రతిపాదకేషు శబ్దమధురేష్వర్థగంభీరేషు వాల్మీక్యాదిమహర్షికృతేషు రామకథానకేషు బహుషు సత్సు కిమర్థ మపూర్వోఽయ ముద్యమ ఇతి చే దత్రోచ్యతే.

శ్లో॥ యది క్షుణ్ణం పూర్వైరితి జహతి రామస్యచరితం।
గుణై రేతావద్భిర్జగతి .పునరన్యోజయతి కః॥

ఇతి భట్టమురారి వచనేన తాదృశలోకోత్తరగుణవిశిష్టనాయక స్యేతరస్యా భావా త్తద్రామచరితమేవ స్తోత్రరణార్థం సర్వైర్వర్ణ్యత ఇతి సార్వకవిజనీనోద్యమో మామకీనోద్యమశ్చ - అపిచ తత్తద్రామాయణానాం మధ్యే కానిచిద్భక్తిప్రధానాని, కతిచిదధ్యాత్మ ప్రధానాని, కానిచి ద్ధర్మప్రధానాని, కానిచి ద్విచిత్రకథా విశేషవిలసితానీతి బహుధా ఽ వర్తంత, తాని సర్వాణ్యపి, చతుశ్శతాయుషా ఽపి ద్రష్టుమశక్యానీతి, కించ నవం నవప్రియో లోక ఇతి న్యాయేన నవనవప్రీతిమతా మధునాతనానాం, హరికథాదావివ విచిత్రకథాదా వభిరుచిమతాం మాధ్యమికానాం, కేవల ధర్మతత్పరాణాం మహాజనానాం చ భక్త్యపేక్షకానాం రామభక్తానాం, చారిత్రకామానాం, నాగరికాణా మధ్యాత్మకామానాం, జ్ఞానినాం సర్వేషాం చ యథాతథ మిద ముపకురుత ఇత్యాశయేన చ ధర్మ భక్త్యాది బోధక తత్తద్రామాయణస్థిత తత్తత్కథావిశేష సార మేకత్ర సంగ్రథ్య మయా ఽయం గ్రంథో నిరమాయి.

అత్ర రామచంద్రవంశావళిః, రామాత్పూర్వేషాం రాజ్ఞాం పరిపాలన కాల నిర్ణయః, కౌసల్యాకైకేయ్యాది వివాహవర్ణనం, ఋష్యశృంగజననక్రమ, విశేషతః తత్రతత్ర ధర్మవిశేష నివేదనం, శాంతా జననస్వయంవరాది వర్ణనం, పాయసవిభాగవిచారః, శ్రీరామజన్మఘట్టం, రామనామనిర్వచనం రామలీలావిశేషవర్ణన మిత్యేవమాది విశేషాస్తు నిష్కృష్యైకత్రప్రదర్శితా ఇత్యస్తి మహాన్విశేషః ప్రాక్తన రచనాభ్యః ప్రకృతరచనాయా, తమేత మామూలచూడం పఠతాం శృణ్వతాం చ సకలరామాయణకథా విశేషధర్మా వగమ స్సుగమశ్చ ధ్రువం భవితేత్యేతావాన్ ప్రయాసః.

సంస్కృతాంధ్ర హింద్యాదిభాషా స్వనేకధా ఽనేకైర్మహర్షిభి ర్మహాకవిభి రధునాతనైశ్చ వర్ణితేషు తత్తత్కథావైచిత్ర్యేషు సార మాదాయ తత్రతత్ర ప్రాచీనాధునిక మహాకవిశ్లోకా న్శబ్దమధురా నర్థగంభీరాన్ రసవిలసితాన్సంగ్రథ్య గ్రంథో ఽయం నిబద్ధః న కేవలం పరకీయానా మేవ పద్యానాం పరిపాలనే మయా భూయసీ శ్రద్ధా వ్యధాయి- పరంతు తత్రతత్ర స్వకీయాన్యప్యర్థాధికాని పద్యగద్య వివరణాని వర్తంత ఇతి విజ్ఞాప్యతే -

అత్ర రామాయణగత మాశ్చర్యం కీదృశమితి ద్వాపరో ఽపి సంజాయేతైత ద్గ్రంథనామ శ్రుతిమతా మత్రోచ్యతే -"ఆశ్చర్యవ త్పశ్యతి కశ్చి దేనమితి"

ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధా" ఇతి శ్రుతివాక్యానుసారేణ ధర్మవిప్లవసమయే తత్ర తత్ర తత్తద్ధర్మవిశేష నివేదకనివేదనయో రప్యాశ్చర్యత్వాత్త త్తద్ధర్మవిశేషనివేదకత్వమేవ గ్రంథ గతమాశ్చర్య మిత్యాంతరంగికాశయః." యద్వా, ఆశ్చర్యకథోపేతత్వ మేవ గ్రంథగత మాశ్చర్యమితి. గ్రంథేఽస్మి న్గుంభితానాం కథావిశేషాణా మాలోకనేన తత్రభవతాం భవతాం మానసం నిర్వ్యాజరమణీయం భవేదితి మన్యే. అస్య చ సదుపయోగ మనేకథా చిరపరిచితాః విపశ్చిద ఏవ విదంతీతి నాస్తి మే కించిదప్యత్ర కథనీయావసరః. తత్ర భవతాం సమర్ప్యమాణోఽయ మాశ్చర్యరామాయణాఖ్య గ్రంథసూక్ష్మరూప బాలకాండ ప్రథమభాగ ఏవ గ్రంథనిర్మాణపరిశ్రమం రచనావిధానం చ దిఙ్మాత్రతయా ప్రదర్శయిష్యతీతి మామకీనోఽయం విశ్వాసః.

మమ గ్రంథముద్రాపణే పూర్వపరిచయశూన్యత్వాత్ దీర్ఘబిందు విసర్గవర్ణవ్యత్యాసాది శబ్దస్ఖాలిత్యా న్యుతార్థస్ఖాలిత్యాని వా, ఋకారస్య రేఫః రేఫస్య ఋకారః. అనుదర బిందుస్థలే షూదరబిందుః ఉదరబిందుస్థలే ష్వనుదరబిందుస్థితిరిత్యేవ మాదీని వా ముద్రణప్రమాదా న్మత్ప్రమాదా ద్వా యది దృశ్యేరన్, తాని గుణగ్రాహక పాఠకమహాజనాః గుణదోష పత్రికావలోకనేన శుద్ధాని కృత్వా సంపఠ్య మామకీనాపరాధం క్షమంతామితి సంప్రార్థ్యతే -

విజయవాటికా
2-1-34

ఇత్థం గ్రంథరచయితా,
లక్కావఝ్ఝల వెంకటకృష్ణశాస్త్రీ.

విజ్ఞప్తి (అనువాదము)

ఓ విబుధులారా! భారతవర్షము పరాధీనమై యుండినను, సనాతన ధర్మవిచ్ఛేదనమునకై విరుద్ధధర్మాచరణము గల యనేకులనేక విధములుగఁ బ్రయత్నములనుఁ జేసిననుఁ జేయుచున్ననుఁ జేయనున్నను వాల్మీక్యాది మహర్షుల కృపారసముచే విలసిల్లుచున్న ధర్మబోధకములగు రామాయణము మొదలగు నితిహాసముల ప్రచార మున్నంతపర్యంతము, భారతవర్షమున ధర్మలోప మెప్పుడు నెట్లుగానుఁ గానేరదనియుఁ జిరకాలమునుండి భారత వర్షమును ధర్మము, ధర్మమును భారతవర్షము రక్షించుచున్నదనియుఁ బూజ్యులగు తమకుఁ దెలిసిన విషయమే. ధర్మము మనచే రక్షింపబడినచో ధర్మము మనలను రక్షించుచుండునను మహావాక్యము పూర్వమెప్పుడు నసత్యము కాలేదనియు, నిప్పుడు నగుట లేదనియు, ముందును గాదనియు నేను దృఢముగఁ జెప్పగలను.

"ఏ విద్యవలన బ్రహ్మప్రాప్తి కలుగునో యిదియే పరవిద్య" యనెడి శ్రుతివాక్యముచే బ్రహ్మప్రాపకమగు విద్యకుఁ బరత్వమును, ఏ ధనముచే నేను బ్రహ్మప్రాప్తికి సాధనము కాని పదార్థములకు నిరర్థకత్వము చెప్పబడినది గనుకనే మొదటనుండియు భరతఖండనివాసులగు మహాజనులు దృష్టఫలకములగు నపరవిద్యలను విడిచి పర్వతగుహలు, వనమధ్యప్రదేశములు మొదలగు నేకాంతస్థలములయం దనన్యమనస్కులై పరవిద్యను సాధించుటచే ధర్మసాధకులైరి. బహువిధములగు పరమపురుషార్థసాధనము లుండినను పాపభూయిష్ఠమగు నీ కలికాలమున నల్పాయుష్కుల కాచరింప నశక్యమని తలచి కృపారసము కలవాడును, లోకహితార్థియు నగు శంకర భగవత్పాద పూజ్యునిచే సంసారసముద్రమును దాటుటకు రామనామ స్మరణముకంటె వేఱుసాధనము లేదని చెప్పబడిన వాక్యమును సదాచార రూపముగఁ బ్రవర్తింపఁ జేయఁ గోరికచేతనుఁ బంచములవరకుగల జనులచే నీధర్మవిప్లవ సమయమందును రాత్రింబవళ్ళయందుఁ జేయబడుచున్న రామ రామ అను రామభజన రూపకమగు కలకలధ్వనియే రామకథామహిమను, జనులకు గల రామకథాభిరుచినిఁ దెలియఁ జేయుచున్నది. కాన సర్వవ్యాపకమును, ఒక్కొక్క యక్షరమాత్రమును శ్రవణముఁ జేసినవారలకును సకల

దురితక్షయమునుఁ జేయునదియును, అబాలగోపాలవిదితము నగు రామచరితరూపకమగు రామాయణముయొక్క మహిమను వర్ణించుటకు సహస్రముఖములు గల యాదిశేషునికంటె నితరు డెవ్వడును సమర్థుడు కాడని చెప్పుట యతిశయోక్తి కానేరదని తలచెదను.

రామాయణమను నామమే తన మాహాత్మ్యమునుఁ బ్రకటించుచున్నదని చెప్పుటయు నతిశయము కాదు. (ఏలనన) రామాయణ మనగా రామునిఁ బొందించునది గాన రామాయణమని యర్థము లేక, రామాయణమన రామునిఁ దెలియజేయునదిగాన రామాయణమని యర్థము. లేక, రామ అనుశబ్దమునకు రామకథయని యర్థమును,లాక్షణికముగా జెప్పినచో రామకథను దెలియఁజేయునదిగాన రామాయణమని యర్థము. లేక రామునకు స్థానము కాన రామాయణమని యర్థము. కాన రామాయణము స్వనామనిర్వచనముచేతనే రామచంద్రప్రాప్తిరూప పరమపురుషార్థమునుఁ దెలియఁ జేయుచుండుటవలన రామాయణము సర్వోత్కృష్ట మనియు సకలశిష్టాదరణీయ మనియు మోక్షసాధన మనియు స్పష్టమయ్యెను.

"మహర్షుల ప్రవృత్తులు లోకహితార్థమే" యని లోకమునఁ దెలియజేయ వలయుననియో శ్రీరామచరితమూలమున సదాచారమును లోకమునందను వర్తింపజేయవలయుననియో కోరిక కలవాడై కృపతో వాల్మీకిమహర్షి, రామాయణమును ధర్మతాత్పర్యముతో కావ్యరూపముగ రచించెనను విషయ మందఱకు దెలిసిన విషయమే. (ఇందుపై) రామాయణమునందు ధర్మతాత్పర్యము యుక్తము కాదనియు, రామాయణము నందంతటను రామచరితము వర్ణింపబడినది యగుటచే ధర్మతాత్పర్యమునందుఁ బ్రమాణము లేదనియుఁ గొంద ఱాశంకించెదరు. అందునకు సమాధానము చెప్పఁబడుచున్నది. అరణ్య కాండమున" ఆకారమును ధరించిన ధర్మము రాముడు" అని రాముడు ధర్మస్వరూపుడని చెప్పిన ధర్మద్వేషియగు మారీచుని వచనమువలనను; యుద్ధకాండమున"ఎవని యందు ధర్మము చలింపదో, యెవడు ధర్మము నతిక్రమింపడో యారామునితో విరోధము తగదని రావణునితోఁ జెప్పిన శుకుని వాక్యమువలనను;" అయోధ్యాకాండమున, "నేను ఋషితుల్యుడననియుఁ గేవలముధర్మము నాశ్రయించిన వాడననియుఁజెప్పిన" రామవచనమువలనను; యుద్ధకాండమున, "రాముడు ధర్మాత్ముడును

సత్యసంధుడు నైనపక్షమున, ఓ బాణమా! మేఘనాదుని సంహరింపుము" అని రాముడు ధర్మస్వరూపుడని తెలియజేసిన శపథరూపమగు లక్ష్మణుని వచనమువలనను, యుద్ధకాండమున, "నీవు పరమధర్మమూర్తివి" అని చెప్పిన బ్రహ్మవచనము వలనను, ధర్మసంస్థాపనమునకై ప్రతియుగమున నే నవతరించెదను అను ధర్మసంస్థాపకత్వమునుఁ దెలియఁజేయు భగవద్గీతా వచనమువలనను; ధర్మజ్ఞుడును, ధర్మస్వరూపుడును, ధర్మానుష్ఠాతయు నగు రామునిచరితమే వాల్మీకిచే వర్ణింపబడినదిగా తోచుచున్నది- పై హేతువుల వలన రామాయణమున ధర్మమునందు తాత్పర్యము యుక్తమే. కావుననే రామునివలెఁ బ్రవర్తించుట ధర్మమనియు, రావణునివలెఁ బ్రవర్తించుట యధర్మమనియు, ధర్మాధర్మస్వరూపమును బోధించు భట్టాచార్యుడు చెప్పియుండెను. వేదము రామాయణరూపముగా నయ్యె నని యెడి మహర్షివచనము వలనను, రామాయణము వేదరూపమనికూడ తెలియుచున్నది." వేదము ధర్మమూలము." అను గౌతమవచనము నాలోచించిన రామాయణము వేదరూపముగాన వేదము ధర్మమూల మైనందున, రామాయణము ధర్మమూలక మనుట సమంజసము. అట్టి ధర్మము దేశకాలాధికార్యవస్థాభేదముల చేతను, వర్ణాశ్రమాది భేదములచేతను బహువిధములుగ స్మృతులయందుఁ జెప్పబడినది.

వేదము, స్మృతియు, సదాచారము, ఆత్మసంతుష్టి అను నాలుగును ధర్మస్వరూపములని మనువు చెప్పియుండుటచే సదాచారము ధర్మరూపమనియే తెలియుచున్నది. అవ్విధముననే శ్రుతియును చెప్పెను. "ధర్మము నభిలషించెడి శిష్టు లెవ్విధమునఁబ్రవర్తించెదరో యవ్విధమున నీవు ప్రవర్తింపుము" అని గురువు శిష్యుని శాసించినట్లు తైత్తిరీయోపనిషత్తునందుఁజెప్పఁబడినది. మఱియు, ఆర్యులచేఁ గొనియాడఁబడునట్లు చేయబడినది ధర్మమనియు నార్యులచే నిందింపఁబడునట్లు చేయబడినది యధర్మమనియు శిష్టులు చెప్పియుండిరి. ఆ సదాచారరూపమగు ధర్మము నొక్కొకడు ప్రత్యేకముగ నాచరించినట్లును, తత్తత్ఫలమును నా యా మనుజు డొక్కొకడు పొందినట్లును, ఇతిహాసపురాణాదులయందుఁ జెప్పబడినది. కాని యొక పురుషునియొక్క సమగ్రమైన చరిత్ర మాఖ్యాయికారూపముగ నెచ్చటనుఁ జెప్పబడియుండ లేదనియు, సర్వధర్మములను సంపూర్ణముగ నాచరించిన యొకానొక పురుషోత్తముని సంపూర్ణచరిత్రము నొక ప్రబంధముగఁజేసి సమస్త సదాచారములను లోకమునకుఁ దెలియజేయవలయు ననియు నాలోచించి

లోకోపకారమునకై శ్రీరామచరితమును వాల్మీకిమహర్షి కావ్యరూపముగఁజేసి శ్రీరామచరిత్ర వర్ణనమూలకముగ సదాచారరూప ధర్మమునుఁ దెలియఁజేసెను.

ఇందు పైఁ గొందఱీక్రిందివిధముగ నాశంకించెదరు. వాల్మీకి రామాయణమును కావ్యరూపముగాఁ జేసెనుగదా! కావ్యమునం దసద్వస్తువుల నిరూపించుటయు, అసద్వస్తువును సద్వస్తువునుఁగా నిరూపించుటయు అర్థవాదబాహుళ్యము, (అనగా స్తుతివాక్యము లధికముగ నుండుట) కావ్యాలాపములను విడువవలయునని నిషేధము - ఈ మొదలగు దోషములు కావ్యమునందుండునుకదా, అట్టి దోషభూయిష్ఠము కావ్యమైనపుడు ధర్మాధర్మవివేచనము కావ్యరూపముచే నెటులఁ జేయబడునని శంక రాగా సమాధానము చెప్పబడుచున్నది. కావ్యాలాపములను వర్జింపవలయుననెడి నిషేధము అయోగ్యులచేఁ జేయబడినట్టియు, అసన్నాయకులను నధర్మమును జెప్పునట్టియు ప్రాకృత కావ్యముల విషయము కాని, యానిషేధము మహాకవులచే రచింపబడి యోగ్యులగు నాయకులనుగల్గి ధర్మమునుఁ దెల్పునట్టి పురుషార్థసాధకములగు సత్కావ్యముల విషయము కానేరదు. కావుననే మహాకవులచేఁ గావ్యములు రచింపబడుచున్నవి. ఆ సత్కావ్యములు సత్పురుషులచేఁ బరిగ్రహింపఁబడుచున్నవి కావుననే కాళిదాసు చేసిన కావ్యములను స్మృతితుల్యములనుగాఁ బెద్ద లంగీకరించిరి.

(ఇట్లుండ) వాల్మీకి మహర్షిచే రచింపఁబడిన శ్రీ రామచరిత్రరూపకమగు రామాయణము ధర్మప్రధాన మనియు, వేదోపబృంహక మనియుఁబరమ పురుషార్థసాధన మనియు స్మృతితుల్య మనియుఁ జెప్పుట నిర్వివాదవిషయము- ఇందుపై నొక యాశంక కలుగును. (ఏమనగా) అట్టి ధర్మప్రతిపాదకములై శబ్దమాధుర్యము, అర్థగాంభీర్యము కలిగి రసముచే నొప్పు వాల్మీకిరామాయణము మొదలగు రామాయణము లనేకము లుండగా నీయపూర్వోద్యమ మెందుకని. (యాశంక రాగ) మురారికవియే యందునకు సమాధానమునుఁ జెప్పియుండెను. (ఏమన) పూర్వులచే రామచరితము క్షుణ్ణముగా వర్ణింపబడినదని యారామచరితమును విడిచినచో నట్టిసద్గుణ పరిపూర్ణుడగు నాయకు డితరుడు లేనందుననే మహాకవు లందఱును, తాము తరించుటకు నాఱాముని చరితమునే వర్ణించుట కుద్యమించిరి. నాయుద్యమము నందులకే యని యెఱుంగనగును. (ఇదియునుంగాక) కొన్ని రామాయణములు భక్తి ప్రధానములుగాను, మఱికొన్ని

రామాయణము లధ్యాత్మప్రధానములుగాను, మఱికొన్ని రామాయణములు విచిత్రకథా విశేషములచే నొప్పునవి గాను బహువిధములుగ నుండుటవలన వానినన్నిటినిఁ జూచుటకు వంద సంవత్సరము లాయుర్దాయము కలవాడు నసమర్థుడనియు, మఱియు లోకము క్రొత్తక్రొత్త వస్తువులయందుఁ బ్రీతి కలిగియుండునను లోకోక్తిచే క్రొత్తక్రొత్తగ్రంథములయందుఁ బ్రీతిగల యాధునికులకును, హరికథయందువలె విచిత్రకథలయం దభిరుచి కలవారికిని" కేవలధర్మము నందే యాసక్తి కల మహాజనులకును, భక్తి నపేక్షించు రామభక్తులకును, చరిత్రలయం దభిరుచి కల నాగరికులకును, ఆత్మతత్త్వము నపేక్షించు జ్ఞానులకును, నందఱకును నీ గ్రంథముపకరించునను నభిప్రాయపడియు, వాల్మీకి రామాయణ మందలి ధర్మతాత్పర్యమును బోధించవలెననియు ఆ యా రామాయణముల యందలి కథావిశేషములను ఒకచోట చేర్చవలయుననియు నీగ్రంథమును నిర్మించితిని.

ఇచ్చట రామచంద్రవంశావళియు, రామచంద్రపూర్వులగు రాజుల పరిపాలన కాలనిర్ణయము, కౌసల్యాకైకేయ్యాది వివాహవర్ణనము, ఋష్యశృంగజననాదివర్ణనము, అచ్చటచ్చట విశేషధర్మములనుఁ దెల్పుటయు, శాంతాజనన శాంతాస్వయంవరముల వర్ణనము, పాయసవిభాగ విచారము, శ్రీరామజన్మఘట్టము, రామనామనిర్వచనము, రామలీలా వర్ణనము- ఈ మొదలగు విశేషము లన్నియు నిచ్చటఁ బ్రదర్శింపఁ బడినందునఁ బూర్వగ్రంథములకంటె నీగ్రంథమునందు విశేషమున్నది. ఈగ్రంథమును నామూలాగ్రముగఁ జదివిన వారలకును వినినవారలకును బహు రామాయణములలోని కథావైచిత్ర్యములును విశేషధర్మములును సుగమములు కాగలవని యీ ప్రయాసము.

సంస్కృతాంధ్ర హిందీభాషలయం దనేకులగు మహర్షులు, మహాకవులు నాధునికులునగు కవులచే ననేకవిధములుగ వర్ణింపఁబడిన యాయా కథావైచిత్ర్యములయందలి సారమును గ్రహించి యచ్చటచ్చట శబ్దమధురములు నర్థగంభీరములగు ప్రాచీనాధునిక మహాకవిశ్లోకములను గూర్చియు సంస్కృతభాష నెఱుగనివారల యుపకృతికై యాంధ్రతాత్పర్యయుతముగ నీగ్రంథము రచింపబడెను. కేవలము పరకీయశ్లోకములను సమకూర్చియే యీ గ్రంథము నిర్మింపబఁబడలేదు. ఇక నేమన స్వకీయములగు పద్యగద్యవివరణ వ్యాఖ్యానములు మొదలగునవి సగముకంటె నెక్కుడుగా నున్నవని యెఱుగనగు.

ఇచ్చట రామాయణమునందలి యాశ్చర్య మెట్టిదని గ్రంథనామము
విననవారలకు సంశయ ముండవచ్చును. అవ్విషయము చెప్పబడుచున్న
ఈధర్మవిప్లవసమయమున భగవత్కథను జెప్పువాడును వినువాడును చెప్పడవ
వినుట సర్వము ఆశ్చర్యము కాన నచ్చటచ్చట ధర్మవిశేషముల నీరామాయణవ
తెలియజేయుటయే రామాయణగతమైన యాశ్చర్యమని యాంతరంగికాశయవ
మఱియు, ఆశ్చర్యమగు కథలతోఁ గూడియుండుట వలనను ఆశ్చ
రామాయణమని నామము సార్థకము.

ఈగ్రంథమునందు గూర్పబడిన కథావిశేషములనుఁ జూచుటచేత
బూజనీయులగు మీదుమానసములు నిర్వ్యాజరమణీయము లగునని త
చెదను. ఈ గ్రంథముయొక్క సదుపయోగమునుఁ జిరపరిచితులగు పండితు
తెలిసికొనెదరు. కాన నే నీ విషయమునఁ జెప్పఁదగిన యవసరము లేద
మీకు సమర్పింపఁబడు నీ యాశ్చర్యరామాయణ సూక్ష్మరూపమగు బాలకాం
ప్రథమభాగమే గ్రంథనిర్మాణ పరిశ్రమమును రచనావిధానమును దిజా
త్రముగాఁ బ్రదర్శింపఁగలదని నావిశ్వాసము- నేనింతకుఁబూర్వము
గ్రంథములను ముద్రింపించుటలో బరిచయము లేనివాడ నగుటవలనన
దీర్ఘబిందు వర్ణవ్యత్యాసాది స్ఖాలిత్యములు కాని, మఱియు నర్థస్ఖాలిత్యము
కాని, పొట్టలో సున్నలు ఉన్న లేని స్ఖాలిత్యములుకాని, ముద్రణ
ప్రమాదముచేగాని, నాప్రమాదముచేగాని కన్పడిన వానిని దప్పొప్పుల పట్టిని
జూచి శుద్ధములనుఁ గాఁ జేసికొని చదివి నాయపరాధములన
క్షమింపవలయునని ప్రార్థింపఁ బడుచున్నది.

ఇట్లు

విజయవాడ
2-1-34

గ్రంథరచయిత,
లక్కావఝ్ఝుల వెంకటకృష్ణశాస్త్రి.

పామఱ్ఱు సనాతన వర్ణాశ్రమ ధర్మసంఘము
పండితసన్మానము

విజయవాటికా హైందవాంగ్ల కళాశాలా సంస్కృత ప్రధాన పండితులగు బ్రహ్మశ్రీ లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిగారికి-

5-9-32 తేదీనుంచి నేటి శ్రీరామపట్టాభిషేక సమయ పర్యంతము శ్రీ వేణుగోపాలస్వామి యాలయమును సకల రామాయణ సారమైన యాశ్చర్య రామాయణమును సర్వజన మనోరంజకముగ ననేక నూతన విశేషాంశములతో పూర్వపక్ష సిద్ధాంతములతో తమరు మాకు వినిపించిన పౌరాణికోపన్యాసములకు మాకు గల భక్తిసూచకముగ తమకు **"రామాయణతీర్థ"** అను బిరుదమును భక్తిపూర్వకముగ సమర్పించుచున్నాము.

స్వీకరింప ప్రార్థితులు.

ఇట్లు సనాతనసంఘ పక్షమున

1 వేమూరి సీతారామశాస్త్రి (హైస్కూలు ప్రధానపండితుడు)

2. ఘడియారం వేంకటాచలం (సభాపతి)

3. తమ్మా వేంకటాద్రిరెడ్డి (మాజీ పురపాలకాధ్యక్షుడు)

పామఱ్ఱు 27-10-32

ఓం

శ్రీధర్మో జయతు తమామ్.

సమ్మానపత్రికా

అద్వైతమతస్థాపక నందిరాజ పూర్ణచంద్రశాస్త్రీ, కార్యదర్శీ,

వర్ణాశ్రమధర్మోద్ధారకసభా, రేపల్లె. ది23-2-34

శ్రీమద్రేపల్లెపురీస్థవర్ణాశ్రమధర్మోద్ధారక సభాకార్యదర్శిభి రితరైఃపండిత వర్యైః లౌకికై శ్చ సాదరం దత్తేయ సమ్మానప్రత్రి కా-శ్రీమచ్ఛ్రీముఖవత్సరే మాఘశుక్లసప్తమీ దివసే స్వయంకృత శ్రీ మదాశ్చర్యరామాయణ గ్రంథ ప్రచారార్థం సమాయాతాః ఆంధ్రదేశ్యాః కృష్ణామండలా న్తర్గతవిజయపురీవా స్తవ్యాః, రామాయణతీర్థ బ్రహ్మశ్రీ లక్కా వఝుల వేంకటకృష్ణశాస్త్రీవర్యాః అస్మదీయాభ్యర్థనా వశేన రామకథావిషయే మాసమేకం స్వయంకృతమ్ చత్వారింశద్రామాయణసారభూత మాశ్చర్య రామాయణం, రామాయణస్థత్తత్పాత్ర పూర్వ జన్మవృత్తాంతైః, తత్రత్యపూర్వపక్ష సిద్ధాన్తో పన్యాసై స్సహాసమ్యక్ర్భావ యిత్వాశ్రోత్రూన్, ఆనంద నిర్భరాంశ్చక్రుః - అస్యాశ్చ సభాయాః బహవః వైదిక సనాతన ధర్మశ్రద్ధాళవఃలౌకికాః పండితప్రకాండాశ్చ సమాయాతాః- బ్రహ్మశ్రీ శాస్త్రివర్యాణాం ప్రవచనశైలీ నకేవలం పండితవరాన్ అపితు, లౌకికానపి సర్వానానందనిర్భరాంశ్చకార-శాస్త్రిణాం విషయవి వేచనపాటవం, ఉపపాదనమహిమా, రామకథా సంగ్రహణే అతీవ కౌశలం, సర్వమేత దతీవరమణీయం, హృదయంగమం, శ్లాఘాస్పదంచ. రామకథాప్రవచనే ఏతావత్ జ్ఞానం, తత్రతవిశేషవచనానాం ముఖస్థీకరణంచ, అత్యన్తం సభ్యానాం విస్మయాపాదకమజని-తేషాం ద త్తపూర్వం రామాయణతీర్థ బిరుద మనుమోద్య **రామాయణకేసరీతి**. బిరుదా న్తరేణ బ్రహ్మశ్రీ శాస్త్రివర్యాన్ భూషయితు మభిలష్య తత్పదం సాదరం దిశామ ఇతి శమ్-

1. అద్వైతమతస్థాపక నందిరాజు పూర్ణచంద్రశాస్త్రీ-కార్యదర్శి
2. చిట్టి సూర్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి.
3. గొల్లపూడి హనుమంతరాయశర్మ, ఉపాధ్యక్షః.
4. చిట్టి వీరరాఘవయ్యా } సంఘసభ్యాః-
5. చిట్టి వెంకటకృష్ణయ్యా }

నీరాజనం

సంస్కృతాంధ్ర భాషల్లో నిష్ణాతులు, రామాయణ మహాకావ్యసారాన్ని ఆస్వాదించిన శ్రీ లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిగారు దాదాపు నలభై రామాయణాలను పరిశీలించి చక్కటి కావ్యాన్ని సంస్కృత శ్లోకాలతో తెలుగు వచనంతో తనదైన శైలిలో ఆశ్చర్యరామాయణమునుగా రచించారు. కాలానుగుణంగా కథలో మార్పులు చేసికొన్నాయి. ప్రాంతాలవారీగా వెలువడిన రచనలలో మూలమును చూపియున్నారు. అయితే వీటికి ప్రత్యేకత లభించడం మరింత విశేషం. మరి ఇన్నికావ్యాల్ని చదవటం అంటే సామాన్య విషయం కాదు. ఆ అన్నిటిని కలుపుకొని వీరు రచించిన ఈ లోకోత్తర కావ్యానికి ఆదరణ లభించి మరెన్ని సార్లయినా పునర్ముద్రణకు నోచుకోగలదని భావిస్తున్నాను. పైగా కథను మాత్రమే చెప్పకుండా జరిగిన సంఘటనల ఆధారంగా ధర్మసూక్ష్మాలపై వీరు సమీక్షించిన తీరు అద్భుతం. పండితలోకాని కిది గర్వకారణమైన విషయమని చెప్పవచ్చు ---

కృష్ణాజిల్లా,
1-8-1959.

కొడాలి వెంకటరామయ్య
పెదపారుపూడి

విషయసూచిక

సర్గసంఖ్య	విషయము	పుట.
1.	మాహాత్మ్యము	1-13
	రామచంద్రవంశావళి ప్రారంభము, సూర్యచరిత వర్ణనము.	14-24
2.	వైవస్వతమను పరిపాలనము, కకుత్థ్సుని మొదలు రణాశ్వుని పర్యంతము గల సూర్యవంశపు రాజుల పరిపాలన కాల నిర్ణయము.	25-41
3.	యువనాశ్వ మాంధాత సౌభరుల విచిత్ర చరిత్ర వర్ణనము.	42-51
4.	పురుకుత్సచక్రవర్తి మొదలుకొని యంబరీషుని పర్యంతముగల సూర్యవంశ రాజుల చరిత్ర వర్ణనము.	52-73
5.	సింధుద్వీపుని మొదలుకొని యజ మహారాజువఱకు గల రాజుల చరిత్ర వర్ణనము.	74-94
6.	దశరథచరిత్ర, కౌసల్యాపరిణయము, శాంతాజనన తత్స్వయంవరముల వర్ణనము, సుమిత్రాస్వయంవరము, నారదసమాగమము.	95-109
7.	కైకేయీ వివాహవర్ణనము, దశరథ శంబరుల యుద్ధము, దశరథ సాధ్యుల యుద్ధము, పుత్రోత్పత్తి విషయమై దశరథుడు వసిష్ఠాదులను సంప్రదించుట.	110-130
8.	ఋష్యశృంగుని చరిత్ర వర్ణనము.	131-150
9.	దశరథుని యశ్వమేధపుత్రకామేష్టుల వర్ణనము, రావణుని వధింప నవతరింపుమని బ్రహ్మాది దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించుట.	151-171

10. పాయసవిభాగవిచారణము, శ్రీరామావతారఘట్టము, రామనామనిర్వచనము. 172-190

11. కౌసల్యా, సుమిత్రా, కై కేయిల పూర్వజన్మవృత్తాంతము, దశరథ పూర్వ జన్మ వృత్తాంతము. 191-195

12. శ్రీ రామదర్శనార్థము బ్రహ్మాది దేవతలువచ్చుట, కైలాసమునుండి శివుడు భిక్షురూపముతో వచ్చుట. 196-199

13. రామలీలలు. 200-202

14. రామలీలావర్ణనము, కాకభుశుండోపాఖ్యానము. 203-205

15. రాముడు మొదలగు బాలుర సంతసమునకై దేవగంధర్వుల గానము, రామాదుల యుపనయనము, విద్యాపరిపూర్తి. 206-211

ఆశ్చర్య రామాయణే

బాలకాండే ప్రథమభాగః

ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్।
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్॥

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్।
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః।
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే॥

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు॥

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్యరామాయణే

బాలకాండే ప్రథమభాగే

మాహాత్మ్య ప్రారంభః

ఆశ్చర్యరామాయణము బాలకాండ ప్రథమభాగమున
ప్రథమమున మాహాత్మ్యము చెప్పబడుచున్నది.

శ్లో. శ్రుతిశాఖి పల్లవాభ్యాం
స్మృతిమాత్ర ప్రాపితార్థి సౌఖ్యాభ్యామ్,
గతిజిత మత్తగజాభ్యాం
నతి రస్త్వేషా గణేశ చరణాభ్యామ్. 1

తా. శ్రీమదఖండ విజ్ఞానరూప మగు వేదమనెడి వృక్షమునకు (ఋగ్వేదాది) శాఖలకుఁ జిగుళ్ళ వంటివియు, స్మరణ మాత్రముచేతనే యర్థి జనులకు సర్వాభీష్టముల నొసగు నట్టివియు, మదపుటేనుగుల నడకలతో సమానమగు గమనము గలవియు నగు గణేశుని పాదములకు నా నమస్కారము.

భక్తి ర్ముక్తివిధాయినీ భగవత శ్శ్రీరామచంద్రస్య హే
లోకాః కామదుఘాంఘ్రిపద్మయుగళం సేవధ్వ మత్యుత్సుకాః,
నానాజ్ఞానవిశేష మంత్రవితతిం త్యక్త్వా సుదూరే భృశం
రామంశ్యామతనుం స్మరారిహృదయే భాంతంభజధ్వం బుధాః. 2

ఓ జనులారా! కలియుగమున సంసారమను సముద్రమును దాటుటకు భగవద్భక్తి యను నావ కంటె వేఱు సాధనము లేనందున సంసారతారకమును, సర్వాభీష్టప్రదము నగు శ్రీరామచంద్ర పాదారవింద యుగళమును సేవించునపుడు ఓ విబుధులారా! మోహకరములగు నితర మంత్రతంత్రములను దూరముగా వదలి శంకరుని హృదయ కమలమున నెల్లపుడు భాసించెడి యా శ్యామల విగ్రహుని భజింపుఁడు.

---

1. తత్త్వసంగ్రహ రామాయణము.

పురా కైలాసశిఖరే! విష్ణుమారాధ్య శంకరః,
ఉపవిష్టస్తతో భోక్తుం ద్వాదశ్యామాహ పార్వతీమ్. 3

పూర్వకాలమునఁగైలాసమునందు శంకరుఁడు ద్వాదశీదినమునందు విష్ణు నారాధించి భుజింపఁబోవుచుఁ బార్వతీ దేవితో నిట్లనెను.

పార్వత్యేహి మయా సార్థం భోక్తుం భువన వందితే,
త మాహ పార్వతీదేవీ జప్త్వా నామసహస్రకమ్. 4
తతో భోక్ష్యామ్యహం దేవ భుజ్యతాం భవతా ప్రభో,
తత స్తాం పార్వతీం ప్రాహ ప్రహస న్పరమేశ్వరః. 5

లోకవందితురాలవగు నో పార్వతీ! నాతో ఁగూడ భుజించుటకు రమ్మనెను. అపుడు పార్వతీ దేవి తనకు విష్ణు సహస్రనామ పారాయణము కాలేదనియుఁ బిమ్మట భుజించెద ననియు, మీరు భుజింపుఁడనియు ఁజెప్పగా మందహాసముఁ జేయుచుఁ బరమేశ్వరుఁడు పార్వతితో నిట్లనెను. (వామదేవుని వలన దేవి విష్ణు సహస్ర నామముల నుపదేశమునుఁ బొందినట్లును, ప్రతిదినమును భోజనమునకుఁబూర్వము సహస్రనామ పారాయణము చేయుచుండెడిది యనియు, పాద్మపురాణము నందు చెప్పఁబడి యున్నది.)

ధన్యాఽసి కృతకృత్యాఽసి విష్ణుభక్తాఽసి పార్వతి,
దుర్లభా వైష్ణవీభక్తి ర్భాగధేయం వినేశ్వరీ. 6

ఓ పార్వతీ! విష్ణుభక్తిగలదాన వగుటచే నీవు ధన్యాత్మురాలవు, పూర్వసుకృతము లేనిదే విష్ణుభక్తి కలుగుట కడు దుర్లభము.

రహస్య మంత్రం తే వచ్మి శతకోటి ప్రవిస్తరే,
రామాయణే ప్రియే గుప్తం శ్రేష్ఠం నామసహస్రతః. 7

శతకోటి విస్తరమగు రామాయణమున విష్ణు సహస్ర నామములకంటె శ్రేష్ఠ మగు గోప్యమైన రహస్య మంత్ర మొకటి కలదు. దానినిఁ జెప్పెదను వినుము.

శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే,
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే. 8

ఓ పార్వతీ! శ్రీరామ రామ యని యుచ్చరింపుము. ఆ రామ యను నామము విష్ణు సహస్ర నామములతో సమానమైనది. (అనఁగా విష్ణు సహస్ర

నామ పారాయణము వలన (గలుగు ఫలము రామ యను వర్ణద్వ
యోచ్చారణము చేతనే కలుగుచున్నదని భావము.)

రామే త్యుక్త్వా మహాదేవి భుంక్ష్వ సార్ధం మయాఽధునా,
పార్వతీ :
వామదేవేన గురుణా విష్ణోర్నామ సహస్రకమ్. 9
మమోపదిష్టం భగవన్ కరోమి నియతం విభో,
రామేతివర్ణ ద్వితయే తాదృశం మహిమాస్తి కిమ్. 10

ఓ పార్వతీ! రామయను నామము నుచ్చరించి నాతోఁగూడ నిపుడే భుజింపు మని శివుఁడు పలుకగా, దేవా!నాకు వామదేవుఁడను మహర్షి యొకానొకపుడు విష్ణు సహస్రనామ పారాయణము మహా ఫలప్రదము గాన నామ సహస్ర పారాయణము చేసి భుజించు చుండు మని చెప్పెను. రామ యనెడి వర్ణద్వయమునందే యిట్టిమహిమ కలదాయని పరమేశ్వరుని ప్రశ్నించెను.

శివః :

అన్యాపదేశతో రామ నామ్ని ముక్తిప్రదాయిని,
సతి సాక్షా ద్రామనామ కీర్తనం ముక్తిదాయకమ్.
కథం న భవతీశాని తస్మాన్నామైవ కీర్తయేత్,
ఇతిహాస మిమం వచ్మి శృణు దేవి సమాహితా. 11-12

ఓ పార్వతీ! అన్యాపదేశముననే రామ యను నామము మోక్షప్రద మగుచుండగా, సాక్షాద్రామనామ సంకీర్తనము మోక్ష ప్రద మెట్లు కానేరదు? కాన రామ యను నామమును గీర్తించిన చాలుననెను. మఱియు నీ కొక యితిహాసమును జెప్పెదను వినుమనెను.

[1]వనే చరామో వసుచాహరామో
నదీ స్తరామో న భయం స్మరామః,
ఇతీరయంతోఽపి వనే కిరాతాః
ముక్తిం గతా రామ పదానుషంగాత్. 13

(వనే) అడవి యందలి (కిరాతాః) బోయలు (వనే చరామ)అడవిని సంచరించెదము. (వసు చాహరామః) ధనమును తీసికొనివచ్చెదము, (నదీస్త రామః) నదులను దాటెదము. (న భయం స్మరామః) భయమునుకు తలప కుందుము.

1. బ్రహ్మాండ పురాణము.

(ఇతి) ఈ ప్రకారముగా (ఈరయంతోఽ పి) చెప్పుకొనుచున్న వారైనప్పటికీ (రామ పదానుషంగాత్) రామయను పదము కలియుట వలన (ముక్తింగతా) మోక్షమును బొందిరి. (పూర్వము కొంత మంది చోరులు కూడిన వారై వనే చరామ ఇతి, వసు చాహరామ ఇతి, నదీ స్తరామ ఇతి, న భయం స్మరామ ఇతి -, అను మాటలను గ్రమముగా, వనమున సంచరించెదము, ధనము నపహరించెదము, నదులను దాటెదము, భయమును వదలెదము - అను అభిప్రాయములతోఁ జెప్పుకొనినను రామయను పద మా మాటలలో నుపయోగించుటచే మోక్షమును బొందిరని యభిప్రాయము.

[2] అత్రైవోదాహరామ్యన్య మితిహాసం పరం శృణు,
అవంతి విషయే కశ్చి ద్బ్రాహ్మణో ఽ భూ త్పురా శివే. 14

ఓ పార్వతీ! ఈ విషయమున నీకు మఱియొక యితిహాసమునుఁ జెప్పెదను వినుము. అవంతి దేశమునందుఁ బూర్వకాలమునందొక బ్రాహ్మణుఁ డుండెను. అతనిని విద్యాధరుఁడను నామముతోఁ బిలిచెదరు.

విహాయ వైదికా న్ధర్మాన్ శృతి స్మృత్యురరీకృతాన్,
పాషండైః కృత సంసర్గః పరదారరతోఽభవత్. 15

ఆ బ్రాహ్మణుఁడు వేదశాస్త్రములందుఁ జెప్పఁబడిన వైదిక ధర్మములను విడిచి వేద బాహ్యులతో సంబంధము గలవాఁడై పరస్త్రీ లోలుఁడై భార్యను విడిచి యుండెను.

నష్టేషు ద్రవ్య జాతేషు స్వదారనిరతోఽభవత్,
సాఽపి తీవ్ర క్షుధా దగ్ధా పంచత్వం చ గతా శుభా. 16

ద్రవ్య మంతయుఁ బోయిన పిదప దుర్వృత్తిని వదలి స్వకళత్రమునం దపేక్ష గలవాఁడయ్యెను. కాని యామె యన్న పానాదులు లేనికతమున నప్పటికే మృతి నొందెను.

హతా రామేతి విజ్ఞాయ చింతయానో దివానిశమ్,
విషయేష్వనురక్తోఽసౌ హా రామేతి రురోద హ. 17

---

2. తత్త్వసంగ్రహ రామాయణము.

భార్య మృతి నొందెనని తెలిసి యహోరాత్రములందు, నామెనే తలచుచు విషయ లోలుఁడై ఓ రామా యని (అనఁగా, ఓ ప్రియురాలా యని) యేడ్వ సాగెను.

హా రామే మమ రామేతి క్వ రామేతి మనోరమే,
ఇమం శబ్దం సుబహుశః కుర్వ న్సంచరతి క్షితౌ. 18

ఆ బ్రాహ్మణుఁడు హా ప్రియురాలా,నాప్రియురాలా, నా ప్రియురాలెక్కడ నా మనోరమ యేమయ్యెనను నర్థమును బోధించు (హారామా)మమ రామా,క్వ రామా యను శబ్దములను తఱచుగా నుచ్చరించుచు, భూమిపై, సంచరించుచుండెను.

ఏవం కాలే బహుగతే గతకల్మషపంజరః,
నామస్మరణ మాహాత్మ్యా జ్జీవన్ముక్త శ్చచార సః. 19

ఈ ప్రకారము బహుకాలము గతింపగా నా బ్రాహ్మణుఁడు, పాపరహితుఁడై రామాయను నామోచ్చారణము వలన జీవన్ముక్తుఁడయ్యెను. అనఁగా పైన చెప్పఁబడిన, హారామా, మమరామా, క్వరామా - అను పదముల నుచ్చరించుటలో రామ యను నక్షరములు మిళితములై యున్నందున నతఁడు వేఱువిధమగు నర్థముతో నుచ్చరించినను రామ నామ స్మరణ మాహాత్మ్య ఫలము గలిగి జీవన్ముక్తుఁడయ్యెనని భావము.

ఏవం భూతం ద్విజవరం కింకరాః కాలచోదితాః,
సంగృహ్య సర్వతః ప్రాణాన్ కష్టముద్యోగమాస్థితాః. 20

ఇట్టి బ్రాహ్మణునకుఁ గాల మాసన్నము కాఁగా యమకింకరులు వచ్చి యతని ప్రాణముల మీఁదఁబాశములను ప్రసరింప జేసిరి.

పాశం ప్రాణేషు సంయోజ్య ప్రాణాం స్తేజసి యోజితాః,
తేజస్యాకృష్యమాణే తు తత్రైవ విలయం గతః. 21

పై విధముగ యమకింకరులు యమ పాశములను ప్రాణముల యందుఁ బ్రసరింపఁజేసి యా ప్రాణములను తేజస్సునందు సంయోజనము చేయుచుండ నా జీవుఁడు బ్రహ్మతేజస్సునందు లయమై యదృశ్యుఁ డయ్యెను.

విద్యాధర మదృష్ట్వా తే క్వ గతో బ్రాహ్మణాధమః,
ఇతి శంకిత చిత్తా స్తే మార్గం తే స్మ పరస్పరమ్. 22

కింకరులకు నా జీవుఁడు కన్పడ నందున నీ బ్రాహ్మణాధముఁ డేమయ్యె నని సంశయచిత్తులై వెదకిరి.

మార్గిత్వా బహుకాలం తు దూతాః ఖిన్నముఖా భృశమ్,
రాజ్ఞే నివేదయామాసుః బ్రాహ్మణానయన క్రియామ్. 23

బహుకాల మివ్విధమున వెదకినను కన్పడనందున ఖేదము నొందిన వారలై యమపురమునకు వచ్చి యా బ్రాహ్మణ విషయము నంతయుఁ దమ ప్రభువునకు నిట్లు చెప్పిరి.

దూతాః :

శృణు ప్రేతపతే యుష్మద్గణకస్య విచేష్టితమ్,
వాక్య మాకర్ణ్య హి వయం గతాస్మ బ్రాహ్మణాంతికమ్. 24

యమధర్మరాజా! మీచిత్రగుప్తుని చేష్టితమును వినుము. మమ్ములను విద్యాధరుఁడను బ్రాహ్మణునిఁ బాశబద్ధునిఁ జేసి తీసికొని రమ్మని పంపఁగా మేము వెళ్ళితిమి.

బహుశో యత్న మాస్థాయ బ్రాహ్మణ గ్రహణే కృతే,
తం తత్ర కంచనా దృష్ట్వా నిరాశా జీవితే వయమ్. 25

మేము పాశములతో బ్రాహ్మణుని బంధించుటకు బహుప్రయత్నములఁ జేసితిమి. కానీ యతఁడు తేజస్సు నందు లయమై యదృశ్యుఁ డగుటవలన నిరాశఁ జెంది వచ్చితిమి.

ఇత్యుక్తే దూతముఖ్యైస్తు చిత్రగుప్త ముపాహ్వాయత్,
యమః :

ఆలోక్యాచక్ష్వ గణక కృతం కర్మ ద్విజేన వై. 26

ఇట్లు కింకరులు చెప్పఁగా యముఁడు చిత్రగుప్తుని బిలిపించి, యో చిత్రగుప్తా! విద్యాధరుఁడను నా బ్రాహ్మణునిచేఁ జేయఁబడిన శుభా శుభకర్మనుఁ జెప్పు మని యడిగెను.

గణకః :

అయం విద్యాధరో విప్రః పాపినా మగ్రణీ ర్భృశమ్,
వృషలీగమనా ద్విప్రః కుంభీపాకేషు పచ్యతామ్. 27

చిత్రగుప్తుఁడు లెక్కలనుఁ జూచి యమునితో నిటులఁ జెప్పెను. ఓరాజా! ఈ విద్యాధరుఁడను బ్రాహ్మణుఁడు పాపాత్ములలో నగ్రేసరుఁడు. స్వభార్యను విడిచి శూద్రస్త్రీలతో నెప్పుడు నుండువాఁడు కాన కుంభీ పాకమునఁ బచనము చేయఁబడవలెను. (అనఁగా కాఁగుచున్ననూనె తొట్టిలో పడవేసి పచనము చేయఁబడవలెను.)

యతీనాం నిందక శ్చాయం మహతాం దూషక స్తథా,
ఏవమాదీని పాపాని కృతవాన్ బుద్ధిపూర్వకమ్. 28

మఱియు నా బ్రాహ్మణుఁడు యతులను నిందించు వాఁడు. మహాత్ములను దూషించువాఁడు. ఇట్టిపాపముల ననేకముగా బుద్ధిపూర్వ కముగాఁ జేసెను.

తస్మా ద్విదేహ నిర్మాణ పదవీం నార్హతి ద్విజః 28 ½

ఆ కారణము వలన విదేహ నిర్వాణ పదవికి (అనఁగా బ్రహ్మ యందు లయమగు నట్టి విదేహ కైవల్యమునకు) నా బ్రాహ్మణుఁడు అనర్హుఁడని చిత్రగుప్తుఁడు చెప్పెను.

చిత్రగుప్తే నైవముక్తః కాలో దండధరో రుషా,
దండం ముద్రాం చ సంగృహ్య వేధసోఽంతిక మాగమత్. 29 ½

చిత్రగుప్తుఁడివ్విధముగాఁ జెప్పఁగా యముఁడు కోపమొంది బ్రహ్మదేవుఁడు తనకుఁ బూర్వ మిచ్చిన దండమును, ముద్రను, (సీలును) తీసికొని బ్రహ్మదేవు నొద్దకు వెళ్ళెను.

యమః :

భగవ న్దేవదేవేశ! మహాపాతకినాం వరః,
విద్యాధరః కథం విప్రః సాయుజ్యం మోక్షమన్వగాత్. 30½

యముఁడు బ్రహ్మదేవునితో నిట్లుఁ చెప్పఁదొడఁగెను. దేవదేవా! మహాపాతకులలో శ్రేష్ఠుఁడగు విద్యాధరుఁడను బ్రాహ్మణుఁడు మోక్షము నెట్లు పొందెను. ఇట్టి మహాపాతకులకు మోక్ష మిచ్చుచుండినచో నాయధికారమేలా? మీరిచ్చిన దండమును సీలునుఁగూడఁ దెచ్చితిని, తీసికొనుఁడనెను.

బ్రహ్మ :

ధర్మరాజ! ప్రవక్ష్యామి విప్రస్య చరితం మహత్,
యస్య స్మరణమాత్రేణ జీవన్ముక్తో భవే న్నరః. 31½

బ్రహ్మ ఇట్లు చెప్ప నారంభించెను. "ఓ ధర్మరాజా! ఆ బ్రాహ్మణుని చరిత్రము మహత్తర మైనది. చెప్పెదను వినుము. ఆ బ్రాహ్మణుని స్మరించిన మనుజుడు జీవన్ముక్తుఁడగును.

అయం బ్రాహ్మణ దాయాదో రామనామ సదా స్మరత్,
సహస్రనామ సదృశో రామ నామాత్మకో మనుః. 32

ఈ బ్రాహ్మణుఁడు మొదట దుర్వృత్తి కలవాఁడైనను బిమ్మట రామ నామము నెల్లప్పుడును స్మరించెను. ఆ రామనామ మను మంత్రము విష్ణు సహస్ర నామములతో సమానఁమైనది. పావనఁమైనది.

కోటియజ్ఞసమో రామ భద్రచంద్రేత్యయం మనుః,
రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా మనుమ్,
యావజ్జీవం జప న్మర్త్యో జీవన్ముక్తో న సంశయః. 33-34

మఱియు "రామభద్ర, రామచంద్ర "యను మంత్రము కోటి యజ్ఞములతో సమాన మైనది."రామ'యని గాని,"రామ భద్ర "యని గాని, "రామచంద్ర" యనిగాని యీ మంత్రములను యావజ్జీవము జపించిన మనుజుఁడు జీవన్ముక్తుఁడగుటకు సంశయము లేదు.

తస్మా త్కౌశిక గోత్రోఽయం జపన్వై పరమం మనుమ్,
రామచంద్రస్య సతతం ముక్తి మాప సుదుర్లభామ్. 35

ఆ హేతువు వలనఁ గౌశికగోత్రుఁడైన యీ బ్రాహ్మణుఁడు పరమ మంత్రమగు రామ నామమును జపించిన కతమున దుర్లభమగు మోక్షమును బొందెను, అని బ్రహ్మ దేవుఁడు యమునితోఁజెప్పెను.

యమః :

అనేన సర్వపాపంచ కృతం బుద్ధి పురస్సరమ్,
బుద్ధిపూర్వ కృతే పాపే ప్రాయశ్చిత్తం న విద్యతే. 36

అప్పుడు యముఁడు బ్రహ్మతో నిట్లనెను. ఈ బ్రాహ్మణుఁడు బుద్ధి పూర్వకముగా సర్వ పాపములను జేసెను గదా! బుద్ధిపూర్వకముగాఁబాపములనుఁ

జేసినపుడు ప్రాయశ్చిత్తము లేదని శ్రుతుల యందు కలదు గదా యనెను.

బ్రహ్మ:

శ్రీ రామ నామాసదృశ మవశే చాపి సంగృణన్,
ముక్తిం ప్రాప్నోతి మనుజః కిం పున ర్బుద్ధిపూర్వకమ్. 37

అపుడు బ్రహ్మ యమునితో నిట్లనెను."శ్రీ రామ నామ మసదృశమైనది. దానిని బుద్ధి పూర్వకముగా నుచ్చరింపక పోయినను నన్యాపదేశముచే రామ నామోచ్చారణమును జేసినను మనుజుఁడు ముక్తినిఁబొందును. బుద్ధి పూర్వకముగ రామ నామముఁ జేసిన మనుజుఁడు ముక్తినిఁ బొందునని చెప్పనేల యేమి? యని యనెను.

రాశబ్దోచ్చారణే జాతే వక్త్రా త్పాపస్య నిర్గమః,
మకార శ్రవణే జాతే భస్మీభావం గమిష్యతి. 38

మఱియు "రా" యను శబ్దము నుచ్చరించుటతోడనే లోని పాపములు బయలు వెడలును. "మ" కారము నుచ్చరించుటతోఁబాపములు భస్మమగును.

బ్రహ్మహత్యా సహస్రాణి స్వర్ణస్తేయశతాని చ,
సురాపాన శతం చాపి నశ్యంతే రామ కీర్తనాత్. 39

మఱియు రామ - అను నామము నుచ్చరించుట వలన సహస్ర బ్రహ్మహత్యా పాపములును నూరు సువర్ణస్తేయ పాతకములును, సురాపాన శతము వలన సంభవించిన కల్మషములును నశించును.

రఘునాథస్య నామాని యే గృణంతి నరా భువి,
విముక్త సర్వ పాపాస్తే మోదంతే విష్ణుమందిరే. 40

శ్రీ రఘునాథుని నామముల నే మనుజులు కీర్తించెదరో వారు సర్వ పాపవిముక్తులై విష్ణు మందిరమునందు బ్రహ్మానందముతో నుండెదరు.

శ్రుత్వా యమో విశ్వ సృజశ్చ వాక్యం,
నివృత్త కోపశ్చతురాననస్య,
భృత్యైస్తతస్సంయమనీ మగాత్పురీం,
పునస్తథా విశ్వసృజం ప్రణమ్య. 41

యముఁడు బ్రహ్మవాక్యములను వినిన వాఁడై కోపరహితుఁడై బ్రహ్మదేవునకు నమస్కరించి తదాజ్ఞనొంది తనపత్తనమునకు వెళ్ళెను.

ఏవం శ్రుత్వా రామ నామ ప్రభావం పరమేశ్వరాత్,
తుష్టా రామేతి నా మోక్త్వా భుక్త్వా ఽథ పతిమాహ సా. 42

ఇవ్విధముగ రామ నామ ప్రభావమునుఁ బరమేశ్వరుని వలనఁ బార్వతి విని యాశ్చర్య సంతోషముల నొంది రామయను నామోచ్చారణముఁ జేసి భుజించి తిరిగి పరమేశ్వరునితో నిట్లనెను.

[1]ధన్యాఽస్మ్యనుగృహీతాఽస్మి కృతార్థాఽస్మి దయానిధే,
యద్రామనామ మాహాత్మ్యం శ్రుతం త్వన్ముఖ నిస్సృతమ్. 43

ఓ దయానిధీ! నీ ముఖారవిందమునఁ బయలు వెడలిన రామ నామ మాహాత్మ్యమనెడి మకరందమును గ్రోలుటచే నేను ధన్యాత్మురాలను, కృతార్థురాల నైతిని.

దేవేశ మహిమా స్త్వేవం రామనామ్న్యేవ కేవలమ్,
శ్రీరామ చరితే కీదృక్ఫలం రామాయణే వద. 44

మహాదేవా! కరుణా సముద్రా! రామయను నామమునందే యిట్టి మహిమ యుండెనే; యారామ చరితమగు రామాయణమునందెట్టి మహిమ యుండెనో యనుగ్రహించి నాకుఁ జెప్పుమని పార్వతి పరమేశ్వరునిఁ బ్రశ్నించెను.

శివః :

రామాయణ ఫలం దేవి రామో వేత్తి న చాపరః,
తథాపి తద్యథా బుద్ధి వక్ష్యే శృణు సమాహితా. 45

పరమేశ్వరుఁడు పార్వతితో నిటులఁ జెప్పనారంభించెను. ఓ దేవీ! రామాయణ మహిమమును రాముఁడొక్కఁడే పూర్తిగా నెఱుఁగును. కాని యితరుఁడెవ్వఁడును బూర్తిగా నెఱుఁగఁడు.

అట్లయ్యును నాబుద్ధికిఁ దగినటులఁ జెప్పగలను. సావధాన చిత్తము గలిగి విను మని యనెను.

---

1. తత్త్వ సంగ్రహ రామాయణము.

రామాయణ కథా దేవి శతకోటి ప్రవిస్తృతా,
శ్రుత్వా యత్రాక్షరం మర్త్య స్సర్వ పాపైః ప్రముచ్యతే. 46

మఱియు నో దేవి, రామచరితము శతకోటి విస్తృతమై యున్నది. ఆరామాయణము నందొక యక్షరమును వినినను సమస్త పాపములు నశించును.

బ్రహ్మలోకే చ సతతం శతకోటి ప్రవిస్తరమ్,
బ్రహ్మణా శ్రూయతే నిత్యం మార్కండేయా ద్విజోత్తమాత్. 47

ఓ దేవీ! శతకోటి విస్తరమగు నీ రామ చరితము నెల్లపుడు బ్రహ్మలోకమున బ్రహ్మదేవుఁడు మార్కండేయ మహర్షి వలన వినుచున్నాడు.

బ్రహ్మలోకే విష్ణులోకే కైలాసే విష్ణు మందిరే
అష్టదిక్పాల లోకేషు నాగాదీనాం చ సద్మసు. 48
జనభ్వాద్యేషు లోకేషు వ్యాప్య విశ్వం వ్యవస్థితా,
సకృద్రామాయణం శ్రుత్వా జన్మ పావనముత్తమమ్. 49

బ్రహ్మలోకమునను, వైకుంఠమునందును, కైలాసమునందును,అష్టదిక్పాలక లోకమునందును నాగలోకమునందును, జనలోకము, భూలోకము మొదలగు లోకముల యందును, వ్యాపించి యున్నది. ఒక పర్యాయ మైనను రామాయణమును వినిన వాని జన్మము పావన మని చెప్ప నొప్పును.

రామాయణ కథామేవ యే శృణ్వంతి నరా భువి,
విధూత పాపస్తే యాంతి విష్ణులోకం సనాతనమ్. 50

మఱియు రామాయణ కథను నేమనుజులు శ్రవణముఁ జేయుదురో వారలు సర్వ పాప విముక్తులై శాశ్వతమగు వైకుంఠమునుఁ బొందగలరు.

శృణ్వన్ రామాయణం భక్త్యా యః పాదం పదమేవ వా,
స యాతి బ్రహ్మణ స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా. 51

భక్తిపూర్వకముగా రామాయణము నందలి శ్లోకమునైనను, నొక పాదమునైనను, నొక పదమునైనను వినిన వాఁడును బ్రహ్మలోకమునుఁబొంది బ్రహ్మచే బూజింపఁబడుచు నుండు నన రామాయణమునుఁ బూర్తిగా విను వారి ఫలముఁ జెప్పునది యేమి? యనెను.

[1]అతైవోదాహరం తీమ మితిహాసం పురాతనమ్,
విప్రః కశ్చిన్మహాబుద్ధిః రామార్చన పరోఽభవత్. 52

ఓ దేవి! నేను చెప్పున దంతయు స్తోత్ర పరమని తలఁపకుము. ఇవ్విషయమునఁ బురాణములందు చెప్పిన పురాతన మైన యితిహాసమును జెప్పెద వినుము. పూర్వ కాలమునందొక బ్రాహ్మణుఁడు రామార్చనా పరుఁడై యుండెను.

గచ్ఛన్గ్రామాంతరం మధ్యేమార్గం వటతరో రధః,
స్నాత్వా సరసి తత్తీరే రామాయణ మథా పఠత్. 53

ఆ బ్రాహ్మణుఁడు గ్రామాంతరము వెళ్ళుచు మార్గ మధ్యమున నొక సరోవరము కన్పడగా నా సరస్సులో స్నానమునుఁ జేసి తత్తీరము నందలి వటవృక్షము క్రింద కూర్చొని రామాయణ పారాయణముఁ జేయుచుండెను.

తులా ద్రవ్య గ్రహో ద్భూత్వా బ్రాహ్మణా బ్రహ్మరాక్షసా,
సంస్థితా స్తత్ర బహవో వట వృక్షే సువిస్తరే. 54

తులాభారము తూగిన ద్రవ్యమును గ్రహించి నందునఁ గొందఱు బ్రాహ్మణులు బ్రహ్మరాక్షసులై యా వటవృక్షముపై నుండిరి.

రామాయణ కథాపాఠే మంగళా న్యకరోద్ద్విజః,
రామాయణ ప్రభావేణ సర్వే నాశిత పాతకాః. 55
దేవ్యరూపధరా భూత్వా దేవానీత విమానగాః,
రామాయణ పఠంతం తం నమస్కృత్యా బ్రువంశ్చ తే. 56

ఆ వటవృక్షముక్రింద రామాయణ పారాయణముఁ జేయుచున్న బ్రాహ్మణుఁడు రామాయణము నందలి మంగళ శ్లోకములనుఁ బఠించుచుండఁగా వటవృక్షము పైనున్న బ్రహ్మరాక్షసులు మంగళ శ్లోకములను వినిన మాత్రముననే సర్వపాప విముక్తులై దివ్య రూపములను ధరించి తమ కొఱకు దీసి కొనిరాబడినవిమానముల నెక్కిన వారలై రామాయణమునుఁ జదువుచున్న బ్రాహ్మణునకు నమస్కరించి యిటులఁబల్కిరి.

వైభవం భవతోఽధీనం పరలోక విజృంభితమ్,
శ్రుతా రామాయణకథా త్వం విశిష్టోఽసి వాచకః. 57

---

1. తత్త్వసంగ్రహ రామాయణము.

ఓ ద్విజోత్తముఁడా! పరలోక వైభవము నీయధీనమై యున్నది. సర్వపాప హరమగు రామాయణ కథను నీవు పఠింపఁగా మేము వింటిమి. నీవు గొప్ప కథకుఁడవు అని యా బ్రాహ్మణుని బ్రహ్మరాక్షసులు పొగడిరి.

ముక్తిం గతా వయం సర్వే భవతోఽస్య చ దర్శనాత్,
రామాయణ కథాం శ్రుత్వా వయం పాపస్య నిర్గమాత్,
ఆరుహ్య స్వర్గ సౌఖ్యాని భజామః కృతినో యథా. 58½

మఱియు నిట్లనిరి. ఓ మహాత్మా! నీ దర్శనమునను, నీవు పఠించిన రామాయణ శ్రవణము వలనను మా పాపము లన్నియు నశించి మేము ముక్తినిఁ బొంది విమానముల నెక్కి పుణ్యవంతుల వలె స్వర్గ సౌఖ్యముల నొందఁబోవుచుంటిమి.

ఇత్యుక్త్వా బ్రహ్మరక్షాంసి పరిక్రమ్య ప్రణమ్య తం,
దేవత్వం సమనుప్రాప్య యయు ర్దేవగతిం తదా, 59½
రామాయణ ఫలం దేవీ శ్రుత్వైవం ప్రాహ శంకరమ్. 60

ఇవ్విధముగ బ్రహ్మరాక్షసులు చెప్పి బ్రాహ్మణునకు నమస్కరించి దివ్య రూపములతో దేవలోకమునకుఁ బోయిరి. ఇవ్విధముగ శంకరుఁడు రామాయణ ఫలమునుఁ జెప్పఁగాఁ బార్వతి విని సంతసమునుఁ బొంది శంకరునితో నిటుల బల్కెను.

[1]***పార్వతీ :***
భగవన్ దేవదేవేశ! శ్రీరామాయణ వైభవమ్,
శ్రుత్వా న త్వన్ముఖతోఽభూవం కృతార్థాఽహం న సంశయః 61

ఓ దేవదేవా! నీవలన రామాయణ మాహాత్మ్యయమును విని కృతార్థురాల నైతినని పరమేశ్వరునితోఁ బల్కెను.

ఇత్యాశ్చర్య రామాయణే రామాయణ మాహాత్మ్యం సంపూర్ణమ్.

ఆశ్చర్య రామాయణమున రామాయణ మాహాత్మ్యము సంపూర్ణము.

1.తత్త్వ సంగ్రహ రామాయణే, రామోత్సవ రత్నాకరే చ.

శ్రీ మదాశ్చర్య రామాయణే

'బాలకాండే ప్రథమ స్సర్గః

బాలకాండ ప్రథమ భాగమున మొదటి సర్గ

వందామహే మహేశాన చండ కోదండ ఖండనమ్,
జానకీ హృదయానంద వర్ధనం రఘునందనమ్. 1

మహేశ్వరుని ధనువును ఖండించిన వాఁడును, జానకీ హృదయానంద కరుఁడు నగు శ్రీరామచంద్రుని నమస్కరించెదను.

*ఏకదా మునయ స్సర్వే నానారణ్య నివాసినః,
సత్త్రయాగం ప్రకుర్వాణా స్సంస్థితా నైమిశే వనే. 2

ఒకానొకపుడు నానారణ్యములయం దుండెడి మహర్షు లందఱును నైమిశారణ్యమునందుఁగలసి దీర్ఘ సత్త్రయాగమునుఁజేయుచుండిరి.

*** వ్యా॥ ఏక దేతి-నైమిశమితి-ఏకదా మహర్షయః వేధసో>౽ంతికం గత్వా తపస్తప్తు మేకం పావనం స్థలం ప్రదర్శయేతి ప్రార్థయామాసుః. తదా బ్రహ్మా కుశై ర్నేమిం (చక్రం) కృత్వా హస్తేన తాం గృహీత్వా మునీ నవాదీత్. భో మహర్షయః మయేయ ముత్క్షిప్యేత యత్రేయం పతేత్. తత్స్థలం పవిత్రమిత్యుక్త్వా, నేమిం దూరతస్తూ త్క్షేపయామాస. యత్ర నేమిః పతితా తత్స్థలం నైమిశ మభూత్, తత్స్థల స్యారణ్య మయత్వా న్నైమిశారణ్య మిత్యాఖ్యా సమజనీతి.**

నానారణ్యాని ధర్మారణ్య వింధ్యారణ్యాదీని పుణ్యారణ్యానీత్యర్థః.

* నైమిశారణ్య మనగా పురాణములయం దివ్విధముగఁజెప్పబడినది. (ఏమన) ఒకప్పుడు మహర్షులు బ్రహ్మదేవుని యొద్దకు వెళ్లి మేము తపస్సు చేసికొనుటకు బవిత్రమయిన స్థలమునుఁ జూపుమని ప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మదేవుఁడు మహర్షులతో నిట్లనెను.ఓ మహర్షులారా! కుశలతో నేనొక చక్రమునుఁ గల్పించి దూరముగా విసరివేయుదును. ఈ కుశచక్రఁమెచ్చటఁ బడునో అది పవిత్ర స్థలముగా భావింపుఁడని చెప్పి యా నేమిని (చక్రమును) ఎగుర వేసెను.ఆ నేమి (ఆ చక్రము) పడిన ప్రదేశము నైమిశమయ్యెను. అది యరణ్య ప్రదేశ మగుట వలన నైమిశారణ్యమని పిలువఁ బడుచున్నది. నానారణ్యము లనగ ధర్మారణ్యము, వింధ్యారణ్యము, మొదలగునవి పుణ్యారణ్యములు.

***ఏత స్మిన్సమయే తత్ర సమాగా ద్రోమహర్షణః,**
తం పూజయిత్వా పప్రచ్ఛు ర్వ్యాసశిష్యం తపోధనాః. 3

* ఈ సమయమునందు నచ్చటకు రోమహర్షణుఁడను వ్యాసశిష్యుఁడు వచ్చెను. అచ్చటి మహర్షులు వ్యాస శిష్యుఁడగు నా రోమహర్షణుని బూజించి ప్రశ్నించిరి.

పౌరాణిక మహాబుద్ధే! రోమహర్షణ! సువ్రత!
త్వత్త్రశ్శ్రుతా మహా పుణ్యాః పురా పౌరాణికీ కథాః. 4

సర్వపురాణములనుఁ దెలిసిన మహాబుద్ధిమంతుడవగు నో రోమ హర్షణుఁడా! పూర్వము నీవలన మేము సర్వ పురాణ గాథలను విని యుంటిమి.

న మనో నిర్మలం జాత మస్మాకం రోమహర్షణ,
తస్మా ద్రామ కథాం బ్రూహి పాపహాం చిత్తశుద్ధిదామ్. 5

ఓ రోమహర్షణుఁడా! నీ వలన బురాణము లన్నియు వినినను మాకు జిత్తశుద్ధి కలుగనందునఁ జిత్తశుద్ధిని కలుగజేయునదియును, సర్వపాప హారమునగు రామ కథను జెప్పుము.

రామాయణాని బహుశ స్సంతీతి శృణుమో వయమ్,
తేషాం సారం సముద్ధృత్య కథాం త్వం వక్తుమర్హసి. 6

రామాయణము లనేకములుగా నున్నవని వినుచున్నాము. ఆ రామాయణము లన్నిటిలోని సారము నెత్తి యొక కథనుగాఁ జెప్పుము.

---

* 3. వ్యా॥ రోమహర్షణ ఇతి. యస్య సుభాషితై శ్శ్రోతౄణాం శరీరేషు రోమహర్షణం (రోమాంచః) జాయతే స రోమహర్షణ ఇతి వాయుపురాణే [1] అధ్యాయే ప్రతిపాదితం.

(రోమహర్షణుడు) ఏమహనీయుని కథాశ్రవణముచేత భక్తులగు శ్రోతలకు రోమహర్షణము (ఆనందముచే శరీరమున గగుర్పాటు) కలుగునో యామహాత్మునకు రోమహర్షణుడను పేరు కలిగెనని వాయుపురాణమునందు [1]వ అధ్యాయమున జెప్పబడినది.

సూర్యవంశభవానాం హి రాజ్ఞాం చారిత్ర మద్భుతమ్,
ప్రథమం సంగ్రహేణోక్త్వా త్వా సూర్యాజసుతావధి,
పశ్చాత్త్వం రఘువీరస్య చరితం విస్తృతం వద. 7½

మఱియును సూర్యవంశపు రాజుల చరిత్ర మత్యద్భుతముగాన బ్రథమమున సూర్యుఁడు మొదలు దశరథుని పర్యంతము గల కథాభాగమును సంగ్రహముగ జెప్పి యనంతరము సూర్యవంశ మణిభూతుఁడగు నా రామచంద్రుని కథావృత్తాంతమును విస్తారముగ వర్ణింపుమని మహర్షులు కోరిరి.

సూతః :

ధన్యా యూయం ద్విజ శ్రేష్ఠాః యేషాం వో మతి రీదృశీ,
రఘువీర పదద్వంద్వ మకరంద స్పృహావతి. 8½

రోమహర్షణుఁడిట్లు చెప్పఁదొడంగెను. ఓ మహర్షులారా!మీదు చిత్తము శ్రీరాముని పాదార విందముల యందలి మకరందమును గ్రోల నుద్యమించిన కతంబున మీరు ధన్యాత్ము లైతిరి.

సఫలం జీవితం మే ఒద్య యద్రామ స్స్మరితః పునః,
సురాసురకిరీటౌఘ మణి నీరాజితాంఘ్రికః. 9½

మఱియు నో మహర్షులారా! మీరు ధన్యాత్ముల రగుటయే కాదు సురాసురల కిరీటముల యందలి మణులచే నీరాజింపబడు పాద పద్మములు గల యారామచంద్రుని స్మరణము నాకు లభించినందున నేనును కృతార్థుడ నైతి. నా జన్మము సఫలమయ్యెను.

రావణారి కథావార్ధౌ మశకో మాదృశః కియాన్,
యత్ర బ్రహ్మాదయో దేవా మోహితా న విదంత్యపి. 10½

మహర్షులారా! బ్రహ్మాది దేవతలును మాయా మోహితులై యేరామ కథను బూర్ణముగ దెలియ జాలకుండిరో యా రామ కథ యనెడి మహా సముద్రమున నాబోటి యల్పుఁడొక దోమయని చెప్పనొప్పును. అనఁగా మహా సముద్రము వంటి యా రామ కథను వర్ణించి చెప్పుటకు తానెంతవాఁడనని భావము.

తథాపి వో మయా త్వద్య వక్తవ్యం స్వీయశక్తితః,
పక్షిణ స్స్వగతి ప్రాయం ఖే గచ్ఛన్తి సువిస్తరే. 11½

అట్లయ్యును, బహు విశాలమగు నాకాశమునందుఁ బక్షులు తమ గమనానుసారము సంచరించిన విధముననా శక్తికొలఁది మీకుఁజెప్పెదను.

రఘునాథస్య సత్కీర్తి ర్మద్బుద్ధిం నిర్మలీ మసాం,
కరిష్యతేఽగ్ని సంపర్కా త్కనకం త్వమలం యథా. 12½

మహర్షులారా! సువర్ణమునందలి మాలిన్య మగ్నిసంపర్కముచేఁ బోయిన విధమున నా బుద్ధియందలి మాలిన్యము రఘువీరుని సత్కీర్తిని వర్ణించుటచే నశింపఁగలదు.

పురా కైలాస శిఖరే పార్వతీంప్రతి శంకరః,
తత్పృష్టో యాం కథాం ప్రాహ తామేవాద్య వదామి వః. 13½

మహర్షులారా! మీరలు నన్నడిగిన విధముననే పూర్వము గైలాస పర్వతమునం దొకప్పుడు పార్వతి పరమేశ్వరుని రామ కథనుఁజెప్పవలసినదిగాఁ బ్రశ్నించెను. అప్పుడు పార్వతికిఁ బరమేశ్వరుఁడు చెప్పిన కథనే నే నిప్పుడు మీకుఁ జెప్పెదను, వినుఁడని రోమహర్షణుఁడు మహర్షులతో ననెను.

ఏవముక్త్వా మునీ న్సర్వాన్ ధ్యానస్థిమిత లోచనః,
జ్ఞానే నాలోక్య వైచిత్ర్యాం కథాం వక్తు ముపాక్రమత్. 14½

పైవిధముగ రోమహర్షణుఁడు మహర్షులతోఁజెప్పి నేత్రములను మూసి ధ్యానము చేసి సమస్తమును జ్ఞానదృష్టిచేఁ జూచి మహర్షులకుఁ జిత్రమగు కథానకమునుఁజెప్పనారంభించెను.

కథాప్రారంభః (కథాప్రారంభము)

1ఆది నారాయణాద్బ్రహ్మా ఽభూ న్మరీచిర్విధేస్సుతః,
మరీచేః కశ్యపః పుత్రః లోకే సృష్టిప్రవర్ధకః. 15½

---

1 ఆనంద రామాయణే

ఓ మహర్షులారా! నారాయణ మూర్తి వలన బ్రహ్మయు, బ్రహ్మవలన మరీచియు, వానివలన కశ్యపుఁడును జనించిరి.

[2]అదితి స్సుషువే పుత్ర మాదిత్యం కశ్యపా ద్ద్విజాః,
సూర్యస్య పత్నీ సంజ్ఞాఽభూ త్తనయా విశ్వకర్మణః. 16½

కశ్యపున కదితియందు సూర్యుఁడుద్భవించి తపస్సుచేత గ్రహరాజై యొప్పుచు విశ్వకర్మపుత్రికయగు సంజ్ఞాదేవిని బెండ్లియాడెను.

అసూత తపసా సా తు మనుం జ్యేష్ఠం వివస్వతః,
యమౌ పున రసూ తాసౌ యమం చ యమునాం తతః. 17½

సంజ్ఞాదేవియుఁ దపముఁజేసి యా తపోబలముచే సూర్యుని వలన నొక పుత్రునిఁ గనెను. ఆ పుత్రునకు వైవస్వతమనువను నామ మిడిరి. పిమ్మట మతియొక్క పుత్రుఁడును పుత్రికయును జన్మించిరి.ఆ పుత్రునకు యముఁడనియుఁ బుత్రికకు యమున యనియు నామములై యున్నవి. పైవిధమున మనువు, యముఁడు, యమున అను మువ్వురు సంజ్ఞాదేవికి సూర్యుని వలనఁ గలిగిరి.

శాతవర్ణం చ తద్రూపం దృష్ట్వా సంజ్ఞా వివస్వతః, 18
అసహంతీ స్వకాం ఛాయాం సవర్ణాం నిర్మమే తదా,
ప్రాంజలిః ప్రయతా భూత్వా ఛాయా సంజ్ఞా మభాషత. 19

సంజ్ఞాదేవి దుస్సహమగు సూర్యుని తేజస్సును సహింపలేనిదై తనతో సమానాకారముగల ఛాయను తన తపోమహిమచే బ్రాణవంతురాలనుగా నిర్మించెను.

ఆ ఛాయాదేవి ప్రాంజలియై సంజ్ఞాదేవితో నిట్లనెను.

వదస్వ కిం మయా కార్యం సా సంజ్ఞా తా మథాబ్రవీత్,
అహం యాస్యామి భద్రం తే స్వమేవ భవనం పితుః. 20
త్వయేహ భవనే మహ్యం వస్తవ్యం నిర్విశంకయా,
ఇమౌ చ బాలకౌ కన్యా రక్షణీయా స్త్వయా మమ. 21

---

2 వాయుపురాణే 84 అధ్యాయే చ

ఓ సంజ్ఞాదేవి! నన్ను నీ విటుల నిర్మించుటకు నావలనఁ గాఁదగిన కార్యమెద్దియో చెప్పుము అని ఛాయాదేవి పల్కగా సంజ్ఞాదేవి యా ఛాయాదేవితో నివ్విధముగఁ జెప్పెను. నీకు శుభము గలుగుఁగాక నేను నా పుట్టినింటికి వెళ్ళెదను. నాకుఁ బ్రతినిధిగ నీవు నాదుగృహంబున నుండి నాముగ్గురు పిల్లలను రక్షించు చుండుము.

భర్త్రేవై నైవ మాఖ్యేయ మిదం భగవతే త్వయా,
ఏవముక్త్వాఽబ్రవీ త్సంజ్ఞాం ఛాయా ప్రాంజలిసంయుతా. 22

మఱియు నా వృత్తాంతమును నాభర్తయగు సూర్యునకుఁ జెప్పకుము. అని చెప్పగా ఛాయాదేవియుఁ జేతులు జోడించి సంజ్ఞాదేవితో నిటులఁ బల్కెను.

[1]ఆకేశ గ్రహణా ద్దేవి ఆశయం నైవ కర్హిచిత్,
ఆఖ్యాస్యామి మతం తే త్వం గచ్ఛ దేవి! స్వమాలయమ్. 23

ఓ దేవి! నాకు బ్రాణ సంకటము కలుగ నంతదనుక నేను చెప్పను. నీవు పితృగృహమునకు వెళ్ళు మనెను.

సమాధాయ చ తాం సంజ్ఞా తథే త్యుక్త్వా తయా చ సా,
త్వష్టు స్సమీప మగమ ద్వ్రీడితేవ తపస్వినీ. 24

అపుడు సంజ్ఞాదేవి ఛాయను సమాధాన పరచి లజ్జపడుచు, దీనురాలివలె పితృ గృహమునకు వెళ్ళెను.

పితా తా మాగతాం దృష్ట్వా క్రుద్ధ స్సంజ్ఞా మథాబ్రవీత్,
భర్తుస్సమీపం గచ్ఛ త్వం మా జుగుప్స దివాకరమ్. 25

సంజ్ఞాదేవి తండ్రియగు విశ్వకర్మ, తన గృహమునకు వచ్చిన కొమరి తనుఁ జూచి కోపము నొంది,యిటుల ఁబుత్రికతో ఁబల్కెను. పుత్రీ! నీవు తిరిగి, భర్తృ సమీపమునకుఁబొమ్ము, భర్తయగు సూర్యుని నవమానించి యిటుల వచ్చుట యుక్తము కాదనెను.

---

1 వాయుపురాణే 84 అధ్యాయే

అగషు ద్వడబా భూత్వాఽచ్ఛాద్య రూప మనిందితా,
ఉత్తరా న్సా కురూన్గత్వా! తృణాన్యథ చచార సా. 26

పూజ్యురాలగు సంజ్ఞాదేవి, పైవిధమున తండ్రి చెప్పగ నచ్చట నుండి బయలుదేరి నిజ రూపమునుఁ గప్పిపుచ్చి, యాడు గుఱ్ఱము రూపమును ధరించి,యుత్తర కురుదేశము నొంది యచ్చట తృణములను భక్షించుచుండెను.

ద్వితీయాయాం తు సంజ్ఞాయాం సంజ్ఞేయ మితి చింత్యతామ్,
ఆదిత్యో జనయామాస, పుత్రా వాదిత్య వర్చసౌ.
శనైశ్చరం మనుం చాన్యం ఛాయా దేవ్యాం తతః పరమ్. 27½

సంజ్ఞాదేవికిఁ బ్రతినిధియగు ఛాయను సంజ్ఞాదేవియని తలచి యామెతో సూర్యుఁడు సుఖించుచు నామెవల్ల శనైశ్చరుఁడు, సావర్ణిమను వను నిర్వురు పుత్రులను బడసెను.

ఛాయా తు పార్థివీ సా వై స్వపుత్ర ద్వితయే యథా,
చకారాభ్యధికం స్నేహం న తథా పూర్వజేషు వై.
మనుస్తచ్చాక్షమత్సర్వం యమ స్తన్నైవచాక్షమత్. 28-29

ఛాయాదేవి తన పుత్రులయం దెట్టి ప్రేమతో నుండెనో, సంజ్ఞాదేవి యొక్క పుత్రుల యందట్టి ప్రేమతో నుండక పోయెను. ఛాయాదేవీ దుష్కృత్యమును మనువు సహించెను కానీ యముఁడు సహింపక పోయెను.

విమానితశ్చ బహుశ స్సాపత్న్యా దతిదుఃఖితః,
తాం వై రోషాచ్చ బాల్యాచ్చ భావినో ఒర్థస్య వై బలాత్,
పదా సంతర్జయామాస ఛాయాం వైవస్వతో యమః. 30½

యముడు ఛాయాదేవి వలన ననేక పర్యాయము లవమానింపఁబడి బహు దుఃఖితుఁడై రోషము చేతను, బాల్యము చేతను, భావికార్య బలము చేతను, కాలితోఁదన్నెదనని ఛాయను భయపెట్టెను.

[1] సా శాప తతః క్రోధా త్సవర్ణా జననీ యమమ్,
పదా తర్జయసే యస్మా త్పితృభార్యాం యశస్వినీమ్,
తస్మాత్తవైవ చరణః పతిష్యతి న సంశయః. 31-32

1.వాయు పు॥ 84 అ.లింగ పురాణే 85 అ. శివరామాయణే చ

పిమ్మట ఛాయాదేవి కోపముతో యముని ఓరి యముఁడా! యశస్సంపన్నురాలను, తల్లినినైన నన్ను పాదముతోఁ దన్నెదనని భయపెట్టిన కతంబున నీ పాదము పడిపోవుఁగాక యని శపించెను.

యమస్తు తేన శాపేన భృశం పీడిత మానసః,
మనునా సహధర్మాత్మా పితు స్సర్వం న్యవేదయత్. 33

యముఁడాశాపము చేతను మిక్కిలి పీడింపఁబడిన మనస్సు గలవాఁడై తన సోదరుఁడగు వైవస్వత మనువుతోఁగూడఁ దండ్రి సమీపమునకు వెళ్ళి వృత్తాంతము నంతయుఁ దెలియఁజేసెను.

ఆదిత్య స్త్వబ్రవీ త్సంజ్ఞాం కిమర్థం తనయేషు వై,
తుల్యేష్వప్యధిక స్నేహః కేషుచి త్క్రియతే త్వయా. 34

సూర్యుఁడు ఛాయాదేవితో నిటులఁబల్కెను. ఓ ప్రియురాలా! నీకు కొమరులందరు సమానులైనను, గొందఱియందే యధిక ప్రేమతో నుండుటకుఁ గారణం బేమనెను.

సా తత్పరిహరంతీ వై నాచచక్షే వివస్వతః. 34 ½

పైవిధముగ భర్తయగు సూర్యుఁడు ఛాయాదేవినిఁబశ్నించినను ఆమె సమాధానముఁ జెప్పకుండెను.

తాం శప్తుకామో భగవా న్నాశాయ కుపితః ప్రభుః,
సా తత్సర్వం యథాతత్త్వ మాచచక్షే వివస్వతః. 35½

ఛాయాదేవి సమాధానము చెప్పని కారణమున సూర్యుఁడు కోపించి నశింపుమని శపింప నుద్యుక్తుఁడు కాఁగా నప్పుడు భయమొంది ఛాయాదేవి సూర్యునకు జరిగిన వృత్తాంతము నంతయు యథార్థముగాఁజెప్పెను.

దదర్శ యోగమాస్థాయ స్వాం భార్యాం బడబాం తథా,
అదృశ్యాం సర్వభూతానాం తేజసా నియమేన చ. 36½

అప్పుడు సూర్యుఁడు యోగదృష్టిచేత తన భార్యయగు సంజ్ఞాదేవి ఆడుగుఱ్ఱము రూపముతో సర్వభూతములకు నదృశ్యురాలై యుత్తర కురుదేశము నందున్న దానినిగాఁ దెలిసికొనెను.

అశ్వరూపేణ మార్తాండ స్తత్ర గత్వా తయాన్వితః,
జనయామాస నాసత్యం దస్రం తస్యా మథాశ్వినౌ. 37

అనంతరము సూర్యుఁడశ్వరూపము నొంది బడబారూపముతో (ఆడుగుఱ్ఱము రూపముతో) నున్న సంజ్ఞాదేవి యొద్దకు వెళ్లి యామెనుఁ గలిసి యామెయందు దేవవైద్యులగు నశ్వినీదేవతల నిర్వురనుఁబుట్టించెను. (వారికే నా సత్యుఁడనియు, దస్రుఁడనియు నామములు).

సంజ్ఞాదేవీం సమాశ్వాస్య రవ స్తాం గృహ మానయత్,
విశ్వకర్మా సుతాం ద్రష్టుం సమాగాద్రవిమందిరమ్. 38½

అనంతరము సూర్యుఁడు సంజ్ఞాదేవి నోదార్చి యామెను స్వగృహమునకుఁ దీసికొనివచ్చెను. విశ్వకర్మయును సంజ్ఞాదేవి సూర్యునింటికి వచ్చినదని తెలిసి తనపుత్రికగు సంజ్ఞాదేవినిఁ జూచుటకు సూర్యుని గృహమునకు వచ్చెను.

రవిమాహ తతస్త్వష్టా సాంత్వ పూర్వం ద్విజోత్తమా. 39

ఓ మహర్షులారా! పిమ్మట విశ్వకర్మ సూర్యుని గూర్చి సామ వాక్యములతో నిటులఁబల్కెను.

[1]తవాసహంతీ భగవాన్ మహత్తేజ స్తమోనుదమ్,
బడబారూప మాస్థాయ గతా సంజ్ఞా దివాకర. 40

భగవానుఁడగు నో సూర్యుఁడా! అంధకారమునుఁ బోగొట్టునదియు మహత్తరము నగు నీదు తేజస్సును నా కొమరిత సహింపలేక బడబారూపము నొంది (ఆడు గుఱ్ఱము రూపము నొంది) కురుదేశమునకు వెళ్లిపోయెను.

అపనేష్యామి తే తేజో యంత్రే కృత్వా దివాకర,
తథేత్యుక్త స్స రవిణా భ్రమౌ కృత్వా దివాకరమ్. 41
పృథక్చకార తత్తేజః విష్ణోశ్చక్ర మకల్పయత్,
త్రిశూలం చైవ శర్వస్య వజ్ర మింద్రస్య చాధికమ్. 42

1.మాత్స్యే 11 అధ్యాయే.

ఆ కారణమువలన నీ తేజస్సును యంత్రమునందుంచి కొంతభాగమును తగ్గించెదను అని విశ్వకర్మ చెప్పఁగా నందులకు సూర్యుఁడంగీకరించెను. అప్పుడు విశ్వకర్మ సూర్యుని, భ్రమయందుంచి యతని తేజస్సును సానబెట్టెను. అట్లు, సానబెట్టగా వచ్చిన తేజస్సుతో విష్ణుమూర్తికిఁ జక్రమును, శంకరునకుఁ ద్రిశూలమును దేవేంద్రునకు వజ్రాయుధమును విశ్వకర్మ చేసియిచ్చెను.

ఏవం శ్రుత్వా రవేర్వృత్తం ప్రచ్ఛూ రోమహర్షణమ్,
ఋషయ స్తుష్టమనసో మహాశ్చర్యకరం తదా. 43

ఇవ్విధముగా ఆశ్చర్యమగు సూర్యుని వృత్తాంతమును రోమహర్షణుఁడు చెప్పఁగా మహర్షులు విని సంతసించి తిరిగి యా రోమహర్షణునిఁ బ్రశ్నించిరి.

సూర్యపుత్ర కథాం శ్రోతుం పరం కౌతూహలం హి నః,
యమస్య శాపముక్తిం చ వద న స్సూత సత్వరమ్. 44

ఓ రోమహర్షణుఁడా! సూర్యపుత్రుల కథనుఁగూడ మాకు విన కుతూహల ముండుట వలన జెప్పుము. మఱియు యమునకు ఛాయాదేవి వలన శాపము కలిగెనని చెప్పియుంటివి. శాపవిముక్తి యతనికి నెట్లయ్యెనో యావృత్తాంతమును గూడఁ జెప్పుమని మహర్షులు సూతునిఁ బ్రశ్నించిరి. (సూతునకే రోమహర్షణుఁడని నామాంతరము).

సూతః :

ఆరాధయ న్మహాదేవం లోకపాలత్వ ముత్తమమ్,
పితౄణా మాధిపత్యం చ శాపమోక్షం యమస్తథా,
లబ్ధవా న్దేవదేవస్య ప్రసాదా చ్ఛూలపాణినః. 45½

సూతుడిటులఁ జెప్ప నారంభించెను. ఓ మహర్షులారా! యముఁడు ఛాయాదేవివలన శపింపఁబడి యాశాపముచే నొకపాదము క్రుళ్లి పడిపోగా దుఃఖితుడై పరమేశ్వరుని గూర్చి చిరకాలము తపము చేసి యా పరమేశ్వరుని యనుగ్రహమును సంపాదించుకొని శాపవిముక్తినిఁ బొంది తిరిగి పడిపోయిన పాదమును బొందుటయే కాక యుత్తమ మగులోకపాలకత్వమునుగూడ నా పరమేశ్వరుని యనుగ్రహమువలనఁ బొందగల్గెను.

ఛాయాదేవీసుతో యోఽసౌ ద్వితీయః కథితో మనుః,
పూర్వజన్మ సవర్ణోఽసౌ సావర్ణి స్తేన కథ్యతే. 46½

ఛాయాదేవి యందు సూర్యున కుద్భవించిన రెండవమనువు, సంజ్ఞాదేవి పుత్రుఁడగు వైవస్వత మనువుతో సమానవర్ణము గలవాఁడగుటచేతను సావర్ణి మనువని పిలువఁబడుచుండెను. (ముందువచ్చు మన్వంతరము సావర్ణి మన్వంతరమే).

శనిర్గ్రహత్వం యమునా నదీరూపం తథాఽభజత్,
వైవస్వతమనో ర్వృత్తం వదేయం శృణుత ద్విజాః. 47½

ఓ మహర్షులారా! ఛాయాపుత్రుఁడగు శనైశ్చరుఁడు తపోబలముచే నవగ్రహములలో నొక గ్రహమగుటనుఁ బొందెను. సూర్యుని వలన సంజ్ఞాదేవియందు జనించిన యమున నదీరూపము నొంది లోకోపకారిణి యయ్యె. సూర్యపుత్రులలో వైవస్వతమను వృత్తాంతమును జెప్పెదను. సావధానులై వినుఁడని సూతుఁడు శౌనకాది మహర్షులకుఁజెప్పెను.

ఇత్యాశ్చర్య రామాయణే ప్రథమ సర్గ స్సమాప్తః

అశ్చర్య రామాయణమున ప్రథమసర్గము సమాప్త మయ్యెను.

ద్వితీయ సర్గః - రెండవసర్గము

*వైవస్వత మనుం భూమ్యాః పాలనేఽజో నియుక్తవాన్,
తస్య శ్రద్ధా మనోః పత్నీ పతిభక్తిరతాఽఽవ సత్. 1

బ్రహ్మదేవుఁడు సూర్యపుత్రుఁడైన వైవస్వత మనువును, భూపరిపాలనమునకు నియోగించెను. అతఁడు బ్రహ్మచే నియమింపఁబడి భూమండలమును ధర్మముగాఁ బరిపాలించుచుండెను. ఆ వైవస్వత మనువునకు శ్రద్ధయనెడి భార్య కలదు. అమె పతిభక్తి కలదై యుండెను.

అయోధ్యా నిర్మితా తేన పాతి భూమిం స తస్థితః,
ఏకదా స మనుర్యష్టు ముద్యుక్తో గురు మబ్రవీత్. 2

ఆ వైవస్వతమను వయోధ్యయను పత్తనమును నిర్మింపజేసి యచ్చట నుండి రాజ్యపాలనము చేయుచుండెను. వైవస్వతమనువు ఒకానొకపుడు యజ్ఞమునుఁ జేయఁ దలచి గురువగు వసిష్ఠునితో నిటుల బల్కెను.

యజ్ఞం కర్తుమనా శ్చాహం త్వయాఽఙ్గీక్రియతే యది. 2 ½

ఓ గురువర్యా! నీవంగీకరించితివేని నేనొక యజ్ఞమునుఁ జేయఁదలఁచితి ననెను.

అత్ర తీర్థం పరం నాస్తి నాస్తి శ్రేష్ఠా మహానదీ,
ఆనయస్వ నదీం రమ్యాం మానసాత్పాతకాపహామ్. 3 ½

అపుడు వసిష్ఠుఁడిట్లనియెను. ఓ రాజా!నీవు యజ్ఞమునుఁజేయఁబూనుట నాకు సంతసమే కాని ఇచ్చట మహానది కాని, తీర్థము కాని లేదయ్యే. (యజ్ఞము మహానదీ ప్రాంతమునఁజేసినచో మహాఫల ప్రదమని యాశయము). కాన మహాపాపహరమగు నొక రమ్యమగు నదిని మానస సరోవరము నుండి తీసికొని రమ్మనెను.

తద్గురో ర్వచనా ద్రాజా మనుర్వైవస్వతో మహాన్,
• రణత్కృత్య మహచ్చాపం సందధే శర ముత్తమమ్. 4½

---

* వాయు పురాణే 85 అధ్యాయే శివరామాయణే చ.

వసిష్ఠుని వాక్యమును విని వైవస్వతమనువు ధనుష్టంకారముఁజేసి యా ధనువు నందు బాణమును సంధించి విడిచెను.

స శరో మానసం భిత్వా తస్మాన్నిష్కాస్య తాం నదీమ్,
అయోధ్యా మానయామాస పంథానం దర్శయన్నివ. 5 ½

ఆ బాణము మహావేగముగా మానస సరోవరమును భేదించి యా సరోవరమునుండి యొకనదిని బయలుదేరఁదీసి మార్గమునుఁజూపుచున్నది వలె నయోధ్యాపురికిఁదీసికొని వచ్చెను.

ఆనీతా సా శరేణైవ శరయూ శ్చేతి కథ్యతే,
సరోవరాత్సముద్భూతా సరయూ శ్చేతి కేచన. 6 ½

ఆ నది శరముచేఁ (బాణముచే) దీసికొనిరాబడినది కాన శరయూనది యని చెప్పఁబడుచున్నది. మఱికొందఱు మానససరోవరము నుండి యుత్పత్తిగలది కాన సరయూ నది యని చెప్పుదురు.

అథాకరో త్పుత్రకామః పరమేష్ఠిం ప్రజాపతిః,
తత్ర శ్రద్ధా దుహిత్రర్థం హోతారం సమయాచత,
తేన హోత్రపచారేణ కన్యేళానామ సాఽభవత్. 7-8

అనంతరము వైవస్వతమనువు పుత్రకాముఁడై పుత్రకామేష్టినిఁజేసెను.ఆ యాగమున వైవస్వతమనువు భార్యయగు శ్రద్ధాదేవి, హోతను తనకుఁబుత్రిక కలుగు నటుల హోమమునుఁజేయవలయునని ప్రార్థింపఁగా నాహోతయును, శ్రద్ధాదేవి కోరిక ననుసరించి మిత్రావరుణులకు హవిర్భాగముల నిచ్చునపుడు పుత్రిక కలుగఁజేయుఁడని ప్రార్థించగా, నా దేవతలు నవ్విధముననే యనుగ్రహించిరి. ఇవ్విధమున హోత యపచారము చేతఁబుత్రునకు బదులు పుత్రిక జన్మించెను. (ఆమెకు, ఇళ యని పేరు).

మిత్రావరుణయో రాసీ త్ప్రసాదాత్పురుష స్త్విళా. 8 ½

వైవస్వతమనువు, తనకుఁ బుత్రుఁడు పుట్టుటకుఁ జేసిన పుత్రకామేష్టివలనఁ బుత్రిక యెట్లు కల్గెనని విచారించి తెలిసికొని తిరిగి

---

1. వాయు పురాణే 85 మహారామాయణేచ బ్రహ్మాండేచ.

మిత్రావరుణులను (బ్రార్థింప(గా వార లనుగ్రహించి ఇళయను నాకన్యను దిరిగి పురుషునిగా జేసిరి.

*సుద్యుమ్న ఇతి విఖ్యాత స్త్రిషు లోకేషు పూజితః,
గత్వా శరవనం తత్ర పునః స్త్రీరూప మాప సః. 9 ½

* ఆ పురుషు(డు సుద్యుమ్ను(డను నామముతో(దిలోకములయందు బ్రసిద్ధు(డై యొకానొకపుడు వేట కరణ్యమున కేగి యశ్వముచే బహుదూరము తీసికొని పో(బడి శరవనమను నొక వనమును(జేరెను. ఆ వనమును(బ్రవేశించుట తోడనే తన పురుష రూపము పోయి తిరిగి సుద్యుమ్నుడు స్త్రీ రూపమును(బొందెను.

బుధస్యాశ్రమ మాసాద్య మైథునాయోపమంత్రితా
సోమ పుత్రాద్బుధాచ్చాస్యా ఐరోజజ్ఞే పురూరవాః 10 ½

సుద్యుమ్నుడు పైవిధముగ స్త్రీరూపము నొంది యచ్చటచ్చట సంచరించుచు బుధుని యాశ్రమమును(జేరి బుధునిచే(గామ క్రీడలకు(

వ్యా* సుద్యుమ్న ఇతి సుద్యుమ్నస్య పునః స్త్రీరూపత్వ ప్రాప్తేః కారణం మత్స్యపురాణే 1అధ్యాయే ప్రతిపాదితం|| తథాహి రమతే యత్ర దేవేశః శంభు స్సోమార్థశేఖరః ఉమయా సమయస్తత్ర పురా శరవ నేకృతః|| పుంనామ సత్త్వం యత్కించి దాగమిష్యతి తే వనే| స్త్రీత్వ మేష్యతి తత్సర్వం దశయోజన మండలే అజ్ఞాత సమయో రాజా ఇలశ్శరవనే పురా, స్త్రీత్వ మాప విశన్నేవ బడబాత్వం హయస్తథా ||ఇతి||

*సుద్యుమ్ననకు(దిరిగి స్త్రీరూపము కలుగుటకు(గల కారణము మత్స్యపురాణమున పదునొకండవ యధ్యాయమున(జెప్పబడినది (ఏమన) చంద్రశేఖరు(డగు శంకరు(డు పార్వతీదేవితో నొకపుడు శరవనము నందు గ్రీడించుచుండగా(గొందరు మహర్షులు పార్వతీ పరమేశ్వరుల సందర్శనమున కచ్చటకు రాగా(బార్వతి లజ్జితురాలై యావనమునకు గ్రింది విధముగా శాపమిచ్చెను."దశయోజన విస్తీర్ణముగల (పదియామడల చతురముగల) శరవనమునకు నే పురుషజంతువైనను(బ్రవేశించినచో స్త్రీరూపమును(బొంద(గల"దని.సుద్యుమ్ను(డు పార్వతీ శాపవృత్తాంతము నెఱు(గక యవ్వనమున(బ్రవేశించి స్త్రీ రూపము నొందెననియు సుద్యుమ్ను(డెక్కిన గుఱ్ఱముకూడా వెంటనే యాడు గుఱ్ఱమయినదనియు(జెప్పు(బడినది.

---

1. వాయు పురాణే 85 మహారామాయణేచ బ్రహ్మాండేచ.

ప్రేరేపింపఁబడి యతనితో గలసి సుఖించుచుండగా గొంతకాలమునకు నామెకు బుధుని వలన నొక కొమరుఁడు కల్గెను.అతడే పురూరవుఁడని పిల్వఁబడుచుండెను. (ఇతని వలననే చంద్ర వంశ మభివృద్ధినిఁ జెందెను.)

తతః పుంస్త్వాభిలాషా చ్చ మునిభి శ్చ ప్రసాదితా,
పునః పుంస్త్వం గతా నారీ స్త్రీపౌర్వ్యాద్రాజ్యభాఙ్నహి,
వసిష్ఠ వచనా చ్చాసీ త్ప్రతిష్ఠానపురే తు సః. 11-12

ఇళ యను పేరుతో నామె యాబుధుని గృహమునందుండి పురూరవుఁడు కలిగిన పిమ్మట బురుషరూపము బొందఁదలఁచి,యచ్చటి మహర్షులను బ్రార్థింపఁగా నామహర్షుఁ లనుగ్రహించిన కారణమునఁదిరిగి యామె పురుష రూపమును బొందెను. కాని యతఁడు మొదట స్త్రీరూపముతో జనించిన హేతువుచే రాజ్యార్హుఁడు కాఁడయ్యె.వసిష్ఠుఁడు చెప్పిన కారణమున ప్రతిష్ఠానగరమును మనువు నిర్మింపజేసి, సుద్యుమ్నున కీయగా నచ్చటనే, యతఁడు నివాసముండెను.

క్షువతశ్చ మనోః పశ్చా దిక్ష్వాకు రభినిస్సృతః,
స తు రాజ్యాభిషిక్తస్స న్పాలయామాస మేదినీమ్. 13

అనంతర మొకానొక దినమున వైవస్వత మనువు తుమ్ముచుండగా దైవసంకల్పముచే నొక శిశువు జన్మించెను. (అనఁగా తుమ్మినపుడు లోపలి నుండి బయల్వెడలెను. ఆ హేతువు వలననే ఇక్ష్వాకు వని వానికి నామకరణము చేసిరి) ఆ ఇక్ష్వాకువు రాజ్యాభిషిక్తుఁడై భూమిని ధర్మముగా బరిపాలించుచుండెను.

మంత్రిష్వాధాయ వై రాజ్యం చకార సుమహత్తపః,
సాక్షాత్కృత్య హరి స్తస్య దదౌ శ్రీరంగమందిరమ్. 14

ఇట్లు కొంతకాలము రాజ్యమును పరిపాలించి, ఇక్ష్వాకువు రాజ్యమును మంత్రుల కప్పగించి వనమున కేగి గొప్ప తపస్సు చేసెను.శ్రీహరి ప్రత్యక్షమై, యతనికి శ్రీరంగమందిరమును పూజానిమిత్త మొసంగెను.

సప్త ద్వీపవతీం భూమిం సశైల వనకాననామ్,
పాలయామాస ధర్మాత్మా పూర్వైనుష్ఠిత మార్గతః. 15

---

1. వాయు పురాణే 85 అ.

పిమ్మట తిరిగి వచ్చి మనుపుత్రుఁడైన యిక్ష్వాకువు, పర్వతారణ్యా సహితమును సప్తద్వీపయుతమునగు భూమినిఁబూర్వుల మార్గము ననుసరించి ధర్మముతోఁబాలించుచుండెను.

తస్య పుత్రశతం హ్యాసీ దిక్ష్వాకోస్తు మహాత్మనః,
తేషాం విచిత్ర చరితా వికుక్షిర్నిమిదండకౌ. 16

అతనికి నూర్గురు పుత్రులు గల్గిరి. ఆ నూరుగురు పుత్రులలో విచిత్ర చరిత్రము గలవారలు ముప్వురుండిరి. (వికుక్షి, నేమి, దండుఁడు అనువారులు)

శకుని ప్రముఖా స్తస్య పుత్రాః పంచాశతస్తు తే,
ఉత్తరాపథ దేశస్య రక్షితారో మహీక్షితః,
శేషా స్తస్య సుతా రాజ్ఞః దక్షిణాపథరక్షిణః. 17½

ఆ పుత్రులలో శకుని మొదలగు నేఁబదిమంది పుత్రు లుత్తరదేశమును బరిపాలించుచుండిరి.మిగిలిన వారిలో నలుబది యేడుగురు దక్షిణ దేశమును బరిపాలించుచుండిరి.

తేషాం జ్యేష్ఠో వికుక్షిస్తు గుణైః శ్రేష్ఠోఽ వసత్తథా. 18

ఇక్ష్వాకు పుత్రులలో జ్యేష్ఠుండగు వికుక్షి, గుణగణముచే శ్రేష్ఠుఁడై యుండెను.

ఇక్ష్వాకు స్తు వికుక్షిం వై అష్టకాయా మథాఽదిశత్,
మాంస మానయ శ్రాద్ధే త్వం మృగాన్హత్వా మహాబల. 19

ఇక్ష్వాకు మహారా జొకప్పు డష్టకా శ్రాద్ధమును జేయఁదలచి,వికుక్షిని మాంసమును దెచ్చుటకు నియమించెను.

స గత్వా మృగయాం కృత్వా మృగాన్ హత్వా శ్రమాన్వితః,
భుక్త్వాచ శశకం తత్ర వికుక్షి ర్గృహమాగతః. 20

అతఁడు తండ్రిచే నియమింపఁబడి,వేటకుఁబోయి, శ్రాద్ధార్హములగు మృగములను గొన్నిటిని జంపి, శ్రమచే నొకచోట విశ్రమించి క్షుద్బాధచే నొక కుందేటి మాంసమును భుజించి, పిమ్మట గృహమునకు వచ్చెను.

అగతే తు వికుక్షౌ తు సమాంసే స నరాధిపః,
వసిష్ఠం చోదయామాస మాంసం వై ప్రోక్ష్యతామితి. 21

ఇట్లు వికుక్షి, మాంస సహితముగా గృహమునకు రాఁగా నిక్ష్వా కుఁడు తన గురువగు వసిష్ఠునితో, మాంసమును బ్రోక్షించవలసినదిగాఁ జెప్పెను.

స దృష్ట్వోపహతం మాంసం క్రుద్ధో రాజాన మబ్రవీత్,
క్షుద్రేణోపహతం మాంసం పుత్రేణ తవ పార్థివ. 22

అవ్వసిష్ఠుఁడు వికుక్షిచే దీసికొని రాబడిన మాంసమును జూచి యాగ్రహించి రాజుతో నిట్లనెను. ఓ రాజా! క్షుద్రబుద్ధిగల నీ పుత్రునిచే మాంస మపవిత్రముగాఁజేయఁ బడినది.

శశభక్షణతోఽభోజ్యం తవ మాంసం మహాద్యుతే,
శశో దురాత్మనాఽనేన భక్షితో యేన వై నృప,
శశాద ఇతి లోకేస్మి న్నాఖ్యాతశ్చ భవేదయమ్. 23½

ఓ రాజా!దురాత్ముఁడగు నీ పుత్రునిచే నొక చెవులపిల్లిమాంసము భక్షింపఁబడిన కారణమున, ఈ మాంసము భుజింపఁదగని దయ్యెను. ఇతఁడు లోకమున శశాదుఁడను నామముతోఁజెప్పఁబడును.

ఇక్ష్వాకుస్తు తతః క్రుద్ధో వికుక్షి మిద మబ్రవీత్. 24

ఇక్ష్వాకువు పిదపఁ గోపముతో దన పుత్రుఁడగు, వికుక్షిని గూర్చి యిటుల పలికెను.

పితృకర్మణి నిర్దిష్టో మయా త్వం మృగయాం గతః,
శశం భక్షయసేఽరణ్యే నిర్ఘృణః పూర్వమద్యసు. 25

ఓరి నీచుఁడా! పితృకర్మ నిమిత్తమై నాచే నియోగింపఁబడి నీ వరణ్యమున కేగి మృగములను వేటాడి యొక శశమాంసమును భక్షించి, లజ్జవిడచి, యెటుల సంచరించుచుంటివి?

1.ఇక్ష్వాకోస్తు వికుక్షిర్హి శశాదశ్చ స ఏవ హీతి, ఆనంద రామాయణే చ.

తస్మా త్పరిత్యజామి త్వాం గచ్ఛ త్వం స్వేన కర్మణా,
ఏవ మిక్ష్వాకునా త్యక్తో వసిష్ఠేన నివారితః. 26

నీవిచట నుండదగవు. కాన నిన్ను బరిత్యజించితిని. నీదుష్కృత్యముచే, నీవెచ్చటికైనను బొమ్మని పుత్రుని, నిక్ష్వాకువు పరిత్యజింపగా, వసిష్ఠ మహర్షి నివారించెను.

*[1]ప్రజాసంక్షోభ కరణా దిక్ష్వాకు ర్దండ మత్యజత్,
పిత్రా నిష్కాసితో దండః వనం గత్వాఽటవీజనాన్,
వశీకృత్య స్వయం తేషాం ప్రభుభూత స్సమావసత్. 27 ½

ఓ మహర్షులారా! ఇక్ష్వాకు పుత్రులలో విచిత్ర చరితము గల ముష్వురలో వికుక్షి చరిత్రముఁ జెప్పితిని. దండుఁడను వాని వృత్తాంతముఁ జెప్పెదను వినుఁడు. దండుఁడను నిక్ష్వాకుపుత్రుఁడు ప్రజలను హింసించుచుండుట వలన పుత్రుఁడగు దండుని తనదేశము నుండి యిక్ష్వాకువు వెడలఁగొట్టెను. ఇట్లు వెడలఁగొట్టఁబడి దండుఁడు వనమున కేగి యచ్చటి యడవిజనులతోఁ

---

*ప్రజా సంక్షోభ ఇతి-- దండోనామ కశ్చి దిక్ష్వాకు సుత, స్తత్పుత్ర శతాంతర్గత ఏవాసీత్, తస్య ప్రజానాం పీడాకరత్వాత్, స తు పిత్రా నిష్కాసితః కస్మింశ్చిద్వనే త్వాటవికై. ర్మిళిత్వా తేషా ముపరి ప్రభుర్భూత్వా క్రమేణ రాజ్యమపి సంపాద్య, స్థితస్స న్కదాచన శుక్రకన్యాం బలాత్కృతవాన్. తత్పితృశుక్రశాపా త్సప్తాహ పర్యంతం తద్రాజ్యే మృద్వృష్టి పతనా త్సర్వం తద్రాజ్యం వినష్ట మభవత్.క్రమేణ వనమప్యభవత్. తదేవ దండకారణ్యమితి లోకే ప్రథితమితి. దండ ఏవ దండక ఇతి వ్యవహృతిః.

*దండుఁడను వాఁడు ఇక్ష్వాకుపుత్రుఁ డొకఁడుండెను. అతఁడు నూర్గురు పుత్రులలో నొకఁడైయుండెను.ఆ దండుఁడు ప్రజలను బాధించుచుండుట వలన నిక్ష్వాకువతనిని దేశమునుండి వెడల గొట్టెను. అతఁడు వనమునకేగి యాటవికులతోఁగలసి వారలకుఁబ్రభువై క్రమముగా రాజ్యమును సంపాదించియుండి యొకానొకపుడు శుక్రాచార్యుల కొమరితను బలాత్కరించి యామెతండ్రి యగు శుక్రునిశాపము వలన నేడు దినములు మట్టి వాన కురియగా హనిరాజ్య మంతయు నష్టమయ్యెను. క్రమముగా నా ప్రదేశమంతయు నరణ్య మయ్యెను. అదియే దండకారణ్యమని లోకమున బ్రసిద్ధ మయ్యెను. దండునకే దండకుఁడని వ్యవహారము.

1.విష్ణుపురాణే.

జెలిమి జేసి వారలను స్వాధీనముఁ జేసికొని తాను వారలకుఁ బ్రభువుగా నుండెను.

సంపాద్య రాజ్యం గహనే స్థితస్స న్నేకదా తు సః,
శుక్ర కన్యాం తపస్యంతీం దృష్ట్వా మోహవశం గతః. 28½

అతఁడు గొంత రాజ్యమును సంపాదించి పరిపాలించుచు నొకానొకప్పుడు వనమునఁ దపముఁ జేయుచున్న శుక్రాచార్యుని కొమరితనుఁ జూచి మోహాంధు డయ్యెను.

బలాత్కృత్య చ తాం దండః శప్తస్తద్గురుణాఽభవత్,
శుక్రశాపాత్తు తద్రాజ్యం వినష్ట మభవ ద్ద్రుతమ్,
తదేవ దండకారణ్య మిత్యద్యాపి ప్రథాం గతమ్. 29-30

ఆ దండుఁడు శుక్రకన్యకను బలాత్కరింపఁగా నామె తండ్రితోఁ జెప్పగా నా శుక్రుడు దండుని నిటుల శపించెను. ఓదండుఁడా! నీ రాజ్యము ఏడు దినములు మట్టివాన కురిసి నష్టమగుఁగాక ,నీవును నశించెదవుగాక``ఇట్లు శుక్రశాపమువలన దండుఁడు నిజరాజ్యముతోఁగూడ నశించెను.నష్టమైన దండక రాజ్యప్రదేశ మరణ్యమయ మగుటచే దండకారణ్యమని ప్రసిద్ధి నొందెను. దండునకే దండకుఁడనియు నామాంతరము కలదు.

[1]నిమిర్నామ మనోః పౌత్రః వికుక్షే రనుజస్తు యః,
స శాపేన వసిష్ఠస్య విదేహ స్సమపద్యత. 31

ఇక్ష్వాకు పుత్రులలో నిమియను రాజు వసిష్ఠుని శాపముచే విదేహుఁ డయ్యెను. (దేహము లేని వాఁడయ్యెను).

* నిమిరితి - ఇక్ష్వాకుసుతానాం మధ్యే త్రయో విచిత్ర చరితా, ఇతి ప్రథమత ఋక్తమ్. ఏకః వికుక్షి, ద్వితీయో దండః, తృతీయః నేమిరితి. ద్వయోర్వృత్తాంత ముక్త్వా, తార్తీయీకం బ్రవీతి. నేమి స్సర్వదా యజ్ఞాదీ న్కుర్వన్నాసీత్. ఏక వారం నేమి స్స్వగురుం వసిష్ఠ ముపసృత్య యాగం కారయే త్యువాచ. స గురుస్తు, ఇతః పూర్వమేవ యాగం కృతవానసి, పున రిదానీమేవ యాగం కరోషిచేత్, యాజకస్య, మమాపి శ్రమ స్సంభవేత్. తస్మాత్కించి త్కాల ముపేక్ష్య, పశ్చాత్కుర్వీత్యువాచ. స నేమిస్తు, ధర్మస్య త్వరితా గతి రితిన్యాయే నాద్యైవ. కర్తుం సముద్యుక్తో ఽహం,

1. వాయు పురాణే 80 అధ్యాయే.

వైవస్వతమనోః పుత్త్రః ఇక్ష్వాకుర్బ్రహ్మణో వరాత్,
దివ్యం యానం సమాసాద్య నారాయణ పరాయణః,
[1]షట్త్రింశచ్చ సహస్రాణి త్వబ్దాన్ రాజ్యం తదాకరోత్. 32½

వైవస్వతమను పుత్త్రుఁడగు నిక్ష్వాకువు పైవిధమున నూర్వురు పుత్త్రులు గలవాఁడై యెల్లప్పుడు భగవద్భజనఁ జేయుచు బ్రహ్మదేవుని వరప్రభావముచే నొక దివ్యవాహనముఁ బొంది దానిపై సంచరించుచు ముప్పదియారువేల సంవత్సరములు రాజ్యపరిపాలనమును జేసి తన పుత్త్రులలో జ్యేష్ఠుఁడగు శశాదునకే రాజ్యము నిచ్చి వైకుంఠము నొందెను.

[2]శశాదో ఉప్యథ ధర్మేణ స్వప్రజాః పరిపాలయన్,
శతహీనాంస్తదబ్దాంశ్చ రాజ్యం కృత్వా దివంగతః. 33 ½

నాన్యథా వక్తవ్యమితి ప్రార్థయామాస. స గురుస్తు నాగంతు మద్యాహ మలమితి యదా వదత్ తదా నేమి రన్యం, గురు మానీయ యాగం కరవాణీ త్యువాచ. తదా వసిష్ఠశ్శశాప త్వం విదేహో భవేతి.

* (నిమి విషయము జెప్పఁబడుచున్నది.)

మను పుత్రులలో ముగ్గురు విచిత్ర చరిత్రులు కలరని ప్రథమమునఁజెప్పఁ బడినది.(1.వికుక్షి 2.దండుఁడు3.నిమి)ఇరువురవృత్తాంతములఁజెప్పి, మూడవ వాఁడగు నిమి వృత్తాంతము చెప్పఁబడుచున్నది. నిమియను రాజు (రాజ్యము బాలించుచు) నెల్లప్పుడు యాగములను జేయుచుండెను. ఒకప్పుడు నిమి తనగురువగు వసిష్ఠుని సమీపించి గురువర్యా! నేను మరల యాగము జేయుటకు సంకల్పించితి, చేయింపుమన నవ్వసిష్ఠుఁడు నిమి రాజోత్తమా! ఇంతకుఁబూర్వము యాగమును జేసి మరల నిప్పుడే యాగముఁ జేసితివేని, యాచకుఁడ నగు నాకును గష్టము గానే యుండును.కాన కొంతకాల ముపేక్షించి యనంతరమున జేయుమనియెను. అపుడు నిమియను రాజు ఇట్లనెను. ధర్మకార్యముఁజేయవలెనని సంకల్పము పొడమినపుడే దానిని నెరవేర్చవలెననెడి యార్యోక్తిచే నేనిపుడే చేయుట కుద్యమించితిని.మఱియొక విధముగాఁజెప్పకుఁడని ప్రార్థింపగా నవ్వసిష్ఠుఁడు నీ విపుడే చేసినచో నేను వచ్చుటకు వీలు కాదనఁగా నిమి చక్రవర్తి మఱియొక పురోహితు నేర్పఱచుకొని యజ్ఞముఁజేసెదనని వసిష్ఠునితోఁ జెప్పెను. అపుడు వసిష్ఠుఁడు కోపగించి నీవు విదేహుఁడ వగుమని శపించెను.

---

1. భవిష్యత్ పురాణే ప్రతిసర్గ పర్వణి 1. అధ్యాయే.
2. శశాదస్య రాజ్యపాలన (35900) కాల ఇతి భవిష్యే

*శశాదస్య తు దాయాదః కకుత్స్థోనామ వీర్యవాన్,
[2]ఇంద్రస్య వృషభూతస్య కకుత్స్థస్తేన సస్స్మృతః,
[3]కకుత్స్థేన కృతం రాజ్యం శతహీనం తదబ్దకమ్ 34-35

శశాదుని పుత్త్రుడు వీరుడైన పురంజయుడు కకుత్స్థుడను పేర తండ్రికంటె నూరుసంవత్సరములు తక్కువగా పరిపాలించెను. వృషభరూపుడైన ఇంద్రుని మూపున నిల్చి యుద్ధము చేయుటచే పురంజయుడు కకుత్స్థుడని చెప్పబడెను.

---

* వికుక్షే రేవ శశాద ఇతి నామాంతర మితి పూర్వం ప్రతిపాదితం. తస్య పుత్రః పురంజయః తస్యైవ కకుత్స్థ ఇతి నామాంతరం కర్మణా సమభూదిత్యత్రప్రమాణ మానంద రామాయణాదికం. తథాహి వికుక్షేస్తు కకుత్స్థశ్చ పున ఏవాత్ర పురంజయ ఇతి "పరంతు కకుత్స్థ ఇతి నాను పురంజయస్య కథమాగత మిత్యత్ర బ్రహ్మాండ వాయులింగ పాద్మాదిషు తత్రప్రతిపాదితం. తథాహి॥ ఏకదా దేవదానవానాం సమరే దేవాః పరాభూతా హరిం శరణమాగతా స్సర్వం తస్తై న్యవేదయన్, తదా శ్రీహరి స్తానాహ - భోదేవాః! భూలోకే పురంజయోనామ రాజా >స్తి మత్తేజ స్తస్మిన్ప్రావేశయేయం. తం సహాయం కృత్వా,పునస్సమరం దానవైః కురుత, జయస్సంభ వేదస్త్వితి "తచ్ఛ్రుత్వా మహేంద్ర స్స్వయమేత్య పురంజయం సహాయం వవ్రే. సపురం జయం స్త్వేవ మవోచత్ - మహేంద్ర యది త్వం వృషరూపం ధృత్వా, వాహన భూత స్స్యాచ్చేత్తదా సమాగచ్ఛేయ మహమితి మహేంద్రో ఽపి తదైవాభవత్. తదా పురంజయః వృషభూతస్య మహేంద్రస్య కకుది స్థిత, స్సమరే దానవా న్నిహత్యాగతః ,తస్మాత్కకుత్స్థ ఇతి గౌరవనామ సమభూత్. ఏవం పురంజయస్య కకుత్స్థ ఇతి నామాంతరం" న తు కకుత్స్థస్స్వపి తు శతహీనాన్ పూర్వోక్తాబ్దాన్ రాజ్యం కృతవానితి.

పై వికుక్షికే శశాదుడని మారుపేరని ముందే చెప్పబడినది. అతని పుత్త్రుడే పురంజయుడు. అతనికే కకుత్స్థుడని నామాంతరముగా కారణాంతరముచే కలిగినదని ఆనందరామాయణ ప్రమాణ మున్నది. అదెట్లనగా - వికుక్షికే కకుత్స్థుడు అతడే ఇచట పురంజయుడు అయితే కకుత్స్థుడని పురజంయునికెట్లు పేరు కలిగినదో బ్రహ్మాండ వాయు లింగ పాద్మాది పురాణములందు చెప్పబడియున్నది. శశాదుని యనంతరము తత్పుత్రుఁడగు పురంజయుఁడు రాజ్యమునుఁ బాలించెను. అతఁడు రాజ్యమును బాలించు కాలమున దేవదానవులకు యుద్ధము జరిగి యా యుద్ధమున నింద్రాదులు పరాజయము నొంది విష్ణునొద్దకేగి తమ యపజయవృత్తాంతమునుఁ జెప్పికొనఁగా నమ్మాధవుఁడు "పురంజయుఁడను రాజునందు నాశక్తినిఁబ్రవేశపెట్టెదను, మీరు వానిని సహాయునిఁగా గోరి తీసుకు వచ్చి తిరిగి యుద్ధము చేసినచో నా

---

2. శశాదస్యేక్ష్వాకుపుత్రత్వే ఆనందరామాయణం చ ప్రమాణం.
3. కకుత్స్థ రాజ్యపాలన కాలః (35900) ఇతి భవిష్యే.

[1]అనేనాస్తు కకుత్థస్స్యదాయాదః పరికీర్తితః,
శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 36

కకుత్థ్సుని యనంతరము వాని దాయాదుఁడు "అనేనుఁడు" అనే రాజు భూమినిఁ బరిపాలించెను. అతఁడును దనదండ్రికంటె నూరు సంవత్సరములు తక్కువగా - అనఁగా 35700 సంవత్సరములు భూమిపై రాజ్యపాలనము చేసెను.

[1]పృథు రానేనస శ్చాపి శతహీనం తదబ్దకమ్,
రాజ్యం చకార ధర్మేణ స్వప్రజా స్త్వనురంజయన్ 37

రాక్షసులు నశించెదరని చెప్పఁగా నింద్రుఁడు పురంజయుని సహాయునిగాఁగోరెను. అతఁడు మహేంద్రునితో నిటులఁజెప్పెను.నీవు వృషభరూపమును ధరించిన యెడల నీమూపురము మీద నెక్కి యుద్ధమును జేసి రాక్షస సంహారముఁజేసెద నన నందుల కమ్మహేంద్రు డంగీకరించి వృషభరూప మొందఁగా నతని మూపురమునఁ గూర్చుండి యుద్ధముఁజేసి విష్ణ్వంశము తనయందుఁబ్రవేశించి యుండుటచే దానవులను సంహరించెను. అతఁడు పైవిధముగా వృషభ రూపము గల యింద్రుని మూపురము నందుండి యుద్ధముఁజేసి యున్న కారణముచేతఁగకుత్థ్సుఁడని పురంజయునకు నామాంతరము గలిగెను.ఆ కకుత్థ్సుఁడును దన తండ్రిపరిపాలన కాలము కంటె నూరు సంవత్సరములు తక్కువగా అనఁగా ముప్పధి ఐదు వేల యెనిమిది వందల సంవత్సరములు రాజ్యమును బాలించి పిమ్మట స్వర్గస్థుఁడయ్యెను.

***వ్యా॥ అయం పృథు ర్వన్యః వైవస్వత మన్వంతరాంతర్గతః, యేన గోరూపధరా భూమి ర్దుగ్ధా, యేనభువః పృథ్వీతి వ్యవహృతి ర్లోకేసమజని, సచాపరః పృథుః చాక్షుష మన్వంతరీయ ఇతి వాయు పురాణే 62 అధ్యాయే దృశ్యతే. తథాహి**

చాక్షుషస్య నిసర్గేతు సంభూతః కశ్యపాన్వయే
తస్యాన్వవాయే సంభూతః పృథుర్వైన్యః ప్రతాపవానితి.

[2] పృథోః పుత్రః విశ్వ ఇతి లింగపురాణే,
విష్వగశ్వ ఇతి భవిష్యే.

పృషదశ్వ ఇతి వాయౌ భిన్నథా వర్తతే ఏకస్యైవ తాని నామాంతరాణీత్యను సంధేయం ఆర్ద్రకః విశ్వకపుత్ర ఇతి లింగపురాణే భవిష్యే చ వర్తతే.

---

1 అనేన సః పాలనకాలః (35700) ఇతి భవిష్యే.

1 వాయు పురాణే 85 అధ్యాయే భవిష్య పురాణే ప్రతిసర్గే రాజ్యకాలనిర్ణయశ్చ

*1 పృథోః రాజ్యపాలన కాలః, సం॥ 35600.

అనేనసుని పుత్రుఁడగు పృథువు తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా 35600) సంవత్సరములు ప్రజలను సంతోషపెట్టుచు ధర్మముగా రాజ్యమును బాలించెను.

[2]తస్మాజ్జాతో విశ్వకశ్చ శతహీనం తదబ్దకమ్,
రాజ్యం చకార ధర్మేణ త్వా సముద్రాం మహీమిమామ్. 38

పృథు పుత్రుఁడగు విశ్వకుఁడును జతుస్సముద్ర పర్యంతము గల భూమి నంతను ధర్మముగాఁబరిపాలించెను. అతని రాజ్యపాలనకాలము తండ్రికంటె నూఱుసంవత్సరములని యెఱుంగనగును.

[3]తదాత్మజ స్త్వార్ద్రకో ఽపి శతహీనం తదబ్దకమ్,
ఆసముద్రక్షితీశానో పాలయామాస ధర్మతః. 39

విశ్వకుని పుత్రుఁ డగునార్ద్రకుఁడును దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (35400సం||) సముద్ర పర్యంతకమైన రాజ్యమును ధర్మముగా ఁబాలించెను.

యువనాశ్వస్తత్సుతశ్చ [1]శతహీనం తదబ్దకమ్,
రాజ్యం కృత్వా దివం యాతః ధర్మతః పాలయ న్ప్రజాః 40

అర్ద్రకుని పుత్రుఁడగు యువనాశ్వుఁడు తండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగ (అనగా 35300 సం||) రాజ్యమునుఁ బాలించి స్వర్గస్థు డయ్యెను.

---

* వైవస్వతమన్వంతరాంతర్గతుఁ డగు నీపృథువు వేఱని యెఱుఁ గునది. ఏపృథువువలన భూమికి పృథివి యని వ్యవహారము కల్గెనో, గోరూపమును ధరించిన భూమియందు సర్వౌషధులను నేపృథువు పితికెనో యా పృథువు చాక్షుషమన్వంతరాంతర్గతుఁడని వాయు పురాణమున 62వ అధ్యాయమున జెప్పబడినది. (ఏమన) చాక్షుష మన్వంతరమునందు కశ్యపవంశీకుఁడగు వేనుఁడు అను రాజుయొక్క దక్షిణ హస్తమును మథించగాఁబుట్టిన పృథువు చక్రవర్తియు మహాప్రతాపవంతుఁ డొకఁడు కలఁ"డని.

---

2 విశ్వకపాలన కాలః......సం|| 35500
3.ఆర్ద్రక పాలన కాలః ....సం|| 35400

---

1. వాయౌ 88 అధ్యాయే అనంద రామాయణేచ వంశక్రమో ఽస్తి లింగపురాణే 65 అధ్యాయే చ||
1. యువనాశ్వరాజ్యకాలః సం|| 35300,

శాబస్తిః పాలయామాస 2శతహీనం తదబ్దకమ్,
ఆసముద్రక్షితిం ధర్మా చ్ఛాబస్తీ యేన నిర్మితా. 41

యువనాశ్వ పుత్రుఁడగు శాబస్తి యనురాజు తనపేరుతో శాబస్తి యను పత్తనమును నిర్మింపఁజేసి సముద్రపర్యంతకమైన భూమిని ధర్మముతో బాలించెను. అతని రాజ్యపాలన కాలము 35200 సంవత్సరములని యెఱుఁగనగు.

ఉదయా దస్తపర్యంతం తైర్నృపై ర్భూమిమండలమ్,
భుక్తం నీతిపరై ర్భూపైః శ్రావస్తేన చ భూతలే. 42

ఇక్ష్వాకు వంశీయులగు రాజులందఱును నీతితో నుదయాద్రి మొదలుకొని యస్తాద్రి పర్యంతము భూమినిఁ బాలించిన విధముననే శాబస్తియును భూమండలమును ఉదయాద్రి మొదలుకొని యస్తాద్రి పర్యంతము పరిపాలించెను. శాబస్తికి శ్రావస్తుఁడనియు నామాంతరమని యెఱుఁగనగును.

శ్రావస్తస్య తు దాయాదః బృహదశ్వో మహాయశాః,
***3 శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 43**

శాబస్తి పుత్రుఁడగు బృహదశ్వుఁడు మహాకీర్తిని సంపాదించి తండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా 35100 సంవత్సరములు) రాజ్యమును బాలించెను.

***కువలాశ్వం స్వపుత్రంతు శూరముత్తమ ధార్మికమ్,**
బృహదశ్వోఽభ్యషించ త్తం తస్మిన్రాష్ట్రే నరాధిపః,
పుత్రసంక్రామిత శ్రీకః వనం గంతు మియేష సః. 44½

బృహదశ్వ మహారాజు తన పుత్రుఁడును, శూరుఁడును, ధార్మికుఁడునగు కువలయాశ్వునిఁ బట్టాభిషిక్తునిఁగాఁ జేసి పుత్రునకు రాజ్యలక్ష్మిని సంక్రమింపజేసి తపస్సుఁజేసికొనుటకు వనమునకు పోవ నిశ్చయించెను.

---

2. శాబస్తి రాజ్యకాలః సం||-32200,

3. బృహ దశ్వరాజ్యకాలః సం||-35100,

సర్వేషాం రాజ్ఞాం రాజ్యపాలన కాలనిర్ణయస్తు భవిష్య పురాణే ప్రతిసర్గే లిఖితః తమనుసృత్యైవ మయాత్రలిఖ్యతే.

* వాయు పురాణే 88 అధ్యాయే.

బృహదశ్వం మహారాజం శూర ముత్తమధార్మికమ్,
[2]ఉత్తంకస్తు ప్రయాంతం తం బ్రహ్మర్షిః ప్రత్యవారయత్. 45½

తపోవనమునకుఁబోవుచున్నట్టియు, ధార్మికుఁడును, మహాశూరుఁడునగు బృహదశ్వ మహారాజు నొద్దకు ఉత్తంక మహర్షి వచ్చి తపోవనమునకు బోవ నుద్యుక్తుఁడైన యా బృహదశ్వ మహారాజును వారించి యిటులఁబల్కెను.

ఉత్తంకః :
భవతా రక్షణం కార్యం తత్తావత్కర్తుమర్హతి,
నిరుద్విగ్నస్తపః కర్తుం న హి శక్నోమి పార్థివ. 46½

ఓ బృహదశ్వుఁడా! నేను నిర్భయముగాఁదపము చేసికొనుటకు వీలులేకుండా నున్నందున నీవు నా యాశ్రమమునకు వచ్చి రక్షణము చేయవలయును. కానఁదపోవనమునకుఁబోవఁజనదు.

మమాశ్రమ సమీపేషు సమేషు మరుధన్వసు,
సముద్రో వాలుకాపూర్ణః తత్ర తిష్ఠతి భూపతే. 47½

ఓ బృహదశ్వుఁడా! నాయాశ్రమ సమీపమునందు సముద్రసంబంధమగు నిసుకతిప్ప యొకటి యున్నది.

దేవతానా మవధ్యస్తు మహాకాయో మహాబలః,
అంతర్భూమిగతస్తత్ర వాలుకాంతర్హితో మహాన్. 48½

ఆ భూమిలోపల నిసుకచేఁగప్పఁబడి గొప్పశరీరము గలిగి మహా బలవంతుఁడై దేవతలకు నవధ్యుఁడైన దుంధువను పేరు గల వాఁడొకఁడు కలఁడు.

దుంధు ర్లోకవినాశాయ తపఆస్థాయ దారుణమ్,
సంవత్సరస్య పర్యంతే సనిశ్వాసం విముంచతి,
యదాతదా మహీ తత్ర చలతిస్మ సకాననా. 49-50

ఆ దుంధు వనువాఁడు లోకనాశ మగునట్లు దారుణ మగు తపమును జేయుచు సంవత్సరమున కొక పర్యాయము నిట్టూర్పువాయువును వదలుచుండును. అటుల వదలినపుడు భూమి పర్వతారణ్యములతోఁగూడఁ గంపించును.

---

2. బృహదశ్వరాజ్యకాలః సం||-35100,

తస్య నిశ్వాస వాతేన రజఉద్ధూయతే మహత్,
ఆదిత్య పద మావృత్య సప్తాహం భూమి కంపనమ్. 51
సవిస్ఫులింగం సజ్వాలం సధూమమతి దారుణమ్,
తేన రాజన్న శక్నోమి తస్మిన్స్థాతుం స్వ ఆశ్రమే. 52

ఆ దుంధువు వదలిన నిశ్వాసవాయువుచే భూమినుండి గొప్పధూళి బయలుదేరి సూర్యమండలమును వ్యాపించి యేడు దినముల పర్యంతము భూకంపమును జేయుచునే యుండును. మఱియు నాధూళి యగ్నిజ్వాలలతోను, ధూమముతోను నిండి భయంకరమై యున్న కారణముచేతను నేను నాయాశ్రమమునందుఁ దపము ఁజేసికొనఁజాలకుంటిని.

[1]తం వారయ మహాబాహో లోకానాం హితకామ్యయా,
త్వం పాపస్య వధార్థాయ సమర్థః పృథివీపతే. 53
ఏవముక్తస్తు రాజర్షి రుత్తంకేన మహాత్మనా,
కువలాశ్వం సుతం ప్రాదాత్తస్మి న్దుంధుని వారణే. 54
రాజా సంన్యస్త శస్త్రో ఽహ మయం తు తనయో మమ,
భవిష్యతి ద్విజశ్రేష్ఠ దుంధుమారో న సంశయః. 55

మహాశూరుఁడవగు నో బృహదశ్వ మహారాజా! వానిని వధించుటకు నీవు సమర్థుఁడవు కావున లోకహితము కొఱకు వానిని వధింపుమని యుత్తంక మహర్షి బృహదశ్వ మహారాజుతో ఁజెప్పఁగా నా బృహదశ్వుఁడును దుంధువను రాక్షసుని సంహరించుటకుఁ దన పుత్రుఁడగు కువలాశ్వుని నియోగించి యామహర్షితో నిటుల ఁబల్కెను.ఓ యుత్తంక మహర్షీ!నేను శస్త్రసంన్యాసమును జేసియుంటిని కానఁ దిరిగి శస్త్రమును ధరించుట న్యాయము కాదు. కాన నా కుమారుఁడు నీ వెంట వచ్చి దుంధువును సంహరించును.సందియ మొందవలదనెను.

స తం త్వాదిశ్య తనయం దుంధుమారణ కర్మణి,
జగామ పర్వతాయైవ తపసే బృహదశ్వకః. 56

బృహదశ్వ మహారాజు దుంధుమారణమునకుఁబైవిధముగఁదన పుత్రుని నియోగించి యుత్తంక మహర్షి యానతిచేఁ దపోవనమున కేగెను.

---

1. వాయు పురాణే 88 అధ్యాయే.

కువలాశ్వస్తు ధర్మాత్మా పితు ర్వచన మాస్థితః,
సహస్రై రేకవింశత్యా పుత్రాణాం సహ పార్థివః,
ప్రాయా దుత్తంక సహితో దుంధో స్తస్య నివారణే. 57-1/2

ధర్మాత్ముఁడగు కువలాశ్వుఁడును తన తండ్రి యానతిచే దుంధువును సంహారించుటకు నిరువదియొక్క వేల సంఖ్యగల తన పుత్రులతోడను, మహర్షితోడను గూడి దుంధువు తపము చేయుచున్న పశ్చిమ సముద్ర తీరమునకుఁ బోయెను.

త మావిశ త్తతో విష్ణు ర్భగవా న్స్వేన తేజసా,
ఉత్తంకస్య నియోగాత్తు లోకానాం హితకామ్యయా. 58 ½

అపు డా మహర్షియును కువలాశ్వునియందు విష్ణుతేజమును బ్రవేశ పెట్టుటకు విష్ణుమూర్తిని బ్రార్థింపఁగా నా మాధవుఁడును మహర్షి కోరిక ననుసరించి తన తేజమును లోకహితము కొఱకు కువలాశ్వుని యందుఁ బ్రవేశ పెట్టెను.

తస్యపుత్రై ర్భువద్భిస్తు వాలుకాంతర్హిత స్తదా,
దుంధురాసాదిత స్తత్ర దిశ మాశ్రిత్య పశ్చిమామ్. 59 ½

కువలాశ్వపుత్రులు పశ్చిమ సముద్రతీరమునందలి వాలుకా ప్రదేశమును (ఇసుక తిప్పను) ద్రవ్వగా దుంధువను రాక్షసుఁడు కన్పడెను.

సర్వే దుంధుముఖశ్వాసానిలదగ్ధాస్తయ స్సుతాః,
అవశిష్టా దృఢాశ్వస్తు చంద్రాశ్వ కపిలాశ్వకౌ. 60 ½

అప్పుడు దుంధువు దీర్ఘముగా వేడి నిట్టూర్పులను విడువఁగా నానిశ్వాసాగ్నిచేఁ గువలాశ్వపుత్రు లందఱు దగ్ధమైరి. పైవిధముగఁ గువలాశ్వపుత్రులు 21000లో 20997 దగ్ధము కాగా దృఢాశ్వుఁడు, చంద్రాశ్వుఁడు, కపిలాశ్వుఁడు - అను ముగ్గురు మాత్రము మిగిలిరి.

తతస్స రాజాఽతిబలో దుంధుం సంహృతవాం స్తదా, 61
ఉత్తంకశ్చ వరం ప్రాదాత్ తస్మై రాజ్ఞే మహాత్మనే,
అదాత్తస్యాక్షయం విత్తం శత్రుభిశ్చాప్రధృష్యతామ్. 62

పిమ్మట విష్ణు శక్తి గల్గిన కువలాశ్వుఁడు దుంధువను రాక్షసుని సంహారించెను. ఉత్తంక మహర్షియును సంతసించి కువలాశ్వ మహారాజునకు వరముల నిచ్చెను. (ఆ వరము లెవ్వియన ధన మక్షయముగ నుండుటయు, శత్రువుల కజేయుఁ డగుటయు నని యెఱుఁగనగును.).

[1]శతహీనం కృతం రాజ్యం కువలాశ్వేన భూతలే,
దుంధుమార సమాఖ్యాం చ లేభే సకువలాశ్వకః. 63

ఆ కువలాశ్వుఁడు దుంధువును సంహరించిన కారణమున దుంధుమారుఁడని ప్రసిద్ధినొందె. తన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ అనఁగా 35000 సం॥లు రాజ్యమును బరిపాలించెను.

[2]శతహీనం కృతం రాజ్యం తత్పుత్రేణ మహాత్మనా,
దృఢాశ్వేన యథాన్యాయం స్వప్రజాస్స్వభిరక్షితా. 64

ఆ కువలాశ్వుని పుత్రుఁడగు దృఢాశ్వుఁడును యథాన్యాయముగఁ దన ప్రజలను రక్షించుచుఁ దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ 34900 సం॥లు రాజ్యమును బాలించెను.

[3]దృఢాశ్వస్య తు దాయాదః నికుంభస్స్వభవన్నృపః,
సహస్రహీనం రాజ్యం తు కృతం తేన మహాత్మనా. 65

దృఢాశ్వుని దాయాదుఁడు నికుంభుఁడను రాజును పైవానికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (33900సం॥) రాజ్యమును పాలించెను.

[4]నికుంభస్య చ దాయాదః సంహతాశ్వోఽభవ న్నృపః,
సహస్రహీనం రాజ్యం తు కృతం తేన చ భూతలే. 66

నికుంభుని దాయాదుఁడగు సంహతాశ్వుఁడను రాజు పైవాని కంటె నూరు సంవత్సరములు తక్కువగ (32900 సం॥) భూమిని పాలించెను.

[5]సంహతాశ్వసుత శ్చాభూత్ రణాశ్వ ఇతి విశ్రుతః,
సహస్రహీనం రాజ్యం తత్కృతం తేనాపి భూతలే. 67

సంహతాశ్వుని పుత్రుఁడగు రణాశ్వుఁడును పైవానికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (31900 సం॥) భూమిపై రాజ్యమును బాలించెను.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే ద్వితీయ స్సర్గసమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున
ద్వితీయ సర్గము సమాప్తము

---

1 కువలాశ్వ రాజ్యపాలన కాలః 35000.

2 దృఢాశ్వపాలన కాలః సం 34900

3. నికుంభరాజ్య కాలః 33900

4 సంహతాశ్వపాలన కాలః సం ॥32900

5 రణాశ్వపాలన కాలః......సం ॥31900

[1]అథ తస్యసుతో లోకే యువనాశ్వ ఇతి శ్రుతః,
సహస్రహీనం రాజ్యంతు కృతవా న్భూతలే నృపః,
అత్యంత ధార్మికా గౌరీ తస్య పత్నీ పతివ్రతా. 1½

*అనంతరము రణాశ్వుని పుత్రుఁడగు యువనాశ్వు డను రాజు తన తండ్రి కంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ 30900 సం|| రాజ్యమును బరిపాలించెను. ఆ యువనాశ్వుని భార్యయగు గౌరీదేవియుఁబతివ్రతయును ధార్మికురాలునై యున్నది.

అనపత్యత్వ నిర్వేదా దృష్యాశ్రమగతో నృపః,
తేన వై కారయామాసు రిష్టిం పుత్రప్రదాం చ తే. 2½

కాని వారిర్వురకు సంతానము లేనందున గడువిచారముతో నుండిరి. ఒకపుడు యువనాశ్వుఁడు తన భార్యతోఁగూడ ఋష్యాశ్రమమునకు వెళ్ళి యచ్చటి మహర్షులతోఁ దమ యనపత్యత్వమును గూర్చి చెప్పికొనఁగా వారలు యువనాశ్వునిచే బుత్రకామేష్టినిఁజేయించిరి.

తస్యా మిష్టౌ మధ్య రాత్రే మంత్రపూతజలాన్వితమ్,
కలశం వేదిమధ్యే చ నివేశ్య సుషువుశ్చ తే. 3½

మహర్షులు యువనాశ్వుని భార్యకు గర్భధారణ మగునటుల మంత్రోదకము నభిమంత్రించి యా జలమును గలశమునందుంచి ప్రాతః కాలమున యువనాశ్వుని భార్య కాజలము నివ్వదలఁచి మంత్రోదకముతో నిండిన కలశమును వేదిమధ్యయందుంచి యా రాత్రిభాగమున నమ్మహర్షులు నిద్రించిరి. రణాశ్వ ప్రసేనజిత్తులని ఒకనికే నామాంతరములని యూహింపనగును.

---

1. యువ నాశ్వ పరిపాలన కాలః 30900 సం.
యువనాశ్వః రణాశ్వ పుత్రఇతి లింగపురాణే,
ప్రసేనజిత్పుత్రఇతి వాయౌ భిన్నధా వర్తతే.
ఏకస్యైవ రణాశ్వ ఇతి ప్రసేనజి దితి నామాంతర మిత్యూహ్యామ్.

* యువనాశ్వుడు రణాశ్వపుత్రుడని లింగపురాణమునందును, ప్రసేన జిత్తు కుమారుడని వాయుపురాణము నందును గలదు.

పిపాసయా నృపో రాత్రౌ తజ్జలం కలశే స్థితమ్,
స్వభార్యాగర్భ సంధాయి పపౌ వజ్ఞానితావశాత్. 4

తన భార్యకు గర్భోత్పత్తినిఁగలుగఁజేయు కలశ మందలి జలమును యువనాశ్వుఁడు తెలియక దాహముచేఁబానము చేసెను.

యువనాశ్వోదరే గర్భో వవృధే క్షణమాత్రతః,
దక్షిణాంగుష్ఠతో భిత్వా నిశ్చక్రామోదరం శిశుః. 5½

గర్భోత్పత్తినిఁగలుగఁజేయు మంత్రోదకమును యువనాశ్వుఁడు త్రాగుట వలన వెంటనే యా యువనాశ్వునకు గర్భము కలిగి క్షణ మాత్రములో వృద్ధినొందెను.ఆ గర్భమునందలి శిశువు బయట బడుటకు మార్గాంతరము లేనందున తన బొటనవ్రేలితో నా యువనాశ్వుని యుదరమును జీల్చుకొని బయట పడెను.

జాతో నామైష కం ధాస్యతీతి తే మునయస్తదా,
ప్రోచుః పరస్పరం తత్ర దేవరాజ స్సమాగతః. 6½

అపుడు మహర్షులును భయసంభ్రమములు కలవారై యాపుట్టిన శిశువు స్తన్యములేక యెట్లు జీవింపఁగలఁడు, దేనినిఁబానము చేయును అని పరస్పరము సంభాషించుకొనుచుండగా నచ్చటకు దేవేంద్రుఁడు వచ్చి మహర్షులతో నిటులఁజెప్పెను.

మాంధాతాఽయమితి ప్రోక్త్వా ధాపయిత్వాఽంగుళిం గతః,
తేన మాంధాతృనామాఽసౌ బభూవ ధరణీతలే. 7½

ఈ శిశువు నాయంగుళినిఁబానముచేసి జీవించునని మహర్షులతో చెప్పి తన యమృతాంగుళిని (తన వ్రేలును) శిశువునకుఁగుడిపి స్వర్గమునకు దేవేంద్రుఁడు వెళ్ళెను. దేవేంద్రుఁడు స్వయముగా వచ్చి యీ శిశువు నా యమృతాంగుళినిఁ బానము చేయునని చెప్పిన కారణముచే నా శిశువునకు మాంధాతయని నామము భూమిపైఁబ్రసిద్ధమయ్యెను. (మాం) నన్ను అనఁగా నావ్రేలును (ధాతా) పానము చేయును అని యింద్రుఁడు చెప్పిన కారణమున మాంధాత యని పేరు కలిగెనని భావము..

[1]యువనాశ్వసుతః శ్రీ మాన్ మాంధాతా పృథివీపతిః,
మాంధాతా భూమిపాలోఽభూచ్ఛృతహీనం తదబ్దకమ్. 8½

యువనాశ్వుని పుత్రుఁడగు మాంధాత మహారాజు తన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ 30800 సం|| రాజ్యమును బాలించెను.

మాంధాతా యౌవనాశ్వో వై త్రైలోక్య విజయీ నృపః,
అత్రాప్యుదాహరం తీమం శ్లోకం వంశవిదో జనాః. 9½

యువనాశ్వపుత్రుఁడగు మాంధాత మహారాజు త్రిలోకములను జయించి ప్రసిద్ధినొందెను. ఈ మాంధాత మహారాజు విషయమై పురాణజ్ఞులును వంశవృత్తము నెఱిఁగిన వారు నగు పెద్దలు క్రింధివిధముగఁ జెప్పుదురు.

[2]యౌవనాశ్వం మహాత్మానం యజ్వాన మమితౌజసమ్,
మాంధాతా తు తనుర్విష్ణోః పురాణజ్ఞాః ప్రచక్షతే. 10½

యువనాశ్వపుత్రుఁడగు మాంధాతా మహారాజు మహాత్ముఁడనియు, బహుయాగములనుఁ జేసినవాఁడనియు, అమిత తేజస్సు గలవాఁడనియు విష్ణ్వంశసంభూఁతుండనియు బురాణ వేత్తలు చెప్పుదురు.

[3]యావత్సూర్య ఉదేతి స్మ యావచ్చ ప్రతితిష్ఠతి,
సర్వం తద్యౌవనాశ్వస్య మాంధాతుః క్షేత్రముచ్యతే. 11½

ఉదయాద్రి మొదలుకొని యస్తాద్రిపర్యంతముగల భూమండల మంతయు మాంధాత మహారాజు క్షేత్రమేయని కూడ ఁజెప్పుదురు.

[4]తస్య బిందు మతీనామ రూపేణాప్రతిమా భువి,
తస్యాముత్పాదయామాస మాంధాతా త్రీన్సుతా న్నృవి. 12½

---

1. వాల్మీకి రామాయణే బాలకాండే సప్తతిసర్గే యువనాశ్వసుతః మాంధ్యాతేత్యత్ర ప్రమాణమ్.
* యువనాశ్వుని పుత్రుఁడు మాంధాతయని వాల్మీకి రామాయణము బాలకాండమున 70వ సర్గమునఁ గూడ కలదు. మఱియు కథాంశము విష్ణు పురాణము చతుర్థాంశము 2వ అధ్యాయమునఁ జూడఁదగు.
2. వాయు పురాణే 68అధ్యాయే.
వాయుపురాణే 35అధ్యాయమున; బ్రహ్మాండపు || 63అధ్యాయమున.
3. విష్ణుపురాణే చతుర్థాంశే 2 అధ్యాయే.
4. బ్రహ్మాండే ఉత్తర 63 అధ్యాయే.

అట్టి మాంధాత మహారాజునకు బిందుమతి యనెడి భార్య కలదు. ఆమె త్రిలోకసుందరియని చెప్పనొప్పును.ఆమెయందు మాంధాతకు ముప్వురు పుత్రులు కలిగిరి.

పురుకుత్స మంబరీషం ముచుకుందం చ విశ్రుతమ్,
కన్యా శ్చ యౌవనాశ్వస్య పంచాశ జ్జజ్ఞిరే క్రమాత్. 13½

వారలు క్రమముగాఁ బురుకుత్సుఁడు, అంబరీషుఁడు ముచుకుందుఁడను నామములతో నొప్పుచుండిరి. మాంధాతకు ఈముప్వురు పుత్రులేకాక యేబది మంది పుత్రికలు కూడఁ గలరు.

కన్యా వవృధిరే గేహే తస్య రాజ్ఞో సులక్షణాః,
***సౌభరి స్త్వే కదాఽగత్య మాంధాతార మువాచహ. 14½**

*వార లందఱును రూపలక్షణములు కలవారై పితృ గృహమునందుఁ బెరుగు చుండిరి. ఒకానొకపుడు సౌభరియను మహర్షి మాంధాత సమీపమునకు వచ్చి యిటులఁ బల్కెను.

---

*సౌభరి ర్నామ మహర్షి రంతర్జలే ద్వాదశాబ్దంకాలమువాస. తత్రచాంతర్జలే సంమదోనామ బహుప్రజో ఽతిప్రమాణ మీనరాజో ఽవసత్. తస్య పుత్ర పౌత్ర దౌహిత్రాః పృష్ఠతో ఽగ్రతః పార్శ్వతశ్చ పరిభ్రమంతః. సచాపత్యస్పర్శో పచీయమానహర్ష ప్రకర్షో బహుప్రకారం పుత్త్రా పౌత్త్రాదిభిః రేమే. అథాంతర్జలస్థిత స్సౌభరి. రేకాగ్రతా సమాధాన మపహాయాఽనుదినం తన్మత్స్యస్యలలిత మవేక్ష్య చింతయామాస. అహో ధన్యో ఽయ మతిరమణీయః మమాపి స్పృహాం జనయతి.

అహ మప్యేవం పుత్రాదిభి స్సహ రమిష్యామీతి నిశ్చిత్య జలాన్నిష్క్రమ్య సంతాన కామః కన్యార్థం మాంధాతార మగచ్ఛత్ తేనపూజిత స్సౌభరిరువా చేత్యనుసంధేయం.

*సౌభరియను మహర్షి జలములోపలఁదపముఁజేయుచు 12సంవత్సరములుండెను.ఆ జలములోపల సంమదమను పేరుగల మత్స్యరాజముండెను. ఆ మత్స్యరాజు జలములో సంచరించుచుండగా దానికి నిరుపార్శ్వములయందును వెనుకను ముందఱను దాని పుత్రులు పౌత్రులు మునిమనుమలు సంచరించుచుందురు. ఆ మత్స్యరాజు సైన్యముతోఁగలసి సంచరించుట వలనఁగలిన యానందముతో బహు విధములుగఁదన పుత్ర పౌత్రాదులతోఁగ్రీడించు చుండెను జలములోఁదపము చేయుచున్న సౌభరి మహర్షి యామత్స్యరాజునుఁజూచి యేకాగ్రతను వదలి ప్రతిదినమును మత్స్యరాజు చేష్టలను వాని గార్హస్థ్య సౌఖ్యమును జూచి మనస్సునం దివ్విధముగఁ జింతించెను. ఈ మత్స్యరాజు కృతార్థుడు, కడు ధన్యాత్ముడు. ఈ మత్స్యరాజు యొక్క గార్హస్థ్యచేష్టితములు రమణీయములై నాకును గృహస్థాశ్రమ ప్రవేశసంకల్పమును గలుగఁ జేయుచున్నవి. నేనును నవ్విధముగ గృహస్థాశ్రమ సౌఖ్యములనుఁ బొందినదని నిశ్చయించి జలము నుండి వెడలి సంతాన కాముడై కన్యక కొఱకు మాంధాత యొద్దకు వెళ్లెనని తెలియనగును.

నిర్వేష్టు కామో౽స్మి నరేంద్ర కన్యాం,
ప్రయచ్ఛ మే మా ప్రణయం విభాంక్షీః,
నహ్యర్థినః కార్యవశా దుపేతాః
కకుత్స్థ వంశే విముఖాః ప్రయాంతి. 15½

ఓ మాంధాత మహారాజా! నేను వివాహము చేసికొనదలఁచి నీ సమీపమునకు వచ్చితిని. నాకు కన్యక నిచ్చి వివాహము చేయుము. నా కోరికను విఫలముగాఁ జేయకుము. కకుత్స్థవంశజులగు రాజుల యొద్దకు యాచకులు కార్యార్థము వచ్చి విముఖులై యింతదనుక వెళ్ళియుండలేదు.

అన్యే౽పి సంత్యేవ నృపాః పృథివ్యాం
మాంధాత రేషాం తనయాః ప్రసూతాః,
కిం త్వర్థినామర్థితదాన దీక్షాకృత
వ్రతం శ్లాఘ్య మిదం కులం తే. 16½

ఓ మాంధాత మహారాజా! భూమియందనేక రాజులు కలరు. వారల యొద్దగన్యకలును కలరు. కాని యాచకుల యభీష్టముల నెరవేర్చుట యందు దీక్షవహించిన వంశము నీది యొక్కటియే యని వచ్చితినని సౌభరి పల్కెను.

శతార్ధసంఖ్యాస్తవ సంతి కన్యా
స్తాసాం మమైకాం [1]నృపతే ప్రయచ్ఛ,
యత్ప్రార్థనాభంగభయా ద్బిభేమి
తస్మా దహం రాజవరా౽తిదుఃఖాత్. 17½

ఓ రాజా! నీయొద్దను ఏబది పుత్రికలున్నారు. వారిలో నాకొక కొమరిత నిచ్చి వివాహము చేయుము. అతి దుఃఖకరమగు యాచ్నాభంగమునకు నేను భయపడుచుంటిని.

ఇతి ఋషివచనం నిశమ్య రాజా,
శిథిలతనుం జరయా సమీక్ష్య మౌనిమ్,
మునివరగురు శాపత స్స బిభ్యన్న
మిత ముఖ స్స నృప శ్చిరం విదధౌ. 18½

1. విష్ణుపురాణే చతుర్థాంశే 2. అధ్యాయే.

ఇవ్విధముగ సౌభరి చెప్పిన వాక్యములను విని మాంధాత మహారాజు ముదిమిచే శిథిలాంగుఁడగు నమ్మునినిఁజూచి, కన్యక నివ్వనని చెప్పినచో ముని శపించునని భయముచే నేమిచేయుటకుఁ దోచక విచారించు చుండఁగా సౌభరి తిరిగి మాంధాతతోఁ గ్రింధివిధముగఁబల్కెను.

[2]*సౌభరిః* :

నరేంద్ర కస్మా త్సముపైషి చింతా
మసహ్య ముక్తం న మయాఽత్ర కించిత్,
యాఽవశ్యదేయా తనయా తయైవ
కృతార్థతా నో యది కిం న లబ్ధమ్. 19½

ఓ రాజా! నీ వేల చింతించు చుంటివి? ఇవ్విషయమున నీవు చింతించుటకు, నేను సహింప శక్యము కాని సంగతిని నీకుఁ జెప్పియుండలేదు. ప్రయత్న పూర్వకముగా నేను కన్యకను నెవరికైన నవశ్యముగా నీయవలసినదేకదా? (అట్టి విషయమున నీ ప్రయత్న మక్కఱ లేకయే యా కార్యము సమకూరినపుడు సంతోషించ వలసినదే కాని విచారింప నవసరము లేదని తాత్పర్యము.)

తదా ప్రాహ మునిం రాజా కన్యా త్వాం వృణుతే యది,
న దాతుం ప్రతిబంధో మే కులాచార స్స్వయంవరః. 20½

అపుడు సౌభరి మహర్షితో మాంధాత యిటులఁ బలికెను. ఓ సౌభరి మహర్షీ!స్వయంవరము మా కులాచారము కావున నా పుత్రిక నిన్ను స్వయముగా వరించినచో నా ప్రతిబంధ మేమియు లేదు.

ఇత్యుక్త్వా తం సమానీయ కన్యాంతఃపుర మావిశత్,
సౌభరి ర్యోగసిద్ధ్యా తు దివ్యరూపధరోఽభవత్. 21½

ఇవ్విధముగ చెప్పి మాంధాత సౌభరినిఁ దీసికొని తన పుత్రిక లుండెడి యంతఃపురమును బ్రవేశించెను. అపుడు సౌభరి తన యోగ శక్తిచే దివ్య రూపమును ధరించెను.

శతమన్మథ రూపం తం సౌభరిం తత్సుతాః పునః,

1.వి॥ పురాణే చతుర్థాంశే 2. అధ్యాయే మహారామాయణే చ.

జ్ఞాత్వా వృత్తం పితుస్సద్యః పంచాశ ద్వవ్రిరేఽసకృత్. 22½

మాంధాత పుత్రికలందరు సౌభరి వచ్చిన సంగతిని౯ దమ తండ్రి వలన ౯దెలిసికొని తత్కాలముననే, దివ్యరూపధరు౯డై శతమన్మథులను ధిక్కరించియున్న యా సౌభరిని భర్తగా నొక్క పర్యాయముగా వరించిరి.

పరిణీయ శుభాకారా స్సౌభరి ర్నృపకన్యకాః,
మాంధా త్రనుజ్ఞాం సంప్రాప్య నినాయ నిజమాశ్రమమ్. 23½

సౌభరి మహర్షి రాజకన్యకలను వివాహము చేసికొని మాంధాత మహారాజు ననుజ్ఞనొంది తన యాశ్రమమునకు వారిని౯దీసికొని వెళ్ళెను.

తత్ర తాసాం స్వపత్నీనాం సౌభరి స్స్వతపోబలాత్,
స్వర్ణ సౌధాది సంయుక్తం పురమేకం వినిర్మమే. 24½

సౌభరి మహర్షి తన తపోబలముచే నొప్పునట్టి యొకపురమును తపోవనమునందు నిర్మించెను.

సువర్ణ రత్న భూషాశ్చ స్వర్ణమంచాసనాని చ,
సువర్ణ డోలికా శ్చాపి నందనోపమవాటికా. 25½
దాసదాసీ జనాంశ్చాపి స్వపత్నీనాం పృథ క్పృథక్,
కల్పయిత్వా స్వయం తాసాం గృహేష్వాస పృథఙ్మునిః 26½

మఱియు నా సౌభరి మహర్షి తన భార్యలకు ప్రత్యేక సౌధములను తపోమహిమచే నిర్మించి ప్రత్యేకముగ స్వర్ణరత్నాభరణములను. సువర్ణమంచములను, సువర్ణాసనములను ప్రత్యేకముగ వారి వారి సౌధప్రాకారముల లోపల నందన వనములో సమానమగు నుద్యాన వనములను, దాసదాసీ జనములను వేఱు వేఱుగ కల్పించి తాను అనేక రూపములను ధరించి వారి వారి గృహములలో నొక్కొక్కడుగ నుండెను.

ఏవం ప్రత్యేక శస్తాభి స్సహక్రీడా వినోదవాన్,
గార్హస్థ్య సౌఖ్యమగ్నోఽభూత్సర్వదా సౌభరిర్మహాన్. 27½

ఈ ప్రకారము సౌభరి మహర్షి తపోమహిమచే భార్యలందఱితో గ్రీడావినోదములను సల్పుచు సౌఖ్యములలో నెల్లప్పుడు మును౯గి యుండెను.

పుత్రాన్పౌత్రాంశ్చ దౌహిత్రాన్ పుత్రికా స్సౌభరి ర్ముదా,

పశ్యన్బహూ న్వత్సరాంస్తు నినాయ క్షణమాత్రతామ్. 28½

సౌభరి మహర్షి పుత్రులను, పౌత్రులను, పుత్రికలను, దౌహిత్రులను జూచుకొనుచు సంతోషము నొందుచు బహుకాలమును క్షణకాలమునుగాఁ గడిపెను.

ఏవం బహుగతే కాలే సౌభరి స్తత్త్వదృష్టిమాన్,
విచారయామాస హృది బహుధా సంసృతిం ప్రతి. 29½

ఇవ్విధముగ బహుకాలము గడిచిన పిదప సౌభరిమహర్షి తత్త్వ దృష్టిగలవాఁడై సంసార చక్రములను గూర్చి యనేక విధములుగ హృదయమున విచారింపఁదొడ గెను.

అహో మోహస్య విస్తార స్సంసృతౌ సంస్థితస్య మే. 30

సౌభరి మహర్షి యేమని విచారించె ననఁగా, సంసారమునందుండి సర్వమును మఱచి యీ మోహములో పడుట యాశ్చర్యమని (విచారించెను)

మనోరథానాం న సమాప్తి రస్తి
వర్షాయుతేనాప్యథ వాపి లక్షైః
పూర్ణేషు పూర్ణేషు పున ర్నవానాం
ముత్పత్తయ స్సంతి మనోరథానామ్ 31

మఱియు విచారించిన దేమనగా, కోరికలకు సమాప్తి యనునది పదివేల సంవత్సరములకైనను, లక్షల సంవత్సరములకైన నుండనేరదు. ఒక్కొక్క కోరిక తీరగా మరియొక కోరిక నూతనముగ బుట్టుచుండును.

పద్భ్యాం గతా యౌవనిన శ్చ జాతా
దారైశ్చ సంయోగమితాః ప్రసూతాః,
దృష్టాస్సుతా స్తత్తనయ ప్రసూతిం
ద్రష్టుం పున ర్వాంఛతి మేఽంతరాత్మా. 32

పిల్లలు పుట్టువఱకు సంసారములో నుండెదనని యనుకొంటిని. పిల్లలు పుట్టిన పిదప వారలు కొంచెము పెద్దవార లగునంతదనుక నుండ కోరిక యుదయించెను. పిమ్మట వారలకు వివాహము కూడఁజేసి సంసారమును వదలుకొందునని యనుకొంటిని. వివాహములైన పిదప వారల సంతానమును

జాతవలయునని కోరికయు, వారలకు సంతానము కలిగిన పిదప వారల సంతానమును చూడవలయుననియు, నామనస్సు కోరికలతో నిండియే యున్నది, కాని శాంతిలేదయ్యె నని సౌభరి విచారించెను.

అమృత్యుతో నైవ మనోరథానా
మంతోఽస్తి విజ్ఞాత మిదం మయాఽద్య,
మనోరథాసక్తి పరస్య చిత్తం
న జాయతే వై పరమార్థసంగి. 33

శరీర పాతమగు నంతదనుక కోరికలకు సమాప్తి యనునది లేదనెడి విషయమును నే నిప్పటికిఁ దెలిసి కొంటిని. మనోరథములయం దాసక్తి కలవాని మనస్సు పరమార్థ సంబంధము కలది కానేరదు.

స మే సమాధి ర్జలవాసమిత్ర మత్స్యస్యసంగా త్సహసైవనష్టః,
పరిగ్రహస్సంగకృతో మయాఽయమ్, పరిగ్రహోత్థాచ మమాపి లిప్సా 34

నేను కొలనిలో జలవాసము చేయుచుఁ దపము చేయుచున్న తఱి కొలనిలోని మత్స్యరాజ సంబంధము చేతను నా సమాధి యంతయు నష్టమయ్యె. మత్స్యరాజ సహవాసము వలననే నా కీ సంసారమంతయు నేర్పడెను. సంసార సంబంధమువలననే కోరిక లుదయించుటయు వానికి సమాప్తి లేకుండుటయు తటస్థించెను.

[1]నిస్సంగతా ముక్తిపదం యతీనాం
సంగా దశేషాః ప్రభవంతి దోషాః,
ఆరూఢ యోగోఽపి నిపాత్యతేఽథ
స్సంగేన యోగీ కిముతాల్పశక్తిః. 35

యతులకు సంగరాహిత్యము మోక్ష హేతువని చెప్పఁబడినది. సంగము వలననే యనేక దోషములు పుట్టుచున్నవి. సంగము వలన ఆరూఢ యోగియు నథఃపతితుఁడగునని తెలియుచుండ, నల్ప శక్తి గల యారురుక్షువగు యోగి సంగముచే భ్రష్టుఁడగునని వేఱుగ చెప్పనదేమి?.

ఇత్యేవం చింతయిత్వాఽసౌ త్యక్త్వా సర్వపరిచ్ఛదాన్,

1. వి॥ పురాణే చతుర్థాంశే

స్వభార్యాభి స్సౌభరిస్తు ప్రవివేశ తపోవనమ్. 36

ఈ ప్రకారముగ సౌభరి మహర్షి మనస్సునందు విచారించి తన తపోమహిమచేఁగల్పింపఁబడిన సమస్త పరికరములను తిరోహితములనుగా జేసి తన భార్యలతోఁ గూడఁదపోవనమున కేగెను.

[2]శతహీనం కృతం రాజ్యం మాంధాత్రాఽపి మహీతలే. 36½

మాంధాత మహారాజు, ఇరువది తొమ్మిది వేల యెనిమిది వందల సంవత్సరములు రాజ్యమును బరిపాలించెను.

శృణుయా ద్యో నరో భక్త్యా సౌభరేస్తు కథా మిమామ్,
అసన్మతి రధర్మశ్చ వినశ్యేత్తస్య హే ద్విజాః. 37½

ఓ మహర్షులారా! భూమియందలి యే మనుజులు సౌభరి కథను భక్తిభావముతో వినెదరో వారలకు సద్బుద్ధియు, ధర్మాసక్తియు కలుగును. (అసద్బుద్ధియు, నధర్మ ప్రవృత్తియు నశించును.)

అనంతరీం కథాం వక్ష్యే యూయం శృణుత భోద్విజాః,
న ద్వాపరః ప్రకర్తవ్యో భవద్భిర్గ్రంథవిస్తరాత్. 38½

ఓ మహర్షులారా! అనంతర కథను జెప్పెదను వినుఁడు గ్రంథవిస్తరఁ మయ్యేనని సంశయింపకుఁ డనియెను.

ఇతి ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే తృతీయ స్సర్గః సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున తృతీయ స్సర్గము ముగిసెను.

---

2. **మాంధాతుః పాలన కాలః 29800 ఇతి భవిష్యే**

చతుర్థస్సర్గః - నాల్గవ సర్గము

*పురుకుత్స శ్చక్రవర్తీ మాంధాతుశ్చాత్మజో మహాన్,
భువం వై పాలయామాస శతహీనం తదబ్దకమ్. 1

మాంధాత మహారాజ పుత్రుఁ డగు పురుకుత్సుఁడు గొప్పచక్రవర్తియై

---

*పు॥

చ మౌనేయానామ

ప్రధానరత్నాధిపత్యాన్య క్రియంత తైశ్చ గంధర్వవీర్యావధూతై రురగేశ్వరై ర్భగవానశేషదేవేశః స్తవ శ్రవణోన్మీలి తోన్నిద్ర పుండరీకనయనో జలశయనో నిద్రావసానవిబుద్ధః ప్రణిపత్యాభిహితః, భగవన్నాస్మాకమేతేభ్యో గంధర్వేభ్యో భయముత్పన్నం కథ ముపశమ మేష్యతీతి ఆహ. భగవాననాది నిధనః పురుషోత్తమో యోఽసౌ మాంధాతుః పురుకుత్స నామా పుత్ర స్తమనుప్రవిశ్య తానశేషదుష్టగంధర్వానుపశమం నయిష్యామీతి. తదాకర్ణ్య భగవతే జలశాయినే కృతప్రణామాః పునర్నాగలోక మాగతాః పన్నగాధిపతయో నర్మదాం చ పురుకుత్సానయనాయ చోదయామాసుః, సా చైనం రసాతలం నీతవాన్ గతశ్చాఽసౌ భగవత్తేజసాఽప్యాయతవీర్య స్సకలగంధర్వాన్నిజఘాన, పునశ్చ స్వపురమాజగామ, సకల పన్నగపతయశ్చ నర్మదాయై వరందదుః, యస్తేఽనుస్మరణం కరిష్యతి, న తస్య సర్పవిషభయం భవిష్యతీతి. అత్రచ శ్లోకః నర్మదాయై నమః ప్రాతః నర్మదాయై నమో నిశి, నమోఽస్తు నర్మదే తుభ్యం త్రాహి మాం విషసర్పత. ఇతి. పూర్వోక్తమౌనేయానామ కాశ్యపత్న్యా మునేః పుత్రాశ్చిత్రసేనాద్యా ఇతి జ్ఞేయ

*పురుకుత్సుఁడు నాగలోకమున కేగి గంధర్వులను జయించిన విషయము గల కథాభాగము విష్ణుపురాణమున చతుర్థాంశమున విస్తారముఁగ జెప్పబడినది. (ఏమన) పాతాళమునందు మౌనేయులను గంధర్వు లారుకోట్లు కలరు. వారిచే నాగలోక వాసుల యాధిపత్యము లపహరింపఁబడఁగా నా నాగలోక వాసులు భగవంతుఁడగు క్షీర సముద్రశాయియైన విష్ణుమూర్తిని బహువిధముగ స్తోత్రము చేయఁగ, నా దేవాది దేవుఁడు వారల స్తోత్రములను విని పద్మ పత్రముల వంటి తన నేత్రములను దెఱచి మేల్కొనగా, నపుడు నాగలోకవాసు లివ్విధముగ శ్రీహరితోఁదమ కష్టములను జెప్పుకొనిరి. (ఏమన) ఓ భగవానుఁడా! మాకు గంధర్వుల వలన భయము కలిగినది. ఆ భయమును నివారింపుమన నాద్యంత రహితుఁడగు పురుషోత్తముఁడు వారలతో నిటులఁబల్కెను. మాంధాత పుత్రుఁడగు పురుకుత్సుని యందు నా శక్తినిఁ బ్రవేశ పెట్టి సకల గంధర్వులను సంహరింపఁజేసెద ననెను. ఆ వాక్యమును సర్పరాజులు విని భగవానునకు నమస్కారములను జేసి తదనుజ్ఞను బడసి పురుకుత్స మహారాజును భూలోకమునుండి నాగలోకమునకుఁదీసికొని వచ్చుటకు నర్మదమను నాగకన్యను బ్రేరేపింపఁగా నామె భూలోకమున

పురుకుత్స పరిపాలన కాలః29700

తన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా భూమినిఁ బాలించెను. (అనఁగా 29700 సంవత్సరములు పాలించెను.)

షట్కోటి గంధర్వగణం నాగలోక గతశ్చయః,
విష్ణ్వంశ సహితో యస్తు నీతో నర్మదయాఽజయత్. 2

*ఆ పురుకుత్సుఁడు తన పరిపాలనా కాలమున నర్మదయను నాగకన్యచే నాగలోకమునకుఁ దీసికొనిపోఁ బడి విష్ణ్వంశముతోఁ గూడినవాఁడై యాఱుకోట్ల గంధర్వులను సంహరించి నర్మదను వివాహమాడెను.

[1]పురుకుత్సస్య దాయాద స్త్రసదస్యు ర్మహాయశాః,
నర్మదాయాం సముత్పన్న స్త్రింశదశ్వ స్స ఏవ హి. 3

పురుకుత్సునకు నర్మదయందు త్రసదస్యుఁ డను కుమారుఁడు కలిగెను. అతఁడు గొప్పకీర్తిని సంపాదించెను. త్రసదస్యునకే త్రింశదశ్వుఁడని నామాంతర మని యెఱుఁగనగును.

[2]శతహీనం కృతం రాజ్యం త్రింశదశ్వేన ధీమతా,
రథే యస్య స్మృతా వాహాః వాజిన స్త్రింశతో వరాః. 4

త్రింశదశ్వుఁడను పేరు కలుగుటకు కారణ మేమనఁ గా, ఆ త్రసదస్యుని రథమునకు ముప్పది గుఱ్ఱములు పూన్పఁబడును. కాన త్రింశదశ్వుఁడని ప్రసిద్ధి చెందిన వాఁడై తన తండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా రాజ్యమును బాలించెను. (అనఁగా 29600 సంవత్సరములు పాలించెను.)

అనరణ్యస్తతో జాతో హ్యష్టావింశ సహస్రకమ్,
రాజ్యం ద్వితీయచరణే కృతం సత్యయుగస్య వై. 5

కేగి పురుకుత్సుని నాగలోకమునకుఁ దీసికొని వచ్చెను.అప్పుడు విష్ణు తేజము పురుకుత్సుని యందుఁ బ్రవేశింప నతఁడు సకల దుష్ట గంధర్వులను సంహరించి, తన పురమున కేగెను. నాగరాజులు నర్మదకు వరమొసంగిరి. (ఏమన) ప్రాతః కాలమునందును, రాత్రి కాలమువందును, విషసర్పముల వలన నన్ను రక్షింపుమని యో నర్మదాదేవి! నిన్నెవరు ధ్యానించెదరో, వారలకు సర్ప విషభయము లేకపోవుగాక యని. పైనఁ జెప్పఁబడిన మౌనేయులను గంధర్వ లెవరనఁగా కాశ్యపుని భార్య యగు మునియను నామెకు పుత్రులైన చిత్రసేనాదులని యెఱుంగ నగును.

---

1 బ్రహ్మాండే 1.త్రసదస్యు రాజ్యపాలన కాలః సం|| 29000
2 భవిష్యే 2.అనరణ్యపాలన కాలః సం|| 28000

ఆ త్రసదస్యునకు అనరణ్యుఁడు పుట్టెను. అతఁడు కృతయుగమున ద్వితీయ పాదమునందు ఇరువదియెనిమిదివేల సంవత్సరములు రాజ్యమును బాలించెను.

*మరుత్తరాట్క్రతౌ యస్తు రావణేన హతో ఒభవత్,
మద్వంశ్యా త్తే మృతిశ్చేతి యేన శప్తో దశాననః. 6

*పిమ్మట మరుత్తుఁడను రాజు యజ్ఞమును జేయుచు అనరణ్యునిఁ బిల్వగా, అనరణ్యుఁడుమరుత్తుని యజ్ఞమునకు వెళ్ళెను. ఆయజ్ఞమునకు రావణాసురుఁడు వచ్చి హవిర్భాగములను దేవతల కివ్వకుండగ తమ రాక్షసుల కిమ్మనఁగా నందునకు మరుత్తుఁడు సమ్మతింపక పోగా యుద్ధమునకు సన్నద్ధుఁడయ్యె. దేవతలు భయపడి పారిపోయిరి. అనరణ్యుఁడు రావణాసురునితో యుద్ధము చేసి వానిచే హతుఁడై ప్రాణములను వదలుచు నిటుల రావణుని శపించెను. ఓ రావణుఁడా!నా వంశీకుని వలన నీకు మరణము కలుగుఁగాక.

---

*రావణేన మరుత్త యజ్ఞే ఒనరణ్య స్సంహృత ఇత్యత్ర విష్ణుధర్మోత్తరే ప్రపంచితమ్. తథాహి మరు త్తస్యాధ్వరే విప్రాన్ భక్షయామాస రావణః|| ఇంద్రో మయూరరూపేణ తస్మాద్యజ్ఞాదపాక్రమత్ మయూరస్య వరం ప్రాదాత్|మేఘే వర్షతి సర్వదాగమిష్యత్యతులాం ప్రీతిం |మమనేత్ర గుణాకృతిమ్ ధారయిష్యసి లోకేస్మిన్కలాపం సుమనో హరమ్| కృకలాసస్య రూపేణ ధనాధ్యక్షో హ్యపాక్రమత్| వర్ణంతస్య సువర్ణాభం సద్రవ్యంచ తథాశిరః|వరుణశ్చ తదా ప్రాగాత్ హంస రూపేణ నిర్గత| హంసస్య చ వరం ప్రాదాత్తోయే రతి మవాప్స్యసి |యమో వాయస రూపేణ తస్మాద్యజ్ఞా దపాక్రమత్| వాయసస్య వరం ప్రాదాత్ చిరజీవిత్వలక్షణం| యుష్మద్దత్తేన చాన్నేన పరాం తృప్తిం వ్రజామ్యహమ్| వక్ష్యధ్వం బలిదాతౄణాం దిగ్దేశగత చేష్టితైః | మరు త్తస్యాధ్వరే త్రాసం కృత్వై వం స దివౌకసాం |హవిర్భాగాన్రాక్షసానాం దేహ్యాహ దశాననః|| తదానరణ్య స్సంక్రుద్ధో రావణేన సమంతదా|యుద్ధం కృత్వా తేన హతశ్శశాప చ దశాననం||మద్వంశియా న్మృతీ స్తే స్యాత్|| సహభృత్య హితాత్మజైః|| ఇతి.

*రావణుఁడు మరుత్తుని యజ్ఞమునకు వెళ్ళినను విషయము విష్ణు ధర్మోత్తర మహాపురాణమునఁ జెప్పఁబడినది. (ఏమనగా) మరుత్తుని యజ్ఞమునకు రావణుఁడు వెళ్ళి యచ్చటి బ్రాహ్మణులను హింసించు చుండఁగా, భయపడి యింద్రుఁడు నెమలి రూపముతోఁ బాఱిపోయి నెమలి జాతి మాత్రమున కంతకు నిటుల వరమిచ్చెను. నా వాహనమగు మేఘము గర్జించి వర్షించినపుడు నెమిళ్ళకు ప్రీతి కలుగుఁగాక మఱియు మనోహరమగు పింఛమును ధరించుఁగాక యని. కోడి రూపముతో కుబేరుఁడు మరుత్తుని యజ్ఞమునుండి పారిపోయి కోడిజాతి కంతకును వరఁమిటుల నిచ్చెను. కోడి నెత్తి మీద సువర్ణచ్ఛాయ యుండు నటులను ధనము కూడ పందెముల యందు తచ్చిరమునందుంచుకొనునట్లును వరమొసంగెను. జలదేవతయగు వరుణుఁడు హంసరూపముతో వెడలి తన ప్రాణరక్షణమును జేసిన హేతువుచే హంసజాతికంతకును వరమునిచ్చెను. (ఏమనఁగా) నాజలమునందు హంసలకు బ్రీతి యుండుగాక" యని. యముఁడు కాకిరూపముతోఁబాఱిపోయి కాకులకు వరమొసంగెను. (ఏమనఁగా)చిరకాలము బ్రతుకునట్లును కాకులకుఁబితృకర్మల యందు

[3]పృషదశ్వ స్తతోజాతో రాజ్యం షష్టసహస్రకమ్,
తదబ్దం భూతలే కృత్వా స్వర్గలోక మవాప సః. 7

అనరణ్యుని పుత్రుఁడగు పృషదశ్వుఁడు ఆరువేల సంవత్సరములు భూమియందు రాజ్యమును బాలించి స్వర్గస్థుఁడయ్యెను.

[4]హర్యశ్వస్తు తతో జాతో విష్ణుభక్తికులే నృపః,
సహస్రహీనం రాజ్యం చ కృతం తేన తదబ్దకమ్. 8

పృషదశ్వుని పుత్రుఁడగు హర్యశ్వుఁడు విష్ణు భక్తికల వంశమున జన్మించి తండ్రికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగా రాజ్యమును పాలించెను. (అనఁగా 5000సంవత్సరములు పాలించెనని భావము)

[5]తదాత్మజో వసుమనా ధర్మేణ పృథివీ మిమామ్,
సహస్రహీనం శరదః పాలయామాస రంజకః. 9

హర్యశ్వుని పుత్రుఁడగు వసుమనుఁడు ప్రజారంజకుఁడై తన తండ్రికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (అనఁగా నాలుగు వేల సంవత్సరములు) రాజ్యమును ధర్మముగఁ బాలించెను.

[1]స తు సూర్యం సమభ్యర్చ్య రాజా వసుమనాశ్శుభమ్,
లేభే త్వప్రతిమం పుత్రం త్రిధన్వాన మరిందమమ్. 10

వసుమనుఁడను రాజు తనపరిపాలన కాలమున సూర్యభగవాను నారాధించి తదనుగ్రహముచే నిరుపమానుఁడగు త్రిధన్వుఁడను పుత్రుని బొందెను.

బలిగా వేయబడిన యన్నముచే ఁదనకు ఁదృప్తి కలుగు నట్లును బలినిచ్చువారలకు దిగ్గోచేష్టితముల చేతను శకునములను జెప్పునట్లును, వరముల నిచ్చెను. ఇవ్విధముగ రావణుఁడు దేవతలకు సయితము భీతినిఁ గలుగఁజేసి హవిర్భాగములను రాక్షసులకు నిమ్మని మరుత్తుని గూర్చి పలికెను. అనరణ్యుఁడు కోపగించి మరుత్తుని యజ్ఞమును నశింపఁజేయ సమకట్టిన రావణునితో యుద్ధముచేసి వానిచే హతుఁడై రావణుని శపించెను. (ఏమన) నా వంశీకుని వలన నీకు మరణము కలుగు గాకయని.

3 భవిష్యే	3.పృషదశ్వ పాలన కాలః 6000
4. భవిష్యే	4హర్యశ్వ పాలన కాలః 5000
5 భవిష్యే	5.వసుమనరాజ్య కాలః 4000

---

1. కూర్మే శివరామాయణే చ

అయజ చ్చాశ్వమేధేన శత్రూన్ జిత్వా ద్విజోత్తమాః,
స్వాధ్యాయవా న్ధర్మశీలః తితీర్షు ర్ధర్మ తత్పరః,
ఋషయస్తు సమాజగ్ము ర్యజ్ఞవాటం మహాత్మనః. 11½

మఱియు ధర్మశీలుఁడును శాంతుఁడును వేదవేత్తయునగు నావసుమనుఁడు శత్రువులను జయించి యశ్వమేధయాగము నొకప్పుడు చేసెను. ఆ మహాత్ముని యజ్ఞవాటమునకు మహర్షులనేకులు వచ్చిరి.

తాన్ప్రణమ్య మహారాజః పప్రచ్ఛ వినయాన్విత్వః,
సమాప్య విధివద్యజ్ఞం వసిష్ఠాదీ న్ద్విజోత్తమాః. 12½

వసుమనుఁడు యథావిధిగా యజ్ఞము చేసి యా యజ్ఞమునకు వచ్చిన మహర్షులకు నమస్కారము చేసి వినయ పూర్వకముగ వారలను బ్రశ్నించెను.

కిం హి శ్రేయస్కరతరం లోకేఽస్మిన్బ్రాహ్మణర్షభాః
యజ్ఞస్తపో వా సంన్యాసః బ్రూత మే సర్వవేదినః. 13½

సర్వవేత్తలగు నో మహర్షులారా! లోకము నందు గొందరు యజ్ఞములను జేయుదురు. మఱికొందరు తపమును జేయుదురు. కొందరు సంన్యాసమును స్వీకరించెదరు. ఆ యజ్ఞతపస్సంన్యాసములలో నిపుడు నాకేది శ్రేయస్కరమో విచారించి చెప్పుఁడని యడిగెను.

ఋషయః :

అధీత్య విధివ ద్వేదాన్పుత్రా నుత్పాద్యయత్నతః,
ఇష్ట్వా యజ్ఞేశ్వరం యజ్ఞైః గచ్ఛేద్వనమథాఽత్మవిత్. 14½

మహర్షు లివ్విధముగ వసుమనునితోఁజెప్పిరి. ఓ వసు మనుఁడా! బ్రహ్మచర్యమున యథావిధిగా వేదాధ్యయనమునుఁజేసి వంశాభివృద్ధికొరకుఁ గృహస్థాశ్రమములోనికి వచ్చి పుత్రులను గని యాగములనుఁజేసి యజ్ఞేశ్వర ప్రీతి నొనరించితివి. వానప్రస్థాశ్రమమున కేగి తపమును జేసికొనుట శ్రేయస్కరమైనది. (అని చెప్పిరి).

తచ్ఛ్రుత్వా వై వసుమనాః రాజ్యం పుత్రే సమర్ప్య చ,
జగా మాఽరణ్య మనఘస్తప స్తప్తు మనుత్తమమ్. 15½

వసుమనుఁడు బ్రహ్మర్షుల వాక్యమును విని రాజ్యమును పుత్రుఁడగు త్రిధన్వున కిచ్చి గొప్పతమును జేయుటకు వనమున కేగెను.

సంవత్సర శతం తప్త్వా ప్రసాదా త్పరమేష్ఠినః,
దివ్యం వైరాజకం స్థానం జగామ తదనంతరమ్. 16½

నూఱు సంవత్సరములు తపస్సు చేసి బ్రహ్మదేవుని సంతుష్టునిగాఁజేసి యా బ్రహ్మానుగ్రహముచేఁ బిమ్మట విరాట్పురుషుఁడు నివసించిన దేవలోకమును బొందెను.

[1]తస్యపుత్త్రో ఽభవద్రాజా త్రిధన్వా ధర్మతత్పరః,
సహస్ర హీనం రాజ్యం తత్తేన రాజ్ఞాపి పాలితమ్. 17½

వసుమనుని యనంతరము తత్పుత్రుఁడగు త్రిధన్వుఁడను రాజు ధర్మముగా తన తండ్రికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగా అనఁగా 3000 సంవత్సరములు రాజ్యమును పరిపాలించెను.

ప్రసాదా ద్బ్రహ్మసూనోర్వై తండినః ప్రాప్య శిష్యతామ్,
అశ్వమేధ సహస్రస్య ఫలం ప్రాప్య త దాజ్ఞయా,
గణైశ్వర్య మనుప్రాప్తః భవభక్తః ప్రతాపవాన్. 18-19

ఆ త్రిధన్వుఁడు, బ్రహ్మపుత్రుఁడగు తండ్రి మహర్షికి శిష్యుఁడై యతని యనుగ్రహముచే సహస్రాశ్వమేధఫలమును బొంది శివభక్తుఁడై, ప్రమథ గణాధిపత్యము నొందెను.

[2]త్రైయారుణ స్తస్యసుతః భూమిపాలో ఽభవత్తతః,
సహస్రహీనం రాజ్యం తత్తేన రాజ్ఞా ఽవనౌకృతమ్. 20

అతని కుమారుఁడగు త్రయ్యారుణుఁడు రాజై తనతండ్రి కంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ భూమిని పరి పాలించెను. (2000 సం||)

తస్య సత్యవ్రతో ఽనామ కుమారో ఽభూన్మహాబలః,
తేన భార్యా విధర్భస్య హృతా సత్యవ్రతేన తు,
పిత్రా త్యక్తో వనం యాత స్తత్రైవ న్యవసద్వనే. 21½

---

1. బ్రహ్మండ పురాణే ఉ 63 అధ్యాయే. త్రిధన్వనః పాలన కాలః 3000 సం||

2. త్రైయారుణ పాలన కాలః 2000 సం|| ఇతి భవిష్యే.

అతని కుమారుఁడు సత్యవ్రతుఁడను మహాబలవంతు డుండెను. అతఁడు విదర్భుని భార్య నపహరించఁగ నా సత్యవ్రతుని తండ్రియగు త్రయ్యారుణుఁడు పరిత్యజింప నతఁడు వనమున కేగి యచ్చటనే నివసించెను.

న చైనం వారయామాస వసిష్ఠో భగవానృషిః. 22

తండ్రి సత్యవ్రతుని రాజ్యమునుండి వెడలఁగొట్టు సమయమున పూజ్యుఁడగు వసిష్ఠ మహర్షి సమీపమున నున్నను నతనిని వారింపఁడయ్యెను.

[1]దారాంస్తు విషయే తస్య విశ్వామిత్రో మహాతపాః,
స న్యస్య సాగరానూపే చచార విపులం తపః॥ 23

ఆ సత్యవ్రతుఁ డరణ్యమున నుండి యాటవికులతో చెలిమిచేసి యచ్చటనే నివసించుచుండ నతడుండిన ప్రదేశముననే విశ్వామిత్రుఁడు తన భార్యాపుత్రులను విడిచి గొప్ప తపమును జేసికొనుటకు మఱియొక ప్రదేశమున కేగెను.

తస్మింస్తు విషయే తస్య నావర్ష త్పాకశాసనః. 23½

ఆ సత్యవ్రతుఁ డుండిన దేశమునందు వర్షము లేక క్షామము సంభవించెను.

తస్య పత్నీగళే బధ్వా మధ్యమం పుత్ర మౌరసమ్,
శిష్టానాం భరణార్థాయ వ్యక్రీతుం నిర్గతా తదా. 24½

ఆ క్షామ కాలమున విశ్వామిత్రుని భార్య తన పుత్రులను బోషించుటకు తెరువు గానక తన మధ్యమ పుత్రుని విక్రయించి యాధనముచే శేషించిన పుత్రులను పోషింపఁదలఁచి, యా మధ్యమపుత్రుని మెడకు త్రాడును గట్టి చేతబుచ్చుకొని విక్రయింప బయలు వెడలెను.

సత్యవ్రతో మహాబుద్ధి ర్భరణం తస్యచాకరోత్,
విశ్వామిత్రస్య తుష్ట్యర్థ మనుకంపార్థ మేవచ॥ 25½

సత్యవ్రతుఁడు, విశ్వామిత్రుని యనుగ్రహమును సంపాదింపఁదలఁచి విక్రయించుటకు తీసుకొని పోఁబడుచున్న తత్పుత్రుని నివారించి విశ్వామిత్రుని

భార్యను శాంత పఱచి విశ్వామిత్రుడు వచ్చుదనుక తాను వారినందఱను పోషించుటకు నొడంబడెను.

సోఽభవద్గాలవో నామ గళే బద్ధో మహాతపాః,
మృగమాంసేన తాన్సర్వాన్పోషయామాస వై నృపః. 26½

గళము నందు (కంఠము నందు) త్రాడు కట్టఁబడినవాఁడు, కనుకనే విశ్వామిత్రుని మధ్యమపుత్రునకు గాలవుఁడను నామమేర్పడెను. సత్యవ్రతుఁడు మృగమాంసముతో విశ్వామిత్రుని భార్యా పుత్రులను క్షామకాలమున పోషించు చుండెను.

అవిద్యమానే మాంసే తు వసిష్ఠస్య మహాత్మనః,
సర్వ కామదుఘాం ధేనుం జఘాన బలినాం వరః. 27½

ఒకపుడు మృగ మాంసము దొరకనందున వసిష్ఠుని కామధేనువును సత్యవ్రతుఁడు మాంసార్థమై సంహరించెను.

ప్రోవాచ చైవ భగవా న్వసిష్ఠ స్తం నృపాత్మజమ్,
పితుశ్చాపరితోషేణ గురుదోగ్ధ్రీ వధేన చ. 28½
అప్రోక్షితోపయోగచ్చ త్రివిధ స్తే వ్యతిక్రమః,
త్రిశంకు రితి హో వాచ త్రిశంకు స్తేన సస్మృతః. 29½

పూజ్యుఁడగు వసిష్ఠుఁడు తన కామధేనువును సత్యవ్రతుఁడు సంహరించిన వృత్తాంతముఁ దెలిసికొని యతఁడు త్రిశంకుఁడని నామముతో లోకమున వ్యవహరింపఁబడుఁగాక యని శపించెను. త్రిశంకుఁ డనఁగా మూడు కళంకములు గలవాఁడని భావము; అవి యెవ్వన (1) తండ్రికి సంతోషకరముగ నుండక పోవుట, (2) గురుధేనువును సంహరించుట, (3) మంత్రములచే ప్రోక్షింపఁబడని మాంసమును వినియోగించుట.

విశ్వామిత్ర స్సమాగత్య శ్రుత్వా జాయాముఖాత్తతః,
సత్యవ్రతస్యోపకృతిం రాజ్యే తం చాభ్యషేచయత్,
సహస్రవర్షకం రాజ్యం కృతం తేన మహీతలే. 30-31

పిమ్మట విశ్వామిత్రుఁడు తపమును చాలించి దారపుత్రాదుల యొద్దకు వచ్చి భార్యవలన సత్యవ్రతుఁడు క్షామకాలమునఁ జేసిన యుపకారమును

విని సంతసించి దానికి ప్రత్యుపకారముగ సత్యవ్రతునిఁ గోసల రాజ్యాభిషిక్తునిగాఁ జేసెను. ఆ సత్యవ్రతుఁడు పిత్ర్యమయిన కోసల రాజ్యమును వెయ్యి సంవత్సరములు పరిపాలించెను.

సశరీరస్స్వర్గకామో ప్రార్థయామాస వై గురుమ్,
నిరాకృతో వసిష్ఠేన తత్పుత్రానాప భూపతిః. 32

ఒకప్పుడు త్రిశంకుఁడు శరీరముతో స్వర్గమును బొందఁదలఁచి గురువగు వసిష్ఠునిఁగలిసికొని శరీరముతో స్వర్గమును బొందుటకు సాధనమును జెప్పుమని ప్రార్థింపఁగా, నతడు నిరాకరించెను. అనంతరము సత్యవ్రతుఁడు వసిష్ఠ పుత్రుల యొద్దకు వచ్చి యవ్విధముననే ప్రార్థించెను.

గురుధిక్కారకరణాత్త్వం చండాలో భవేతి తైః,
వసిష్ఠపుత్రైశ్శప్తస్స న్కౌశికం శరణం గతః. 33

వసిష్ఠ పుత్రులు కోపగించి, గురుధిక్కారమును జేసిన వాఁడవుగాన నీవు చండాలుఁడవు కమ్మని త్రిశంకుని శపించిరి. ఇట్లు వసిష్ఠ పుత్రులచే శపింపఁబడి సత్యవ్రతుఁడు చండాల రూపుఁడై విశ్వామిత్రుని శరణము నొందెను.

[1]మిషతాం సర్వదేవానాం వసిష్ఠస్య చ కౌశికః,
తేన యాగం కారయిత్వా దత్వా చ స్వతపః ఫలమ్,
సశరీరం తదా తం వై దివమారోపయ త్ప్రభుః. 34½

సమర్థుఁడగు విశ్వామిత్రుఁడు త్రిశంకున కభయమిచ్చి దేవతలు వసిష్ఠుఁడు మొదలగు వారు చూచుచుండఁగ వానిచే నొక యాగమును జేయించి తన తపః ఫలము నిచ్చి త్రిశంకుని శరీరముతో స్వర్గమున కంపెను.

విశ్వామిత్ర ప్రసాదేన త్రిశంకు ర్దివి రాజతే. 35

విశ్వామిత్రుని యనుగ్రహముచే త్రిశంకుఁడు స్వర్గమునఁ బ్రకాశించుచుండెను.

---

1 బ్రహ్మాండపురాణే లింగపురాణే చ 63 అధ్యాయే.

తత్సుతస్తు హరిశ్చంద్రః త్రిషు లోకేషు విశ్రుతః. 35½

ఆ త్రిశంకుని కుమారుఁడు హరిశ్చంద్రుఁడు ముల్లోకముల యందు బ్రసిద్ధి నొందెను.

[2]స తు రాజా హరిశ్చంద్రః త్రైశంకవ ఇతిశ్రుతః,
ఆహర్తా రాజసూయస్య సమ్రాడితి పరిశ్రుతః,
రాజ్యం వింశతి సాహస్రవర్షం రాజ్ఞా కృతం భువి. 36½

త్రిశంకుపుత్రుఁడగు నా హరిశ్చంద్రుఁడు రాజసూయయాగమును జేసి సార్వభౌముఁడని ప్రసిద్ధిఁజెంది యిరువదివేల సంవత్సరములు రాజ్యమును బాలించెను.

[1]హరిశ్చంద్రస్య తు సుతో రోహితోనామ వీర్యవాన్,
పితు స్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 37½

హరిశ్చంద్రుని కుమారుఁడు లోహితుఁడు మహాబలవంతుఁడై భూమి యందు దన తండ్రితో సమానముగ (అనఁగా 20,000 సంవత్సరములు) రాజ్యమును బరిపాలించెను.

[2]హరితో రోహితస్యాథ స్వప్రజా స్త్వనురంజయన్,
పితుస్తుల్యం చ కృతవా న్రాజ్యం నిష్కంటకం పునః. 38½

లోహితుని కుమారుఁడగు హరితుఁడు తన ప్రజలను సంతోష పెట్టుచు రాజ్యమును శత్రురహితముగఁజేసి యిరువదివేల సంవత్సరములు భూమిని పాలించెను.

---

2. త్రిశంకుపుత్త్రః హరిశ్చంద్ర ఇత్యత్ర వాల్మీకి రామాయణం ప్రమాణం.
1. సర్వేషా మేకాది షడంక సూచితానాం రాజ్యపాలనకాలః 2000 ఇతి భవిష్యే చ
పైన సూచింపబడిన 1 మొదలు 6 అంకపర్యంతము గల రాజులందఱు 20000 సంవత్సరములు రాజ్యమును బాలించిరి యను విషయమున భవిష్యమహాపురాణము ప్రమాణము.
హరిశ్చంద్రసుతః రోహిత ఇత్యత్రవాల్మీకి రామాయణే బా॥ 70 సర్గే.
హరిశ్చంద్రుని కుమారుఁడు లోహితుఁడుఅని చెప్పుటలో వాల్మీకి రామాయణ బాలకాండమున 70 వసర్గము ప్రమాణము.
2 రోహిత సుతః హరితఇత్యత్ర వాయౌ లింగే భవిష్యే చ.
లోహితుని కుమారుఁడు హరితుఁడని వాయు లింగ భవిష్య మహా పురాణములు ప్రమాణము.

[3]చుంచుభూపస్తత్సుతోఽ భూద్రాజా పరమ ధార్మికః,
పితు స్తుల్యం .కృతం రాజ్యం తేన రాజ్ఞాపి భూతలే. 39½

హారితుని కుమారుఁడగు చుంచుభూపుఁడు పరమధార్మికుఁడై భూమిపైఁ దన తండ్రి పరిపాలించినంతకాలము (అనఁగా 20000 సం||) రాజ్యమును బరిపాలించెను.

[4]పితుస్తుల్యం కృతం రాజ్యం విజయేనాపి భూతలే,
జేతా సర్వస్య క్షత్రస్య విజయస్తేన సన్మృతః. 40½

చుంచుభూపుని కుమారుఁడు విజయుఁడను రాజు తన తండ్రి పాలించి నంత కాలము (అనఁగా 20000 సం||) రాజ్యమును బరిపాలించెను. సమస్త రాజులను జయించిన వాఁడు విజయుఁడని చెప్పఁబడెను.

[5]పితు స్తుల్యం కృతం రాజ్యం రుచకేనాపి భూతలే,
నిష్కంటకం ధర్మయుక్త మాసముద్రక్షితీతలమ్. 41½

విజయుని కుమారుఁడగు రుచకుఁడు చతుస్సముద్ర పర్యంతమైన భూమిని శత్రుశూన్యముగాను, ధర్మయుక్తముగాను, ఇరువది వేల సంవత్సరములు పరిపాలించెను.

---

3. హారిత సుతశ్చుంచురిత్యత్ర వాయు 88అ. భవిష్యే చ.
హారితుని కుమారుఁడు చుంచుభూపుఁడని వాయు88అధ్యాయమున భవిష్య మహా పురాణముునను గలదు.
4. చుంచు సుతః విజయ ఇత్యత్ర వాయౌ భవిష్యే చ.
5. విజయసుతః రుచక ఇత్యత్ర లింగే 65 అ|| భవిష్యే ప్రతిసర్గే చ||రుచకస్య వాయౌ రుచక ఇతి వర్తతే తథాపి రుచకస్యైవ రురుక ఇతి నామాంతర మిత్యూహ్యం.
విజయుని కుమారుఁడు రుచకుఁడని లింగపురాణమున 65 అధ్యాయమున గలదు. విజయుని కుమారుఁడు రురుకుఁడని వాయుపురాణమున నుండినను రురుకునకే రుచకుఁడని నామాంతరమని యెఱుఁగనగును.

'తత్పుత్రేణ వృకేనాపి స్వప్రజా స్త్వభిరక్షితా,
పితు స్తుల్యం కృతం రాజ్యం ధర్మేణ పృథివీతలే. 42½

రుచకుని పుత్రుఁడగు వృకుఁడను రాజు తన ప్రజలను బాగుగా రక్షించుచు తండ్రితో సమానముగా (అనఁగా 20000సం||) భూమిపై రాజ్యమునుఁ బాలించెను.

[1] వృకపుత్రో బాహుకోఽపి పితృతుల్యసమాభువమ్
పాలయామాస పశ్చాద్వై రాజ్యభ్రష్టోఽభవద్ద్విజాః 43½

ఓ మహర్షులారా! వృకుని కుమారుఁడు బాహుకుఁ డనురాజు తన తండ్రి పరిపాలించినంత కాలము (అనఁగా 2000 సం||) రాజ్యమును బాలించి పిమ్మట రాజ్యభ్రష్టుఁ డయ్యెను.

[2] నిరస్తో హైహయై ర్బాహుః హృతరాజ్యో వనం తతః,
ప్రవివేశ సపత్నీకః చచార చ తపో మహత్. 44½
వృద్ధత్వాద్దుర్బలత్వాచ్చ హ్యంతరా సమమారహ. 45½

హైహయ రాజులు బాహుకుని మీదకు యుద్ధమునకు వచ్చి వానితో యుద్ధము చేసి జయించి బాహుకుని రాజ్యము నాక్రమించుకొని యతనిని రాజ్యభ్రష్టునిఁ జేయగా నా బాహుకుఁడు భార్యలతోఁగూడఁ దపోవనమున కేగి గొప్ప తపమును జేయుచుండఁగా వృద్ధుఁ డగుట వలనను. దుర్బలుఁడగుట వలనను, మధ్యకాలమున మృతిఁజెందెను. (బాహువునకే బాహుసేనుఁడని నామాంతరమని యెఱుంగఁనగును.)

భూపాశ్చ బాహుసేనాంతాః వైష్ణవాః పరికీర్తితాః,
మణిస్వర్గ సమృద్ధిశ్చ బహ్వన్నం బహుదుగ్ధకమ్. 46

---

6. రుచక పుత్రః వృక ఇత్యత్రలింగే 65 అ||మత్స్యే11అధ్యాయేచ.
రుచకుని కుమారుఁడు వృకుఁడనుటలో లింగపురాణమున 65అధ్యాయము మత్స్య పురాణము|| అధ్యాయము ప్రమాణము.

1. బాహుకరాజ్య పాలనకాలః 20000 సం|| ఇతి భవిష్యే

2. బ్రహ్మాండే.

బాహుసేనుఁడు పర్యంతము గల రాజులందఱు వైష్ణవులని (అనఁగా విష్ణుభక్తులనియే యెఱుఁగనగును. బాహుసేనుని పర్యంతము భూమిపై ప్రజలకు సువర్ణమణి సమృద్ధియు, అన్న సమృద్ధియు, క్షీర సమృద్ధియు బాగుగఁ నుండెను. ధర్మము కూడ పరిపూర్ణముగ నుండెను.

పత్నీ తు యాదవీ తస్య సగర్భా పృష్ఠతో ఽన్వగాత్,
స పత్న్యా చ గరస్తస్యై దత్తో గర్భజిఘాంసయా. 47
సాతు భర్తు శ్చితిం కృత్వా వహ్నిం తు సమరోహయత్,
ఔర్వస్తాం భార్గవో దృష్ట్వా కారుణ్యాద్ధి న్యవారయత్. 48

బాహుకుఁడు మృతినొందు సమయమున నతని పెద్దభార్య గర్భవతిగా నుండెను. ఆమెయొక్క సవతి యసూయచే గర్భములోని శిశువు మృతినొందునట్లు బాహుకుని జ్యేష్ఠ భార్యకు విషము పెట్టినను గర్భము చెడిపోక యుండియు స్వభర్త్రు మరణమునకు విలపించి సహగమనముఁ జేయ నుద్యమించి చితినిఁ బ్రవేశింపబోఁగా దత్సమీప ప్రదేశమున తపమును జేయుచున్న యౌర్వుఁడను మహర్షి దయారసము గలవాఁడై బాహుకుని జ్యేష్ఠభార్య సమీపమునకు వచ్చి యోదార్చి గర్భవతివిగాన సహగమనముకూడదని వారించి తనయాశ్రమమునకు నామెను దీసికొని వెళ్ళి కాపాడు చుండెను.

సగరస్తు సుతో బాహోః జజ్ఞే సహగరేణ వై,
భృగో రాశ్ర మాసాద్య హ్యౌర్వేణ పరిరక్షితః. 49

ఔర్వాశ్రమమునందు బాహుకుని భార్య ప్రసవించెను. శిశువు సవతి తల్లిచే పెట్టఁబడిన గరళముతో గూడ (విషముతో) పుట్టినవాఁడు గాన సగరుఁడని నామముచేఁబ్రసిద్ధుఁడై యౌర్వమహర్షి యాశ్రమమునందే యా మహర్షిచే రక్షింపఁబడుచుండెను.

ఆగ్నేయ మస్త్రం లబ్ధ్వా తు భార్గవాత్సగరో నృపః,
జఘాన పృథివీం గత్వా తాళజంఘాన్సహైహయాన్. 50

ఆగ్నేయాస్త్రమును సగరుఁడు భార్గవుని వలన (ఔర్వుని వలన) గ్రహించి తదస్త్రముచే తాళజంఘులను హైహయులను సంహరించి తన పిత్ర్యమైన రాజ్యమును తిరిగి సంపాదించెను.

అర్ధంశకానాం శిరసో ముండయిత్వా వ్యసర్జయత్,
యవనానాం శిరస్సర్వం కాంభోజానాం తథైవ చ. 51

శక యవన కాంభోజరాజుల శిరస్సులకు ముండనముఁ జేయించి వారిఁ నిజదేశములనుండి సగరుఁడు వెడలఁగొట్టెను.

ద్వేభార్యే సగరస్యాస్య భవతస్స్మ గుణోత్తరే,
తాభ్యా మారాధితో వహ్ని ర్దదౌ వర మనుత్తమమ్. 52
తద్వారా త్ప్రథమా జాయా పుత్త్రం ప్రాసూత కేవలమ్,
ద్వితీయా షష్టి సాహస్రం పుత్త్రాణాం సమజీజనత్. 53

సగరునకు నిర్వురు గుణవతులగు భార్యలుండిరి, వారు సంతానము కొరకగ్ని దేవు నారాధింపఁగా, నా యగ్ని దేవుఁడు వారలకు సంతానము కలుగునట్లు వరమొసంగెను. ఆ వర ప్రభావముచేత సగరుని జ్యేష్ఠభార్యకు నొకపుత్త్రుఁడు దయించెను. రెండవ భార్యకు నరువది వేల పుత్త్రు లుదయించిరి.

ప్రజా సంక్షోభకరణా జ్జ్యేష్ఠం తత్యాజ వై పితా,
అసమంజస నామానం పుత్త్రం తు సగరో నృపః. 54

సగర చక్రవర్తి, తన జ్యేష్ఠపుత్త్రుఁడగు నసమంజసుని, జనులను బాధించుచున్నందువలన దేశమునుండి వెడలఁగొట్టెను.

సధర్మ విజయీ రాజా వాజిమేధాయ దీక్షితః,
అశ్వం వై చారయామాస గురుణాఽభిప్రబోధితః. 55

ఆ సగర చక్రవర్తి గురువగు వసిష్ఠునిచే బ్రేరేపింపఁబడి యశ్వమేధ యాగముఁ జేయుటకు దీక్షను వహించి యశ్వమును విడిచెను.

[1]యజ్ఞీయాశ్వో హృతోఽభూద్వై వాసవేన తు మాయినా,
తస్మి న్నపహృతే ఋత్విగ్యజమానం తముక్తవాన్. 56

---

1. వాల్మీకి రామాయణే బాలకాండే కథా సంగృహితా.

* అనీయతామితి అనేన యజ్ఞీయాశ్వహరణ మృత్విగ్యజమానాశుభకర మిత్యుక్తం భవతి. తథాచ తైత్తిరీయక శ్రుతిః "యోబలోఽశ్వమేధేన యజతేయదమిత్రా అశ్వం విందేరన్ హన్యేతాస్య యజ్ఞ ఇతి."

సగర చక్రవర్తి విడిచి పెట్టిన యాజ్ఞీయాశ్వమును దేవేంద్రుఁ డపహరించెను. ఆ యశ్వ మెంతకాలమునకును రానందున యాగమును జేయించుచున్న ఋత్విక్కు యజమానియగు సగర చక్రవర్తికి నిటులఁజెప్పెను.

*ఆనీయతాం తురంచాశ్వో వినిహత్యాపహారకమ్,
యజ్ఞచ్ఛిద్రం భవత్యేవ సర్వేషా మశివాయ నః. 57

*ఓ సగర చక్రవర్తీ! నీ యజ్ఞాశ్వము నపహరించిన వానిని సంహరించి శీఘ్రముగ నీవశ్వమును తీసికొని రావలయును. అవిధముఁగదీసికొని రాకపోయినచో యజ్ఞచ్ఛిద్ర మగును. దానివలన మనకందఱకు నమంగళము కాఁగల దనెను.

నిహతస్య చ యజ్ఞస్య సద్యఃకర్తా వినశ్యతి. 57½

మఱియు యజ్ఞము నష్టమయినచో యాగకర్తయును వెంటనే నశించుననెను.

ఇత్యుక్తష్షష్టి సాహస్ర పుత్రా నప్రేషయ న్నృపః,
విచిత్య సర్వతో భూమి మానేయోఽశ్వ ఇతీరయన్. 58½

ఇవ్విధముగ ఋత్విజుఁడు చెప్పగనే సగరుఁడు తన యరువదివేల పుత్రులతో భూమినంతయు వెదకి యాగాశ్వమును తీసికొని రండని చెప్పి వారినిఁ బంపెను.

తే సర్వే హృష్ట మనసో రాజ పుత్రా మహాబలాః,
జగ్ముర్మహీతలం సద్యః పితుర్వచన యంత్రితాః. 59½

సగర చక్రవర్తి పుత్రులందఱు సంతసించి పితృవాక్యబద్ధులై వెంటనే భూమియందంతట వెదకుటకు వెళ్ళిరి.

యోజనాయామ విస్తారమేకైకో ధరణీతలమ్,
బిభిదుః పురుష వ్యాఘ్రాః వజ్రస్పర్శసమైర్నఖైః. 60½

---

* యాగాశ్వమును హరించుట వలన ఋత్విగ్యజమానుల కమంగళమను విషయమున తైత్తిరీయశ్రుతియు ప్రమాణమని యెఱుఁగనగును. ఎవఁడు వాజిమేధమును జేయునో వాని యాగాశ్వమును విరోధు లపహరించినచో యజ్ఞము వినష్టమై యమంగళము నొనగూర్చునని చెప్పఁబడినది.

సగర పుత్రులలో నొక్కొకఁడు యోజనము వెడల్పు పొడవుగల భూభాగమును వజ్రముతో సమానమగు గోళ్ళచేఁ ద్రవ్విరి.

[1]సాగరా భూమిఖననం కృత్వా కపిల సన్నిధౌ,
అశ్వం దృష్ట్వా త్వయం హర్తేత్యేవం తే త్వద్రవన్మునిమ్. 61½

సగరపుత్త్రు లివ్విధముగ భూమినిఁ ద్రవ్విపాతాళమున కేగి కపిల మహర్షి సాన్నిధ్యమునఁ దమ యాగాశ్వమునుఁజూచి యీ కపిలుఁడే తమ యశ్వమును హరించిన వాఁడని యతనిని సంహరించుటకు బరుగిడిరి.

తతస్తే సాగరా స్సర్వే దగ్ధాస్తత్కోపవహ్నినా,
సగరే ణాంశుమన్మాలా ద్యజ్ఞం పూర్ణం కృతం పునః. 62½

పిదపఁ గపిలమహాముని యా కోలాహలము విని సమాధిని విరమించి వారిని చూడగ నా ముని కోపాగ్నిచే నా సగర పుత్రులు దగ్ధమైరి. పిదప సగరుఁడు తన పుత్రులు రాని కారణమున వారిని వెదకుటకుఁదన మనుమఁడైన యంశుమంతునిఁబంపఁగా నతఁడు తిరిగి తిరిగి కపిల మహర్షి యాశ్రమమునఁదన పితృవ్యులు నశించిన విధమును తెలిసికొని యా మునిని శాంతింపఁజేసి యశ్వమును దీసికొని సగరుని యజ్ఞమును బూర్తిఁ జేయించెను.

తృతీయ చరణే మధ్యే సగరో నామ భూపతిః,
త్రింశత్సహస్రవర్షం వై కృతవా న్రాజ్య ముత్తమమ్. 63½

కృతయుగమునఁ దృతీయ పాదమధ్యమున సగరచక్రవర్తి ముప్పదివేల సంవత్సరములు రాజ్యమును బాగుగఁ బాలించెను.

[2]నష్టేషు సాగరే ష్వేన మసమంజస ఆత్మజః,
శతహీనం కృతం రాజ్యమంశుమాంస్తత్సుతో ఒభవత్. 64½

సగరపుత్త్రులందరు నష్టమొందగా సగరుని యనంతరము తత్పుత్త్రుఁడగు నసమంజసుఁడు పిత్ర్యమయిన రాజ్యమును తనతండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా (29900సం||) బాలించెను. అతని కంశుమంతుఁడను పుత్త్రుఁడుండెను.

---

1. వాల్మీకి రామాయణే బాలకాండే.

2. భవిష్యపురాణే ప్రతిసర్గే పర్వణి అసమంజస రాజ్యపాలనకాలః సం||29900 ఇతి ప్రతిపాదితమ్.

[1] శతహీనం కృతం రాజ్య మసమంజసుతేన చ,
స్వపుత్రే రాజ్యభారం తు సమర్ప్య విధినాఽంశుమాన్.
[2] గంగామానేతు కామస్సన్నస్త్వా చ విఫలోఽభవత్. 65-66

అసమంజసుని కుమారుఁడగు నంశుమంతుఁడను తన తండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా 29800సం॥) రాజ్యమును బాలించి రాజ్యభారమును దనపుత్రుని యందుంచి భస్మీభూతులగు సగరపుత్రులను తరింపఁజేయు నుద్దేశముతో గంగను భూమిమీఁదికి ఁదీసికొని రాఁదలఁచి చిరకాలము తపము చేసి విఫలుఁడయ్యెను.

పిత ర్యుపరతే పశ్చాద్దిలీపోఽపాలయ న్మహీమ్,
శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 67

అంశుమంతుని కొమరుఁడగు దిలీపుఁడు తండ్రి యనంతరము భూమి పాలుఁడై తండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగా (29700సం॥) రాజ్యమును జేసెను.

రాజ్యం భగీరథే స్థాప్య గంగానయన యత్నవాన్,
విఫలోఽ భూత్తతః పశ్చాన్నృపాలోఽభూ ద్భగీరథః. 68

దిలీపుఁడు పైవిధముగఁ గొంతకాలము రాజ్యముచేసి తనపుత్త్రుఁడైన భగీరథునియందు రాజ్యము నర్పించి గంగను దీసికొని వచ్చుటకు బ్రయత్నించెను. కాని యతఁడును విఫలుఁడయ్యెను. పిదప భగీరథుఁడు భూమిపాలుఁడయ్యె.

[1] శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే,
మంత్రిష్వాధాయ తద్రాజ్యం తపస్తేపే సుదారుణమ్. 69

అనంతరము భగీరథ మహారాజును భూమినిఁదన తండ్రి కంటె నూరు సంవత్సరములు తక్కువగా (29600 సం॥) బాలించి రాజ్యమును మంత్రుల కప్పగించి గంగను భూలోకమునకుఁ దెచ్చుటకు దారుణమగు తపమును జేసెను.

1. అంశుమతః రాజ్యకాలః సం॥ 29800 ఇతి భవిష్యే
2. వాల్మీకి రామాయణే దిలీప పాలనకాలః సం॥ 29700 ఇతి భవిష్యే.
1 భగీరథ పాలనకాలః సం॥ 29600 ఇతి భవిష్యే.

తతస్సురగణైః సార్థం తప్యమాన మథాబ్రవీత్,
భగీరథ మహాభాగ!ప్రీతస్తేఽహం వరం వృణు. 70

అనంతరము తీవ్రతపమును జేయుచున్న భగీరథుని సమీపమునకు దేవగణములతోఁగూడ బ్రహ్మదేవుఁడు వచ్చి యిటుల బల్కెను. భగీరథుఁడా!నీ తపమునకు నేను సంతసించితి,వరమును గోరుమనెను.

భగీరథః :

యది మే భగవన్ప్రీతః యద్యస్తి తపసః ఫలమ్,
సగర స్యాత్మజా స్సర్వే మత్త స్సలిల మాప్నుయుః. 71

భగీరథుడు బ్రహ్మదేవునితో నిటులఁబల్కెను. ఓ భగవానుఁడా!నా తపమునకు ఫలముండినచో, మఱియు నా యందు నీకుఁబ్రీతి యుండిన యెడల, నా ముత్తాతలగు సగరపుత్రుల భస్మరాసులు నా వలన గంగచే నభిషేకింపఁబడుఁగాక (అనఁగా గంగను భూలోకమునకు విడువుమని భావము.)

తథేతి గంగాం వ్యసృజత్ ప్రవాహే ణాగతాం నదీమ్,
దామోదర స్స్వపాదే తు గంగాం ప్రావేశయత్తదా. 72

బ్రహ్మదేవుఁడు సమ్మతించి గంగను వదలిపెట్టెను. ప్రవాహరూపముగా వచ్చుచుండెడి యా గంగను విష్ణుమూర్తి తనపాదమునఁబ్రవేశపెట్టెను. ఏలయన పతితపావనియగు గంగ భూలోకమునకుఁ బోగూడదని.

దశవర్ష సహస్రాణి తప స్తేపే హరిం నృపః,
అనుగృహ్య హరిః కించి ద్వ్యసృజ ద్భువి తాం నదీమ్. 73

అనంతరము భగీరథుఁడు పదివేల సంవత్సరములు శ్రీహరినిఁగూర్చి తపము చేయఁగాఁ బురుషోత్తము డనుగ్రహించి కొంచెముగా గంగను భూమిపై విడిచెను.

[1]ఆయాంతీం తాం శివో గంగా జటాజూటే దధార హ. 73½

మహాప్రవాహరూపముగా వచ్చుచున్న యా గంగను శంకరుఁడు తన జటాజూటమునందు ధరించెను.

1.వాల్మీకి రామాయణే బాలకాండే కథాభాగః.

భగీరథోఽపి ఖిన్నస్స న్దశసాహస్ర వత్సరాన్,
శివం ప్రతి తపస్తేపేశివ స్తాం కృపయాఽత్యజత్. 74½

భగీరథుఁడు ఖేదము నొంది పదివేల సంవత్సరములు శంకరుని గూర్చి తపము చేయఁగా నమ్మహాదేవుఁడు సంతసించి కృపతో గంగను భూమిపైకి విడిచెను.

భగీరథరథా త్పశ్చా దాయాంతీం జహ్నునామకః,
యజ్ఞదేశోన్మూలినీం తాం పపౌ భాగీరథీం మునిః. 75½

భగీరథుని రథము వెనుక వచ్చుచున్నట్టిదియు తనయాగభూమినిఁబాడు చేయుచున్నట్టిదియు నగు గంగను జహ్నుమహర్షి పానము చేసెను.

భగీరథ ప్రార్థితస్సన్ శ్రోత్రాభ్యా మత్యజచ్చ తామ్,
తస్మాద్భాగీరథీ గంగా ప్రోచ్యతే జాహ్నవీతి చ. 76½

పిదప జహ్ను మహర్షిని భగీరథుఁడనేక విధములఁబ్రార్థింప నమ్మహర్షి శ్రోత్రముల ద్వారా గంగను విడిచెను. ఆ కారణముననే భాగీరథియైన గంగ జాహ్నవియని చెప్పఁబడుచున్నది.

భగీరథోఽపి రాజర్షి ర్గంగా మాదాయ యత్నతః,
సాగరాణాం భస్మరాశిం ప్లావయామాస వై తతః. 77½

భగీరథుఁడు గంగను దీసికొని పోయి సగరపుత్రుల భస్మరాశినిఁదడిపెను.

ప్రపితామహవర్గం చ స్వ ర్నినాయ భగీరథః,
సోఽపి తప్త్వాచిరం స్వర్గం గతవాం స్తదనంతరమ్. 78½

ప్రపితామహులగు సగరపుత్త్రులను భగీరథుఁడు స్వర్గస్థులను జేసి తానును జిరకాలము తపముఁజేసి యనంతరము స్వర్గస్థుఁడయ్యెను.

[2]శ్రుతసేన స్తతో రాజా శతహీనం తదబ్దకమ్,
రాజ్యం చకార ధర్మేణ స్వప్రజా స్త్వనురంజకః. 79½

---

2. నాశ్రుతనేన పాలనకాలః 29500 సం|| భవిష్యే.

అనంతరము భగీరథపుత్రుఁడగు శ్రుతసేనుఁడు రాజై తండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగా, ధర్మముగా, రాజ్యమును బాలించెను. (శ్రుతసేనుని పాలన కాలము29,500సం|| అని యెఱుఁగవలయును.)

[1]శైవాష్టచ్ఛ్రుతసేనాంతాః నాభాగో వైష్ణవో నృపః,
శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 80½

సగరుని మొదలు శ్రుతసేనుని పర్యంతముగల యాఱుగురు రాజులు శివభక్తులై యుండిరి. శ్రుతసేనుని పుత్రుఁడగు నాభాగుఁడు విష్ణు భక్తుఁడై యుండెను. నాభాగుఁడు తండ్రియగు శ్రుతసేనుని యనంతరము 29400సంవత్సరములు రాజ్యపాలనము చేసెను.

[2]తస్యపత్నీ శుభాచారా హరిపూజారతా సదా,
ప్రసుష్వాప కదాచిద్వై స్వప్నే సాక్షాత్కృతో హరిః.
కిమిచ్ఛసి వరం భద్రే పుత్త్ర స్త్వద్భక్తిమా న్నవేత్. 81-82

నాభాగునిభార్య సదాచారము కలదియు శ్రీహరి నెల్లప్పుడు పూజించు నదియై యుండెను. ఒకప్పుడామె నిద్రించు చుండఁగా శ్రీహరి స్వప్నములో దర్శనమిచ్చి యోశుభాంగి! నీవు దేనినిఁగోరి నన్ను నిరంతరము సేవించుచుంటివో చెప్పుమనఁగా, నాభాగుని భార్య భగవంతుని నిటులఁ బ్రార్థించెను. ఓ భగవానుఁడా! నీయందు భక్తిగల పుత్రుఁడు నాకుఁగలుగునట్లు వరమిమ్మని కోరెను.

తథేత్యుక్త్వా ఫలం తస్యై దదావేకం జనార్దనః,
భక్షయామాస సందశ్య ఫలం సంహృష్టమానసా. 83

భగవంతుఁడాలాగేనని చెప్పి యామెకొక ఫలము నిచ్చి యంతర్ధాన మొందగా ఁబిదప శ్రీహరి యిచ్చిన ఫలమును నామె సంతసముతో భక్షించెను.

తతః కాలేన సా దేవే పుత్త్రం కులవివర్ధనమ్,
అసూయత శుభాచారం వాసుదేవపరాయణమ్. 84

అనంతరము నాభాగుని భార్య గర్భవతియై కొలఁదికాలములో వంశాభి వృద్ధికరుఁడు హరిభక్తుఁడు సదాచారుఁడు నగు పుత్రునిఁ గనెను.

---

1. భవిష్యే ప్రతిసర్గే 2. భాగపాలన కాలః సం||29400.

అంబరీష ఇతిఖ్యాతో నాభాగస్యాత్మజః పునః,
పిత ర్యుపరతే శ్రీమాన్ అభిషిక్తో మహాత్మభిః,
మంత్రిష్వాధాయ వైరాజ్యం తప ఉగ్రం చకార సః. 85½

వాని కంబరీషుఁడనినామ మిడిరి. నాభాగపుత్రుఁడైన యంబరీషుఁడు తండ్రియనంతరము పెద్దలచేఁ బట్టాభిషిక్తుఁడై రాజ్యమునుఁ బాలించుచు నొకప్పుడు మంత్రులకు రాజ్యము నప్పగించి యుగ్రమైన తపమును జేసెను.

ఆజగామ సవిశ్వాత్మా సర్వలోక నమస్కృతః,
ఐరావతమి వాత్యర్థం కృత్వా వై గరుడం హరిః,
స్వయం శక్రఇవాసీనః తమాహ నృపసత్తమమ్. 86-87

ప్రపంచ స్వరూపుఁడను, సర్వలోక వందితుఁడు నగు శ్రీహరి, తన వాహనమగు గరుత్మంతుని నైరావతముగాఁజేసి తాను దేవేంద్ర వేషమును ధరించి యైరావతము నెక్కి యంబరీషు నొద్దకు వచ్చి వానితో నిటుల బలికెను.

ఇంద్రోహఽమస్మి భద్రం తే కిం దదామి తవాద్య వై. 87½

ఓ యంబరీషుఁడా! నేను దేవేంద్రుఁడను. నీకు శుభము కలుగుఁగాక, నీ యభీష్ట మెద్దియో చెప్పుము, ఇచ్చెద ననియె.

అంబరీషః :

నాహం త్వా మభిసంధాయ తప ఆస్థితవా నహం,
త్వయా దత్తంచ నేచ్ఛామి గచ్ఛ శక్ర యథాసుఖమ్. 88½

అంబరీషు డిటుల బలికెను. ఓ దేవేంద్రా! నిన్ను నుద్దేశించి నేను తపమును జేయుచున్నవాడను కాను. నీవిచ్చిన దానిని స్వీకరింపను. నేను శ్రీహరి నుద్దేశించి తపము చేయుచుంటిని. నీవు యథేష్టముగాఁబోవచ్చుననియె.

తతః ప్రహస్య భగవా న్స్వరూప మకరో ద్ధరిః,
త మాహ భగవా న్విష్ణుః కిం తే హృది చికీర్షితమ్. 89½

అనంతరము దేవేంద్ర వేషముతోఁ బరీక్షార్థమై వచ్చిన శ్రీహరి, నిజరూపమును జూపి, ఓ యంబరీషుడా!నీ మనస్సులోని యభీష్టమును జెప్పుమనెను.

[1] *అంబరీషః* :

త్వయి విష్ణో పరానందే నిత్యం మే వర్తతాం మతిః,
తథే త్యుక్త్వా స గోవిందః చక్రం దత్వా రిపుక్షయే. 90½

అంబరీషుఁడు శ్రీహరితో నిట్లనెను. సచ్చిదానందరూపుఁడు సర్వవ్యాపకుఁడు నగు నీయందు నామనస్సు నిత్యము లగ్నమై యుండుఁగాక యని కోరెను. అంబరీషుఁడు పైవిధముగ గోరగ శ్రీహరియు నవ్విధముననే యగుఁ గాకయని చెప్పి శత్రుసంహారము కొఱకుఁదన చక్రాయుధము నంబరీషున కిచ్చి,

అంతర్ధానం గతో విష్ణుః వాజపేయాం శ్చకార సః. 91

హరి యంతర్ధానము నొందెను. అనంతర మంబరీషుఁడు వాజపేయ యాగముల ననేకముగాఁ జేసెను.

గృహే గృహే హరిస్తస్థౌ వేదఘోషో గృహే గృహే,
నామఘోషో హరేశ్చైవ యజ్ఞఘోష స్తథైవ చ,
అభవన్నృపశార్దూలే తస్మిన్రాజ్యం ప్రశాసతి. 92½

ఆ యంబరీషుఁడు రాజ్యమును బాలించుచుండఁగాఁ బ్రతి గృహము నందును వేద ఘోషయు, శ్రీహరి పూజయును హరినామ స్మరణమును యజ్ఞఘోషయు జరుగుచుండెను.

[2] **అంబరీషేణ భూపేన శతహీనం కృతం పదమ్,**
ఏకోనత్రింశ త్సాహస్రవర్షాణి త్రిశతాని చ. 93½

అంబరీషమహారాజు తనతండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగ అనఁగా 29300 సంవత్సరములు రాజ్యమును బాలించెను.

నాభాగే రంబరీషస్య భుజాభ్యాం పరిపాలితా,
బభూవ వసుధాత్యర్థం తాపత్రయ వివర్జితా,
అంబరీషకథాం యస్తు శృణుయాత్సహరిం వ్రజేత్. 94-95

నాభాగపుత్రుఁడైన యంబరీషుని భుజములచే భూమి మిక్కిలి తాపత్రయ రహితముగఁ బరిపాలింప బడినది.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండేప్రథమ భాగే చతుర్థస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండ ప్రథమభాగమున చతుర్థసర్గము ముగిసెను.

1.బ్రహ్మాండే 2భవిష్యే ప్రతి సర్గే 1 అ.అంబరీషపాలన కాలః 29300సం||

పంచమసర్గః - పంచమసర్గము

సింధు ద్వీపస్సుతస్తస్య నిత్యం ధర్మపరాయణః,
[1]శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 1

అంబరీషుని పుత్రుఁడగు సింధుద్వీపుఁడు నిత్యము ధర్మతత్పరుఁడై యుండెను. ఆ సింధుద్వీపుఁడు తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా 29200సంవత్సరములు) భూమిపై రాజ్యపాలనముఁజేసెను.

అయుతాయు స్సుత స్తస్య పాలయామాస మేదినీమ్,
[2]శతహీనం కృతం రాజ్యం తేనాపి పృథివీతలే. 2

సింధుద్వీపుని పుత్రుఁడగు నయుతాయువు భూమిని దండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (29100సం॥) పరిపాలించెను.

ఋతుపర్ణస్సుత స్తస్య పుణ్యనామా మహాయశాః,
దివ్యాక్ష హృదయజ్ఞోఽసౌ రాజా నలసఖో బలీ.
[3]శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 3½

ఆయుతాయువు కుమారుఁడగు ఋతుపర్ణుఁడు పవిత్రమైన నామము గలవాఁడును మహాకీర్తి సంపన్నుఁడును పాచికలాడుటయందు నిపుణుఁడును నల మహారాజునకు స్నేహితుఁడై యుండి భూమిపై 29000సం॥ రాజ్యపాలనము జేసెను.

తదాత్మజ స్సర్వకామః భువం పాలితవాం స్తతః,
[4]శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞా మహీతలే. 4½

పిదప ఋతుపర్ణుని పుత్రుఁడగు సర్వకాముఁడు భూమిపాలుఁడయ్యెను. ఆ సర్వకాముఁడు భూమిపై (28900సం॥) రాజ్యపాలనము చేసెను.

---

1. సింధుద్వీప పాలన కాలః 29200 సం॥ఇతి భవిష్యే.
2. అయుతాయుపాలన కాలః 29100 సం॥
3. ఋతుపర్ణపాలన కాలః 29000 సం॥
4. సర్వకామపాలన కాలః 28900 సం॥

సుదాసస్తస్య తనయో రాజా త్వింద్రసమోఽభవత్,
[5]శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 5½

సర్వకాముని పుత్రుఁడగు సుదాసుఁడనురాజు దేవేంద్రునితో సమానుఁడై యుండెను. అతఁడును భూమిపై దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా 28800 సం|| రాజ్యమును బాలించెను.

* సుదాసస్య సుతః ప్రోక్తః సౌదాసో నామ పార్థివః,
[6] ఖ్యాతః కల్మాషపాదో వై నామ్నా మిత్రసహశ్చ సః,
శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 6-7

*వ్యా||సుదాసపుత్ర్రస్య మిత్రసహ ఇతి కల్మాషపాద ఇతి నామాంతరాగమన కారణం విష్ణుపురాణే చతుర్థాంశే విస్తారేణ ప్రతిపాదితం||తథాహి, సౌదాసో మిత్రసహో నామాటవ్యా మటన్ వ్యాఘ్రద్వయ మపశ్యత్, తాభ్యాంచ తద్వన మపగతమృగం కృతం మత్వా తయో రేకం బాణేన జఘాన మ్రియమాణశ్చాఽసా వతిభీషణాకృతి రతికరాళవదనో రాక్షసోఽభూత్. ద్వితీయాపి ప్రతి క్రియాంతే కరిష్యామీత్యుక్త్వాఽంతర్ధానం జగామ, కాలేన గచ్ఛతా స సౌదాసో యజ్ఞం చకార. పరినిష్ఠిత యజ్ఞే చాచార్యే వసిష్ఠే నిష్క్రాంతే తద్రక్షో వసిష్ఠరూపమాస్థాయ యజ్ఞావసానే మమ మనుష్యమాంస. *భోజనం దేయమితి, తత్సంస్క్రియతాం క్షణా దాగమిష్యామీత్యుక్త్వా నిష్క్రాంత, భూయస్సూద వేషం కృత్వా రాజాజ్ఞయా మానుషమాంసం సంస్కృత్య రాజ్ఞే న్యవేదయత్,అసావపి హిరణ్య పాత్ర స్థితమాదాయ వసిష్ఠాగమన ప్రతీక్షో భవత్. ఆగతాయ వసిష్ఠాయ నివేదితవాన్, నచాప్యచింతయత్ అహో ఽ న్యరాజ్ఞో దౌశ్శీల్యం యేనైతన్మాం సమస్మాకం ప్రయచ్ఛతీతి. క్రోధకలుషీకృతచేతా రాజని శాపముత్ససర్జ . యస్మాదభోజ్యమేత దస్మద్విధానాం తపస్వినా మవగచ్ఛన్నపి భవాన్మహ్యం దదాతి, తస్మాత్తవై వాత్రలోలుపతా భవిష్యతీతి, అనంతరంచ తేనాపి భగవతైవాభిహితో ఽస్మి త్యుక్తే. కింకిం మయై వాభిహితమితి పునరపి సమాధౌ తస్థౌ సమాధౌ విజ్ఞాతార్థశ్చానుగ్రహం తస్మై చకార నాత్యంతికమేత ద్ద్వాదశాబ్దం తవభోజనం భవిష్యతీతి, అసావపి ప్రగృహ్యోద కాంజలిం మునిశాపప్రదానాయోద్యతో, భగవన్నయ మస్మద్గురుర్నార్హ

పై రాజుల పరిపాలన కాలనిర్ణయము భవిష్య పురాణమున గలదని తెలియదగును.

5. సుదాసపాలనకాలః 28800 సం||

6. సౌదాసపాలనకాల ః 28700 సం||

*సుదాసుని కుమారుఁడగు సౌదాసుఁడు తండ్రియనంతరము 28700సం|| రాజ్యపాలనముచేసెను. ఆసౌదాసునకు మిత్రసహుఁడనియు కల్మాషపాదుఁడనియు నామాంతరములు కారణాంతరముచేఁగలిగినవి.

స్యైనం కులదేవతాభూత మాచార్యం శప్తుమితి,మదయంత్యా స్వపత్న్యాప్రసాదితః నస్యాంబుదరక్షణార్థం తచ్ఛాపాంబు నోర్వ్యాం న చాకాశే చిక్షేప. కింతు తేనైవ స్వపాదౌ సిషేచ, తేన చ క్రోధాగ్న్యుశితేన శాపాంబునా దగ్ధచ్ఛాయౌ తత్పాదౌ కల్మాషతాముపగతౌ, తతస్సకల్మాషపాదం సంజ్ఞా మవాప. సౌదాసపుత్రస్య వసిష్ఠజన్యత్వే అశ్మకనామాగమనే చ హేతుస్తత్రైవోక్తః. తథాహి సౌదాసః వసిష్ఠశాపాచ్చ రాక్షస స్వభావముపే త్యాటవ్యాం పర్యటన్ అనేకశో మానుషా నభక్షయత్. ఏకదా తు కంచిన్ముని మృతుకాలే భార్యా సంగతం దదర్శ. తయోశ్చ త మతిభీషణం రాక్షసరూప మవేక్ష్య త్రాసా ద్దంపత్యోః ప్రధావితయో ర్బ్రాహ్మణం స జగ్రాహ. తతస్సా బ్రాహ్మణీ బహుశ స్తమభియాచివతి, ప్రసీదేక్ష్వాకు కులతిలకభూత స్త్వం మహారాజో మిత్రసహో నామ. రాక్షసః నార్హసి స్త్రీధర్మ సుఖాభిజ్ఞో మయ్యకృతార్థా యా మిమం మద్భర్తారం హంతు మిత్యేవం బహుప్రకారం తస్యాం విలపంత్యాం వ్యాఘ్రః పశుమివారణ్యే౽భిమతం తం బ్రాహ్మణ మభక్షయత్, తతశ్చాతికోపసమన్వితా బ్రాహ్మణీ రాజానం శశాప. యస్మాదేవం మయ్యతృప్తాయాం త్వయా౽యం మత్పతిర్భక్షితః, తస్మా త్త్వమపి కామోపభోగప్రవృతో మృతిం ప్రాప్స్యసీతి, శప్త్వా చైవం సా౽గ్నిం వివేశ. తత స్తస్య ద్వాదశాబ్దానంతరం విముక్తశాపస్య స్త్రీవిషయాభిలాషిణో మదయంతీ తం స్మారయామాస. తతః పరమసౌ స్త్రీభోగం తత్యాజ. వసిష్ఠశ్చపుత్రేణ రాజ్ఞా పుత్రార్థ మభ్యర్థితః మద యంత్యా సంగతః యదా చ సప్తవత్సర పర్యంతం నాసూత శిశుం తతస్తం గర్భమశ్మనా సాదేవీ జఘాన. పుత్రశ్చాజాయత తస్య చాశ్మక ఇత్యేవ నామాభవత్

*సౌదాసునకు మిత్రసహుఁడనియు నామాంతరములు కలుగుటకుఁ గారణము విష్ణుపురాణమునఁ జతుర్థాంశమున విస్తారముగ జెప్పఁబడినది. (ఏమన) సౌదాసుడొకానొకప్పుడు వనమునందు సంచరించుచుండగ రెండు పెద్దపులులు కన్పడెను. ఆ రెండుపులులచే వనమంతయు నల్లకల్లోలము చేయఁ బడుచుండ సౌదాసుఁడు చూచి యా పులులలో నొకపులిని బాణముచేఁగొట్టెను. ఆ పులి యిట్లు కొట్టఁబడి భయంకరాకారము గల రాక్షసుఁడయ్యెను. రెండవ పులియును, ఓరాజా! నీకుఁ దగిన ప్రతిక్రియను నేను చేసెదనని చెప్పి యంతర్ధాన మొందెను. సౌదాసుఁడు గృహమునకు వచ్చి కొంతకాలము గడిచిన పిదప నొక యాగమును జేసెను. యజ్ఞము పూర్తియయిన పిమ్మట కులగురువగు వసిష్ఠుఁడు స్వగృహమునకు వెళ్ళగా నాయవకాశమును జూచి వనమునందు వ్యాఘ్రరూపముగా నుండి ప్రతిక్రియ జేయుదునని చెప్పిన రాక్షసుఁడు వసిష్ఠ వేషముతో వచ్చి సుదాసునితో నిటులఁ జెప్పెను. ఓ రాజా! యాగాంతమున నరమాంస భోజనము పురోహితునకుఁ

***వసిష్ఠస్తు మహాతేజా! క్షేత్రే కల్మాషపాదకే,**
అశ్మకం జనయామాస ఇక్ష్వాకుకులవృద్ధయే 8
పితుస్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 8½

బెట్టవలయును కాన శీఘ్రముగ నరమాంసమును బచనము చేయింపుము. క్షణకాలములో వచ్చెదనని యావసిష్ఠునితో వచ్చిన రాక్షసుఁడు చెప్పి వెళ్ళిపోయెను. తిరిగి యా రక్కసుండు వంటవాని వేషమును ధరించి, రాజునానతిచే నరమాంసమును బచనము చేసి రాజునకు విన్నవింప, నా సౌదాసుఁడు పక్వమైన నరమాంసమును హిరణ్యపాత్రమునందుంచి వసిష్ఠుని రాక కెదురు చూచుచుండఁగా నిజమైన వసిష్ఠుఁడు వచ్చెను. సౌదాసుఁడు నరమాంసమును బంగారు పళ్ళెమునందుంచి భుజింపుమని వసిష్ఠుని ముందుంచఁగా, నవ్వసిష్ఠుఁడు సౌదాసుని దుశ్శీలమునకు విచారించి క్రోధము చేగలుషమైన మనస్సు గలవాఁడై సౌదాసు నకు శాపమిచ్చెను. (ఏమన)సౌదాసుఁడా!నరమాంసము మావంటి మహర్షులకు భుజింపఁ దగనిదియని యెఱిగియుండియు, నాకు నీవు నరమాంసమును బెట్టితివి గాన మనుష్య మాంసము ను భుజించెడి రాక్షస రూపము నీకు గలుగుఁగాకయని (శపించెను). అనంతరము సౌదాసుఁడు వసిష్ఠునితో నిట్లనియె, గురువర్యా!నీవు నరమాంసమునుఁ బచనము చేయించుమని చెప్పి ఇట్లు శపించితివేమి యన వసిష్టుఁడు తెల్లఁబోయి నేనె చెప్పితినా! యేమి యాశ్చర్యమని ధ్యాననిష్ఠుఁడై సర్వమును సమాధియందు గోచరమయ్యెను. అపుడు సౌదాసుని కిచ్చిన శాపము పండ్రెండు సంవత్సరముల కాలము మాత్ర ముండుఁగాక యని చెప్పెను.

అపుఁడు సౌదాసుఁడును, దోసిలియందు జలము నుంచుకొని వసిష్ఠ మహర్షిని శపించుటకు నుద్యమింపగా, నాథా!కులగురువగు వసిష్ఠుని శపించుట తగదని సౌదాసుని భార్యయగు మదయంతీ దేవీ సామవచనముతోఁ దన భర్తను శాంతింపజేయ, నా సౌదాసుఁడు దోసిలి యందలి శాపోదకమును బైభాగమున విడిచిన మేఘములను నాశము కలిగి వర్షము లేక క్షామము కలుగుననియు, భూమియందు విడిచిన సస్యములకు (పైరులకు) నష్టము కలుగుననియు దలచి యా మంత్రించిన శాపోదకమును దనపాదముల యందే విడిచి కొనెను. కోపాగ్నిచే దగ్ధమైన యా జలము పాదములయందు పడుటచే బాదములు కల్మష మయ్యెను. (కమలి పోయెను)ఆ కారణముచే సౌదాసునకుఁ గల్మష పాదుఁడని నామము కలిగెను. (అనఁగా కమలిన పాదములు కలవాఁడని భావము.)మిత్రభావముతో వసిష్ఠుని శపింప వద్దని భార్య బోధింపగా తన భార్య వాక్యమును విని సహించి యూఱకున్న వాఁడు గాన మిత్రసహుఁడనియు ప్రసిద్ధి జెందెను.

* అశ్మకపాలన కాలః ౨౮౬౦౦౦ ఇతి భవిష్యే

*వసిష్ఠ మహర్షి యిక్ష్వాకు వంశాభివృద్ధికై కల్మాషపాదుని భార్యయందొక పుత్త్రునిఁ బుట్టించెను. వానికే యశ్మకుఁడని నామమై యున్నది. ఆ యశ్మకుఁడు 28700 సం|| భూమిని పాలించెను.

అశ్మక స్యారసో యస్తు మూలక స్తత్సుతో భవత్,
స హి రామభయా ద్రాజా స్త్రీభిః పరివృతో ఽవసత్. 9½
వివస్త్ర స్త్రాణ మన్విచ్ఛ న్నారీకవచ ఈశ్వరః,
[1]పితుస్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 10½

*వసిష్ఠ మహర్షి వలన అశ్మకుఁడు పుట్టుటకుఁగారణము - విష్ణుపురాణమునఁ జతుర్థాంశమున జెప్పఁబడినది. వసిష్ఠ శాపమువలన సౌదాసుఁడు రాక్షసుఁడై యరణ్యమున సంచరించుచు మనుష్యుల ననేకముగా భక్షించుచుండెను.ఒకప్పుడు భార్యతోఁగలసి యున్న యొకమునినిఁజూచెను. ఆ ముని దంపతులు రాక్షసునిఁజూచి భయపడి పారిపోవుచుండఁగా నా మునిని బట్టుకొనెను.అనంతరము మునిభార్య యనేక విధములుగా రాక్షసునిబ్రార్థించెను. ఓ రాక్షసుఁడా నీవు పూర్వము సౌదాసుఁడను మహారాజువు. రాక్షసుఁడవు కావు. వసిష్ఠ శాపముచే నిటుల రాక్షస రూపమును ధరించిన వాఁడవు. నేను కృతార్థురాలను కాకుండగ నీవు నాభర్తను జంపుట న్యాయము కాదని బహువిధములుగ నా ముని పత్ని విలపించుచున్నను పెద్దపులి పశువులను భక్షించిన విధముగ మునిని భక్షించెను అనంతరము మునిపత్ని మిక్కిలి కోపము కలదియై రాక్షస రూపములో నున్న సౌదాసునుని శపించెను (ఏమన) నేను సంసార తృప్తి నొందనిదాననై యుంట, నాభర్తను నీవు భక్షించినకారణమున నీవును నీశాపాంతమునఁ గామోపభోగము కొరకు భార్యను గలిసినచో మృతిఁ నొందఁగలవని శపించి ఆ మునిపత్ని యగ్నిలోఁబ్రవేశించెను. అనంతరంము వసిష్ఠుని వాక్యము చొప్పునఁ బండ్రెండు సంవత్సరములు సౌదాసుఁడు రాక్షస రూపముతో నుండి పిదప శాపవిముక్తుఁడై రాజై తిరిగి తన పట్టణమునుఁ బ్రవేశించెను. కాని మునిపత్ని శాపమునఁ దన భార్యయైన మదయంతినిఁ గలిసికొనుటకు వలను పడక స్త్రీభోగమును విడిచెను. తనకు వంశాంకుర మగునటుల దన భార్య యందు సంతానము కలిగించ వలసినదిగా వసిష్ఠుని బ్రార్థింపగా వసిష్ఠుడు మదయంతినిఁగలిసెను.మదయంతి గర్భవతియై యుండి యేడు సంవత్సరముల పర్యంతము శిశువు బయటపడనందున మదయంతి రాతితో దనగర్భమును గొట్టుకొనఁగా బుత్రుఁడు పుట్టెను (అనగా బయటబడెను.) అశ్మముచే (రాతిచే) గొట్టబడగా బుట్టినవాడు గాన అశ్మకుడని వానికి నామమయ్యె. అతడును తండ్రి పాలించినంత కాలము పాలించెను. (28700 సం||)

1. మూలకరాజ్య కాలః 28700 ఇతిభవిష్యే అశ్మకజః హరివర్మేతి భవిష్యే వర్తతే మూలకస్యైవ నామాంతరం తదపిత్యనుసంధేయం.

అశ్మకుని యనంతరము తత్పుత్రుఁడగు మూలకుఁడను వాఁడు రాజ్యమును బాలించు చుండగా బరశురాముఁడు క్షత్రియులను వధించుచు మూలకునిఁ గూడ వధించుటకు రాఁగా బరశురాముని భయముచే వస్త్రవిహీనుఁడై స్త్రీలు ధరించు రవికను చీరను ధరించి స్త్రీ లచేఁజుట్టు కొనఁబడి ప్రాణరక్షణము చేసికొనిన కారణముచే మూలకునకు నారీకవచుఁడని నామాంతరము కలిగెను. అతని పరిపాలన కాలము 28000 సం||

తత్కాలే రావణో రాజ్యం లంకాయాం పాలయ న్నభూత్,
సనత్కుమారో భగవా నాగతో రావణాంతికమ్. 11½

ఆ సమయమున రావణుఁడు లంకారాజ్యమును పాలించు చుండెను. సనత్కుమారుఁడొకప్పుడు రావణుని యొద్దకు వచ్చెను

పూజయిత్వాఽర్ఘ్యపాద్యాద్యైస్తం మునిం రాక్షసేశ్వరః,
పప్రచ్ఛ ముక్తికామ స్స న్నేకాంతే తాపసేశ్వరమ్. 12½

అప్పుడు రావణుఁడర్ఘ్య పాద్యాదులచే సనత్కుమారునిఁ బూజించి తనకు మరణ మెవరివలననో తెలిసికొనఁగోరి మహర్షిని క్రింది విధముగ నడిగెను.

మహర్షే! మమ కస్మా ద్వై మృతి స్స్యాద్వద మేఽనఘ. 13

ఓ పాపరహితుఁడా! ఓ సనత్కుమార మహాముని! నాకు నేవరివలన మరణము కలుగునో చెప్పుమని రావణుఁడడిగెను.

ఇక్ష్వాకువంశే భవితా రాజా దశరథాఽహ్వయః,
తత్పుత్రాన్మృతి రాదిష్టేత్యుక్త్వాఽగాత్తాపసేశ్వరః. 14

సనత్కుమార మహాముని యిటులఁజెప్పెను. (ఏమన) ఓ రావణుఁడా! ఇక్ష్వాకు వంశమున దశరథుఁడను పేరుగల రాజు పుట్టును. అతని కుమారుని వలన నీకు మరణము నిశ్చితమై యున్నదని చెప్పి సనత్కుమారుఁడు వెళ్ళెను.

ఇక్ష్వాకువంశే తన్నామా జాతో వేతి విచారయన్,
భియా యుతో రాక్షసేశ స్సితవాం స్తదనంతరమ్. 15

[1]మూలకస్యాత్మజో జాతః నామ్నా దశరథ స్తతః,
పితు స్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽపి భూతలే. 16

అనంతరము రావణుడు ఇక్ష్వాకు వంశమున దశరథుఁడను పేరుకల రాజు పుట్టెనా యని విచారించుచు భయముతోనే యుండెను. ఇట్లుండగా నా ఇక్ష్వాకు వంశీయుఁడగు మూలకుఁడను రాజునకు కుమారుఁడు పుట్టెను.వానికి దశరథుఁడని పేరు పెట్టిరి. ఆ దశరథుడు తండ్రి యనంతరము తండ్రియగు మూలకుఁడు పరిపాలించి నంత కాలము (అనఁగా 28700సం||) రాజ్యమును బరిపాలించెను.

తస్మాద్దశరథా జ్జజ్ఞే నామ్నా త్విలబిల స్త్వితి. 16½
ఆ దశరథునకు ఇలబిలుఁడను నొక కొమరుఁడు గలిగెను.
నామ్నా త్విలబిలం పుత్రం జాతం దశరథస్య తు,
జ్ఞాత్వాఽఽగత్య పరీక్ష్యాథ రావణో ఏతభీ రభూత్. 17½

దశరథునకు, ఇలబిలుఁడను పుత్రుఁడొకఁడు పుట్టినట్లు రావణుఁడు విని సనత్కుమారుఁడు చెప్పిన దశరథుఁడితఁడే యనియు, నతని పుత్రుఁడే తనకు మారకుఁడనియు భ్రమపడి, భీతిచే దశరథ పుత్రునిఁ బరీక్షించుటకు వచ్చి యా బాలుఁడు సామాన్యుఁడుగా నున్నందునఁదన్నుఁజంప సమర్థుఁడు కాఁడని తలఁచి నిర్భయముగా లంకకేగెను.

[2]పితు స్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞా మహీతలే. 18

ఆ యిలబిలుఁడును తన తండ్రి పాలించినంత కాలము 28700సం|| రాజ్యమును బాలించెను.

[3]పితు స్తుల్యం కృతం రాజ్యం రాజ్ఞా విశ్వసహేన చ 18½

1. మూలక పుత్రస్య శతరథ ఇతినామ వాయ్వాదిపురాణేషు దృశ్యతే తథాపి నామాంతర మిత్యూహ్యం. దశరథ పాలన కాలః 28700 సం|| ఇతి భవిష్యే.

2 ఇలబిల స్యాపి పాలన కాలః 287000 సం|| ఇతిభవిష్యే.

3. విశ్వసహ పాలన కాలః 28700 సం||

ఆ యిలబిలుని కుమారుఁడు విశ్వసహాఁడును తండ్రి పాలించినంత కాలమే (28700సం॥) రాజ్యమును బరిపాలించెను.

రాజ్యం దశసహస్రం తన్నియజ్ఞో ఒపాలయన్నృపః. 19

విశ్వసహుని కుమారుఁడగు నియజ్ఞుఁడు పదివేల సంవత్సరములు రాజ్యమును బాలించెను.ఆ నియజ్ఞుఁడు ప్రకృతి బద్ధుఁడై జ్ఞానహీనుఁడైన రాజై యుండెను.

తదధర్మ ప్రతాపేన హ్యనావృష్టి స్తదాభవత్,
శతవర్ష మనావృష్టి స్సర్వరాజ్యమనాశయత్. 20½

ఆ నియజ్ఞుని యధర్మ ప్రభావముచే నాదేశమునం దనావృష్టిదోషము సంభవించెను. నూఱుసంవత్సరముల పర్యంతము వర్షము సరిగా కురియక పోవుట వలన రాజ్యమంతయు నష్ట ప్రాయమయ్యెను.

[4]యజ్ఞం వై కారయామాస రాజ్ఞ్యా సంచోదితో గురుః,
యజ్ఞాత్ఖట్వాంగ ఉత్పన్నః ఖట్వాంగశ్శస్త్రముద్వహన్. 21
ఇంద్రసాహాయ్య మగమత్ రాజ్యం త్రింశత్సహస్రకమ్,
కృత్వా తత్రవరం లబ్ధ్వా దేవేభ్యో ముక్తతాం గతః. 22

నియజ్ఞుని భార్య వసిష్ఠునిఁ బ్రార్థింపగ నవ్వసిష్ఠుఁడు రాణిప్రార్థన ననుసరించి నియజ్ఞునిచే యాగమును జేయించెను. ఆ యజ్ఞము వలన ఖట్వాంగుఁడు పుట్టెను. ఆ ఖట్వాంగుఁడు నియజ్ఞుని యనంతరము పట్టాభిషిక్తుఁడై ముప్పదివేల సంవత్సరములు రాజ్యమును బాలించెను. ఇంద్రునకు సహాయుఁడుగా నొకప్పుడు ఖట్వాంగుఁడు శస్త్రధారియై స్వర్గమునకేగి దేవతల వలన వరముల నొంది తనకు మరణ మెప్పుడు కలుగునని యింద్రుని నడుగగా ముహూర్త మాత్రమే యాయువని మహేంద్రుఁడు చెప్పఁగా భూలోకమునకు వచ్చి సంన్యసించి బ్రహ్మ సత్యము, జగత్తు మిథ్యయని గ్రహించి ముక్తుఁడయ్యెను.

4.భవిష్యే.

ఖట్వాంగా ద్దీర్ఘన్‌బాహుశ్చ రాజ్యం వింశత్సహస్రకమ్,
కృత్వా మహీతలే పశ్చాత్స్వర్గలోక మవాప సః. 23

ఖట్వాంగుని వలన దీర్ఘన్‌బాహుఁడు జన్మించి యతడు తండ్రి యనంతరము, ఇరువది వేల సంవత్సరములు భూమిపై రాజ్యమును జేసి పిదప స్వర్గస్థుఁడయ్యెను.

ఖట్వాంగో దీర్ఘ బాహు శ్చ వైష్ణవౌ పరికీర్తితౌ. 23½

ఖట్వాంగుఁడును దీర్ఘబాహుఁడును విష్ణుభక్తి గలవారని చెప్పఁబడుదురు.

తస్మాత్సుదర్శనో జాతః దేవీపూజనతత్పరః,
మహోదారో మహాప్రాజ్ఞః కాశీరాజసుతాం నృపః. 2½
పరిణీయ నృపా న్జిత్వా దేవీసేవా ప్రసాదతః,
రాజ్యం భరత ఖండాంత మదధ ద్ధర్మతో నృపః. 25½

దీర్ఘబాహుని పుత్త్రుఁడు సుదర్శనుఁడు దేవీపూజాపరుఁడును గొప్ప యౌదార్యవంతుఁడును, మహాప్రాజ్ఞుఁడునై యుండెను. అతఁడు కాశీరాజ పుత్త్రికను వివాహ మాడి ఇష్టదేవతానుగ్రహముచే రాజులను జయించి భరత ఖండాంతరమగు భూమి నంతటిని ధర్మముగాఁబాలించెను.

వర్ష పంచసహస్రాణి రాజ్యం చక్రే స భూపతిః,
స్వప్నమధ్యే వచఃప్రోక్తం మహాకాళ్యా నృపంప్రతి. 26½

అతడు 5000 సం|| రాజ్యమును బాలించిన పిదప నొకదినమున రాత్రి నిద్రించుచుండ కాళికా దేవి యిట్లు చెప్పెను.

వత్స త్వం ప్రియయా సార్ధం వసిష్ఠాదిభి రన్వితః,
హిమాలయగిరిం ప్రాప్య వాసం కురు మహామతే. 27

ఓ వత్సా! నీవు నీ భార్యాపుత్త్రాదుల తోడను వసిష్ఠాదుల తోడను పురము నుండి వెడలి హిమవత్పర్వతమునఁ గొంతకాలము నివసింపుమని చెప్పెను.

మహావాయు ప్రభావేణ క్షయో భరతఖండకే,
భవే ద్ధ్రువాన్గత స్తత్ర జీవితో భవతా న్నృప. 27

తథేతి మత్వా స నృపః పర్వతం వై హిమాలయమ్,
ప్రాప్తవా న్ముఖ్యభూపైస్తు ముఖ్యవైశ్యైర్ద్విజైస్సహ. 29½

మహావాయువు వీచి భరత ఖండమున జనము నశించును. కాన నీవు వెళ్ళి హిమవత్పర్వతమునందుండి జీవింపుమని కాళికాదేవి చెప్పిన ప్రకారము సుదర్శనుఁడు ముఖ్యులగు దారపుత్త్రాది పరివారముతోడను, ముఖ్యులగు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యుల తోడను హిమవత్పర్వతమున కేగెను.

తతః క్రమా జ్జలం జాతా వర్షాధిక్యా ద్వసుంధరా,
బహుజీవా వినష్టా శ్చ దశవర్షాంతరే పునః. 30½

పిమ్మట క్రమముగా వాయువుతో కూడిన వర్ష మధికముగా కురియుటచే భూమియంతయు జలప్రాయ మయ్యెను. జీవకోటికి విశేషముగా నష్టము వాటిల్లెను. ఇట్లు పది సంవత్సరములవర కుండెను.

తతః పశ్చాత్ స్థలీభూతా మహీ సర్వత్ర దృశ్యతే. 31

పిమ్మట జలప్రాయమైన భూమియంతయు మెట్టప్రదేశముగా నయ్యెను.

[1]వైశాఖశుక్లపక్షే తు తృతీయాగురువాసరే,
సుదర్శనో జనై స్సార్థ మయోధ్యా మగమత్పునః. 32

వైశాఖశుద్ధ గురువారమున సుదర్శనుఁడు తన పరివారముతో బయలు వెడలి యయోధ్యకేగెను.

మాయాదేవీ ప్రభావేణ పురం సర్వం మనోహరమ్,
మహావృద్ధియుతం ప్రాప్తం బహ్వన్నం సర్వరత్నకమ్. 33

కాళికాదేవీ ప్రభావముచే, తన రాజధాని యగు నయోధ్యా పట్టణము ప్రలయమున కూడ నశింపక మనోహరమై యుండెను. మఱియు ధనకనక వస్తువాహన సమృద్ధితో నుండెను.

దశవర్ష సహస్రాణి రాజ్యం కృత్వా సుదర్శనః,
ప్రాప్తవా న్శాశ్వతం లోకం దిలీపస్తత్సుతో ఽభవత్. 34

1భవిష్యే ప్రతిసర్గపర్వణి 1అధ్యాయే.

ఇట్టి పట్టణమున సుదర్శనుఁడు తిరిగి పదివేల సంవత్సరములు రాజ్యము పాలించి సద్గతి నొందెను.అతని కుమారుఁడు దిలీపుడు.

[2]దిలీపే సతిభూపాలే రావణ ప్రేషితాసురాః,
సమాగత్య చ యుధ్వా చ తేన రాజ్ఞా పరాజితాః,
ప్రాప్య లంకాం దశాస్యాయ సర్వం తే ప్రాబ్రువంస్తతః. 35½

దిలీపుఁడు తండ్రి యనంతరము రాజ్యమును పరిపాలించు చుండగ రావణుఁడు తన రాక్షసులను దిలీపుని మీఁదికి యుద్ధము చేసి రండని పంపఁగా వారు వచ్చి దిలీపునితో యుద్ధము చేసి పరాజితులై లంకాపురికేగి, జరిగిన వృత్తాంతమును రావణున కెఱిఁగించిరి.

[1]రావణ స్తద్బలం జ్ఞాతుం ద్విజవేషధర స్తతః,
దిలిపాంతఃపురం సర్వైర్ద్విజైస్సాకం సమావిశత్. 36½

పిమ్మట రావణాసురుఁడు దిలీపుని బలమును పరీక్షించుటకు బ్రాహ్మణ వేషమును ధరించి యయోధ్య కేతెంచి బ్రాహ్మణులతోఁగూడ దిలీపుని యంతః పురమునుఁబ్రవేశించెను.

సమభ్యర్చ్య తదా విప్రా న్దిలీపే సరయూగతే,
సుదక్షిణాఽర్ఘ్యహస్తాఽగాద్ద్విజరూపం దశాననమ్. 37½

దిలీప మహారాజు సరయూ నదికి స్నానార్థమై వెళ్ళియున్నందున సుదక్షిణాదేవి వచ్చిన బ్రాహ్మణులనుఁ బూజించి పూజాద్రవ్యమును హస్తమునందుంచుకొని, బ్రాహ్మణ వేషమును ధరించి యున్న రావణునిఁ బూజించుటకు వాని సమీపమునకు వచ్చెను.

తస్యైసందర్శయామాస రావణస్తు నిజం వపుః,
అంతః పలాయితా సాఽభూ ద్దృష్ట్వా తం భీతమానసా. 37

రావణుఁడప్పుడప్పు డామెకు నిజరూపమునుఁజూపింపఁగా నా సుదక్షిణా దేవి యా రాక్షసునిఁ జూచి భయపడి యంతఃపురమును ఁజొచ్చెను.

---

2. భరద్వాజ రామాయణే.

1. భరద్వాజ రామాయణే తులసీదాస రామాయణేచ కథాభాగః.

పున ర్బాడబరూప స్సన్రావణ స్సరయూం గతః,
ద్విజపూజాకరం తత్ర దిలీపం దదర్శ సః. 39½

ఆ రావణుఁడు తిరిగి బ్రాహ్మణ రూపమును ధరించి సరయూనదికి వచ్చి యచ్చట బ్రాహ్మణ పూజఁజేయుచున్న దిలీపునిఁ జూచెను.

దిలీపస్తు తదా తత్ర మధ్యే త్యక్త్వా ద్విజార్చనమ్,
ఊర్ధ్వ ముత్క్షేపయామాస తండులా నభిమంత్ర్య సః. 40½

అప్పు డతఁడు మధ్యలో బ్రాహ్మణపూజను జాలించి యతఁడు తండులములను (బియ్యమును)మంత్రించి పైభాగమున ఁజల్లెను.

ఏవం కృతం త్వయా భూప కిమర్థమితి బాడబైః,
పరిపృష్టో దిలీపస్తు కథయామాస తా న్ప్రతి. 41½

అక్కడున్న బ్రాహ్మణులు, తండులములను దిలీపుఁడు పైకిఁ జల్లుటకుఁ గారణము నడుగగా, నా దిలీపుఁడు వారలతో క్రిందివిధముగఁ జెప్పెను.

వనేఽద్య గోహంతు కామం సింహం తం హంతు కాముకః,
తండులానభిమంత్ర్యాహ మూర్ధ్వ ముత్క్షిప్తవాన్ ద్విజాః. 42½

ఓ బ్రాహ్మణులారా! ఇప్పుడు సమీపారణ్యములో నొకసింహము గోవును జంపుటకు యత్నించుచున్నది. గోహంతకమగు నా సింహమునుఁజంపఁదలఁచి నేను తండులముల నభిమంత్రించి పైకి చల్లితి ననెను.

సింహో మృతోఽద్య పశ్యంతు భవంత స్త్విత్యువాచ సః,
ద్విజవేషదశాస్యస్తు నృపశక్తిం పరీక్షితుమ్,
వనం గత్వా తత్ర మృతం మృగేంద్రం సందదర్శ సః 43-44

బ్రాహ్మణులారా! సింహము చచ్చియున్నది. మీరిపుడు వెళ్లి పరీక్షింపుఁడని దిలీపుఁడు పలుకగా నచ్చట బ్రాహ్మణ వేషముతో నున్న రావణుఁడు దిలీపుని శక్తినిఁ బరీక్షించుటకు వనమున కేగి యచ్చట మృతినొందియున్న సింహమునుఁజూచెను.

దిలీపమంత్రశక్తేస్తద్భుజశక్తే శ్చ భీతిమాన్
తురం జగామ స్వపురీం రావణో లోకరావణః|| 45

దిలీపుని మంత్రశక్తికిని తద్భుజశక్తికిని రావణుడు భీతిజెంది శీఘ్రముగ దన పురమునకు వెళ్ళెను.

దిలీపోఽపి గృహం గత్వా శ్రుత్వా జాయాముఖాత్పునః,
రావణస్య తు దౌరాత్మ్యం కుపితోఽభూల్లయాగ్నివత్. 46

దిలీపుఁడును సరయూనదినుండి తన గృహమునకు వచ్చి భార్యవలన రావణుని దుర్మార్గమును విని ప్రళయాగ్నివలె కోపాతిశయము కలవాఁడయ్యెను.

స్వాంజలా వుదకం న్యస్య జపిత్వాఽరిహరం మనుమ్,
ఉదబిందూ న్ప్రత్యువాచ దిలీప స్స్వాంజలిస్థితాన్. 47

దిలీపుఁడు జలమును మంత్రించి శత్రుమారకమగు మంత్రమును జపించుచుఁ దనచేతిలోని జలబిందువులతో నివ్విధముగఁ జెప్పెను.

యూయం శరా స్స్వయం భూత్వా లంకామేత్య చ తత్పురీమ్,
రావణేన సమం వార్ధౌ నిమగ్నాం కురుత ద్రుతమ్.
ఇత్యుక్త్వా స్వాంజలిగతం జలం దక్షిణతోఽత్యజత్. 48½

ఓ యుదకబిందువులారా! మీరు బాణరూపము కలవారై లంకకేగి రావణసహితముగ లంకాపురిని సముద్రములో ముంచిరండని యభిమంత్రించిన జలమును దక్షిణముగా విడిచిపెట్టెను.

తదుత్తిష్ఠా శ్శరా భూత్వా క్షణేనోదక బిందవః,
గత్వా లంకాపురీం సర్వాం కంపయామాసు రద్భుతమ్. 49½

దిలీపునిచే నివ్విధముగ వదలిపెట్టఁబడిన యుదక బిందువులు బాణ రూపకములై (వాయవ్యాస్త్రరూపకములై) లంకాపట్టణమును గంపింపఁజేసెను.

అకస్మికం భూమికంపం దృష్ట్వా సర్వేఽసురాస్తదా,
నిరాశా జీవితే స్వస్మిన్ స్థితా స్తేఽజ్ఞాతహేతుకాః. 50½

అకస్మికముగాఁ గలిగిన భూకంపముఁ జూచి రాక్షసులందఱు కారణము తెలియని వారై తమ జీవితములందు నిరాశఁజెందిరి.

తదా మండోదరీ జ్ఞాత్వా పాతివ్రత్య ప్రభావతః,
ఉత్పాతహేతుం స్వపతేర్దోషం ప్రాంజలి రబ్రవీత్. 51½

అపుడు మండోదరి తన పాతివ్రత్య ప్రభావముచే తన భర్త్ర దోషముచే నిట్టిమహోత్పాతము సంభవించినదియని తెలిసికొని చేతులు జోడించి దిలీపుని బ్రార్థించెను.

దిలీపభూపతే! భృత్యాస్తవ సర్వే వయం ప్రభో,
అజ్ఞానా ద్యత్కృతం భర్త్రా మమ సర్వం క్షమస్వ తత్. 52½

దిలీప మహారాజా!మేమందరము నీ సృత్యులము "తెలియక నా భర్త చేసిన యపరాధమును క్షమించుము."

త్వదన్యో రక్షకో నాస్తి రక్ష మాం శరణార్థినీమ్,
యథా పురీయం న శ్యేన్న తథా కురు దయాం విభో. 53½

నీకంటె వేరురక్షకుఁడు మాకు లేఁడు.శరణని ప్రార్థించుచున్న నన్ను రక్షింపుము. ఈ పట్టణము నశింపకుండులాగున దయారసము నుంచుము.

ఇతి మండోదరీదేవ్యా దీనయా ప్రార్థితో విభుః,
దిలీపోఽపి కృపావిష్ట శ్చోపసంహృతవా న్శరాన్. 54½

ఇవ్విధముగా బ్రార్థించుచున్న మండోదరి దీనవాక్కులచే దిలీపుఁడు కృపగలిగినవాఁడై బాణముల నుపసంహరించెను.

దిలీపాద్యసురాధీశో రామావధి విరోధకృత్,
క్రమాత్పూర్వైః పరాభూతో బభూవ ధరణీతలే. 55½

దిలీపుని మొదలుకొని రాముని పర్యంతము పూర్వరాజులతో నివ్విధముగ రావణుఁడు కలహించి పరాభూతుఁడగునని పరమేశ్వరుఁడు పార్వతితో ఁజెప్పెను.

మగధాధిపతేః పుత్ర్యా లోకోత్తరసురూపయా,
సుదక్షిణాఖ్యయా రాజ్ఞ్యాసహ సౌఖ్యాన్వితోఽభవత్. 56½

దిలీప మహారాజు, లోకోత్తర సౌందర్యవతియును, మగధరాజపుత్రికయగు సుదక్షిణా దేవితో సకల సౌఖ్యములు కలవాఁడై యుండెను.

తథా౽పృసంతతీ రాజా సభార్యా స్త్వేకదా గురోః,
సమీపం ప్రాప్య తం నత్వా వసిష్ఠ మిద మబ్రవీత్. 57½

కాని సంతానము లేని హేతువుచే నొకపుడు సుదక్షిణాదేవితోఁగూడ, దిలీపుఁడు గురువగు వసిష్ఠునొద్దకు వచ్చి యివ్విధముగఁబలికెను.

మృత్యుం గతే మయి బ్రహ్మన్ రాజ్యం కస్య భవే ద్వద,
కేన దోషేణ మే పుత్త్రో జాయతే న తపోనిధే. 58½

ఓ గురువర్యా! నేను మృతినొందిన పిమ్మట నారాజ్యమెవరికి సంక్రమించునో, నేనేదోషము చేయుటచే సంతానము నాకు కలుగకపోయెనో యనుగ్రహించి చెప్పుఁడని ప్రార్థించెను.

వసిష్ఠః :

త్వం పురా రాజశార్దూల సంసేవ్యసురనాయకమ్,
స్నాతా మిమాం వధూం స్మృత్వా చలితో నిజమందిరమ్. 59½

వసిష్ఠుఁడిట్లు చెప్పఁదొడఁగెను. ఓ దిలీప మహారాజా! నీవు స్వర్గమునకు వెళ్ళి దేవేంద్రుని సేవించి స్వగృహమున నీ భార్య ఋతుస్నాతయైన సంగతిని స్మరించి నిజపురమునకు బయలు వెడలితివి.

అసే త్సురతరో ర్మూలే కామధేనుః స్థితా పథి,
ప్రదక్షిణ నమస్కార మకుర్వం స్త్వం సమాగతః. 60½

స్వర్గము నుండి బయలు దేరి వచ్చుచుండ తత్సమీపమున మార్గములో కల్పవృక్షముయొక్క మొదటియందు, కామధేనువు కన్పడినను దానికి నమస్కారమునుఁ జేయకుండగ వచ్చితివి.

సా శపత్త్వా మతిక్రోధా పుత్త్రోనోత్పత్స్యతే తవ,
మమసంతానశుశ్రూషాం యావత్త్వం న కరిష్యసి. 61½

కామధేనువు నీవు తనకు నమస్కరింపకుండగ వచ్చుటకుఁ గోపమొంది నా సంతతిలో చేరిన ధేనువునకుఁ దిరిగి శుశ్రూషచేయుపర్యంతము నీకు సంతానము కలుగకుండుగాక యని శపించెను.

తస్యా స్సుతాసుతాం ధేనుం నందినీం నమతా న్నమ,
ఆరాధయానయా వధ్వా సా చ తే దాస్యతే సుతమ్. 62½

ఆ కామధేనువు కూతురుకూతురైన మా నందినీధేనువును నీవు భార్యాసమేతముగా సేవింపుము. నందినీ ధేనువువలన నీవు సంతానముఁ బొందగలవు. (అని వసిష్ఠుఁడు చెప్పెను.)

ఏవ ముక్తో నృప స్తేన పత్న్యా సహ వినిర్గతః,
స వత్సాం నందినీం భక్త్యా పూజయం స్తామథా_శ్రితః. 63½

పై విధముగ వసిష్ఠుఁడు చెప్పఁగ దిలీపుఁడు భార్యతోఁగూడ వత్ససహితమగు నందినీ ధేనువును భక్తితోఁబూజించుచు దాని ననుసరించుచు వెళ్ళెను.

సా త్వరణ్యం గతా సోఽపి సభార్యోఽనుజగామ చ,
ఏకాధికా వ్యతీయాయ దినానాం చైకవింశతిః. 64½

ఆ నందినీ ధేనువు వత్ససహితముగ నరణ్యమున కేగఁగా నా దిలీపుఁడును భార్యతోఁగూడ దానినే యనుసరించి సేవచేయుచు వెళ్ళుచుండెను.ఇట్లు వెళ్లుచుండగ నిరువదియొక్క దినములు గడచెను.

అలక్షితాగమ స్సింహో బలా జ్జగ్రాహ నందినీమ్,
బాణ ముద్ధృత్యతూణీరా త్సింహం హంతుం నృపోఽవసత్. 65½

ఆ సమయమున నొక సింహ మాకస్మికముగా వచ్చి బలాత్కారముగ నందినీ ధేనువునుఁ బట్టుకొనెను. దిలీప మహారాజు పొదిలోనుండి బాణముఁ దీసి సింహమునుఁ జంపుటకుఁ బ్రయత్నించెను.

స్తంభీకృతభుజో రాజా త్వభూత్సింహప్రభావతః. 66½

ఆ దిలీపుఁడు సింహ ప్రభావముచే స్తంభింపఁబడిన భుజములు కలవాఁడై యుండెను.

సింహః :

దిలీపం త్వాం మహారాజం జానామి రవివంశజమ్,
దైవేన కల్పితా మేఽద్య జగ్ధ్యర్థం నందినీత్వియమ్. 67

అపుడు సింహము దిలీపునితో నిటులఁ బల్కెను. నీవు సూర్యవంశీకుఁడవగు దిలీపమహారాజువని యెఱుఁగుదును. దైవము నాకీ నందినీ ధేనువును ఆహారముగా గల్పించెను. (అని సింహము దిలీపునితోఁబల్కెను.)

రాజా:

వసిష్ఠో బ్రహ్మణః పుత్రో గురుర్మే నందినీత్వియమ్,
తేన దత్తాఽఽరాధయితుం తస్మాద్ధేనుం విముంచ హ. 68

దిలీపుఁడు సింహముతోఁ గ్రింధివిధముగఁ జెప్పెను. ఓ సింహమా! బ్రహ్మపుత్రుఁడగు వసిష్ఠుఁడు నాకు గురువై యున్నాడు. నేను నందినీ ధేనువునుఁ బరిచర్య చేయుటకు నవ్వసిష్ఠు నడుగగా, నతఁడు పరిచర్యార్థమై నాకిచ్చెను. కావున నందినీ ధేనువును వదలి పెట్టుము.

మయా కురు నిజాహారం గవార్థే సుగతి ర్మమ,
ప్రాణాంస్తు త్యజతో మే స్యాదిత్యుక్త్వా సపపాతకా. 69

మఱియు నో మృగరాజా! మా ఆహారము కావలయు ననినచో నన్ను భక్షింపుము. గోవునిమిత్తము ప్రాణములను విడిచిన నాకు నుత్తమ గతి కలుగునని చెప్పి దుఃఖముతోభూమిపైఁబడెను.

పుత్రోత్తిష్ఠేతి వచనం శ్రుత్వా రాజా సముత్థితః,
జననీ మివ తాం ధేనుం దదర్శ న మృగాధిపమ్. 70

అపుడు 'పుత్రుఁడా!లె' మ్మనుమాట విన్పడగా రాజు లేచి చూచెను.తల్లివలె నందినీ ధేనువు మాత్రం కన్పడెను.సింహ మచ్చటఁగన్పడక పోయెను.

[1]నందినీ :

మాయయా సింహరూపిణ్యా త్వం మయాఽసి పరీక్షితః,
మనసాఽపి కుతోఽన్యేషాం గ్రహణే శక్తి రంగినామ్. 71

అప్పుడు నందినీ ధేనువు దిలీపునితోనిటులఁ బల్కెను. ఓ దిలీపుఁడా! నేనే మాయచే సింహమునుఁ గల్పించి నిన్ను బరీక్షించితిని. ఇతరునకు మనస్సుచేఁ గూడ నన్ను ఁబట్టుటకు శక్తిచాలదని యెఱుఁగుము.

భవితా వంశకర్తా తే సుత శ్శస్త్రాస్త్రతత్త్వవిత్,
ఇత్యుక్తస్తు తయా రాజా ధేన్వాసహ గురుం గతః. 72

నీకు వంశాభివృద్ధికరుఁడును, శస్త్రాస్త్రవేత్తయునగు పుత్రుఁడు గలుగ గలఁడు అని నందిని ధేనువు చెప్పఁగా దిలీపుఁడు నందినీధేనువుతోడను, తన భార్యతోడను వసిష్ఠుని సమీపమునకు వచ్చెను.

1.పాద్మే.

సకలం వృత్తముక్త్వా చ గురవే సహ భార్యయా,
తదనుజ్ఞా మవాప్తస్స న్జగామ స్వపురీం నృపః. 73

జరిగిన వృత్తాంతము నంతయు గురువగు వసిష్ఠునకుఁ జెప్పి తదనుజ్ఞను బడసి భార్యతోఁగూడ తనపురమునకు వెళ్ళెను.

నందిన్యా స్తు ప్రసాదేన దిలీపమహిషీ పునః,
సుదక్షిణా గర్భవతీ ప్రాసూత సుత ముత్తమమ్. 74

నందినీ ధేనువుయొక్క యనుగ్రహముచేత దిలీపుని భార్యయగు సుదక్షిణాదేవి, గర్భవతియై యుత్తముఁడగు పుత్రునిఁ గనెను. అతనికి రఘువని పేరిడిరి.

***[1] దశవర్ష సహస్రాణి దిలీపోఽపాలయ ద్ధ్రువమ్.** 74½

* దిలీపుడు పదివేల సంవత్సరములు రాజ్యమునుఁబాలించెను.

***[2] రఘునామా నృప స్సోఽయం పితర్యుపరతే సతి,**
రాజ్యేఽభిషిక్తః పృథివీం పాలయామాస వై చిరమ్. 75½

*తండ్రియనంతరము దిలీపపుత్రుఁడగు రఘువు భూమినిఁజిరకాలము పరిపాలించెను. అనఁగా 10000సం|| పరిపాలించెను. (రఘువనఁగా సర్వవిద్యాపారంగతుఁడని యర్థము)

ఏకదా విశ్వజిద్యాగం కృత్వా రఘురయం మహాన్,
కోశజాతం దదౌ తస్మిన్బ్రాహ్మణేభ్యోఽధ్వరేఽఖిలమ్. 76½

రఘువు తన రాజ్యపాలనకాలమున నొకప్పుడు విశ్వజిద్యాగమునుఁ జేసి ధనమునంతను యజ్ఞమున బ్రాహ్మణుల కిచ్చెను.

---

*1. దశవర్ష సహస్రాణి దిలీపో రాజ్యసత్కృత ఇతి భవిష్యపురాణ వచనేన దిలీప పాలనకాలః 10,000 సం||

*1 పదివేల సంవత్సరములు దిలీపుఁడు రాజ్యమునుఁ బాలించెనని భవిష్యపురాణమునఁ బ్రతిసర్గపర్వములో నున్నది.

*2. రాజ్యం కృతం చ రఘుణా దిలీపాంతే పితుస్సమ మితి భవిష్య వచనేన రఘుపాలనకాలోఽపి 10,000 సం||

*2. తండ్రితో సమముగా రఘువు రాజ్యమును బాలించెనని భవిష్య పురాణముననే యున్నది.

మృత్పాత్రశేషం నృపతిం రఘుం కుత్ససుతో ఽగమత్,
వరతంతు గురోరర్థే దక్షిణా కాముక స్తదా. 77½

మట్టిపాత్రలు మిగులుగా గలిగియున్న రఘుమహారాజును గూర్చి వరతంతు మహర్షి శిష్యుఁడగు కౌత్సమహర్షి గురుదక్షిణకొఱకు వచ్చెను.

కౌత్సాగమన వృత్తాంతం విదిత్వా రఘురప్యథ,
కుబేరేణ సమం యోద్ధుం సన్నద్ధోఽభూద్బలై స్సహ. 78½

కౌత్సమహర్షి వచ్చిన వృత్తాంతమును రఘువు తెలిసికొని తనయొద్ద ద్రవ్యము లేని హేతువుచేఁ గుబేరుని మీఁదికి యుద్ధమునకు వెళ్ళుటకు సైన్యములతో సన్నద్ధుఁడై యుండెను.

రఘోర్ధైర్యం బలం జ్ఞాత్వా కుబేరోఽపి భయాన్వితః,
కోశాగారే రఘో స్తస్య స్వర్ణ వృష్టిం వవర్ష సః. 79½

రఘుమహారాజు యొక్క ప్రయత్నమును, వాని ధైర్యమును బలమును గుబేరుఁడు తెలిసికొని భయపడి రఘుమహారాజుయొక్క ధనపుకొట్లయందు సువర్ణవర్షము కురిపించెను.

మహత్సువర్ణ రాశిం తం కౌత్సాయ ప్రదదౌ రఘుః,
నాంగీచకార సర్వం తం గురో ర్దేయా త్సచాధికమ్. 80½

రఘుమహారాజు గొప్ప సువర్ణరాశి నంతయు కౌత్సమహర్షి కిచ్చెను. కౌత్సమహర్షియును తన గురువున కీయఁదగిన గురుదక్షిణకంటె నధిక ధనము గ్రహించుట కంగీకరింపక పోయెను.

రఘుః

త్వన్నిమిత్తాగతం హ్యేతన్మయా గృహ్యేత నో మునే, 81

రఘుమహారాజు కౌత్సునితోఁ నిటులఁబలికెను.ఓ కౌత్సమహర్షి!ఈ ధనమంతయు నీ నిమిత్తముగా వచ్చినది కాన దీనినంతయు నీవు గ్రహింపవలసినదే. నేను గ్రహింపను. (అని రఘువు చెప్పెను).

మునిః :

కోటీశ్చతస్రో దశచాహరేతి గురుణా రఘో,
కథితోఽహం తదేవాహం స్వీకరోమి నచాధికమ్. 82

కౌత్సమహర్షి రఘువుతోఁదిరిగి ఇవ్విధముగఁ జెప్పెను. ఓ రఘుమహారాజా! పదునాలుగు కోట్ల సువర్ణ నాణెములను గురుదక్షిణగా నా గురువగు వరతంతుమహర్షి చెప్పెను. కావున నే నంతమాత్రమునే గ్రహించెదను గాని యధికధనమును గ్రహింపననియె.

ఏవం తయోర్వివాదే తు ప్రశంససు ర్జనా స్తుతౌ,
అర్థితాధికదం భూపం ప్రదత్రా గ్రహణం మునిమ్. 83

ఇవ్విధముగా కౌత్సునిచే యాచింపఁబడిన ధనము కంటె నధికముగా నిచ్చెదనని రఘుమహారాజును, గురుదక్షిణకంటె నధికముగా నీయఁబడిన ధనమును గ్రహింపనని కౌత్సమహర్షియును, వారు ఇట్లు వివాదపడుచుండగా నచ్చటి జనులు నిద్దఱను కొనియాడిరి.

సదస్యానాం ప్రార్థనాయా స్వర్ణరాశిం ప్రగృహ్య సః,
గురోర్నికట మాగత్య దదౌ సర్వం చ దక్షిణామ్. 84

సభ్యులందరి ప్రార్థనచే కౌత్స మహర్షి యా సువర్ణరాశినంతయుఁదీసికొని గురువు నొద్దకేగి యాధనము నంతయు గురుదక్షిణగా ఇచ్చెను.

[1]ఏకదా రావణో యోద్ధుం ప్రేషయామాస రాక్షసాన్,
రఘుస్తాన్నిశితై ర్బాణై స్తాడయామాస రాక్షసాన్. 85

ఒకప్పుడు రావణుఁడు రఘుమహారాజుతో యుద్ధము చేసి జయించిరండని యోధులను బంపఁగా రఘుమహారాజు వారి నందఱను తీక్ష్ణమైన బాణములచే హతముఁజేసెను.

రఘుణా తాడితా స్సర్వే రాక్షసా స్స్వపురీం గతాః,
రావణాయాఽవద న్సద్య స్త్వజేయో రఘు రిత్యథ. 86

రఘుమహారాజుచే రాక్షసులందరు పరాజితులై తమ లంకాపురి కేగి రావణునితో రఘుమహారాజు దుర్జయుఁడని చెప్పిరి.

1.భరద్వాజ రామాయణే.

రఘుణా రావణే కోపాల్లంకాద్వారో శరాళిభిః,
నిర్బంధితో౽యోధ్యాస్థేన తజ్జాయా ప్రార్థనావశాత్,
ఉపసంహృతవా న్స్వాయ శ్శరాళిం రఘుభూపతిః. 87-88

రఘుమహారాజు రావణునియం దాగ్రహము గలవాఁడై, యయోధ్య నుండియే లంకాపురద్వారములను తన బాణపరంపరలచే బంధింపఁగా మండోదరి బాణముల నుపసంహరింపుమని లంకాపురినుండి ప్రార్థింపఁగా, రఘుమహారాజు ఉపసంహరించెను.

కదాచి ద్రావణో౽భ్యేత్య రఘుణా సంగరం తతః,
కృత్వా చ వాయవ్యాస్త్రేణ లంకాయాం పాతితో౽భవత్. 89

ఒకానొకప్పుడు రావణుఁడు స్వయముగా నయోధ్యాపురికి వచ్చి యజమహారాజుతో యుద్ధము చేసెను. అజమహారాజు వాయవ్యాస్త్రముచే రావణుని సాకేతపురమునుండి లంకాపట్టణములోఁబడవేసెను.

తత్పుత్రో౽భూ దజోనామ యస్మా దజముహూర్తజః,
పితుర్వ్యుపరతే౽జో౽పి పట్టబద్ధో౽భవ త్తతః. 90

అనంతరము రఘుమహారాజ పుత్రుఁడగు అజమహారాజు, తండ్రి యనంతరము పట్టాభిషిక్తుఁడై రాజ్యమునుఁ బాలించెను. (అజుఁడను నామమెట్లు కలిగెననఁగా బ్రహ్మదేవతాకమగు అజముహూర్తమునందు ఁబుట్టినవాఁడు గనుక అజుఁడని పిల్వఁబడుచుండెను).

దశవర్ష సహస్రాణి రాజ్యం కృత్వా రఘోస్సుతః,
ఇష్ట్వా చ దేవతాః పశ్చాత్ స్వర్గలోక మవాప సః. 91

అజమహారాజు పదివేలసంవత్సరములు రాజ్యమునుఁబాలించి యనేక యజ్ఞములనుఁజేసి స్వర్గస్థుఁడయ్యెను.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే పంచమసర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున బాలకాండ ప్రథమభాగమున పంచమసర్గము ముగిసెను.

అథాజపుత్రో ఽయోధ్యాయా మభూద్దశరథో నృపః,
ఇక్ష్వాకూణా మతిరథో నిత్యం ధర్మరతో మహాన్. 1

అజమహారాజు ననంతరము తత్పుత్రుఁడగు దశరథమహారాజు అయోధ్యయందు పట్టాభిషిక్తుఁడయ్యెను.ఆ దశరథుఁడు ఇక్ష్వాకువంశీయులగు రాజులలో నతిరథుఁడును ధర్మాసక్తుఁడును మహాత్ముఁడునై యుండెను.

***తత్పాల్యమానే సాకేతే న కశ్చి దబహుశ్రుతః,**
నాసూయకో న చావిద్వా న్సర్వే ధర్మరతా జనాః. 2

*ఆ దశరథునిచేఁబరిపాలింపఁబడుచున్న యయోధ్యాపట్టణమున శాస్త్రజ్ఞుఁడు కానివాఁడును, అసహమున గలవాఁడును, విద్వాంసుఁడు కానివాఁడును నొకఁడైన గాన్పింపఁడు. జనులందరు ధర్మనిరతులై యుండిరి.

[1]అష్టౌ బభూవు ర్వీరస్య మహామాత్యా యశస్వినః,
ఋత్విజౌ ద్వా వభిమతౌ వసిష్ఠో వామదేవకః. 3

*ఆ దశరథునకు కీర్తిసంపన్నులగు నెనమండ్రుగురు మంత్రులుండిరి.

*వసిష్ఠుడు వామదేవుఁడు నను నిద్దఱు ఋత్విజు లుండిరి.

***ఈదృశై స్తై రమాత్యైస్తు రాజా దశరథో ఽనఘః,**
ఉపపన్నో గుణోపే తై రన్వశాస ద్వసుంధరామ్. 4

ఇట్టి సద్గుణసంపన్నులగు మంత్రులతోఁగూడి దశరథ మహారాజు భూమిని పరిపాలించు చుండెను.

---

*అనేన రాజ్ఞో ధర్మతః పరిపాలనేన జనానాం ధర్మనిరతత్వం భవతీతి సూచితం. తథా చ ప్రాచీనాః॥ రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః యథా రాజా తథాప్రజాః॥ఇతి॥.

*1 రాజు ధర్మముగా పరిపాలించుట చేత జనులందరు ధర్మనిరతులై యుందురను విషయము దీనివలన సూచింపఁబడినది. ప్రాచీనులు నవ్విధముగనే చెప్పిరి. (ఏమన) రాజు ధర్మవంతుఁడైయుండిన ప్రజలు ఉందు రనియు రాజెట్లుండిన ప్రజ లవ్విధముగ నుందురనియు చెప్పఁబడినది.

---

1. వాల్మీకి రామాయణే బాలకాండే.

[2]అయోధ్యాయాస్తు సాన్నిధ్యే దేశే కోసలనామని,
కోసలాయాం మహాపుణ్యః కోసలాఖ్యో నృపోఽభవత్. 5

అయోధ్యాపట్టణ సమీపమున దక్షిణకోసలదేశమున కోసలయను రాజధానియందు పుణ్యాత్ముఁడగు కోసలుఁడను రాజుండెను.

తస్యాఽసీ ద్దుహితా రమ్యా కౌసల్యా పతికాముకా,
తస్యా దశరథేనైవ వివాహో నిశ్చితో ముదా. 6

ఆకోసలునకు కౌసల్యయను నొక కొమరిత యుండెను. ఆమె వివాహయోగ్యురాలై యుండఁగా, దశరథున కిచ్చి వివాహము చేయుటకు గోసలుఁడు నిశ్చయించెను.

లగ్నార్థం తం సమానేతుం దూతా దశరథం నృపమ్,
యయు ర్వినిశ్చయం కృత్వా వివాహ దివసస్య చ. 7
తదా దశరథశ్చాపి సాకేతే సరయూజలే,
విహారం నావి రాజా వై కురుతే మంత్రి బంధుభిః. 8

వివాహ దినమునకు దశరథుని దీసికొని వచ్చుటకు, కోసలరాజదూతలు అయోధ్యాపట్టణమున కేగిరి. ఆ సమయమున దశరథుఁడు సాకేతపుర సమీపమునందలి సరయూనదిలో మంత్రిబంధుసమేతముగ నావికా విహారము సలుపుచుండెను.

తస్మిన్ కాలే తు లంకాయాం విధిం పప్రచ్ఛ రావణః,
కస్మాన్మే మరణం బ్రహ్మన్ తత్త్వం మే వక్తు మర్హసి,
తద్రావణవచ శ్శ్రుత్వా కథయామాస తం విధిః. 9½

---

*వ్యా॥ అనేన రాజ్ఞా సద్గుణవిశిష్టా మంత్రిణః సంగృహ్యా ఇతి సూచితం తథా చ మను॥ సచివా న్సప్త చాష్టౌ వా ప్రకుర్వీత పరీక్షితాన్॥ఇతి॥.

రాజు సద్గుణ సంపన్నులగు నెనమంద్రు మంత్రులను సంగ్రహింపవలెనని దీనిచే సూచింపబడినది. ఇటులే మనువు చెప్పెను. (ఏమన) ఏడుగురు మంత్రులను గాని యెనమండుగురు మంత్రులనుగాని రాజు పరీక్షించి తనసన్నిధియం దుంచుకొనవలెనని.

ఆ సమయమున లంకాపట్టణమున రావణుఁడు బ్రహ్మను ప్రశ్నించెను. ఓ బ్రహ్మదేవుఁడా! నా కెవనివలన మరణము గలుగునో విచారించి చెప్పుము. అను యడిగిన రావణుని వాక్యము విని బ్రహ్మదేవుడిట్లు సమాధాన మిచ్చెను.

కౌసల్యాయాం దశరథా ద్రామ స్సాక్షా జ్జనార్దనః,
చతుర్ధా పుత్ర రూపేణ భూత్వా త్వాం స హనిష్యతి. 10½

దశరథునకు విష్ణ్వంశములతో నల్వురు పుత్త్రులుద్భవించెదరు. వారిలో కౌసల్యపుత్రుఁడగు రాముఁడు నిన్ను సంహరింపఁగలడు.

పంచమేஉహని లగ్నస్య రాజ్ఞో దశరథస్య హి,
దివసో నిశ్చితో విప్రైః కోసలాఖ్యే తు రావణ. 11½

ఓ రావణుఁడా, నేటికి నైదవదినమున కౌసల్యా దశరథులకు వివాహలగ్న నిశ్చయమును బ్రాహ్మణులు చేసిరని బ్రహ్మ రావణునితోఁ జెప్పెను.

[1]తద్విధే ర్వచనం శ్రుత్వా పుష్పకస్థో దశాననః, 12
అయోధ్యాం సత్వరం గత్వా రాక్షసైః పరివేష్టితః.
నౌకావిహారిణం భూపం జ్ఞాత్వా తత్రగత స్తదా. 13

రావణుఁడు బ్రహ్మవాక్యమును విని దశరథుని సంహరింపఁదలఁచి రాక్షసులతోఁగూడ విమానారూఢుఁడై యయోధ్యకేగి దశరథుని గూర్చి విచారింపగా దశరథుఁడు సరయూనదిలో విలాసార్థమై నావికావిహారమునుఁ జేయుచుండెనని తెలిసి తానును దశరథుని వెదకికొనుచు సరయూనదితీరమున వెళ్ళుచుండెను.

బభంజ నిజపాదేన తాం నౌకాం సరయూజలే,
తదా సర్వే మృతా స్తత్ర సరయ్వా నిర్మలే జలే. 14

రావణుఁడు సరయూనది వెంట వెళ్ళుచుండగా, దశరథ సుమంత్రాదులతోఁ గూడిన నావ (పడవ) కన్పడెను. రావణుఁడానావను కాలితోఁ దన్నగా నాపడవ మునిఁగిపోయి యందలి జనులందరు మృతినొందిరి.

---

1. ఆనంద రామాయణే.

సుమంత్రాజసుతౌ ద్వౌ తు నౌకాఖండోపరిస్థితౌ,
శనైశ్శనైః ప్రవాహేణ గత్వా భాగీరథీం నదీమ్,
తతస్సముద్ర మభ్యేత్య జీవితౌ ద్వీప మేత్య తౌ. 15½

కాని దైవవశమున సుమంత్రుఁడును దశరథుడును పడవచెక్కలను బట్టుకొని మెల్లమెల్లగా సరయూనదీ ప్రవాహమునుండి కొట్టుకొనివచ్చి యొకద్వీపమును జేరిరి.

[1]రావణః కోసలాం గత్వా కృత్వా పరమసంగరమ్,
కోసలాఖ్యం నృపం జిత్వా కౌసల్యాం తు జహార సః. 16½

రావణుఁడు పిమ్మట కోసలపురి కేఁగి కోసలరాజుతో గొప్పయుద్ధమును జేసి యారాజును జయించి కౌసల్య నపహరించెను.

కౌసల్యాం మత్స్యరాజాయ న్యాసభూతాం కరోమ్యహమ్,
ఇతి నిశ్చిత్య మనసి పేటికాయాం నిధాయ తాం తస్మై,
సమర్ప్య హృష్టాత్మా యయౌ లంకాం దశాననమ్. 17-18

ఈ కౌసల్యను చంపకుండగ సముద్రములోని తిమింగలమునొద్ద దాచెదనని రావణుఁడు నిశ్చయించి యా కౌసల్యను నొకపెట్టె యందుంచి సముద్రమునందలి తిమింగలమునకు దాచనిచ్చి తాను లంకాపురి కేగెను.

తిమింగలోఽపి తా మాస్యే ధృత్వాబ్ధౌ విచర న్సుఖమ్,
ఆహూతో ఽన్యేన రిపుణా మత్స్యరాజేన వై తదా. 19
ద్వీపే తాం పేటికాం స్థాప్య యోద్ధుం చ రిపుణాగతః. 19½

తిమింగలమున్ను రావణుఁడిచ్చిన పెట్టెను నోటగఱచుకొని సముద్రమున సంచరించుచుండగా శత్రువగు మరియొక మత్స్యరాజు తనను యుద్ధమునకుఁ బిలిచెను. అప్పుడాతిమింగలము తననోటియందలి పెట్టెను ద్వీపము నందుంచి శత్రువుతో యుద్ధము చేయఁబోయెను.

తత్ర తౌ మంత్రినృపతీ ద్వీపం తం చాగతౌ తదా. 20

అప్పుడు దశరథసుమంత్రులు పెట్టెయున్న ద్వీపమునకే చేరిరి.

---

1. ఆనంద రామాయణే.

నృప స్తాం పేటికాం దృష్ట్వా సముద్ఘాట్యాతివిస్మితః,
తస్యాం దృష్ట్వాఽథ కౌసల్యాం జ్ఞాత్వా వృత్తం పరస్పరమ్,
తావన్యోన్యం వివాహం తు నిర్వర్తయితు కాముకౌ. 21½

దశరథుఁడు కౌసల్య యున్న పెట్టెనుఁజూచి యా పేటికను దెఱచిచూడగా కౌసల్య పెట్టెయందుండెను. ఆమెను జూచి యాశ్చర్యపడెను. పరస్పరము తమతమ వృత్తాంతములను దెలిసికొని వారిద్దరు వివాహము ఁజేసికొనఁగోరిరి.

నృపేణ మనసా ధ్యాతో గురు ర్యోగబలాన్వితః,
సదారస్తు సమాగత్య మంగళం నిరవర్తయత్. 22½

అప్పుడు దశరథుఁడు తనగురువగు వసిష్ఠుని ధ్యానింపగా నవ్వసిష్ఠుఁడు యోగదృష్టిచేఁ దెలిసికొని భార్యతోఁగూడ దశరథుఁడుండిన ద్వీపమునకు యోగసిద్ధిచే క్షణములో వచ్చి వివాహమునుఁ జేయించెను.

లంకాయాం రావణం శ్చాపి సమాహూయ విధిం పునః,
ఉవాచ ప్రహస న్వాక్యం సభాయాం సంస్థిత స్సుఖమ్. 23½

రావణుఁడు లంకాపురికేగి సభాస్థలమునఁ గూర్చుండి బ్రహ్మదేవుని బిలిపించి యిటులఁ బల్కెను.

విధే తవ మృషా వాక్యం రావణేన మయా కృతమ్,
హతో దశరథ స్తోయే కౌసల్యా గోపితా మయా. 24½

ఓ బ్రహ్మదేవుఁడా? నీ వాక్యమును నె నబద్ధమునుఁగా జేసితిని. నేను దశరథుని ఁజంపితిని, కౌసల్యను దాచితిని (నీవు కౌసల్యాదశరథులకు బుట్టినవానివలన నాకు మరణము కలుగునని చెప్పితివి. అది యబద్ధమయ్యెనని భావము.)

తద్రావణవచ శ్శ్రుత్వా సభాయాం పద్మసంభవః,
దీర్ఘస్వరేణ ప్రోవాచ ఓం పుణ్యాహమితి స్ఫుటమ్. 25½

రావణుని వాక్యమును బ్రహ్మదేవుఁడు విని సభాస్థలమునందు దీర్ఘస్వరముతో (ఓం పుణ్యాహమని) యాశీర్వచనమును స్ఫుటముగా పలికెను.

(వసిష్ఠుఁడు కౌసల్యా దశరథులకు వివాహమునుఁ జేయించుచు బ్రహ్మను ధ్యానింపగా బ్రహ్మదేవుఁడు ఓం పుణ్యాహమని యాశీస్సును బలికెనని భావము).

రావణస్సంభ్రమాత్ప్రాహ కిమిదం వ్యాహృతం త్వయా. 26

ఓ బ్రహ్మదేవుడా? నీవు సభలో నాశీర్వాదమునుఁ జేయుచుంటివి. ఇప్పుడేమి శుభము జరుగుచున్నదని రావణుఁడు బ్రహ్మదేవునిఁ బ్రశ్నించెను.

విధిః ప్రోవాచ లగ్నం హి జాతం దశరథస్య తు. 26½

కౌసల్యా దశరథులకు సముద్రద్వీపములో వివాహ మిపుడు జరుగు చున్నది యని బ్రహ్మ రావణునితోఁ జెప్పెను.

తస్మిన్కాలే నారదోఽపి సభా మేత్య తు రక్షసా,
పరిపృష్టోఽబ్రవీత్తస్తై వివాహవిషయం తయోః. 27½

ఆ సమయమున నారదుఁడు లంకాపట్టణమున రావణసభకు రాఁగా రావణుఁడు, కౌసల్యాదశరథుల వివాహము జరుగుట నిజమా యబద్ధమాయని నారదుని నడుగగా, నా దేవర్షి వారల వివాహము జరుగుట నిజమే యని చెప్పెను.

తథైవ రావణో మౌని స్వయం భూసహిత స్తురమ్,
విమానేనాగతో ద్వీపం కౌసల్యాజసుతాన్వితమ్. 28½

అప్పుడే రావణుఁడు బ్రహ్మనారదులను వెంట నిడుకొని విమానారూఢుఁడై కౌసల్యాదశరథు లుండిన ద్వీపమునకు వచ్చెను.

వధూవరౌ వసిష్ఠం చ సుమంత్రం చ దశాననః,
దృష్ట్వా దశాననః క్రుద్ధః హంతుం దశరథం యతః. 29½

ఆ ద్వీపమునందు నూతన వధూవరులగు కౌసల్యాదశరథులను వసిష్ఠ సుమంత్రాదులనుఁజూచి యాశ్చర్యపడి రావణుఁడు కోపముతో దశరథుని సంహరింప నుద్యమించెను.

దశాననో దశరథః పరస్పరజయేషిణౌ,
యుద్ధం చ చక్రతుర్వీరౌ తదా బ్రహ్మా న్యవారయత్. 30½

దశరథుఁడు వెనుదీయక రావణునితో యుద్ధముఁజేయ సమకట్టెను. అప్పుడు బ్రహ్మదేవుఁడు వారల నిద్దఱను నివారించెను.

నారదోఽపి దశాస్యం తం న్యవారయ దనేకదా,
యద్భావి తద్భవత్యేవ మృతే రద్య శ్వ రుత్తమమ్. 31½

ఓ రావణుఁడా! ఏది జరుగనున్నదో యది జరుగక మానదు. ఇప్పుడు చచ్చుటకంటె రేపటిదినమునఁజచ్చుట యుత్తమమను లోకోక్తి యున్నది.కాన నీవు నిష్కారణముగాఁ గలహించి యిప్పుడే ముప్పుతెచ్చికొనుట మంచిది కాదని నారదుఁడురావణునితోఁజెప్పి నివారించెను.

నారసింహఇవా ద్యైవ భగవా న్రామరూపధృత్,
కిమర్థం త్వాం న హింసాద్యై విచారయ మదీరితమ్,
సాహసం కురు మాఽ ద్యైవ సత్యాయుషి దశానన. 32-33

మఱియు నారదుఁడు రావణునితో నిటులఁ జెప్పెను. ఓ రావణుఁడా! నీవు దశరథునితో నిష్కారణముగాఁ గలహించినచోఁ బూర్వము నృసింహస్వామి స్తంభమునుండి పుట్టివచ్చిన విధముగ భగవంతుఁడు రామరూపమున నెవ్విధముననో యిప్పుడే యావిర్భవించి నిన్ను నేల హింసింపఁగూడదో నామాటను బాగుగ నాలోచింపుము. ఆయువుండగ నిపు డేసాహసమును జేయకు మనెను.

[1]*విధిః :*

న భవిష్యతి మద్వాణీ మృషా జానీహి నిశ్చయమ్,
యద్భావ్యం తద్భవత్యేవ గహనా కర్మణో గతిః. 34

అపుడు బ్రహ్మయు నిటులఁ బల్కెను. ఓ రావణుఁడా! నా వాక్యము మిథ్య కానేరదు. నిశ్చయముగ నమ్ముము. ఏది జరుగ నున్నదో యది జరుగక మానదు, కర్మగతి దుర్జ్ఞేయము కదా.

1. ఆనంద రామాయణే.

ఇతి తాభ్యాం వారిత స్స్రావణ స్స్వపురీం గతః. 34½

ఈ ప్రకారముగా బ్రహ్మ నారదులచే రావణుఁడు నివారింపఁబడి తన పురమున కేగెను.

గచ్ఛంతం గగనే బ్రహ్మా జటాయుం విహగోత్తమమ్,
సమాహూయాజపుత్రేణ కారయిత్వా చ సౌహృదమ్,
జగామ సత్యలోకం తు నారదేన సమన్వితః. 35-36

అనంతర మాకాశమార్గమున బోవుచున్న జటాయువును బ్రహ్మ పిలిచి దశరథునితో స్నేహము చేయించి తాను నారదునితోఁగూడ సత్యలోకమున కేగెను.

పక్షి రాజాధిరూఢ స్సం స్తదా దశరథో నృపః,
సదార స్ససుమంత్ర శ్చ సాకేతం ప్రవివేశ సః. 37

అపుడు దశరథుడు కౌసల్యా సుమంత్రులతోఁగూడ జటాయువును నధిష్ఠించి సాకేత పురమున కేగెను.

ఏవం మృత్యుముఖా త్తీర్ణః నగరీం తు ప్రవిశ్య సః,
బంధుమిత్రాదికా న్సర్వా న్సమాహూయ యథావిధి,
వైవాహికోత్సవం కృత్వా పూజయామాస చాఖిలాన్,
కోసలో ఽపి స్వజామాత్రే స్వరాజ్యం చ దదౌ తదా. 38-39

ఇవ్విధముగా దశరథుఁడు మృత్యుముఖము నుండి బయటపడి తన పట్టణము ఁజేరి బంధుమిత్రాదుల నందఱ నాహ్వానించి యథావిధిగా వివాహ మహోత్సవమును జేసి యందఱిని తగువిధముల పూజించెను. కోసలరాజును దశరథునకుఁ దన రాజ్యము నిచ్చెను.

తయా కౌసల్యయా సాకం రాజ్యభోగా న్బుభోజ సః. 39½

ఆ కౌసల్యతోఁగూడ దశరథుఁడు రాజ్యభోగములనుభవించుచుండె.

ఏకదా ఽజసుత స్స్వర్గం ద్రష్టు మిచ్ఛయా,
గత్వా పున స్స్వాగమనే కామధేనుం దదర్శ సః. 40½

ఒకప్పుడు దశరథుఁడు దేవేంద్రునిఁ జూచుటకు స్వర్గమున కేగి తిరిగి వచ్చుటలో స్వర్గసమీపముననే కామధేనువును జూచెను.

అకుర్వం స్త్వన్నమస్కారం గత్వా చ కతిచిత్పదః,
విచార్య చ పునః పశ్చాద్గత్వా తాం ప్రణనామ సః. 41½

కాని, దశరథుఁడు కామధేనువునకు నమస్కరింప కుండఁగఁ గొంత దూరమేగి,శపించునను భయముతో వెనుకకుఁ దిరిగివచ్చి కామధేనువునకు నమస్కరించెను.

క్రుద్ధా సాఽశపదిత్యేవ మనపత్యో భవా న్భవేత్,
ఇతి శప్తేన రాజ్ఞా సా ప్రార్థితా పున రబ్రవీత్. 42½

నీవు సంతాన హీనుఁడవు కాఁగలవని కామధేనువు కోపముతో దశరథుని శపించెను. ఇట్లు దశరథుఁడు శపింపఁబడి కామధేనువును బహువిధముల ప్రార్థించెను.

మత్ప్రసాదాత్తవ సుతా త్వేకా శీఘ్రం జనిష్యతి,
విలంబేన సుతా శ్చాపి భవేయుర్గచ్ఛతా ద్భవాన్. 43½

ఇప్పుడు కామధేను వనుగ్రహించి రాజుతో నిటులఁ జెప్పెను. నా యనుగ్రహముచే నీకొక స్త్రీసంతానము శీఘ్రములోఁ గలుగఁగలదు. విలంబముచేఁ బుత్రులు కలుగుదురు, నీవు వెళ్ళుము అని చెప్పెను.

ఇత్యుక్తో నృపతి ర్గేహం గత్వా స్నాతాం ప్రియాం పునః,
మిళితోఽభూత్తత స్సాఽపి సత్వరం గర్భవ త్యభూత్. 44½

ఇటులఁ గామధేనువు చెప్పిన పిమ్మట దశరథుఁడు తన గృహమున కేగెను. ఋతుస్నాతయైన కౌసల్యను దశరథుఁడు కలియఁగా వెంటనే యా కౌసల్య గర్భవతి యయ్యెను.

దశమే మాసి వై తస్యాః కన్యారత్న మజాయత,
శాంతేతి నామ భగవా న్వసిష్ఠస్తు చకార సః. 45½

ఆ కౌసల్యకు పదవ మాసమున నొక కన్యారత్నము కలిగెను. పూజ్యుఁడగు వసిష్ఠుఁడు కౌసల్యాపుత్రికకు శాంత యను నామకరణము చేసెను.

క్రమాద్వృద్ధి రువాప్తాయా శ్శాంతాయాస్తు స్వయంవరః,
ఘోషితోఽభూన్నృపతినా చాయయుర్నృపసూనవః. 46½

క్రమముగా శాంత యను కన్యక వృద్ధి నొందెను. ఆ కన్యకకు వివాహ సమయము వచ్చినందున దశరథుఁడు స్వయంవరమును చాటింపగా రాజపుత్రులందరు స్వయంవరమునకు వచ్చిరి.

రామః పరశుధారీ సన్నాయయౌ తత్స్వయంవరే,
సర్వే పలాయితా స్సద్యః తదా నృప మువాచ సః. 47½

పరశురాముఁడు గండ్రగొడ్డలిని ధరించి యా స్వయంవరమునకు రాఁగా నా జమదగ్ని పుత్రునిఁజూచి రాజులందఱు భయముచే ఁబారిపోయిరి. అపుడు పరశురాముఁడు దశరథునిఁజూచి యివ్విధమునఁ బలికెను.

మహర్షయే ప్రదాతవ్యా కన్యేయం వరవర్ణినీ,
నో చేత్త్వాం నాశయిష్యామిత్యుక్త్వా రామోయయౌ పునః. 48½

ఓ దశరథుఁడా! యీ కన్యను మహర్షి కిమ్ము. అటుల నీయనిచో నిన్ను నశింపఁజేసెదనని పరశురాముఁడు చెప్పి తిరిగి వెళ్ళిపోయెను.

అనపత్యోఽంగరాజోఽభూ సఖా దశరథస్య తు,
తదా నృపం ప్రార్థితవా న్శాంతాం కృత్రిమ పుత్రికామ్. 49½

దశరథునకు మిత్రుఁడైన యంగదేశరాజగు రోమపాదుఁడు సంతాన హీనుఁడైనందున శాంతను దనకు దత్తతగా నిమ్మని దశరథమహారాజును బ్రార్థించెను.

కన్యాం దశరథో రాజ్ఞా రోమపాదేన యాచితః,
అపత్యకృతికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదౌ. 50½

రోమపాదుఁడివ్విధముగ దన్నుఁబ్రార్థింపగా దశరథుఁడు తన కొమరితను రోమపాదునకు దత్తుగా నిచ్చెను.

తదాది తస్యా మేకోఽపి నాభవ త్పుత్రక శ్చిరం. 51

అది మొదలు కౌసల్యయందు సంతానము చిరకాల పర్యంతము తిరిగి కలుగకపోయెను.

ఏతస్మి న్నంతరే రాజ్ఞా మాగధేన తు పుత్రికా,
సంప్రేషితాఽజపుత్రాయ స్వకన్యా శుభసూచికా. 52

ఈ సమయమున మగధరాజు తన పుత్రికకు స్వయంవర మహోత్సవమును జేయఁదలఁచి రాజులందఱకు నాహ్వానపత్రికలను బంపుచు దశరథునకుఁగూడ నాహ్వాన పత్రికఁ బంపెను.

కౌసల్యా తాం నిశామ్యాశు తదా దశరథం పతిమ్,
ప్రోత్సాహయిత్వా సుభగా ప్రేషయామాస తత్పురీమ్,
తత్ర గత్వా దశరథ స్స్వయంవరసభాం గతః. 53½

కౌసల్య మగధరాజు పంపిన శుభపత్రికను జూచి, యప్పుడు వెంటనే దశరథునిఁ బ్రోత్సహించి మగధరాజ పట్టణమునకు పంపెను. అక్కడకు వెళ్ళి దశరథుఁడు స్వయంవర సభను జేరెను.

స్వయంవరసభాం సర్వే రాజపుత్రా స్సమాగతాః,
మాగధేశసుతా సాఽపి సుమిత్రా స్వసఖీయుతా,
సభాస్థలం గతా పాణౌ పుష్పమాలాం ధరంత్యథ. 54-55

రాజపుత్రులందరును స్వయంవరసభకు వచ్చిరి. మగధరాజ పుత్రికయగు సుమిత్రయు పుష్పమాలికను హస్తమునందుంచుకొని చెలికత్తెలతోఁ గూడ సభాస్థలమునకు వచ్చెను.

వృద్ధదాసీ రాజవంశపరిజ్ఞానవతీ తదా,
ఏకైక నృపసాన్నిధ్యం నీత్వా కన్యా మబోధయత్. 56

రాజవంశములను గుర్తెరింగిన యొక వృద్ధదాసి, సుమిత్రాదేవిని ప్రత్యేకముగ రాజపుత్రుల సన్నిధానమునకుఁ దీసికొని వెళ్లి యామెకు నిటులఁ దెల్పెను.

కన్యే మహా నయం రాజా కాళింగో బహుకోశవాన్,
నైకజాయా సమప్రీతిః యదీచ్ఛసి నృపం వృణు. 57

ఓ రాజపుత్రి! ఈ కళింగదేశపు మహారాజు బహు ధనవంతుఁడును భార్యలందరియందును సమమైన ప్రేమభావము గలవాఁడునై యున్నాడు. నీ కిష్టమైన వరింపుమనెను.

ఇత్యుక్త్వా మాగధీ జ్ఞాత్రీ పురత స్తా మచోదయత్. 57

ఇవ్విధముగ వృద్ధదాసి చెప్పఁగ నామెభావమును గ్రహించి ముందుకు నడువుమని ప్రోత్సహించెను. (అనఁగా కళింగరాజునకు బహు భార్యలుండినట్లు గ్రహించి ముందుకు నడువుమని ప్రోత్సహించెనని భావము.)

వంగరాజాంతికం నీత్వా రాజపుత్రీం తు చేటికా,
బోధయామాస తస్యాథ బహుపుత్ర ధనాఢ్యతామ్. 58

పిమ్మట వృద్ధదాసి రాజపుత్రికను వంగరాజసమీపమునకుఁ దీసికొని వెళ్లి యతఁడు బహుధనాఢ్యుఁడును బహుపుత్రుఁడునై యుండెనని యామెకు బోధించెను.

తదాశయజ్ఞా కన్యా సా పురతస్తా మచోదయత్. 58½

ఆ దాసి యొక్క యభిప్రాయమును సుమిత్ర గుర్తెఱిఁగి ముందుకు నడువుమని దాసినిఁ బ్రేరేపించెను.

క్రమా చ్చేటీ దర్శయంతీ రాజపుత్ర్యై బహూ న్నృపాన్,
బోధయంతీ చ తద్వృత్తం నినాయాజసుతాంతికమ్. 59½

ఇట్లు క్రమముగ నారాజపుత్రికకు రాజుల నందఱను జూపించుచు వారలవృత్తాంతములను దెల్పుచు దశరథుని సమీపమునకుఁదీసికొని వెళ్ళెను.

చేటీ ప్రాహ సుమిత్రాం చ రాజాఽయం రఘుపౌత్రకః,
అజపుత్ర స్సార్వభౌమ స్సశైల వనభూపతిః,
నామ్నా దశరథో లోకే ఖ్యాతకీర్తి ర్గుణాధికః. 60-61

ఆ దాసి సుమిత్రను గూర్చి యివ్విధముగఁ బలికెను. ఓ రాజపుత్రి! ఈ దశరథుఁడు సార్వభౌముఁడును, పర్వతారణ్య సహితమగు భూమి కంతకు బ్రభువును, లోక ప్రసిద్ధమైన కీర్తిగలవాఁడును గుణాధికుఁడునై యున్నాఁడు. ఇతఁడు రఘుమహారాజ పౌత్రుఁడు. అజమహారాజ పుత్త్రుఁడు. నీకిష్టమైన వరింపుమనెను.

ఇతి సంబోధితా కన్యా మాగధీ పుష్పమాలికామ్,
నిక్షిప్య కంఠే రాజ్ఞ స్తు వవ్రే దశరథం తదా. 62

ఇవ్విధముగ నాదాసి చెప్పఁగా సుమిత్రాదేవి చేతిలోని పుష్పమాలికను దశరథ మహారాజుయొక్క కంఠమునందుంచి యతనిని వరించెను.

తయా సుమిత్రయా సాకం సమాగత్య నిజం పురమ్,
బుభోజ సర్వసౌఖ్యాని చిరం దశరథ స్తతః. 63

పిమ్మట దశరథుఁడు సుమిత్రాదేవితోఁగూడ నిజపురమగు సాకేతపురికి వచ్చి యామెతోఁగూడి సకల సౌఖ్యముల ననుభవించెను.

***పరంతు సంతతిం తస్యాం న లేభేఽజసుత శ్చిరమ్,**
తార్తీయీకర్ణ ముక్త్యర్థ మథ చింతాం గతో నృపః. 64

కాని దశరథునకు సుమిత్రాదేవియందును సంతానము కలుగనందున మూఁడవ ఋణముయొక్క విముక్తిని గూర్చి (అనఁగా పితృఋణమును దీర్చు నుపాయము లేక పోయెనని) యొకదినమున విచారింపఁజొచ్చెను.

తత్కాలే బ్రహ్మపుత్ర స్తు నారదో మునిసత్తమః,
వాదయన్ మహతీం వీణా మయోధ్యాం ప్రవివేశ సః. 65

---

*పుత్రోత్పత్తేశ్చ ఋణ నివర్తకత్వం నరకోద్ధారకత్వం ఉత్తమలోక ప్రాపకత్వం వంశాభివృద్ధికరత్వం చ శ్రుతావుక్తం ఋణ నివర్తకత్వే తావత్, జాయమానో వై బ్రాహ్మణ స్త్రిభిః ఋణవాన్ జాయతే, బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః ఏష వా అనృణో యః పుత్రీ. ఇతి నరకోద్ధారకత్వే చ పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి పుత్రఇతి ఉత్తమలోక ప్రాపకత్వే చ నాపుత్రస్యలోకో ఽస్తీతి వంశాభివృద్ధికరత్వే చ ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీ. ఇతి ఏతాదృశః పుత్త్రోనాభూదితి దశరథః విచారయామాస.

*పుత్త్రోత్పత్తివలన ఋణనివృత్తియు నరకోత్తీర్ణతయు నుత్తమలోక ప్రాప్తియు వంశాభివృద్ధియు కలుగునని శ్రుతియందుఁ జెప్పఁబడెను. ఋణనివృత్తి విషయమై యిటులఁ జెప్పఁబడెను. (ఏమన) బ్రాహ్మణుఁడు మూఁడు ఋణములతోఁబుట్టుననియు నామూఁడు ఋణములలో ఋషిఋణము బ్రహ్మచర్యము చేతను, దేవతా ఋణము యజ్ఞముల చేతను, పితృఋణము పుత్రోత్పత్తి చేతను దీర్పవలెననియు, నెవఁడు పుత్రవంతుఁడో వాడే పితౄణవిముక్తుఁడగుననియు (చెప్పఁబడినది) నరకోత్తీర్ణత విషయమున (పున్నామ నరకమునుండి రక్షించువాడు గాన పుత్రుఁడను శ్రుత్యర్థము ప్రమాణము, పుత్రుని వలన నుత్తమలోకప్రాప్తి కలుగు ననువిషయమున పుత్రులు లేని వానికి నుత్తమగతులు లేవు అను శ్రుత్యర్థము ప్రమాణము.వంశాభివృద్ధి పుత్త్రునివలనఁ గలుగు ననువిషయమున సంతాన తంతువును త్రెంపకుము అను నుపనిషద్వాక్యము ప్రమాణము. ఇట్టి శ్రేయస్కారణ భూతుఁడగు పుత్త్రుఁడు కలుగక పోయెనని దశరథుఁడు విచారించుచుండెను.

అట్టి సమయమున బ్రహ్మపుత్రుఁడగు నారద మహర్షి మహతియను పేరుగల వీణను వాయించుకొనుచు నయోధ్యాపురికి వచ్చెను.

రాజా దశరథ స్తం హి పూజయామాస భక్తితః,
సింహాసనే మహాదివ్యే సన్నివేశ్య యథావిధి. 66

దశరథ మహారాజు నారదమహర్షిని సింహాసనమునందుఁగూర్చుండఁబెట్టి యథావిధిగ భక్తితోఁబూజించి యీ క్రిందివిధముగఁ బ్రశ్నించెను.

రాజాః :

పాతాళే బ్రహ్మలోకే వా కిం చిత్రం వర్తతేఽవనౌ. 66½

ఓ నారదా, భూలోకమునందుఁగాని పాతాళలోకమునందు గాని బ్రహ్మలోకమునందుఁగాని క్రొత్త విశేషములున్న చేఁజెప్పుమనియే.

[1]*నారదః :*

బ్రహ్మలోకాదహం ప్రాప్తః పృథివీం శృణు భూపతే,
సర్వే విలోకితా దేశాః నరనారీ ప్రపూజితాః. 67½

నారదుఁడపు డివ్విధముగఁ బలికెను. ఓ దశరథా! నేను బ్రహ్మలోకము నుండి భూలోకమును బొంది స్త్రీపురుషులచేఁ బూజితమైన యీ భూమండలములోని దేశము లన్నియుఁ జూచితిని.

యథా దృష్టా మయా రాజన్కన్యా కేకయభూపతేః,
నైవ దేవీ న గంధర్వీ యథా సా కిల వర్తతే. 68½

ఓ రాజా!కేకయ రాజపుత్రిక యగు కైకేయి వంటి సౌందర్యవతిని దేవతాస్త్రీలలోఁగాని గంధర్వ స్త్రీలలోఁగాని నేను జూచియుండలేదు.

అహ మశ్వపతే రాజ న్గృహం గత్వా వ్యలోకయమ్,
తస్యా హస్తే మయా దృష్టే రేఖా హస్తగతా స్తథా. 69½

ఓ రాజా! నేను అశ్వపతిమహారాజగృహమునకు వెళ్ళినపుడు వానిపుత్రికయగు కైకేయియొక్క హస్తమును హస్తగత రేఖలను జూచితిని.

---

1. మార్కండేయ రామాయణే.

తాం దృష్ట్వా శీఘ్ర ముత్థాయ ప్రాప్తోఽస్మి చ తవాంతికమ్,
తస్యాః పాణిం చ గృహ్ణీష్వ యత్నేన ఖలు భూమిప. 70½

ఆ కైకేయినిఁజూచి నీ సమీపమునకు శీఘ్రముగా వచ్చితిని. ఆమెను నీవు ప్రయత్నము చేసి వివాహమాడుము.

తస్యాం పుత్రో యశస్వీ చ మహాజ్ఞానీ మహాతపాః,
భవిష్యతి మహారాజ తవ పుత్రో న సంశయః. 71½

ఆ కైకేయి యందు మహాజ్ఞానియును, మహాయశస్సంపన్నుఁడునగు కుమారుఁడు నీకు కలుగఁగలఁడు. సందియము లేదు.

శ్రావయిత్వా తు రాజానం దేవర్షిః పరమద్యుతిః,
బ్రహ్మలోకం యయౌ ధీమాన్ నృపమామంత్ర్య వై తదా. 72½

గొప్పతేజస్సు జ్ఞానము గలిగిన నారద మహర్షి దశరథమహారాజునకుఁ బైవిధముగ గైకేయీ వృత్తాంతమును వినిపించి తదనుజ్ఞచే బ్రహ్మలోకమునకు వెళ్లిపోయెను.

రాజా దశరథ స్తాం హి రూపేణాప్రతిమాం భువి,
శ్రుత్వా శుశోచ లాభార్థం కథం ప్రాప్స్యామి తాం ప్రియామ్. 73½

దశరథుఁడు నారద మహర్షి వలనఁ గైకేయి,సౌందర్యమున నసమానురాలని విని యా కైకేయిని నేనెటుల భార్యగాఁ బొందఁగలను? నాకెట్లు లభ్యమగునని విచారింపఁ దొడఁగెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమబాగే షష్ఠస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున నాఱవ సర్గము ముగిసెను.

సప్తమసర్గః - సప్తమసర్గ

అథ తత్రాగతా రాజ్ఞ స్సమీపం దేవయోగినీ,
తయా పృష్టో మహారాజః కిం త్వం ధ్యాయసి భూమిప. 1

అనంతరము యోగిని యొక్కతె దశరథుని సమీపమునకు వచ్చినదై దేనినిగూర్చి నీవు విచారించుచుంటివో చెప్పుమని దశరథునిఁ బ్రశ్నించెను.

రాజోవాచ :

ఇదానీం నారదో దేవి హ్యాగతో మమసన్నిధేః,
తేన రూపం హి కైకేయ్యాః మమ సర్వం నివేదితమ్. 2

దశరథుఁడిటులఁ జెప్పనారంభించెను. ఓ యోగిని!ఇంతకుముందు నారదుఁడు నాయొద్దకువచ్చి కైకేయి సౌందర్యమునుగూర్చి వర్ణించి చెప్పెను.

కథం ప్రాప్స్యా మ్యహం తావ దితి శోచామి పండితే, 2½

ఓ పండితురాలా!ఆ కైకేయి నాకెట్లు లభ్యమగునని విచారించు చుంటినని దశరథుఁడు యోగినితోఁజెప్పెను.

యోగినీ :

మోహినీ నరనారీణాం రూపిణీ జనహారిణీ,
ప్రాపయామి మహాభాగ కైకేయీం తవ సన్నిధిమ్. 3½

యోగిని దశరథునితో నిటులఁ జెప్పనారంభించెను. ఓ దశరథుఁడా!స్త్రీపురుషాదులను మోహింపఁ జేయుసమర్థత నాకుఁ గలదు. మఱియు నేను జనుల నాకర్షింపఁగల శక్తి గలదానను. కైకేయిని క్షణకాలములో నీ యొద్దకుఁ దీసికొని రాఁగలను.

ధైర్యం కురు మహారాజ దూతిభావే మయి స్థితే,
పరంతు శ్రుణు కాకుత్థ్స సతాం ధర్మో న చేదృశః. 4½

ఓ దశరథ మహారాజా! నేను దూతికగా నుండఁగా నీకు విచారమేల? ధైర్యముతో నుండుము. కాని యీ పని సత్పురుషులకు సమ్మతము కానేరదని తలఁచెదను. నేను చెప్పునది వినుము.

తస్మా త్తస్యా స్త్వయా సార్థం వివాహార్థం యతేత్వహమ్,
రాజ్ఞా సభాజితా సాఽపి యయౌ శీఘ్రం చ యోగినీ. 5½

రహస్యముగా నామెను దెచ్చి వివాహముఁ జేసికొనుట సజ్జననింద్యము కాన నామెకును నీకును వివాహ మగునటుల నేను యత్నించెదను. ఇవ్విధముగఁ జెప్పి దశరథునిచేఁ బూజింపఁబడి తదనుమతిచేఁ గేకయ పట్టణమునకుఁ బ్రయాణ మయ్యెను.

సా హి స్వల్పేన కాలేన ప్రాప్తా కేకయపత్తనమ్,
నాగరైః పూజ్యమానా సా సరస్తీరేఽవస త్తదా. 6½

ఆ యోగిని స్వల్ప కాలములోనే కేకయపత్తనమునకు వెళ్ళి యొక సరోవరతీరమునఁ దపముచేయుచున్న దానివలె నటించుచు నగర వాసులచేఁ బూజింపఁబడుచుండెను.

కైకేయీ స్నాతు మాయాతా కదాచి చ్చేటికావృతాః,
సుతా మశ్వపతే ర్దృష్ట్వా లేభే సా పరమాం ముదమ్. 7½

కైకేయి యొక పర్వదినమున సఖురాండ్రతోఁ గూడి సరస్సులో స్నానము చేయుటకు రాఁగా యోగిని యా కైకేయినిఁజూచి తనకార్యము సఫల మగునని సంతసించుచుండెను.

కన్యా సాఽశ్వపతేః పుత్రీ స్నాత్వా ప్రాప్తా చ యోగినీమ్,
నత్వా పురఃస్థితా భక్త్యా యోగినీ సాఽవదచ్చ తామ్. 8½
రాజలక్షణసంయుక్తా రాజపత్నీ భవిష్యసి. 9

కైకేయియును స్నానముఁజేసి పురజనులచే సేవింపఁబడుచున్న యోగినిని దర్శించుటకు వచ్చి భక్తితో నమస్కరించి విధేయతతో నిల్వఁబడియుండఁగా, యోగిని కైకేయి నిట్లాశీర్వదించెను. ఓ రాజపుత్రి!నీవు రాజలక్షణములు కలదానవుగాఁ గన్పడుచున్నందునఁదప్పక సార్వభౌమునకు భార్యవు కాఁగలవు.

తస్యా వాక్యం నిశమ్యాథ మందహాస స్తయా కృతః,
తయా నీతా మానితా చ భవనే తు నృపస్య చ. 10

ఆ యోగినివాక్యమును గైకేయి విని మందహాసము చేయుచు యోగినిని రాజగృహమునకు తీసికొనివెళ్ళి గౌరవించెను.

ప్రాసాదోపరి దత్తశ్చ వాస స్తస్యా శ్శుభావహః,
కదాచి త్కైకయీం ప్రాహ యోగినీ లోకమోహినీ. 11

ఆ యోగినికి తన మేడ పైభాగమున కైకేయి నివాసమును గల్పించెను. ఆమెకు నివాస మనుకూలముగా నుండెను. ఇట్లుండ నొకప్పుడు లోకమోహిని యగు యోగిని కైకేయిని గూర్చి యిటులఁ బల్కెను.

పృథివ్యా స్సాగరాంతాయాః రాజా భర్తా భవేద్యది,
తర్హి రూపస్య సాఫల్య మన్యథా వ్యర్థమేవ హి. 12

ఓ రాజపుత్రీ!చతుస్సముద్రపర్యంత మగు భూమండలమును బాలించు సార్వభౌముఁడు నీకు భర్తయైనచో నీ సౌందర్యము సఫల మగును. లేనిచో వ్యర్థ మగు ననియె.

అయోధ్యానామ విఖ్యాతా విష్ణో రాద్యా పురీ శుభా,
తస్యాం పుర్యాం తు భూపాలో నామ్నా దశరథో మహాన్. 13

ఓ రాజపుత్రీ!అట్టి సార్వభౌముఁడెవఁడుండునని నీకు సందియ మనవసరము, అయోధ్య యను పట్టణము విఖ్యాతమై యున్నది. ఆ పట్టణమునందు దశరథుఁడను సార్వభౌముఁడున్నాడు.

ఈదృశో యది తే భర్తా సఫలం తవ జీవితమ్,
ఇత్థం నివేదితా కన్యా తస్మిం శ్చేతో దధార సా. 14

ఇట్టి సార్వభౌముఁడైన దశరథుఁడు నీకు భర్త యైనచో నీ జీవితము సఫల మగునని యోగిని చెప్పఁగా, నా రాజపుత్రికయగు కైకేయి యొక్క మనస్సు దశరథునియందుఁ బ్రవేశించెను.

ఉదాసీనా నిరాహారా స్థితా సా నిరలంక్రియా,
సుతా కేకయరాజస్య యోగిన్యా ఉపదేశతః. 15

యోగిని, కైకేయిమనమును గ్రహించి ఓ రాజపుత్రి! నీవు నిష్కారణముగ అన్నపానాదులను ముట్టకుండఁగ నుండుము. నీ కోరిక సఫలము కాఁగలదని

యుపదేశింపఁగా నాయోగిన్యుపదేశముచేఁ గైకేయి మౌనము దాల్చి యాహారమును భుజింపక యలంకారములను ధరింపక యుండెను.

తస్యా అళ్యస్తు తాం దృష్ట్వా భయభీతా ఇవావసన్,
విలోక్య కైకయీం మాతా వచనం చేద మబ్రవీత్. 16

కైకేయి యొక్క సఖురాండ్రు కైకేయిస్థితినిఁజూచి భయభీతులై యుండిరి. కేకయపత్నియు దనపుత్త్రికస్థితినిఁ జూచి యివ్విధముగఁ బల్కెను.

కిం వికృతిం గతాఽసి త్వం పుత్త్రి మే వద సత్వరమ్,
శరీరే తవ కా వ్యాధిస్తాం యత్నాన్నాశయామ్యహమ్. 17

ఓ పుత్త్రిక! నీశరీరములో వ్యాధి యేదియో చెప్పుము. నీవు మౌనముతో నుండి యాహారాదులను విసర్జించుటకుఁ గారణము వ్యాధియా, లేక మఱియొక్కటియా? దాపక వెంటనే చెప్పుము. నీకు నేను చికిత్స చేయించెద.

యదా సా నోత్తరం ప్రాదా త్తదా సా యోగినీం గతా,
సుతా మే త్వీదృశీం ప్రాప్తా దశాం వై కేనహేతునా. 18

కైకేయి యెప్పుడు ప్రత్యుత్తరమును జెప్పకపోయెనో యప్పుడు కైకేయితల్లి యోగిని యొద్దకు వెళ్ళి ఓయోగిని! నా పుత్త్రికయగు కైకేయి యేకారణముచే నిట్టిదశను బొందెనో జెప్పుమని యడిగెను.

యోగినీ :

అయోధ్యా వర్ణితా తస్యాః పతి ర్దశరథ స్తథా,
వర్ణితో భూ న్మయా సర్వవర్ణనే రాజ్ఞిసత్తమే. 19

యోగిని, కైకేయి తల్లితో నిటులఁ జెప్పెను. ఓ రాజపత్నీ! నీ కొమరిత న న్నే యే దేశములను జూచితివని యడుగగా, నేఁజూచిన దేశముల నన్నిటిని వర్ణించుచు నయోధ్యా పట్టణమును దాని ప్రభువగు దశరథుని వర్ణించితిని. అది మొదలుకొని యెందుచేతనో నీకొమరిత వికారమును బొందియున్నది.

తచ్ఛ్రుత్వా కైకయీమాతా గత్వా భర్తార మబ్రవీత్,
రాజ్ఞా దశరథేనైవ కుమార్యాః పాణిసంగ్రహమ్.
కర్తుం యతస్వ భోనాథ తచ్ఛ్రుత్వాఽభూత్సుతాయతః. 20½

కేకయపత్ని యా వాక్యమును విని భర్తను సమీపించి యోనాథా!నీ కొమరితను దశరథున కిచ్చి వివాహము చేయఁబ్రయత్నింపుము. (ఏలయన)ఆమె చిత్తము యోగిని వలన దశరథుని గుణములను విన్నది మొదలుకొని యతనియందే లగ్నమై యున్నదని యూహించెద ననెను.

తచ్ఛ్రుత్వా కేకయో రాజా తథేత్యుక్త్వా సభాం గతః,
మంత్రిభి స్సమవోచ ద్వై తద్వార్తాం సదసి త్వరమ్. 21½

భార్య యొక్క వాక్యమును గేకయరాజు విని యవ్విధముగనే ప్రయత్నించెదనని చెప్పి సభాస్థలమునకేగి, సభలోని మంత్రులతోఁదన కొమరితను దశరథునకిచ్చి వివాహముఁజేసెదనను విషయమును జెప్పెను.

మంత్రిణః :

తస్మై కన్యా ప్రదాతవ్యాఽనంగరూపాయ సత్వరం,
ఇతి తేషాం ప్రబ్రువతాం మంత్రిష్వేకోఽవదత్తదా. 22½

అప్పుడు మంత్రులు కేకయరాజుతో నిట్లు చెప్పిరి. ఓ కేకయమహారాజా! మన్మథునితో సమానుఁడగు దశరథసార్వభౌమునకు కైకేయి నిచ్చి వివాహముఁ జేయుట మాకు సమ్మతమని మంత్రులు కొందఱు చెప్పుచుండఁగా నప్పుడొక మంత్రి, రాజుతో నిట్లనియె.

శ్రూయతే ఖలు వృద్ధో హి రాజా దశరథః కృతీ,
పురంధ్ర్య స్సంతి బహ్వ్యశ్చ తస్య రాజ్ఞో మహీపతేః. 23½

ఓ కేకయ మహారాజా! దశరథమహారాజు, కడువృద్ధుఁడని వినుచుంటిమి ఆ రాజునకు బహుభార్యలుండి రనికూడ వినుచుందుము.

కథం దేయా హ్యపుత్రాయ బహుపత్నీయుతాయ చ,
తదా ప్రోవాచ గర్గస్తు విప్రో రాజపురోహితః. 24½

మఱియు సంతానము లేకపోవుట, బహుభార్య లుండుట, యను దోషద్వయము కల దశరథునకుఁ గైకేయి నెటుల నిచ్చెదవు? అని యొక మంత్రి చెప్పఁగా, నప్పుడు కేకయరాజ పురోహితుఁడగు గర్గమహర్షి రాజుతో నిట్లు పలికెను.

సత్రం కృతం కుబేరేణ శ్రీహరేః ప్రీతికామ్యయా,
తస్మి న్యజ్ఞే ఋషిగణా శ్శంకరం ప్రాబ్రువం స్తదా. 25½

ఓ రాజా! పూర్వమునందు కుబేరుఁడు శ్రీహరికి ప్రీతినిఁ గొల్పుటకు సత్త్రయాగమును జేసెను. ఆయాగమునందు మహర్షులు శంకరుని గూర్చి యిటులఁ బల్కిరి.

గంగాధర నమ స్తుభ్యం సర్వం జానాసి తత్త్వతః,
రావణో రాక్షసైస్సార్ధం కదా నాశం వ్రజిష్యతి. 26½

ఓ మహేశ్వరుఁడా!నీకు నమస్కారము. నీవు సర్వమును నెఱుఁగుదువు. రాక్షస సహితముగా రావణుఁడెప్పుడు నశింపఁగలడు (అని ఋషులు శంకరు నడిగిరి.)

శివః :

అయోధ్యాయాం మహాపుర్యాం రాజా దశరథోఽవసేత్,
తస్య పత్నీ సుమిత్రా చ కౌసల్యా భానుమంతజా.
అపరా కైకయీ నామ తాసు పుత్రా మహాబలాః,
భవిష్యంతి హి చత్వారః తేషాం జ్యేష్ఠో హనిష్యతి. 27-28½

పరమేశ్వరుఁడు మహర్షులతో నప్పుడిటులఁ జెప్పెను. అయోధ్యా పట్టణమున దశరథుఁడను మహారాజుండును. వానికిఁ గౌసల్య సుమిత్ర కైకేయి, యను ముగ్వురు భార్యలుందురు. దశరథున కాముగ్వురి యందును నలుగురు కొమరులు గలుగుదురు. వారిలో జ్యేష్ఠుఁడగు రాముఁడు రావణుని సంహరింపఁగలఁడు.

ఇతి వృత్త మహం యజ్ఞే హ్యశ్రౌషం త్ర్యంబకా త్పురా,
తస్మా దైక్ష్వాకవే దేయా కన్యేయం భో నరేశ్వర. 29½

ఈ విధముగా నేను పూర్వము శివునివలన వినియుంటిని. ఆ కారణమువలన, ఓ కేకయరాజా! నీ కొమరితను నిక్ష్వాకువంశీయుఁడగు దశరథున కిమ్ము అని గర్గమహర్షి రాజుతోఁ జెప్పెను.

రాజా :

గత్వాయోధ్యాం ప్రకర్తవ్యో వివాహస్తు త్వయా ద్రుతమ్,
కైకేయ్యా స్తస్య భూపస్య సమయేన త్వయానఘ. 30½

కేకయరాజు గర్గమహర్షితో నిటులఁ జెప్పెను ఓ గర్గమహర్షీ!నీ వయోధ్యకేగి కైకేయీ దశరథులకుఁ బ్రతినపూర్వమగు పెండ్లిరాయబారమును జరుపుము.

కైకేయ్యాం మమ పుత్ర్యాం యః రాజ్ఞః పుత్త్రో భవిష్యతి,
రాజ్యం తస్మై ప్రదేహి త్వం సత్యేనానేన గృహ్యతామ్. 31½

ఓ గర్గమహర్షి! ఆ దశరథుఁడు నా పుత్త్రికయగు కైకేయియందుఁగలిగిన కొమరునకు రాజ్యమిచ్చునటుల వారిచే శపథముఁ జేయించి కైకేయిని వివాహము చేసికొనునట్లు నేర్పరుపుము అని కేకయ రాజు పురోహితునితోఁజెప్పెను.

[1] *గర్గః* :
గమిష్యామి మహారాజ నగరంప్రతి భూపతే,
వివాహం కారయిష్యామి పుత్ర్యాస్తే సమయేన తు. 32½

గర్గమహర్షి రాజుతో నిట్లనెను. ఓ రాజా! నే నయోధ్యాపురి కేగి నీవు చెప్పిన విధముగనే కైకేయీ దశరథులకు వివాహము నేర్పఱచెదను.

రాజాజ్ఞయా తు గర్గో౽పి సాకేతం నగరం గతః,
దదర్శాజసుతం రాజా సంపూజ్య ముని మబ్రవీత్ 33½

పైవిధముగ గర్గమహర్షి రాజుతోఁ జెప్పి రాజు ననుజ్ఞను బడసి సాకేతపురికేగి దశరథుని సందర్శింపఁగా, దశరథుఁడు గర్గమహర్షిని బూజించి యిటులఁ బల్కెను.

సాంప్రతం జన్మసాఫల్యం జాతం మే భవదాగమాత్,
భు వ్యటంతి మహాత్మానో పునంతో నిఖిలం జగత్. 34½

ఓ గర్గమహర్షీ! నీరాకచే నాజన్మము సఫల మయ్యెను. మీవంటి మహాత్ములకు పనిలేకపోయినను లోకమును బవిత్రముఁ జేయుటకై భూమిపై సంచరించుచుందురు అని దశరథుడు పలికెను.

గర్గః :
యశసా తవ హేరాజన్ కర్ణౌ పూర్ణౌ మమానఘ,
నేత్రయో స్సఫలార్థాయ సన్నిధిం గతవానహమ్. 35½

అప్పుడు గర్గమహర్షి యిట్లనియెను. ఓ దశరథమహారాజా! నీకీర్తిచే నా శ్రోత్రములు పూరితములైయున్నవి. నేత్రములకుఁగూడ సాఫల్యము కలుగఁజేయుటకొఱకు నీ సమీపమునకు వచ్చితిని.

---

1. మార్కండేయ రామాయణే.

ఆశయా చాగతో రాజ న్నహం దూరా త్తవాంతికమ్,
పూర్ణాం కురు మమాశాం చ వదాన్యానాం శిరోమణే. 36½

మఱియు, ఓ రాజా! నేనొక కోరికతో దూరదేశమునుండి నీ దగ్గఱకు వచ్చితిని. దాతలలో శ్రేష్ఠుఁడవగు దశరథా! నా కోరికను సఫలముఁ జేయుము.

రాజా :

తథైవాహం కరిష్యామి ప్రాణైరర్థైశ్చ సాధయే, 37

గర్గ మహర్షితో దశరథుఁడిట్లుచెప్పెను. నాయొక్క యర్థములచేతను బ్రాణములచేనైనను నీవు కోరిన కార్యమును నెరవేర్చెద నని చెప్పెను.

గర్గః :

ప్రేషితో ఽహం నరేంద్రేణ కాశ్మీరస్యాధిపేన తు,
తుభ్యం దాస్యతి కన్యాం స్వాం సమయేన నరాధిపః. 38

గర్గమహర్షి రాజుతో నిట్లనెను. ఓ రాజా!కాశ్మీరదేశప్రభువగు కేకయరాజు తన పుత్త్రికయగు కైకేయిని ప్రతిజ్ఞాపూర్వకముగ నీకు నీయఁగలఁడు.

సమయం శ్రుణు భో రాజన్ రాజ్ఞ స్తస్య మహాత్మనః,
కైకేయ్యాం మమ కన్యాయాం యస్తు పుత్త్రో భవిష్యతి,
తస్మై రాజ్యం దదాత్యేవం గృహ్ణాతు మమ కన్యకామ్. 39½

ఓ రాజా! ఆ ప్రతిజ్ఞను జెప్పెదను. కైకేయియందు నీకుఁగలిగిన కొమరునకు రాజ్యము నిచ్చెదనని ప్రతినఁజేసి యా కన్యను గ్రహింపుమని యతని ప్రతినయై యున్నది.

అనేన సమయేనాపి వివాహం కురు భూమిప. 40

ఓ రాజా! ఈ ప్రతిన నంగీకరించియైనను నామెను వివాహము జేసికొనుమని గర్గమహర్షి చెప్పెను.

రాజా స్వగతం :

వివాహస్తు మమాభీష్టః నపుత్రే రాజ్యమర్పణమ్,
యదిచేన్మమ పుత్రాశ్చ భవిష్యంతి హ్యపుత్రిణః. 41
తే చాపి స్వస్య వంశస్య మర్యాదాం చ కుమారకాః,
న త్యజంతి మహాత్మాన స్త్వాదావిక్ష్వాకునా కృతామ్. 42

దశరథుఁడు తనలో నిట్లూహించెను - కైకేయిని వివాహమాడుట నాకు సమ్మతమేకాని యామెకుఁ గలిగిన పుత్త్రునకు రాజ్యము నిచ్చుటకు శపథము చేయుట యనునది సమ్మతముగా లేదు. కాని సంతానమే లేని నాకుఁ బుత్త్రులు కలిగినచో నాకుమారులు దమ వంశమర్యాదను నతిక్రమింపరు.

ఇతి నిశ్చిత్య రాజా చ వసిష్ఠాదిభి రాత్మవాన్,
పురంధ్రీభి స్సమాలోచ్య తాభిశ్చ ప్రేరితో ఽవదత్. 43

ఇవ్విధముగ దశరథుఁడు నిశ్చయించి వసిష్ఠాదులతోడను, దనభార్యల తోడను నాలోచించి వారిచేఁ బ్రోత్సహింపఁబడి గర్గమహారితో నిటులఁబల్కెను.

యథా వదసి భో విప్ర తథైవ కరవాణ్యహమ్,
ఇత్యుక్త్వాజసుత స్సద్యః కాశ్మీరం ప్రతినిర్యయౌ. 44

ఓ మహర్షీ! నీవు చెప్పిన ప్రకారముగాఁ గైకేయిని వివాహ మాడెద నని చెప్పి దశరథుఁడు వెంటనే తన పరివారముతోఁ గేకయరాజపట్టణమున కేగెను

కాశ్మీర దేశపాలేన పూజితః పరమార్హణైః,
చకార గ్రహణం పాణేః కై కేయ్యా రాజపుంగవః. 45

కేకయరాజుచేఁ బూజింపఁబడి దశరథుఁడు కైకేయిని యథావిధిగా వివాహముఁ జేసికొనెను.

కాశ్మీరస్య పతిః ప్రీతః పారిబర్హం దదౌ ముదా,
మంథరా మపి దాసీం చ కైకేయ్యాః ప్రీతికారిణీమ్. 46

ఆ సమయమున గేకయరాజు దశరథునకుఁ బారితోషికముల ననేకములుగ నిచ్చెను. మఱియు కేకయరాజు తన పుత్త్రికకుఁ బ్రేమాస్పదమైన మంథర యను దాసిని గూడ నిచ్చెను.

రేమే రాజా తయా సార్థం సంవత్సరగణా న్బహూన్,
పౌలోమ్యా చ యథా దేవస్త్వయోధ్యాయాం తథా నృపః. 47

దశరథుఁడు కైకేయితోఁగూడ, శచీదేవితో దేవేంద్రునివలె నయోధ్యా పట్టణమున బహుసంవత్సరములు సుఖించెను.

తస్మిన్కాలే దేవతానాం దానవానాం చ సంగరః,
అభవ త్సంగరే తస్మి న్శంబరేణ జితా స్సురాః. 48

ఆ కాలమున దేవదానవులకు యుద్ధము జరిగెను. ఆ యుద్ధమునందు శంబరుఁడను రాక్షసునిచే దేవతలు జయింపఁబడిరి.

తదా౽ భవ ద్దేవవాణీ యత్రాయోధ్యాపతి ర్మహాన్,
జయ స్తత్ర న సందేహః సమానయత తంత్వితి. 49

అప్పుడు దైవవాణి యిటుల వినఁబడెను. ఓ దేవతలారా! అయోధ్యాపట్టణమునకుఁ బ్రభువగు దశరథుఁ డేపక్షమున నుండునో, యా పక్షమున జయము గలుగుటకు సందియము లేదు కాన నతనిని తీసికొని రండు, అని యాకాశవాణి వినఁబడెను.

[1]శ్రుత్వా గిరం సుమనస స్సాకేతాధిపతిం నృపమ్,
ఆనేతుం చ జగత్ప్రాణం ప్రేషయామాసు రద్భుతమ్. 50

ఆకాశవాణిని దేవతలు విని యయోధ్యాపురీశుఁడగు దశరథుని దీసికొనివచ్చుటకు వాయుదేవునిఁ బంపిరి.

సమీరణ ప్రార్థనయా తదా దశరథో నృపః,
కైకేయీసహిత స్తూర్ణం రథారూఢో వినిర్యయౌ. 51

వాయుదేవుఁడు సాకేతపురి కేగి దశరథుని రాక్షసులతో యుద్ధము చేయుటకు రమ్మని కోరఁగా, నా వాయుదేవుని ప్రార్థనచే దశరథుఁడు కైకేయీ సహితముగ రథారూఢుఁడై బయలువెడలెను. (కైకేయి తన భర్తయైన దశరథుఁడు రాక్షసులతో యుద్ధమునకు వెళ్ళుచుండుటచే రాక్షసులవలన నేమి ప్రమాదము వచ్చునోయని రాక్షస మాయలను దెలిసిన తానుగూడ బయలుదేరె నని యూహింపదగు).

తత్ర గత్వా దశరథ శ్చకార కదనం మహత్,
శంబరో౽పి మహామాయాస్సంగరే తు ప్రయుక్తవాన్. 52

1. ఆనందరామాయణే.

దశరథుఁడు శంబరాసురుని పట్టణమున కేగి రాక్షసులతో గొప్ప యుద్ధమును జేసెను. ఆ యుద్ధమునందు శంబరాసురుఁడును తన రాక్షసమాయలను దశరథునిమీదఁ బ్రయోగించెను.

వ్యాఘ్రరూపీ సింహరూపీ వ్యాళరూప్యథ శంబరః,
నానాభీకరరూపస్స న్నృపోపరి సమాయయౌ. 53

మఱియు శంబరాసురుఁడు వ్యాఘ్రరూపముతోడను, సింహరూపముతోను, సర్పాకారముతోను, మఱియు నితరములగు భయంకర రూపములతోను దశరథునిమీఁదికి వచ్చుచుండెను.

వారయామాస మాయా స్తాః ధవళాంగ మహర్షిణా,
ఉపదిష్టా న్మంత్రబలా త్కై కేయీ సంగరే తదా. 54

దశరథుని సమీపమునందున్న కైకేయి, బాల్యమునఁ(దండ్రిగృహము నందున్నపుడు ధవళాంగమహర్షికి పరిచర్య చేసినందున న మ్మహర్షి సంతసించి కైకేయికి రాక్షసమాయలకుఁ బ్రతిక్రియల నుపదేశించియుండెను). ధవళాంగమహర్షిచే నుపదేశింపఁ బడినమంత్రబలముచేతను యుద్ధములో శంబరాసురుఁడు దశరథునిమీఁదఁబ్రయోగించిన మాయ లన్నిటిని నివారించెను.

ఏతస్మిన్నంతరే రాజా భిన్నాక్షం స్వరథం పునః,
సంగ్రామ సంభ్రమాత్తత్ర నావిద ద్రణకౌతుకీ. 55

ఈ సమయమునందు దశరథుని రథచక్రముయొక్క శీల విఱిగి పోయెను. ఆసంగతి గుర్తెఱుంగక దశరథుఁడు యుద్ధమునందలి వేడుకతో తొందరలో నుండెను.

*రాజ్ఞోంఽతికే స్థితా సుభ్రూః కైకేయీ స్వరథం పునః,
భిన్నాక్షం తు దదర్శాథ వామహస్తం నిజం పునః,
అక్షస్థానే చకారాఽశు స్వపతే ర్జయహేతవే. 56½

దశరథుని సమీపమునందున్న కైకేయి, తనరథచక్రముయొక్క చీల విఱిగినట్లు తెలిసికొని దశరథునకు ప్రమాదము లేకుండునట్లు తన వామహస్తమును చక్రముయొక్క చీల మేకుకు బదులుగా నుంచి రథము పడకుండునట్లు చేసి దశరథునిఁ గాపాడెను.

[1]అథ జిత్వా రణే దైత్యా న్దృష్ట్వా తత్కర్మ పార్థివః,
దదౌ వరౌ ద్వౌ కైకేయ్యై తయా న్యాసీకృతౌ నృపే,
యదా హి యాచయిష్యామి తదా త్వం దేహి తావితి. 57-58

అనంతరము యుద్ధములో దశరథుఁడు రాక్షసులను జయించి కైకేయి తనరథము పడకుండఁగ తన వామహస్తమును చీలమేకుకు బదులుగాఁబెట్టియు, శంబరమాయలను నివారించియు, రెండు విధములఁదన కుపకారము చేసినందున రెండువరములను గైకేయిని గోరుకొను మన, నామె నేను కోరినప్పుడు రెండు వరముల నిమ్మని చెప్పి దశరథునియొద్దనే దాచియుంచెను.

తతః పరం దశరథ శ్శంబరం హంతు ముద్యతః,
నివారయామాస నృపం నారద స్తత్ర చాగతః. 59½

---

*నన్వక్షస్థానే కైకేయ్యాః హస్తనిక్షేపణే కథం. తన్నభగ్నమితిచే దత్రోచ్యతే, కదాచిత్కేకయగృహం ధవళాంగముని రాగతః, కేకయశ్చ నియుక్తవాన్ కైకేయీం తత్సేవార్థం. కైకేయీ చాపి బహుధా తస్య పరిచర్యాం చకార ||శ్లో||. గంతుకామం మునిం దృష్ట్వా వరం వవ్రేథ కైకయీ, తా మువాచ మునిస్త్వాంతు చక్రవర్తీ వరిష్యతి. తవ వామకరం వజ్రా త్కఠినం భవతి ధ్రువమ్, యతస్త్వం వామహస్తేనాకరో ర్మమ నమస్కృతిమ్. ఇత్యుక్త్వా రక్షసాం మాయానాశినీశ్చ ప్రతిక్రియాః, ఉపదిశ్య చ కైకేయ్యై గతవాన్ధవళాంగక, ఇతి ఆనందరామాయణాది వచన ప్రామాణ్యాత్ కైకేయ్యాః శాంబరీమాయానివారణ శక్తిః వజ్రాధిక కాఠిన్యవామకర ప్రక్షేపణశక్తిశ్చ సంజాతేతి సుస్థం.

*రథచక్రముయొక్క చీలమేకుకు బదులుగఁ గైకేయి తన వామహస్తము నుంచెను గదా - ఎట్లు గైకేయి యొక్క వామహస్తము విఱుగలేదని సందేహముండవచ్చును. ఈ విషయమున అనందరామాయణాది గ్రంథములయందిట్లు చెప్పఁబడినది. కైకేయి, బాలికగా నున్న సమయమున నొకప్పుడు కేకయరాజగృహమునకు ధవళాంగుఁడను మహర్షి రాఁగా న మ్మహర్షికి బరిచర్య చేయుటకు కేకయరాజు, తన పుత్త్రికయగు కైకేయిని, నియమింపఁగా, నామె పరిచర్య బాగుగఁజేసెను. పిదప ధవళాంగ మహర్షి వెళ్ళుచుండగా గైకేయి, మహర్షిని వరమును కోరెను. అప్పుడు ధవళాంగుఁడు సంతసించి నీకు చక్రవర్తియగు భర్త రాగలడని వరము నిచ్చి మఱియు నిటులఁ జెప్పెను. నీవు నాకు ఎడమచేతితో నమస్కారము చేసినందున నీవామహస్తము వజ్రముకంటెను గఠినమగుఁగాక యని చెప్పి రాక్షసమాయల ప్రతిక్రియలను, తత్సంబంధమైన మంత్రముల నుపదేశించి ధవళాంగుఁడు వెళ్ళిపోయెను. ఇట్టి యానందరామాయణాది వచనములను బట్టి కైకేయికి శంబర మాయానివారణశక్తియు, వజ్రముకంటె కఠినమైన వామహస్తమును చీలమేకుకు బదులుగా నుపయోగించు శక్తియు, కలిగెనని యెఱుగవలయును.

---

1. అ|| రా||

దశరథుఁడు పిమ్మట శంబరుని సంహరించుటకుఁ బ్రయత్నించుచుండఁగా, నా సమయమున నారదు డచటికి వచ్చి దశరథుని నివారించి యిటులఁ బలికెను.

ద్వాపరే శంబరం భూప ప్రద్యుమ్నో నిహనిష్యతి,
ఇత్యుక్త్వాఽథ గత స్స్వర్గం నారదో రామనామకృత్. 60

ఓ దశరథా! ద్వాపరయుగమునందు శంబరాసురునిఁ బ్రద్యుమ్నుడు సంహరించును. కాన నీ విపుడుపేక్షింపుమని చెప్పి నారదుఁడు రామనామమునుఁ జేసికొనుచు స్వర్గలోకమున కేగెను.

అథాజపుత్ర స్స్వ పురీంప్రతి సంప్రేష్య కైకయీమ్,
దేవేంద్రేణ సమాహూత స్స్వర్గలోక ముపాగతః. 61

అనంతరము, దశరథుఁడు కైకేయిని తన పట్టణమునకుఁ బంపి తన్ను దేవేంద్రు డాహ్వానించినందున స్వర్గలోకమున కేగెను.

తత్రోపవేశ్య దేవేంద్ర స్స్వార్ధ సింహాసనే నృపమ్,
సన్మానయామాస తదా సుధర్మాయాం విశేషతః. 62

దేవేంద్రుఁడు దేవసభలో దశరథుని తన యర్ధసింహాసనమునందు, గూర్చుండఁబెట్టి విశేషముగ గౌరవించెను.

అథాఽగత్య పురీం స్వీయాం, రాజా దశరథోఽనఘః,
వసిత్వా స్వగృహే సర్వసౌఖ్యా న్యనుభవన్ స్థితః. 63

అనంతరము దశరథుఁడు తన పురమునకు వచ్చి స్వగృహమునందుండి సర్వసౌఖ్యముల ననుభవించుచుండెను.

గ|| **అథ దశరథో దశరథసమానరథీ మహీయసా బలేన సుమనసం నామ నగరం జిగమిషయా పంకేరుహసుతసుతం వసిష్ఠ మాహూయ నమస్కృత్య మునిదత్తానుజ్ఞః శతాక్షోహిణీ సేనయాసహాఽఽరుహ్య తురగముఖ్యం చంద్రసమాన శరీర మతిరోషసమావిష్టో విష్టరశ్రవంసమారాధ్య దండయాత్రాం చకార, సాధ్యో నామ స్వీయయా సేనయా వృతో దశరథాభిముఖ మాయయౌ యోద్ధుం యుద్ధం చాన్యోన్య మభూత్.**

మాస మేకం యుద్ధం కృత్వా దశరథ స్తం సాధ్యం జగ్రాహ. అథ సాధ్యసూనుం భువోభూషణ మవలోక్యయోద్ధు మేవ నైచ్ఛత్ కథ మేతాదృశం హన్మి చాస్మిన్హతేఽస్యకథం పితా భవిష్యతి, కథం తన్మాతా, కథ మప్రౌఢయౌవనా ప్రియా భార్యా, అముష్యహి పదాని నవీనతరదళదర విందకుసుమానీవ దృశ్యంతే. ప్రతివర్ధనోనామ పుత్రో మమ హృదయ మన్యథా కరోతీతి మనసా వితర్క్య బాలకం గ్రహీతు మారభత, స చాపి పరాధీనో బభూవ, స చ కుమారేణసహ పరాజయఖేద మమత్వాసుఖమధ్యువాస స దశరథోఽపి మాసం తత్ర స్థిత్వా తత్పుత్రసందర్శనముఖ మవలోక్యాచింతయత్ అహో! సర్వదుఃఖాపనోదసక్షమ మేతన్ముఖావలోకనం సర్వరాష్ట్ర కోఽపి జయః పుత్రవియోగ మనుస్మరణతో దుఃఖాయ కేవలం భవతి|| 64

అనంతరము దశరథికులతో సమానరథికుఁడైన దశరథమహారాజు గొప్ప సైన్యముతో సుమనసమను పట్టణము మీఁదికి యుద్ధమునకుఁబోఁదలఁచి బ్రహ్మపుత్త్రుఁడగు వసిష్ఠునకు నమస్కరించి తదనుమతిఁ బడసి కులదైవమగు రంగనాయకుని నారాధించి చంద్రవర్ణము గల యొక యశ్వమునెక్కి శతాక్షౌహిణీ సైన్యముతో సుమనసనగరము మీఁదికి దండయాత్ర వెడలెను. సుమనస నగరాధీశుఁడగు సాధ్యుఁడను రాజు తన సైన్యముతో దశరథున కభిముఖముగా యుద్ధముఁ జేయుటకు వచ్చెను. వారలిద్దరకు బరస్పరము యుద్ధము జరిగెను. దశరథుఁడు సాధ్యునితో నొకమాసము యుద్ధము చేసి వానిని బట్టుకొనెను.

అనంతరము సాధ్యరాజపుత్త్రుఁడగు భూషణుఁడను వాఁడు కొలఁది పరివారముతో దశరథునితో యుద్ధము చేసెను. దశరథుఁడు భూమికంతకు నలంకారభూతుఁడుగా నుండిన, సాధ్యపుత్త్రుఁడగు భూషణునిఁజూచి యుద్ధముచేయుట కిచ్ఛగింపక యిట్లు విచారించెను. అయ్యో, నేనెటుల నిట్టి సుకుమారుని యుద్ధమునఁ జంపుదును? వీనినిఁ జంపినచో వీని తల్లిదండ్రు లెటుల జీవింపఁగలరు? మఱియు నవయౌవనవతిగా నుండిన యితని భార్య యెట్లు భర్తృవియోగమును సహింపఁగలదు? ఇతని పాదములు నూతనముగా వికసించిన తామరపుష్పములవలె నెంతయో మృదువుగా నున్నవి.

ఈ సాధ్యపుత్త్రుఁడు నాకును బ్రీతినిఁ గలుగఁజేయుచు నా హృదయమును వేఱువిధముగా మార్చు చుండెనని వితర్కించుకొనుచు, తనపైకి యుద్ధమునకు సన్నద్ధుఁడై వచ్చిన యాబాలకునిఁ జంపకుండగఁ బట్టుకొనెను. అతఁడును పరాధీనుఁడయ్యెను. బంధితుఁడైన సాధ్యునియొద్దనే తత్పుత్త్రుఁడగు భూషణుని, గూడ నిర్బంధములో నుంచెను. కాని, సాధ్యుఁడు తన పుత్త్రుఁడు తనదగ్గఱ నుండుటచే ఁదనకుఁ గలిగిన పరాజయఖేదమును మఱచి సంతోషముతో నుండెను. ఆ దశరథుఁడును, మాసమువఱకు నచ్చటనే యుండి, సాధ్యుఁడు తనపుత్త్రుని జూచుకొనుచుఁ బొందుచున్న యానందమును జూచి తన మనమున నిట్లు విచారించెను. ఓహో! యీ పిల్లవాని ముఖదర్శనము, సమస్త దుఃఖములనుఁ బోఁగొట్టుటకుఁ దగియున్నది. నేను రాజుల నందరినిను జయించినను నాజయము పుత్త్రులు లేని కారణముచేతను దుఃఖకరమేకాని నాకు సుఖకరము గాదని యిట్లు విచారించెను.

వ్యర్థా జని రపుత్రస్య రాజశ్రీ శ్చ నిరర్థకా,
పుత్రవా న్మృతి మాపన్న శ్శోభతే నాసుత స్తథా. 65

పుత్త్రులు లేనివాని జన్మము వ్యర్థము. సంపదయు, నిరర్థకము. పుత్త్రవంతుఁడు మృతినొందినను శోభించును. పుత్త్రహీనుఁడటుల శోభింపఁడు.

స్వపుత్త్ర స్తు పురో గచ్ఛేద్యస్య వైశ్వానరం వహన్,
స్వజనై ర్నీయమానస్య మృతి రప్యుత్సవో భవేత్. 66

పుత్త్రవంతుఁడు మృతి నొందినపుడు వానిపుత్త్రుడు అగ్నిహోత్రమును బుచ్చుకొని తండ్రిశవము ముందు నడుచుచుండగా బంధువులచే నావరింపబడి శ్మశానమునకు దీసికొనిపోబడు పుత్త్రవంతుడగువాని మరణము మహోత్సవముగానే యుండును.

ఇతి సంచింత్య సాధ్యం తం పృష్ట్వా పుత్త్రజనిం నృపః,
హయమేధా త్పుత్త్రజన్మ శ్రుత్వా సాధ్యముఖా త్తతః,
సాధ్యం చ తత్సుతం చాపి బంధముక్తౌ విధాయ సః,
అయోధ్యామగమ త్క్షిప్రం పుత్రాభావ విచారవాన్. 67-68

ఇట్లు దశరథుఁడు తన మనమున విచారించి తన నిర్బంధములో నుండిన సాధ్యుఁడనువానిని పుత్రోత్పత్తిసాధనము నడిగి యాతని వలన, అశ్వమేధమువలన పుత్రోత్పత్తి కలుగునని విని యప్పుడు సాధ్యుని, తత్పుత్త్రుఁడగు భూషణుని బంధవిముక్తులనుగాఁజేసి పుత్త్రులు లేని విచారముతో సాకేతపురమున కేగెను.

అథ మంత్రిణ మాహూయ రాజా దశరథోఽవదత్
***జరా కృతాంతదూతీవ కర్ణమూల ముపాగతా,**
వంశాంకురో నాభవ న్మే కిం కరోమి సుమంత్ర భో. 68½

అనంతరము దశరథుఁడు తన మంత్రియగు సుమంత్రునిఁ బిలిచి యిటులఁ బలికెను. "ఓ సుమంత్రుఁడా! మృత్యుదేవత యొక్క దూతికవలె వార్ధక్యము కర్ణమూలము నాశ్రయించెను. (అనగా వెంట్రుకలు నెఱసెను.) వంశాకురము నాకింతవఱకు లేకపోయెను. ఏమి చేయుదును? అని దశరథుఁడు సుమంత్రునితోఁజెప్పి మఱియు నిట్లనియె.

---

*జరాం ప్రత్యభియుక్తై రప్యుక్తం తథాహి ||శ్లో|| యమమివ కరధృతదండం హరిమివ సగదం శశాంకమివ వక్రమ్, శివమివ చ విరూపాక్షం జరా కరోత్యకృతపుణ్యమపి .శ్లో||గాత్రం సంకుచితం గతిర్విగళితా భ్రష్టా చ దంతావళిః దృష్టిర్నశ్యతి వర్ధితా బధిరతా వక్త్రం చ లాలాయతే, వాక్యం నాద్రియతే చ బాంధవజనైః భార్యా న శుశ్రూషతే. హాకష్టం పురుషస్య జీర్ణవయసః పుత్త్రోప్యమిత్రాయతే. ఏతాదృశదోషభూయిష్ఠా జరా మమ. సమాగతా పుత్త్రో నాభూదితి దశరథః విచారయామాస.

*వ్యా|| వార్ధక్యమునుగూర్చి ప్రాచీనులగు పండితులచే నిట్లు చెప్పఁబడెను. (ఏమన) పుణ్యము చేయకపోయినను వార్ధక్యముచే మనుజుఁడు యముఁనంతవాఁడగును. (అనఁగా దండధరుఁడగును. కఱ్ఱచేతికి వచ్చునని భావము.) విష్ణుమూర్తి వలె గద గలవాఁడగును. (అనఁ గా రోగము గలవాఁడగు నని భావము. గద యనఁగా రోగమనికూడ అర్థమున్నది.) చంద్రుని వలె వంకర గలవాఁడగును. (అనఁగా ముసలితనమున వంకరలు తిరిగిపోవునని భావము)

శివునివలె విరుపాక్షుఁడగును. (అనఁగా కంటిచూపు ముసలితనములో బాగుగా నుండదని భావము) మఱియు వార్ధక్యదోషము లివ్విధముగ చెప్పఁడినవి. వార్ధక్యము వచ్చుటతోడనే శరీరము ముడుతలు పడిపోవును. నడక తొట్రుపడును. దంతము లూడిపోవును. చూపు తగ్గును. చెవుడు హెచ్చును. నోటివెంట చొంగ కారును. బంధువు లాదరింపరు. భార్య చెప్పినమాట వినదు. అయ్యో?యెంతకష్టము! ముసలివానికి పుత్త్రుఁడుకూడ శత్రువైవర్తిల్లును. కాన నిట్టిదోషముల కాలవాలమగు వార్ధక్యము వచ్చినదనియు, సంతతి లేకపోయెఁననియు దశరథుఁడు విచారించెను.

శీఘ్రమానయ మే సర్వా న్గురూం స్తాన్సపురోహితాన్,
తత స్సుమంత్ర స్త్వరితం గత్వా త్వరితవిక్రమః,
సమానయ త్సతా న్సర్వా న్సమస్తా న్వేదపారగాన్. 70-71

"ఓ సుమంత్రుఁడా! శీఘ్రముగా వసిష్ఠ వామదేవాది పురోహితులఁ దీసికొనిరమ్ము"అని దశరథుఁడు సుమంత్రునితోఁ జెప్పఁగా సుమంత్రుఁడు మహావేగముతోఁ జని వేదవిదులగు వసిష్ఠాది పురోహితులను దీసికొనివచ్చెను.

తా న్పూజయిత్వా ధర్మాత్మా శ్లక్ష్ణం వచన మబ్రవీత్. 71½

దశరథుఁడు తన గృహమునకు వచ్చిన వసిష్ఠాది మహర్షుల నందఱను బూజించి మృదుమధురములగు వచనములతో వారితో నిట్లనియె.

మమ రాజ్యసుఖం వ్యర్థం నాభూ త్పుత్త్రసుఖం యతః,
తదర్థ మశ్వమేధేన యక్ష్యామీతి మతి ర్మమ. 72½

ఓ మహర్షులారా! నాకు బుత్త్రసుఖము లేని హేతువుచే రాజ్యసౌఖ్యమును వ్యర్థమని భావించెదను. పుత్త్రసంతానము కొఱకు అశ్వమేధము చేయవలెనని తలంపు నాకుఁ గలిగినది. మీ యభిప్రాయ మేమియని దశరథుఁడు వసిష్ఠాదుల నడిగెను.

నిశమ్య వచనం రాజ్ఞో వసిష్ఠాద్యా మహర్షయః,
సాధు సాధ్వితి తే ప్రాహుః స్తా నబ్రవీ న్నృపః. 73½

వసిష్ఠాది మహర్షులు దశరథుని వాక్యమును విని (బాగుబాగు) అని మహర్షు లందఱు (అనగా పుత్త్రులు కలుగుఁదురని చెప్పిరి) అపుడు వసిష్ఠాదులను దశరథుఁడు తిరిగి ప్రశ్నించెను.

కీదృశో ఽశ్వస్తత్ర భావ్యః కో విధి స్తత్ర పూజనే,
కథం హి శక్యతే కర్తుం కే జేయా స్తత్రవైరిణః. 74½

వసిష్ఠాది మహర్షులారా! అశ్వమేధమున కెట్టి లక్షణము గల యశ్వ మ్ముండవలెను? విధానమేమి? ఎట్లు చేయ శక్యమగును? ఏ వైరులను జయింపవలయును? వీనిని సవిస్తరముగాఁ జెప్పుమని యడిగెను.

వసిష్ఠ :

గంగాజలసమానేన వర్ణేన వపుషా శుభః,
కర్ణే శ్యామో ముఖే రక్తః పీతః పుచ్ఛే సులక్షితః.

మనోవేగ స్సర్వగతి రుచ్చైశ్శ్రవ సమప్రభః,
వాజిమేధే హయః ప్రోక్తో శుభలక్షణలక్షితః. 75-76½

వసిష్ఠుఁడిటులఁ జెప్పెను. ఓ దశరథా! గుఱ్ఱము గంగాజలమువలె తెల్లనిరంగు గలిగి యుండవలెను. చెవులయందు నలుపు, ముఖమునం దెఱుపు, తోకయందుఁ బచ్చదనము నుండవలయును. అడ్డులేకుండగ సర్వత్ర వెళ్ళునదిగా నుండవలెను. మనోవేగముతో సమానగమనము గలిగి యుండవలెను. వెయ్యేల? దేవేంద్రుని యశ్వమగు నుచ్చైఃశ్రవముతో సమానముగా నుండవలెను. పైన చెప్పఁబడిన శుభలక్షణములు గల యశ్వము అశ్వమేధమునకు నుపయోగించును.

పత్రం లిఖిత్వా ఫాలే తు స్వనామ బలచిహ్నితమ్,
మోచనీయః ప్రయత్నేన రక్షకైః పరిరక్షితః. 77½

ఆ యశ్వముయొక్క లలాటమునందు తన నామాక్షరములతోఁగూడిన పత్రమును గట్టి రక్షకభటుల సహాయముతో నా యశ్వమును విడిచి పెట్టవలయును.

యత్ర గచ్ఛతి యజ్ఞాశ్వ స్తత్ర గచ్ఛంతు రక్షకాః,
యస్తం బలా న్నిబధ్నాతి స్వవీర్యబల దర్పితః,
తస్మా త్తసభ మానేయః పరిరక్షాకరై ర్హయః. 78-79

ఆ యజ్ఞాశ్వము ఎక్కడికి వెళ్ళిన నక్కడకు రక్షకభటులు దానిననుసరించి వెళ్ళవలయును. ఎవఁడాయశ్వమును బలాత్కారముగఁ బట్టుకొనునో వానిని జయించి యశ్వమును రక్షకభటులు తీసికొని రావలయును.

కర్తా తావ త్సువిధినా స్థాతవ్యం నియమా దిహ,
మృగశృంగధరో భూత్వా బ్రహ్మచర్యాసమన్వితః,
వ్రతం పాలయమానశ్చ యావద్వర్షం వ్యతిక్రమేత్?
తావ ద్దీనాంధకృపణాః పరితోష్య ధనాదిభిః. 80-81

యాగము చేయువాఁడు సంవత్సరకాలము లేడికొమ్ములను ధరించి బ్రహ్మచర్యమును జరుపుచు నియమముతో నుండవలయును. సంవత్సర కాల మంతయు దీక్షలోనుండి దీనులకు, గ్రుడ్డివాంద్రకు, మఱియు నితరుల కందఱకు ధనము మొదలగు వానిచే సంతోషమును కల్గింపవలయును.

అన్నం తు బహుళం దేయం ధనం వా భూరి దీయతామ్,
యద్యత్ప్రార్థయతే ధీమాం స్తత్తద్దద్యా న్నృపాలకః. 82

అన్నదానము విశేషముగా జేయవలయును. ధనముకూడ విశేషముగా దానము చేయవలెను. ఎవఁడు దేని నడిగిన దానినంతయు నిచ్చు చుండవలయును.

ఏవం యః కురుతే కర్మ యజ్ఞ స్సంపూర్ణతాం గతః,
కరోతి సర్వపాపానాం నాశనం రిపునాశనః. 83

ఓ దశరథా! పై విధముగా నెవడు యజ్ఞమును సంపూర్తిగఁ జేయునో వాని సర్వపాపములు నశించును.

తస్మాద్భవా స్సమర్థోఽ సి కరణే పాలనేఽర్చనే,
కృత్వా కీర్తిం సువిపులాం పావయాన్యాన్షనాన్నృప. 84

ఓ దశరథా! నీవు యజ్ఞమును జేయుటకును, అశ్వమును బాలించుటకును, బెద్దలను బూజించుటకును సమర్థుఁడవు. యాగమును జేసి కీర్తిని సంపాదించి యితరులను గూడ పవిత్రము చేయుము" అని వసిష్ఠుడు దశరథునితో చెప్పెను.

దశరథః :

విలోకయ ద్విజశ్రేష్ఠ వాజిశాలాం మమాఽధునా,
తాదృశా స్సంతి నోవాశ్వాః శుభలక్షణలక్షితాః. 85

తిరిగి "ఓ వసిష్ఠ మహర్షీ!నీవు అశ్వశాలను బరీక్షింపుము; అశ్వమేధమునకుఁ దగిన శుభలక్షణములు గల యశ్వములు అశ్వశాలలో నున్నవో లేవో చూడు" మని దశరథుఁడు వసిష్ఠునితో జెప్పెను.

ఇతి శ్రుత్వాఽపి తద్వాక్యం వసిష్ఠః కరుణాకరః,
ఉత్తస్థౌ వీక్షితుం సద్యః యాగార్హాన్వాజిన శ్శుభాన్. 86

దయాసముద్రుఁడగు వసిష్ఠుడు దశరథుని వాక్యమును విని వెంటనే యాగాశ్వములను జూచుటకు లేచి యశ్వశాల కేగెను.

[1] **దృష్ట్వా వసిష్ఠ స్తు హయా న్రాజాన మిద మబ్రవీత్,**
హయమేధక్రతో ర్యోగ్యా న్వాహాంస్తే బహుశ శ్శుభాన్.

పశ్యతో నేత్రయో ర్మేఽద్య తృప్తి ర్నాస్తి రఘూత్తమ, 87½

వసిష్ఠుఁడశ్వశాలలోని గుఱ్ఱములను జూచి దశరథునితో నిటులఁ బలికెను. ఓ దశరథా! నీ యశ్వములలో యాగార్హములగు గుఱ్ఱము లనేకము లున్నవి. ఆ గుఱ్ఱములను జూచిన నానేత్రములకు తనివి తీరలేదు. (ఇంకను జూడవలెననియే కోరిక యుదయించుచున్నదని భావము.)

సరయ్వా శ్చోత్తరే తీరే యజ్ఞభూమి ర్విధీయతామ్. 88
సంభారా స్సంభ్రియంతాం చ తురగశ్చ విముచ్యతామ్,
ఫాలే బధ్వా పట్ట మేకం స్వనామాంకోపశోభితమ్. 89
ఇత్యుక్త్వాథ వసిష్ఠ స్తు స్వాశ్రమం గతవా నభూత్,
సర్వేమహర్షయ స్తస్య సంకల్పం చాశ్వమేధికమ్. 90
సరయ్వా శ్చోత్తరే తీరే యజ్ఞభూమి ర్విధీయతామ్.

---

1. పా॥ రా॥

శ్లాఘయిత్వా స్వస్వ పదం గతా దశరథాజ్ఞయా,
రాజాఽపి సర్వసంభారాన్ సంసిద్ధాంస్తు చకార సః. 90-91

ఓ దశరథా! ఆలస్యమేల? వెంటనే సరయూనది కుత్తర భాగమున యాగభూమి నేర్పఱచుము. సమస్తసంభారములను సిద్ధముచేయుము. అశ్వలలాటమునందు స్వనామాక్షరములతో గూడిన పట్టమును గట్టి యాయశ్వమును విడువుము - అని వసిష్ఠుఁడు దశరథునితోఁ జెప్పి తన యాశ్రమమునకు వెళ్ళెను.

మహర్షులందఱు దశరథుని యశ్వమేధసంకల్పమును గొనియాడి దశరథుని యనుమతి నొంది తమతమ తావుల కేగిరి. పిమ్మట దశరథుఁడును కావలసిన సంభారములను సిద్ధము చేసెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమభాగే
సప్తమ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున
సప్తమ సర్గము ముగిసెను.

అష్టమసర్గః - ఎనిమిదవసర్గ

ఏతచ్ఛ్రుత్వా రహ స్సూతో రాజాన మిద మబ్రవీత్,
ఋత్విగ్భి రుపదిష్టోఽయం పురావృత్తో మయా శ్రుతః. 1

సుమంత్రుఁడు వసిష్ఠాదులు చెప్పిన వాక్యములను విని దశరథ మహారాజుతో నివ్విధముగఁ బలికెను. ఓ రాజా! వసిష్ఠాదులు చెప్పినట్లే పూర్వమునం దొకఁడు చెప్పఁగా నొకకథను వినియుంటిని (చెప్పెదను వినుము)

అహ మిక్ష్వాకుసారథ్యం కుర్వ న్బ్రహ్మసభాం గతః,
తత్ర భావిమహీపాల ప్రసంగే తవ భూపతే,
అపుత్రత్వం యదా ప్రోక్తమృషిభి ర్విధిసంసది,
సనత్కుమారో భగవాన్మహర్షి నవదత్తదా. 2-3

నేనే పూర్వకాలమునం దిక్ష్వాకు మహారాజునకు రథసారథినై యుండి ఇక్ష్వాకువు బ్రహ్మసభకు వెళ్ళుచుండఁగా నేనుగూడ నతనితో బ్రహ్మసభకు వెళ్ళియుంటిని. అచ్చట భావికాలపు రాజుల విషయమైన ప్రసంగము రాఁగా నీ ప్రసంగముకూడ వచ్చెను. అప్పు డచ్చటి మహర్షులు కొందఱు నీకుఁ బుత్రసంతానముండదని చెప్పఁగా సనత్కుమార మహర్షి విని యా మహర్షులతో నిట్లు చెప్పెను.

ఋష్యశృంగం పురస్కృత్య స తు యజ్ఞం కరిష్యతి,
పుత్రా స్తస్య భవిష్యంతి చత్వారోఽమితవిక్రమాః. 4

ఓ మహర్షులారా! దశరథునకుఁబుత్రసంతాన ముండదని మీరు చెప్పుట యథార్థము కాదు. ఆ దశరథుఁడు ఋష్యశృంగ మహర్షినిఁ దీసికొనివచ్చి యజ్ఞమును జేయును. పిమ్మట దశరథునకు మహాపరాక్రమవంతులగు నల్వురు పుత్రులు కలుగుదురు.

ఏవం స దేవప్రవరః పూర్వం కథితవా న్కథామ్,
తదుక్తం బ్రహ్మసదసి వాక్య మశ్రౌష మప్యహమ్,
త దృష్యశృంగ మానీయ సమాచర నృప! క్రతుమ్. 5½

ఇవ్విధముగ దేవర్షియగు సనత్కుమారుఁడు చెప్పుచుండఁగ నేను గూడ బ్రహ్మసభలో న మ్మహర్షి చెప్పిన వాక్యములను వినియుంటిని ఆ కారణమువలన ఋష్యశృంగ మహర్షినిఁ దీసికొనివచ్చి యాగమును జేయుమని సుమంత్రుఁడు దశరథునితోఁజెప్పెను.

ఋష్యశృంగస్య చరితం శ్రుతం తత్ర వదామి తే,
శృణుష్వ రాజశార్దూల జన్మకర్మాదికం మునేః. 6½

ఓ రాజా!ఋష్యశృంగ చరితమునుగూడ నచ్చట వినియుంటిని., ఆ మహర్షియొక్క జననము, ప్రభావము మొదలగు వానిని జెప్పెదను వినుమని చెప్పనారంభించెను.

ఏకదా కాశ్యప స్స్నాతం విభాండకమహామునిః,
మహాహ్రదం గత స్తత్ర మజ్జతిస్మ మహీపతే.
తస్య రేతః ప్రచస్కంద దృష్ట్వాఽప్సరస మూర్వశీమ్. 7-8

ఓ రాజా!ఒకానొకప్పుడు, కశ్యపవంశీకుఁడగు విభాండకమహర్షి స్నానార్థమై యొకకొలనికి వెళ్ళి స్నానము చేయుచుండెను. ఆ సమయమున, ఊర్వశియను నప్సరస కన్పడగా న మ్మునికి రేతస్సు స్ఖలనమై జలములోఁ బడెను.

అప్సుపస్పృశతే రాజ న్మృగీ తచ్చాఽపిబ త్తదా,
సహతోయేన తృషితా గర్భిణీ సమభూ త్తతః,
పుత్త్రం ప్రసూయ సా శాపవిముక్తా స్వర్గతాభవత్. 9½

ఓ దశరథా! ఎక్కడనుండియో యొక యాడులేడి దాహమై యా కొలనికి. వచ్చి నీరు త్రాగుచుండఁగా విభాండకమహర్షి యొక్క రేతస్సు జలముతోఁగూడ లేడిగర్భములోనికిఁ బోయెను. ఆ లేడియు గర్భవతియై వెంటనే యొక పుత్త్రునిఁ గని శాపవిముక్తురాలై దివ్య రూపముతో స్వర్గమున కేగెను.

*సా పురోక్తా భగవతా బ్రహ్మణా లోకకర్తృణా,
దేవకన్యే మృగీభూత్వా మునిం సూయ విమోక్ష్యసే. 10½

*ఆ లేడి, పూర్వకాలమునం దొక దేవకన్యక యై యుండెను. సృష్టికర్తయగు బ్రహ్మదేవుఁడొకప్పుడాదేవకన్యకను లేడిరూపము నొందమని శపింపఁగా, నా దేవకన్యక శాపవిమోచనమును గోరఁగా మునిపుత్త్రునిఁ గనినవెంటనే శాపవిముక్తి యగునని బ్రహ్మ చెప్పిన కారణమున ఋత్త్రుని గని శాపవిముక్తురాలై స్వర్గమున కేగెను.

అమోఘత్వా దృష్టేత్త్వేవ భావిత్వాద్దైవనిర్మితేః,
తస్యాం మృగ్యాం సమభవ త్తస్య పుత్త్రో మహీపతే,
పిత్రానీతో ఋష్యశృంగః వన ఏవాఽభ్యవర్ధత. 11-12

విభాండకమహర్షి, యమోఘవీర్యము గలవాఁడగుటవలన, దైవ లిఖితము జరుగవలసియున్న హేతువుచేతను ఆ యాడులేడియందు విభాండక మహర్షివీర్యమువలన ఋష్యశృంగుఁడుద్భవించిన పిదప విభాండక మహర్షియు సర్వము నెఱిఁగి, తన పుత్త్రుని స్వాశ్రమమునకుఁదీసికొని వెళ్ళగా నచ్చట ఋష్యశృంగుఁడు పెరుగుచుండెను.

శృంగం శిరసి తస్యర్షేః రాజ న్నాసీ న్మహాత్మనః,
తేనర్ష్యశృంగ ఇత్యేవ సదా సః ప్రథితోఽభవత్. 13

ఓ దశరథమహారాజా! మహాత్ముఁడగు ఋష్యశృంగుని శిరస్సునందు, మాతృచిహ్నమును సూచించెడి లేడికొమ్ముకూడ నొకటి యున్నది. ఆ కారణముచేతనే ఋష్యశృంగుఁడని ప్రసిద్ధి కలవాఁడయ్యెను. (నెత్తి మీఁదను లేడికొమ్ముగల ఋషియని ఋష్యశృంగుడను పదమున కర్థమని యెఱుగనగు)

---

*దేవకన్యేతి-చిత్రరేఖానామ కాచన దేవకన్యా బ్రహ్మణ స్సదసి ప్రత్యహం నృత్యతిస్మ. ఏకదా నర్తనసమయే విధి మపశ్యంతీ పరాభిముఖీ సా యదా ననర్త, తదా పితామహః కుపిత స్తాం శశాప, త్వం మృగీ భవేతి, తయా శాపవిముక్తింప్రతి ప్రార్థిత శ్చాత్మభూ రనుగృహ్ణ న్నేవ మవాదీత్, యదా త్వం మునిబాలకం ప్రసూతవతీ భవే స్తదా విమోక్ష్యసే, ఇతి కథానుసంధేయా.

*చిత్రరేఖయను నొక దేవకన్యక బ్రహ్మసభలో ప్రతిదినము నృత్యము చేయుచుండెడిదై యుండెను. ఒకప్పుడు నృత్యము చేయుచున్న సమయమున బ్రహ్మవంకఁ జూడకుండఁ నితరుల కభిముఖురాలై నృత్యము చేయుచుండెను. బ్రహ్మయుఁ గోపమంది యామెను ఆడులేడి యగునటుల శపించెను. అప్పుడామె, శాపవిముక్తినిఁబ్రార్థింపగా బ్రహ్మ యనుగ్రహించి యిటులఁ జెప్పెను. నీవు ఋషిపుత్త్రునిఁ గనినవెంటనే శాపవిముక్తురాల వగుదు వనెడి కథ యనుసంధేయము.

న తేన దృష్టః పూర్వోఽన్యః పితు రన్యత్ర మానుషః,
తస్మాత్తస్య మనో నిత్యం బ్రహ్మచర్యేఽభవ న్నృప. 14

ఆ ఋష్యశృంగుఁడు విభాండక మహర్షి యాశ్రమమునందుఁ దపోనిష్ఠుఁడై యుండి, తనతండ్రికంటె, నన్యుని నెప్పుడు చూడకపోయిన కారణముచే న మ్మహర్షియొక్క మనస్సు, నిత్యము పరబ్రహ్మమునందే లగ్నమై యుండెను.

*ఏతస్మి న్నేవకాలే తు సఖ్యా తవ మహీపతే,
తేన కామా త్కృతం మిథ్యా బ్రాహ్మణస్యేతి విశ్రుతమ్,
స బ్రాహ్మణైః పరిత్యక్త స్తదా వై జగతీపతిః. 15½

*ఓ రాజా! ఈ సమయముననే నీ స్నేహితుఁడగు రోమపాదుఁడు, బ్రాహ్మణు లనృతవాదులని బ్రాహ్మణులయందు మిథ్యావాదిత్వ దూషణము నారోపించుటచే బ్రాహ్మణులచే నతఁడు పరిత్యజింపఁబడెను.

[1]పురోహితాపచారాచ్చ తస్య రాజ్ఞో యదృచ్ఛయా,
న వవర్ష సహస్రాక్ష స్తతోఽపీడ్యంత తత్ప్రజాః. 16½

పురోహిత బ్రాహ్మణాపచారములను రోమపాదుఁడు చేయుటవలన దేవేంద్రుఁడు, అంగదేశమున వర్షింపకపోయెను. అనావృష్టిదోషముచే ప్రజలు పీడింపఁబడుచుండిరి.

---

*వ్యా॥ మిథ్యా బ్రాహ్మణస్యేతి -రోమపాదః ప్రత్యహం బాడబానాం దానధర్మాదికం కరోతిస్మ. ఏకస్మిన్దినే కశ్చన బాడబః రోమపాదా దేకవారం దానం గృహీత్వా పున రాదాతుం సమాగతోఽభూత్. తదా రోమపాదః మిథ్యావాదిత్వం బ్రాహ్మణజాతావారోపితవాన్ తదా సర్వేఽపి బాడబాః రోమపాదం తత్యజుః, కించ తద్దేశేత్వనావృష్టి స్సంభవేదితి శశపుశ్చతే. ఇతి కథాత్రానుసంధేయా.

*వ్యా॥ రోమపాదుడు ప్రతిదినము బ్రాహ్మణులకు దానముచేయుచుండెను. ఒక దినమున నొక బ్రాహ్మణుఁడు రోమపాదునివలన నొకపర్యాయము దానమును గ్రహించి తిరిగి గ్రహించుటకు రాజు నొద్దకు రాగా రోమపాదుఁడప్పుడు, బ్రాహ్మణులందఱు అబద్ధమాడువారనియు, అశపాతులనియు దూషింపగా బ్రాహ్మణు లందఱు రోమపాదుని త్యజించిరి. మఱియు నతని దేశమున వర్షములేకుండ నుండునట్లు శపించిరి యను కథ గ్రాహ్యము.

---

1. అధ్యాత్మరామాయణే. వా॥

స బ్రాహ్మణా న్పర్యపృచ్ఛత్తపోయుక్తాన్మ నీషిణః,
ప్రవర్షణే సురేంద్రస్య సమర్థా న్పృథివీపతే,
కథం ప్రవర్షేత్పర్జన్య ఉపాయః పరిదృశ్యతామ్. 17-18

ఓ దశరథమహారాజా! వర్షింపఁ జేయుటకు సమర్థులు తపస్సంపన్నులునగు బ్రాహ్మణులయొద్దకు రోమపాదుఁడేగి వారి నిటుల బ్రశ్నించెను. ఓ బ్రాహ్మణులారా! దేవేంద్రుఁ డేవిధముచే వర్షించును? ఉపాయమును విచారింపుఁడు.

త మూచు శ్చోదితా స్తేన సుకృతాని మనీషిణః,
తత్ర త్వేకో మునివర స్తం రాజాన మువాచ హ. 19

అప్పుడు బ్రాహ్మణులు రోమపాదునితో నిట్లు చెప్పిరి. ఓ రాజా! పుణ్యవశముచే దేవేంద్రుడు వర్షము కురిపించవలసినదికాని వేఱు మార్గము లేదనిరి. వారిలో నొక మునీశ్వరుఁడు రాజుతో నివ్విధముగఁ జెప్పెను.

[1]కుపితా స్తవ రాజేంద్ర బ్రాహ్మణా నిష్కృతిం చర,
ఋష్యశృంగం మునిసుత మానయస్వ చ పార్థివ. 20

*ఓ రాజా! నీ విషయమై బ్రాహ్మణులందఱు కోపగించిరి. వారిని ప్రసన్నులనుగాఁ జేసికొనుము. విభాండకమహర్షి పుత్త్రుఁడగు ఋష్యశృంగుని నీ పట్టణమునకుఁ దీసికొనిరమ్ము.

[2]స చే దవతరే ద్రాజ న్విషయం తే మహాతపాః,
సద్యః ప్రవర్షే త్పర్జన్య ఇతి తే నాత్ర సంశయః. 21

*ఓ రోమపాదుఁడా! ఋష్యశృంగుఁడు నీ దేశమున ప్రవేశించినచో మేఘుఁడు వెంటనే వర్షించును. సందియములేదని యొక బ్రాహ్మణుఁడు చెప్పెను.

---

1. బ్రాహ్మణాపచారో న కర్తవ్య ఇతి సూచతే
*ఈ కథవలన బ్రాహ్మణాపచారము చేయగూడదని సూచితము.
2. అస్ఖలిత బ్రహ్మచారిణ్యో తాదృశ మహిమా స్తీతి సూచితమ్.
*దీనివలన అస్ఖలిత బ్రహ్మచారియందలి మహిమ సూచింపబడినది.

ఏత చ్ఛ్రుత్వా వచో రాజన్ప్రత్వా నిష్కృతిమాత్మనః,
స గత్వా పున రాగచ్ఛ త్తసన్నేషు ద్విజాతిషు,
రాజాన మాగతం దృష్ట్వా ప్రతిసంజహృషుః ప్రజాః. 22½

ఈ వాక్యమును రోమపాదుఁడు విని బ్రాహ్మణుల సన్నిధికేగి వారిననేక విధములుగ సంతుష్టులనుగాఁజేసి తిరిగి తన చంపాపట్టణమునకు రాఁగా బురజను లందఱు సంతోషించిరి.

తతోఽంగపతి రాహూయ సచివాన్మంత్ర కోవిదాన్,
ఋష్యశృంగాగమే యత్నమకరోన్మంత్ర నిశ్చయాత్. 23½

అనంతరము రోమపాదుఁడాలోచనాపరులగు మంత్రులను బిలిచి ఋష్యశృంగునిఁ దీసికొనివచ్చెడి విషయమై వారితో నాలోచించెను.

సోఽధ్యగచ్ఛ దుపాయం తు తై రమాత్యై ర్మహీపతే,
శాస్త్రజ్ఞై రఖిలార్థజ్ఞై ర్నిత్యం చ పరినిష్ఠితైః. 24½

శాస్త్రజ్ఞులును, గార్యసాధకులునగు మంత్రులతో రోమపాదుఁడాలోచించి వేశ్యల ద్వారా ఋష్యశృంగుని తన రాజ్యమునకు రప్పించుటకు నిశ్చయించెను.

తత్ర త్వాజ్ఞాపయామాస వారముఖ్యా మహీపతిః,

వేశ్యాః సర్వత్ర నిష్క్రాంతా స్తా ఉవాచ మహీపతిః. 25½

రోమపాదుఁడు వేశ్యల నందఱిని బిలిపింపగా వారలందఱు రాజునొద్దకు వచ్చిరి. అప్పుడు రోమపాదుఁ డావేశ్యలతో నిట్లు పలికెను.

ఋష్యశృంగ మృషేః పుత్త్ర మానయధ్వ ముపాయతః,

లోభయిత్వా సమాశ్వాస్య విషయం మమశోభనాః. 26½

ఓ వేశ్యలారా! విభాండకమహర్షి పుత్త్రుఁడగు ఋష్యశృంగు నెవ్విధము చేత నైనను నిచ్చటికి దీసికొనిరండని రోమపాదుఁడు వేశ్యలతోఁ జెప్పెను.

తా రాజభయభీతాశ్చ శాపభీతా శ్చ యోషితః,
అశక్య మూచు స్తత్కర్మ వివర్ణా గతచేతసః. 27½

అప్పుడు వేశ్యలందఱు రాజభయముచేతను, శాపభయముచేతను కాంతివిహీనలై మనస్స్వాస్థ్యము లేనివారలై ఋష్యశృంగుని దీసికొని వచ్చుట యావశ్యకమని చెప్పిరి. (అనఁగా వెళ్లననిన రాజు దండించు ననియు, వెళ్ళినచో ముని శపించుననియు భయపడిరని భావము.)

తత్ర త్వేకా వారయోషా రాజాన మిద మబ్రవీత్,
ప్రయతిష్యే మహారాజ త మానేతుం తపోధనమ్. 28½
అభిప్రేతాం స్తు మే కామాం స్త్వ మనుజ్ఞాతు మర్హసి,
తత శ్శక్ష్యే మ్యానయితు మృష్యశృంగమృషే స్సుతమ్. 29½

వారిలో నొక వేశ్య రాజుతో నీ విధముగఁ బలికెను. ఓ మహారాజా! ఋష్యశృంగుని దీసికొనివచ్చుటకుఁ బ్రయత్నించెదను. నాకు కావలసిన వస్తుసంభారములను సిద్ధముఁ జేయించినచో ఋష్యశృంగుని దీసికొనివచ్చుటకు నాకు సమర్థత కల దనియెను.

తస్యా స్సర్వ మభిప్రేత మవజానీత పార్థివః,
నావి వృక్షా నథారోప్య ఫలాకారాం శ్చ మోదకాన్,
సురసాం శ్చ సుగంధీని మధూని రసవంతి చ ,
తతో రూపేణ సంపన్నా వయసా చ మహీపతే,
స్త్రియ ఆదాయ కాశ్చి త్సా జగామ వన మంజసా. 30-31-32

అనంతరము రోమపాదుఁడు వేశ్యకుఁ గావలసిన వస్తుసంభారముల నడిగి తెలిసికొని యొక నావయందు కృత్రిమవృక్షముల నేర్పఱచి, ఫలముయొక్క యాకారముగల భక్ష్యములను సిద్ధము చేయించి, వాని నా నావయందుంచియు, సువాసనగల రసవంతములైన రసాయనముల నాయత్తపఱచియు, నామె కోరినవిధముగ సమస్తము రాజు ఒనగూర్చ పిమ్మట నావేశ్య సౌందర్యవంతులు యౌవనవతులునగు మఱికొందఱు వేశ్యాస్త్రీలను వెంటఁదీసికొని ఋష్యశృంగుని యాశ్రమ సమీపమునకు వెళ్ళెను.

సా తు స్థిత్వా కియద్దూరం సంస్థాప్యాశ్రమ ముత్తమమ్,
దృష్ట్వాంతరం కాశ్యపస్య ప్రాహిణో త్తత్ర పుత్త్రకామ్. 33

ఆ వేశ్య ఋష్యశృంగుని యాశ్రమమునకుఁ గొంత దూరమునఁ దనపడవను నిలిపి యొక యాశ్రమమును గల్పించుకొని విభాండకమహర్షి లేని సమయమును జూచి తనపుత్త్రికను ఋష్యశృంగుని సమీపమునకుఁ బంపెను.

సా తత్ర గత్వా కుశలీ తపోనిష్ఠస్య సన్నిధౌ,
ఆశ్రమం తు సమాసాద్య దదర్శ త మృషే స్సుతమ్. 34

ఆ వేశ్యాపుత్త్రిక, తపోనిష్ఠుఁడగు ఋష్యశృంగుని యాశ్రమున కేగి యమ్మహర్షిని జూచి యివ్విధమునఁ గుశలప్రశ్నములను జేసెను.

[1]కచ్చిత్తపో వర్ధతే తాపసానాం
కచ్చిత్తరో ర్మూలఫలం ప్రభూతమ్,
కచ్చిత్త్వయా పీయతే చైవ విప్ర
కచ్చి త్స్వా ధ్యాయః క్రియతే చర్ష్యశృంగ. 35

ఓ ఋష్యశృంగమహర్షీ! ఆశ్రమవాసులగు మహర్షు లందఱకుఁ దపస్సు బాగుగ జరుగుచున్నదా? కందమూలఫలాదులు విస్తారముగ లభించుచున్నవా? స్వాధ్యాయము హోమము మొదలగునవి బాగుగ జరుగు చున్నవా?

ఇతి శ్రుత్వా వచ స్తస్య మునివేషధరస్య హి,
ఉవాచ వాక్యం వాక్యజ్ఞో మునివేషవిధారిణీమ్. 36

ఋష్యశృంగుఁడు మునివేషధారిణియగు వేశ్యయొక్క మనోహర వాక్యములను విని యా వేశ్యనుగూర్చి యిటులఁ బలికెను.

ఋధ్యా భవాన్జ్యోతి రివ ప్రకాశతే
మన్యేచాహం త్వా మభివాదనీయం,
పాద్యం చాహం సంప్రదాస్యామితే ఽద్య
యథా సిద్ధ్యే త్కర్మఫలాని చైవ. 37

నీవు సాక్షాత్పరబ్రహ్మవలె ప్రకాశించుచున్నావు. నీవు నమస్కరింప దగినవాఁడవు. నేను చేసిన తపస్సంతయు నేఁడు సిద్ధించునటుల నర్ఘ్యపాద్యాదుల నిచ్చెదను. స్వీకరింపుము.

1. అధ్యాత్మరామాయణే

కౌశ్యాం బ్రుస్యా మాస్వ యథోపవేశం
కృష్ణాజినే వాస్తృతాయాం సుఖాయామ్,
క్వ చాశ్రమ స్తవ కిం నామచేదం
బ్రాహ్మ్యం భాతి తదేవ వృత్తమ్. 38

నీవు కుశాసనమునందుఁగాని, కృష్ణాజినమునందుఁగాని సంతోషముతో గూర్చుండుము. నీ యాశ్రమ మెక్కడున్నది? నీ పేరేమి? నీవు సాక్షాద్బ్రహ్మదేవుఁడవై యిచ్చటఁ బ్రకాశించుచున్నావు (అని ఋష్యశృంగుఁడు వేశ్యతోఁ బలికెను.

తతో వేశ్యా ప్రత్యువాచ ద్విజేంద్రం
శంకాయుక్తా కాశ్యపస్యాగమే తు,
మమాఽఽశ్రమః కాశ్యపపుత్ర రమ్య
స్త్రియోజనం శైల మిమం పరేణ. 39
తత్ర స్వధర్మోఽనభివాదనం మే
నచోదకం పాద్య మిమం స్పృశామి. 39½

అనంతరము వేశ్య, విభాండకమహర్షి వచ్చునేమోయను సందేహము కలిగి ఋష్యశృంగునిగూర్చి యివ్విధముగా బలికెను. ఓ ఋష్యశృంగమహర్షీ! మా యాశ్రమము మిక్కిలి రమణీయముగా నుండును. ఇచ్చటికిఁ బండ్రెండు క్రోసుల దూరములో నున్నది.

భవతా నాభివాద్యో హ మభివాద్యో భవా న్మయా,
వ్రతా మేతాదృశం బ్రహ్మ న్పరిష్వజ్యో భవాన్మయా,
ఇతి శ్రుత్వా వచ స్తస్య పున రాహ తపోధనః. 40-41

ఋష్యశృంగమహర్షీ! మా నిజధర్మములను జెప్పెదను వినుము. మేము ఇతరుల నమస్కారములను స్వీకరింపము. మఱియు నితరుల యర్ఘ్యపాద్యాదులనుగూడ గ్రహింపము . కాన నీవు నాకు నమస్కరింపకుము. నేను నీకు నమస్కరించెదను. ఈ సమయమున నిది మా వ్రతము. నిన్ను నేను గౌఁగిలించుకొనెఁదనని యవ్విధముగ జేసెను. ఇవ్విధముగా వేశ్యా వచనములను విని ఋష్యశృంగుఁడు తిరిగి వేశ్యతో నిట్లు పలికెను.

ఫలాని పక్వాని దదాని తేఽహం భల్లాతకా న్యామలకానిచైవ,
కరూషకానీంగుదకాని తావ ద్యథోపజోషం ఫలమత్ర భుంక్ష్వ. 42

నీకు జీడిమామిడి పండ్లను, నుసిరికఫలములను, ఇంగుదీ ఫలములను, మఱియు నితరములగు ననేక కందమూలఫలాదుల నిచ్చెదను. భుజింపుమని యా ఫలములను, మునివేషధారియగు వేశ్యకు ఋష్యశృంగు డిచ్చెను.

సా తాని సర్వాణి చ వర్జయిత్వా భక్ష్యం మహార్హం ప్రదదౌ తతో స్య,
తాన్యృష్యశృంగస్య మహారసాని భృశం సురూపాణి రుచిం దదుర్హి. 43

అప్పుడు మునివేషధారిణియగు వేశ్య ఋష్యశృంగునిచే నీయఁబడిన ఫలముల నన్నిటిని విడిచి, తనచేఁ దీసికొనిరాఁబడిన మధురములగు భక్ష్యములను ఋష్యశృంగునకు నీయగా ఋష్యశృంగుఁడు వానినన్నిటిని భక్షించెను. ఆ భక్ష్యము లన్నియు మహర్షికి రుచికరములుగా నుండెను.

తదా చుచుంబామలగండమూలే సమాశ్లిష చ్చాసకృదృష్యశృంగమ్,
అవేక్షమాణా శనకై ర్జగామ కృత్వాగ్నిహోత్రస్య తదాపదేశమ్. 44

అప్పుడు మునివేషధారిణియగు వేశ్య, ఋష్యశృంగుని గండస్థలము నందు ముద్దుపెట్టుకొనెను. మఱియు ఋష్యశృంగుని నాలింగనముఁ జేసికొనెను. ఇట్లుచేసి వేశ్య, తానగ్నిహోత్రమును జేసికొనవలయుననెడి మిషతో మెల్లఁగాఁదన నివాసమునకు వెళ్ళెను. ఋష్యశృంగుఁడామెను జూచుచునే యుండెను.

తస్యాం గతాయాం మదనేన చిత్తవిచేతనః ప్రీతివ దృష్యశృంగః,
తామేవ చిత్తేన గతేన శూన్యో వినిశ్వసన్నార్తవపు ర్బభూవ. 45

ఆ వేశ్య వెళ్ళిన పిమ్మట, ఋష్యశృంగుఁడు మన్మథవికారముతోఁగూడి మునివేషధారిణియగు నా వేశ్యనే మనమునందుఁ దలచుచు నిట్టూర్పు విడుచును. శరీరములో బాధకలవాఁడువలె నుండెను.

తతో ముహూర్తం హరిపింగళాక్షః ప్రవేష్టితో రోమభిరానఖాగ్రాత్,
స్వాధ్యాయవాన్ దృష్టసమాధియుక్తో విభాండకః కాశ్యప ఆవిరాసీత్. 46

అనంతరము కశ్యపపుత్త్రుడును, స్వాధ్యాయవేత్తయు, సమాధివంతుఁడును నఖశిఖాపర్యంతము రోమములతో నిండినవాఁడు నగు విభాండకమహర్షి క్షణకాలములో స్వాశ్రమమునకు వచ్చెను.

సో ఒపశ్య దాసీన ముపేత్య పుత్త్రం ఖ్యాయం స్త మేవం విపరీతచిత్తమ్,
వినిశ్వసన్తం ముహు రూర్ధ్వ దృష్టిం విభాండకః పుత్త్ర మువాచ దీనమ్. 47

విభాండకమహర్షి తన యాశ్రమమునకు వచ్చి పుత్రునిఁ జూడగా నతఁడు దేనినో ధ్యానించుచున్నవాఁడుగాను, విపరీతచిత్తుఁడుగాను, మాటిమాటికి నిట్టూర్పు విడుచువాడుగాను, కన్పడినందున దీనభావముతో నున్న పుత్త్రుఁడగు ఋష్యశృంగునిగూర్చి విభాండమహర్షి యివ్విధముగఁ బలికెను.

న త్వం యథా పూర్వమివాసి పుత్ర
చింతాపర శ్చాపి విచేతనశ్చ
దీనో ఽతిమాత్రం త్వ మిహాద్య కింను
పృచ్ఛామి త్వాం క ఇహాభ్యాగతో ఽభూత్. 48

పుత్త్రుడా! నీవు పూర్వమువలె కన్పడవు. ఎందువలన విచారముతో నున్నవాఁడవుగాను, మనఃస్థిమితము లేనివాఁడవుగాను, దుఃఖితుఁడవుగాను కన్పడుచుంటివి. కారణమేమి? ఇచ్చట కెవ్వరైనను వచ్చిరా?

న కల్ప్యంతే సమిధః కిం ను తాత
కచ్చి ద్ధుతం చాగ్ని హోత్రం త్వయాఽద్య,
సునిర్ణిక్తం స్రుక్స్రువ హోమధేనుః
కచ్చి త్సవత్సా చ కృతా త్వయాఽద్య. 49

సమిధలను దెచ్చితివా? అగ్నిహోత్రము జేసితివా? యజ్ఞపాత్రలగు స్రుక్స్రువములను శుభ్రము చేసితివా? హోమధేనువును బాలుపితికితివా? అని విభాండక మహర్షి పుత్త్రుఁడగు ఋష్యశృంగునిఁబ్రశ్నించెను.

ఋష్యశృంగః :

ఇహాగతో జటిలో బ్రహ్మచారీ నవై హ్రస్వో నాతిదీర్ఘో మనస్వీ,
సువర్ణవర్ణః కమలాయతాక్షః సుతం సురాణా మివ శోభమానః. 50

ఋష్యశృంగుఁడు తండ్రితో నివ్విధముగఁ జెప్ప నారంభించెను. ఓ తండ్రీ! ఇచ్చటకు జటాధారియగు, బ్రహ్మచారి యొకఁడు వచ్చెను. అతఁడు విశేషముగా పొట్టివాఁడుగా గాని పొడగరిగాని లేఁడు. సమాంగుఁడై యుండెను. మేలిమిబంగారముతో సమానమగు వర్ణము గలవాఁడై యుండెను. మఱియు దేవతలను గూడ మోహింపజేయువాఁడుగా నుండెను.

ఆలంబమానా పునరస్య కంఠే
విరాజతే విద్యుదివాంతరిక్షే,
ద్వౌ మాంసపిండా వధరేణ కంఠా
దలోమశౌ చాపిమనోహరౌ చ. 51

ఓ తండ్రీ!ఆకాశమునందు మెఱపు తీగవలె నతని కంఠమునందు జడ వ్రేలాడుచు ప్రకాశించుచుండెను. అతని కంఠమునకు క్రింది భాగమున, రోమరహితములగు రెండు మాంసపుముద్దలు మనోహరములుగా నున్నవి.

న చాపి పాద్యం బహుమన్యతేఽసౌ
ఫలాని చైలాని మయాదృతాని,
మయోపభుక్తాని ఫలాని తస్య
నేమాని తుల్యాని రసేన తేషామ్. 52

ఓ తండ్రీ ! నేనిచ్చిన కందమూల ఫలాదులనుగాని యర్ఘ్యపాద్యాదులను గాని స్వీకరింపలేదు. నాకు ఫలాదుల నిచ్చెను. మనయొద్దనున్న ఫలములు, మాధుర్యములో ఆ తపస్వి యిచ్చిన ఫలములతో సమానము కానేరవు. ఆతపస్వి యిచ్చిన ఫలములను నేను భక్షించితిని, మధురములగు జలములను ద్రాగితిని. ఫలములుగాని రసములు గాని బహుమధురములుగా నుండెను.

ఇచ్ఛామి తస్యాంతికమేవ తాత
కా నామ సా వ్రత చర్యాసు తస్య
ఇచ్ఛామ్యహం చరితుం తేన సార్థం
యథా తపస్స చరత్యుగ్రకర్మా. 53

ఓ తండ్రీ! నే నాతపస్వియొక్క సమీపమున నుండఁ గోరికగా నున్నది. ఆ తపస్వియొక్క వ్రతచర్య యేదై యుండును. (అనఁగా వ్రతచర్య పేరేమి) ఆ బ్రహ్మచారితోఁగూడ, నేనుగూడ నిట్టి వ్రతచర్య చేయవలయునని కోరుచుంటిని. ఎందువల్లననఁగా నాతఁడిట్టి వ్రతచర్య చేయుటచేతనే గొప్ప తపస్వి యయ్యెను. కాన నేనుగూడ చేసెద ననియె.

ఇత్యేవ వాక్యం ముని రాత్మజస్య
శ్రుత్వా మహా వాక్య విశారదోఽసౌ,

ఉవాచ వాక్యం పరిశాంతయంశ్చ
విభాండక స్తపసా జ్ఞాతతత్త్వః. 54

ఈ ప్రకారముగా జెప్పఁబడిన కుమారుని వాక్యమును విభాండక మహర్షి విని, తపోబలముచేత యథార్థమును దెలిసికొని తన పుత్రునితోగూర్చి ఇవ్విధముగాఁ బలికెను.

రక్షాంసి చైతాని చరంతి పుత్ర,
రూపేణ తేనాద్భుతదర్శనేన,
అతుల్యవీర్యాణ్యతిరూపవంతి,
విఘ్నం సదా తపస శ్చింతయంతి. 55

ఓ పుత్త్రుఁడా! నీవు చూచిన యాశ్చర్యరూపమును గుఱించి నేనాలోచింపఁగా రాక్షసు లిట్టి యద్భుతరూపముతో సంచరించుచున్నట్లు తోఁచుచున్నది. మిక్కిలి వీర్యము సౌందర్యముగల రాక్షసులు మహర్షుల తపస్సులకు విఘ్నములను జేయుట కాలోచించు చుందురు.

రక్షాంసి తానీతి నివార్య పుత్త్రం
విభాండక స్తపసే నిర్జగామ,
యదా పునః కాశ్యపో నిర్జగామ
ఫలాని హర్తుం విధినా వనాద్ధి. 56

ఓ పుత్త్రకా! నీవారాక్షసుల తెరువునకుఁ బోవద్దని పుత్త్రుని నివారించి తనయాశ్రమమునుండి కందమూల ఫలాదులను దీసికొని వచ్చుటకు మఱియొక వనమునకు విభాండకమహర్షి వెళ్ళెను.

తదా పున ర్లోభయితుం జగామ
సా వారయోషా ముని మృష్యశృంగమ్,
దృష్ట్వైవ తా మృష్యశృంగః ప్రహృష్టః
సంభ్రాంతరూపో వ్యపత త్తదానీమ్. 57

విభాండక మహర్షి, వనమునకు వెళ్ళిన యవకాశమును జూచి వేశ్య తిరిగి ఋష్యశృంగుని లోభపెట్టుటకు ఋష్యశృంగాశ్రమమునకు వెళ్ళగాఁ దన సమీపమునకు వచ్చిన వేశ్యను ఋష్యశృంగుఁడు చూచి సంతుష్టుఁడును భ్రాంతచిత్తుఁడు నయ్యెను.

[1]ప్రోవాచ చైనాం భవదాశ్రమాయ
గచ్ఛామి యావన్నపితా మమైతి,
తతో వేశ్యా కాశ్యప స్యైకపుత్రం
ప్రవేశ్య యోగేన విముచ్య నావమ్. 58

*ప్రమోదయంత్యో వివిధై రుపాయై
రాజగ్ము రంగాధిప రాజధానీమ్,
సద్య స్సువృష్టిశ్చ బభూవ దేశే
తత్పాద విన్యాసవశా త్సుభిక్షం. 59

స రోమపాదః పరిపూర్ణకామ
స్సుతాం దదౌ ఋష్యశృంగాయ శాంతామ్. 59½

ఋష్యశృంగుఁడు మునివేష ధారిణియగు తపస్విని గూర్చి యివ్విధముగఁ బలికెను. నాతండ్రియగు విభాండక మహర్షి రాకమునుపే నీయాశ్రమమునకు వెళ్ళుదమని బయలువెడలి వేశ్యలందఱు నివసించిన కల్పితాశ్రమమువద్దకు ఋష్యశృంగుఁడువచ్చి వారున్న నావపైకెక్కెను. ఆ వేశ్య యిట్లు ఋష్యశృంగుని పడవయొద్దకుఁదీసికొనివచ్చి యతని సమాధితో గూఁడ నావను విడిపించెను. (అనఁగా జీవబ్రహ్మను సంధానరూపమగు ఋష్యశృంగుని సమాధిని భంగపఱచెననియు, ఆశ్రమమువలె కల్పింపఁబడిన పడవను రోమపాదుని నగరమునకు విడిచి పెట్టించిన దనియు భావము.) ఇట్లు నావను వదలి వేశ్యలందఱు వివిధోపాయములచే ఋష్యశృంగుని సంతోషపెట్టుచు రోమపాదుని రాజధానియగు చంపాపట్టణమునకు దీసికొని వచ్చిరి. ఋష్యశృంగుని పాదవిన్యాసము రోమపాద నగరమున కలుగుట తోడనే సువృష్టి, సుభిక్షము కలిగెను. అప్పుడు రోమపాదుడు తన యభీష్టము నెరవేరినందున ఋష్యశృంగునకు దన కొమరితయగు శాంత నిచ్చి వివాహము చేసి తన పట్టణముననే యుంచుకొనెను.

---

1. అ. రా.

*వ్యా॥ నను వేశ్యాలింగనాదినా తద్దత్త భక్ష్యభోజ్యాది భోజనాదిభిశ్చ ఋష్యశృంగస్య మహర్షే స్తపోహానౌ సత్యాం తస్యపాదప్రక్షేపణేనైవ రోమపాదరాష్ట్రే సువృష్టి రభూదితి కథన మనుపపన్నం స్యాదితి చేదత్రోచ్యతే తస్య స్త్రీవిషయకజ్ఞానస్యైవాభావాత్ వారస్త్రీ విషయకజ్ఞానం కథం వా భవేత్. అపి చ మనశ్చాంచల్యస్య హేతురేవ నాస్తి రాగయుక్త మనస్సంయుక్తేంద్రియ వ్యాపార ఏవ ఫలకారీ భవేత్ అత్రాపసారితచేల రాక్షసీపరిశీలకః హనుమానేవ సాక్షీ.

తస్మాత్తపోహానిర్నాస్తి. కించ వేశ్యాదత్త భక్ష్యభోజనాదినా కించిద్దోప సంప్రాప్తావపి తపో మాహాత్మ్యాత్తద్దోషోఽపి దగ్ధ ఏవేతి జ్ఞేయం.

నను ఋష్యశృంగేణ శాస్త్రాణి పఠితాని వా న వా? యది పఠితాని తదా శాస్త్రేషు స్త్రియ ఈ దృశ్య ఇతి, తత్సాహచర్యం బ్రహ్మచారిణః దోషావహ మితి కథం న జ్ఞాతం. అపిచారణ్యక స్త్రీ దర్శన మపి, న కదా పి తస్యాఽభవద్వా, యది న పఠితాని తేన శాస్త్రాణి, అజ్ఞస్తదాభవేత్, అజ్ఞ శ్చేత్కథమస్యానుగ్రహ సామర్థ్యం భవేత్. తస్మా త్సర్వజ్ఞ ఏవాయ మితి వక్తవ్యం, తథాసత్యకృత్యకరణేన తస్యతపోహాని రభూదితి చేదత్రోచ్యతే.

బ్రహ్మవేత్తాతు యద్యత్పశ్యతి తత్తత్సర్వం బ్రహ్మైవేతి మనుతే తదనుగుణతయా ప్రవర్తతే సర్వాణ్యపి కార్యాణి ఋజుబుధ్యా కరోతి నతు విషయాభిలాషతః.

ఋజుబుద్ధేః పాపప్రసక్తి రేవ న తథా సతి తపోహానిః కథం భవేత్, అపిచ బ్రహ్మవిదోఽపి ప్రారబ్ధ మపరిత్యాజ్యం ఖలు.

తస్మాదేవ తత్పితా యోగదృష్ట్యా సర్వం జ్ఞాత్వా కౌమార ఏవాయం దోషః రాజా వా, వేశ్యా వా నిమిత్త మాత్రమితి మత్వైవ రాజ్ఞః వేశ్యానాం చ శాపం న దత్తవాన్ అపిచ వారస్త్రీ స్పర్శః బలీయాన్వా తత్తపో బలవద్వేతి విచార్యతాం, శక్తిమానశ్శక్తం స్పృశతిచేత్ శక్తస్య శక్తి రశక్త స్సైవ కించిద్గచ్ఛేత్ తస్మాదేవ సదాచారవతాం చండాలాస్పర్శ నేత్యిదమేవ కారణ మితి జ్ఞేయం కించ వారస్త్రీ స్పర్శాదినా మునిపుత్రస్య యది తపోహానిస్స్యా త్తర్హి వాతాపిభక్షకాగస్త్య అఘోరణహస్తగత పక్వచణక భక్షిణ శ్చేషస్తి బ్రాహ్మణస్యచ శ్వమాంసభక్షిణో కౌశికస్య చ కావాగతిరితి సమాధేయం|| వస్తుతస్తు. ఋష్యశృంగస్య తపసి స్థితస్యనికటం పునః

పితామహస్సమాగత్య దదౌ తస్మై వరాన్బహూన్|| యత్ర త్వం సంస్థిత స్తత్ర సుభిక్షం క్షామనాశనం పశుప్రజాభివృద్ధి స్స్యా. త్త్వత్సంకల్పః ఫలీభవేదితి. బ్రహ్మవరానుసారేణ తత్పాదవిన్యాసవశా త్సుభిక్ష మితి సర్వం రమణీయమ్.

*వ్యా|| వేశ్యాలింగ నాదులవలనను వేశ్యలిచ్చిన భక్ష్యాదులను భుజించుట చేతను, ఋష్యశృంగమహర్షికిఁ దపోహాని కల్గి మహిమయే పోగా నతని పాదవిన్యాసమాత్రముననే రోమపాదుని రాష్ట్రమున సుభిక్షము సువృష్టియు కలిగెనని చెప్పుట యుపపన్నము కాదని పూర్వపక్షము రాఁగా సమాధానము చెప్పఁబడుచున్నది. ఋష్యశృంగునకు స్త్రీ విషయకజ్ఞానమే లేనపుడు వేశ్యాస్త్రీ విషయకజ్ఞాన మెట్లుండును?

మఱియు, మనశ్చాంచల్యములకుఁ గారణమే లేదు (ఏలయనగా) రాగ యుక్తమగు మనసుతో గూఁడిన బహిరింద్రియవ్యాపారమే ఫలకారి యగును. ఇవ్విషయమున, వస్త్రములు తొల గిపోయిన రాక్షస స్త్రీలను బరిశీలించిచూచిన హనుమంతుఁడే సాక్షి. ఆ కారణమున తపోహాని, ఋష్యశృంగునకు నయ్యెనని చెప్పుట సమంజసము కానేరదు. ఇదియునుంగాక, వేశ్యలచే నీయఁబడిన భక్ష్యములను భుజించుటచేఁగొంచెము దోషము సంప్రాప్తమైనను దపోమహిమచే

తద్దోషము దగ్ధమైనదని తెలియనగు. ఇట్లు చెప్పినను కొందఱు క్రింది విధముగా శంకించెదరు. (ఏమన)ఋష్యశృంగుఁడు శాస్త్రములను బఠించెనా లేదా, పఠించెనని యంగీకరించిన స్త్రీలు ఇట్టివారని కాని, స్త్రీసాహచర్యము బ్రహ్మచారికి దోషావహమనికాని యెట్లు తెలియదు? ఇదియునుంగాక యారణ్యక స్త్రీలనైనను ఋష్యశృంగుఁ డెప్పుడైనను చూచియుండలేదా? మఱియు, శాస్త్రములను బఠింపలేదని యంగీకరించినచో ఋష్యశృంగుడు మూఢుడై యుండవలసివచ్చును. అట్లైనచో జ్ఞానవిహీనునకు, అనుగ్రహసామర్థ్య మెట్లు కలుగును? కాన ఋష్యశృంగుఁడు సర్వజ్ఞుఁడనియే చెప్పవలయును.

అభక్ష్యభక్షణాదులవలనఁ దపోహానియే కలిగెనని పూర్వపక్షవాదము నిల్చియున్నది. (ఇందుకు సమాధాన మేమనగా) ఋష్యశృంగుఁడు బ్రహ్మవేత్తయని యందరును, అంగీకరించిన విషయమేకదా! బ్రహ్మవేత్త, ఏయేవస్తువులఁ జూచునో యాయావస్తువునంతయు బ్రహ్మరూపమునుగానే తలఁచును. తదనుగుణముగానే ప్రవర్తించును. సమస్తకార్యములను ఋజుబుద్ధితోనే చేయునుగాని విషయాభిలాషతోఁ జేయడు. ఋజుబుద్ధితోఁ చేసినవానికి పాపప్రసక్తియే లేదు. అట్లయిన దపోహాని యెట్లు సంభవించును?

ఇదియునుంగాక, యెట్టి బ్రహ్మవేత్తకైనను బ్రారబ్ధము అనుభవింపఁదగినదై యున్నది కదా! అందువలననే ఋష్యశృంగుని తండ్రి యోగదృష్టిచే సర్వమును దెలిసికొని యీ దోషము తన పుత్త్రునిదే యని నిశ్చయించెను. లోమపాదుఁడుకాని, వేశ్యకాని నిమిత్తమాత్రమని తలఁచియే రాజునకుఁగాని, వేశ్యలకుఁగాని శాపమిచ్చియుండలేదు. ఇదియునుంగాక, వేశ్యాస్త్రీ స్పర్శదోషము బలవత్తరమైనదా? ఋష్యశృంగుని తపస్సు బలవత్తరమైనదా? అని విచారించెదము. శక్తిమంతుఁడు, శక్తిహీనుని స్పృశించినయెడల శక్తిమంతుని శక్తియే యశక్తునకుఁ గొంచెము చేకూరునుగాని యశక్తుని దోషము శక్తిమంతునకు సంక్రమింపదు. సదాచారవంతులు చండాలాదులను స్పృశింపకపోవుటకుఁ గారణముకూడ నిదియే యని యూహింపనగును. ఇదియునుంగాక వేశ్యాస్త్రీ స్పర్శము మొదలగువానిచే ఋష్యశృంగునకు దపోహాని కలిగెనననిచో వాతాపిని భక్షించిన యగస్త్యునకును, మావటివానిచేతిలోని సెనగగుగ్గిళ్ళను లాగుకొని తినిన యుషస్తి బ్రాహ్మణునకును, శ్వమాంసభక్షుకుఁడగు విశ్వామిత్రునకును గతి యేమి చెప్పనగునని సమాధానపఱచుకొనఁ దగినది. వాస్తవికము విచారించినచోఁ దపోనిష్ఠుఁడగు ఋష్యశృంగునియొద్దకు నొకప్పుడు బ్రహ్మవచ్చి య మ్మహర్షికి వరముల ననేకముగ నిచ్చెను. (ఏమన) ఓ ఋష్యశృంగుఁడా నీ వెచ్చట నుండెదవో యచ్చట సుభిక్షము, క్షామము లేకపోవుట, పశువృద్ధి, ప్రజావృద్ధి కలుగును. మఱియు నీసంకల్పము సఫల మగునని యిట్లు బ్రహ్మ వరమిచ్చిన హేతువుచే మునిపాదన్యాసముచే సుభిక్షము కలిగెనని యెఱుఁగనగు.

క్రోధ ప్రతీకారకరం చ చక్రే
గాశ్చైవ మార్గేషు చ కర్షకాంశ్చ,
విభాండకస్యావ్రజత స్స రాజా
పశూ న్త్సభూతా న్పశుపాంశ్చ వీరాన్. 60

సమాదిశ త్పుత్రమార్గీ మహర్షి
ర్విభాండకః పరిపృచ్ఛే ద్యదావః,
స వక్తవ్యః ప్రాంజలిభి ర్భవద్భిః
పుత్రస్య తే పశవః కర్షకాశ్చ. 61

రోమపాదుడు విభాండకమహర్షికిఁ గోపోపశాంతిఁ జేయుటకు దన పట్టణమునకు విభాండకాశ్రమమునకును మధ్యలో గోవులను, ఇతరపశువులను వ్యవసాయకులను, గోపాలకులను నుండనేర్పఱచి పశుపాలకులు మొదలగువారితో నిటులఁ జెప్పెను. ఓ వ్యవసాయకులారా!!! ఓ పశుపాలకులారా! విభాండక మహర్షి తన పుత్త్రుని వెదకికొనుచు వచ్చు సమయమున నతఁడు మీ రెవరనికాని యీ పశువులు భూములు ఎవరివనికాని మిమ్ముల నడిగినచో వినయముతో మీరలు విభాండకునితో మీ కుమారునివే యీ పశువులు భూములు, మేము అని చెప్పవలయును.

అథోపజాతం స ముని శ్చుకోప
స్వమాశ్రమం ఫలమూలం గృహీత్వా
అన్వేషమాణశ్చ నతత్ర పుత్త్రం
దదర్శ చుక్రోధ తతో భృశం సః. 62

తతస్సకోపేన విదీర్యమాణ
ముశంకమానో నృపతే ర్విధానమ్,
జగామ చంపాం ప్రతివీక్షమాణ
స్తమంగ రాజం సపురం స రాష్ట్రమ్. 63

అనంతరము విభాండకమహర్షియు కందమూల ఫలాదులను దీసికొని తన యాశ్రమమునకు రాగాఁదన పుత్త్రుడు కన్పడనందున మిక్కిలి కోపగించి రోమపాదునివలననే యీ పని జరిగినదని తెలిసికొని రోమపాదునిదేశమును జూచుకొనుచు చంపాపట్టణమును గూర్చి వెళ్ళుచుండెను.

స వై శ్రాంతః క్షుధితః కాశ్యప స్తాన్
ఘోషా న్దేశాన్ సాధిచరా న్సమృద్ధాన్,
గోపై శ్చతై ర్విధివ త్పూజ్య మానో
రాజేవ తాం రాత్రి మువాస తత్ర. 64

అవాప సత్కార మతీవ తస్య
ప్రోవాచ కస్య ప్రహితాస్థ గోపాః,
ఊచు స్తత స్తేఽభ్యుపగమ్య సర్వే
ధనం తవేదం విహితం సుతస్య. 65

విభాండకమహర్షి క్షుద్బాధతోఁగూడినవాఁడై దేశములను, గొల్లపల్లెలను సర్వ సమృద్ధితో నొప్పుచుండెడి గ్రామాదులను జూచుచు నాయా గ్రామాదులయందలి ప్రజలచే మిక్కిలి పూజింపఁబడుచు రాత్రియందు నొక్కగొల్లపల్లెలోనుండి యా గోపాలకులచేతను బూజింపఁబడి విభాండకమహర్షి వారల నిట్లడిగెను. ఓ గోపాలకులారా! మీరలెవ్వరు? ఎవ్వరిచేఁబంపబఁడితిరి యని యమ్మునీశ్వరుఁడడుగగా వారలిట్లు చెప్పిరి. ఓ మునీంద్రా! మేము నీ కుమారుని సేవకులము. ఈ భూములు, గ్రామములు, ఈ గోవులు, నీపుత్రుని వేయని బదులు చెప్పుచుండిరి.

ఏవం స దేశేష్వభి పూజ్యమాన
స్తాంశ్చైవ శృణ్వన్మధుర ప్రలాపాన్,
ప్రశాంతభూయిష్ఠరజాః ప్రహృష్టః
సమాససాదాంగపతిం పురస్తాత్. 66

విభాండకమహర్షి యీ ప్రకారము రోమపాదుని దేశములో గ్రామాదుల యందలి ప్రజలచేఁ బూజింపఁబడుచు నచ్చటివారల నడుగుచు మీ పుత్త్రుని వేయని మధురమైన సమాధానములను వినుచు కోపము కొంత శాంతించినవాఁడై సంతోషముతో రోమపాదుని పట్టణమును జేరెను.

స పూజితస్తేన నరర్షభేణ
దదర్శ పుత్త్రం దివి దేవమింద్రమ్,
శాంతాం స్నుషాం చైవ దదర్శ తత్ర
సౌదామినీ ముచ్చరంతీం యథైవ. 67

గ్రామాంశ్చ ఘోషాం శ్చ సుతస్య దృష్ట్వా
శాంతాం చ శాంతశ్చ పరం సకోపః
చకార తస్తై చ పరం ప్రసాదం
విభాండకో భూపతయే నరేంద్ర. 68

రోమపాదుఁ డర్ఘ్యపాద్యాదులచే విభాండకమహర్షిని పూజించి తన యంతఃపురమునకుఁదీసికొని పోగా నమ్ముని స్వర్గములో దేవేంద్రుఁడు వలె మహావైభవముతోనున్న తన పుత్త్రుని, మెఱుపుతీగవలె ప్రకాశించుచున్న తన కోడలినిఁ జూచెను. తన కుమారుని వైభవమును జూచి కోపము పూర్తిగా శాంతించినవాఁడై రోమపాదునియం దనుగ్రహము కలవాఁడయ్యెను.

[1] **స తత్రనిక్షిప్య సుతం మహర్షి**
రువాచ సూర్యాగ్ని సమ ప్రభావః,
జాతేతు పుత్త్రే వన మా వ్రజేథా
రాజ్ఞః ప్రియాణ్యస్య సర్వాణి కృత్వా. 69½

అనంతరము మహాప్రభావముగల విభాండకమహర్షి, కుమారు నక్కడనే యుండునట్లు నియోగించి తాను తన యాశ్రమమునకు వచ్చుచుఁదన పుత్త్రునితో నిటులఁజెప్పెను. కుమారా!నీవు రోమపాదుని యభీష్టమును నెరవేర్చి పుత్త్రసంతానము కలిగిన పిమ్మట వనమును గూర్చి రావలసినదియని చెప్పెను.

ఇత్యుక్త్వా ఋష్యశృంగం తం దంపత్యో శ్చాశిషం చరన్,
అనుగృహ్యాంగరాజం చ జగామ స్వాశ్రమం మునిః. 70½

ఈ ప్రకారము విభాండకమహర్షి ఋష్యశృంగునిగూర్చి చెప్పి నూతన దంపతుల నాశీర్వదించి రోమపాదునియం దనుగ్రహము గలవాఁడై తన యాశ్రమమునకు వెళ్ళెను.

ఇత్యేత ద్రుష్యశృంగస్య చరితం పాపనాశనమ్,
కథితం తే మహారాజ త మానీయాచర క్రతుమ్. 71½

---

1. అ|| రా||

ఓ దశరథమహారాజా! పాపహరమైన ఋష్యశృంగుని చరిత్రమును నీకుఁజెప్పితి. ఋష్యశృంగుని దీసుకొనివచ్చి క్రతువును జేయుము. అని సుమంత్రుఁడు దశరథునితో ఁజెప్పెను.

తచ్ఛ్రుత్వా రాజశార్దూలః ప్రహృష్ట హృదయ స్తదా,
సమానేతుం ఋష్యశృంగం గంతు కామోఽభవ త్స్వయమ్. 72½

దశరథుఁడు మహాప్రభావముగల ఋష్యశృంగుని చరిత్రమును విని సంతోషించి య మ్మునినిఁదీసికొని వచ్చుటకు రోమపాదుని పట్టణమునకు బోవ నుద్యుక్తుఁడయ్యెను.

ఆశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమభాగే
అష్టమస్సర్గస్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున
నెనిమిదవ సర్గము సమాప్తము.

నవమసర్గః - తొమ్మిదవ సర్గ

*అథ రాజా దశరథ స్సభార్య స్ససుహృజ్జనః,
వసిష్ఠేనాభ్యనుజ్ఞాతః రోమపాదపురీం గతః. 1

*అనంతరము దశరథమహారాజు వసిష్ఠుని యనుజ్ఞను బొంది తన భార్యలతోడను బంధువులతోడను, రోమపాదుని పత్తనమున కేగెను.

---

*వసిష్ఠేనాభ్యనుజ్ఞాత ఇతి. అనేన ప్రాచీన ఋత్విగభ్యనుజ్ఞానేనైవ అన్య ఆనేయ్యః నతు తదతి క్రమణేనేతి. సూచితం॥ తథా చ బోధాయనః యో స్యసంస్తుతమః స్యాత్తం ప్రథమం వృణీత తేన సచివేనాన్యం లిప్సేతేతి అపి చా య మర్థోఽన్వయవ్యతిరేకాభ్యాం ఫలముఖేన స్పష్టీక్రియతే. అన్వయస్తావత్ అంగదేశానీత ఋష్యశృంగ కారిత క్రతునా చత్వారః పుత్రా భవిష్యంతీతి సనత్కుమారవాక్యం సుమంత్రేణ కథితం శ్రుత్వా వసిష్ఠాభ్యనుజ్ఞాం వినా ఋష్యశృంగానయన మయుక్త మితి నిశ్చిత్య అవాప్య తదనుజ్ఞాం దశరథస్సమానీయ ఋష్యశృంగం వసిష్ఠ ఋష్యశృంగాభ్యాం కారిత యాగేన సకల దురిత నిరసనపూర్వక మభిలషితసిద్ధి మవాపేతి, వ్యతిరేక స్తావత్ ఏతద్వంశ్య స్త్రిశంకుః సశరీర స్వర్గప్రాప్తయే యజ్ఞః కారయితవ్య ఇతి ప్రార్థితేన వసిష్ఠేన గురుణా ప్రత్యాఖ్యాతో గురుపుత్రా నాసాద్య తై శ్శప్తః ప్రాప్తనీచజాతిః విశ్వామిత్రం శరణం ప్రాప్తః తేన ప్రతిజ్ఞా పూర్వకం సశరీరం స్వర్గం ప్రాపితోఽపి దేవైః పాతితః అద్యాప్యవాక్శిరాః అంతరిక్షే లంబమాన స్తిష్ఠతి. ఏవం చ గురుశాపోఽప్రతీకార్య ఇతి సూచితం. తస్మాత్పూర్వపరిగృహీత ఋత్విక్సాచివ్యేనైన అన్య ఆనేయ ఇతి సిద్ధం. ఋత్విజాఽపి యజమానః నత్యాజ్య ఇత్యర్థే, మహాభారతే అశ్వమేధికే పర్వణి సంవర్తమరుత్తీయేఽభిహితః గ్రంథవిస్తరభయా న్న లిఖ్యతే-సభార్య ఇతి-భార్యాయుతః రోమపాదనగరీం దశరథోఽగాదితి కథనేన జామాతృపలాలనయా రీత్యా శాంతయా సహానయనార్థమితి మంతవ్యం అన్యథా భార్యాభి స్సహగమనే ప్రయోజనం న భవేత్.

*దశరథుఁడు ఋష్యశృంగునిఁదీసికొనివచ్చుటకు వసిష్ఠుని యనుజ్ఞను బొంది వెళ్ళెనని చెప్పుటచేఁ బూర్వమునందుండిన పురోహితుల యనుజ్ఞను బడసియే మఱియొక పురోహితుని దీసికొని రావలయుననియుఁబ్రాచీన పురోహితుని నతిక్రమించి తీసికొని రాకూడదనియెడి ధర్మము దీనిచే సూచింపఁబడినది. "బోధాయనుఁడును నవ్విధముననే చెప్పెను."(ఏమన,) ఏపురోహితుఁడు పూర్వమునుండి యజమానిచేఁ బూజితుఁడయ్యెనో, వానినే కర్మలందు వరింపవలయును. వారి యనుమతిచే నితరుని కోరవలయునని - ఇదియునుంగాక యీ విషయ మన్వయవ్యతిరేకములచే ఫలముఖముగా స్పష్టపరుపఁబడుచున్నది. అన్వయమనఁగా, ఏదియుండిన నేది యుండునో, యది యన్వయ మనియు, ఏదిలేనిచో నేదియుండదో యది వ్యతిరేక మనియును శాస్త్రమర్యాదయై యున్నది.

తతో రాజా యథాన్యాయం పూజాం చక్రే విశేషతః,
సఖిత్వా త్తస్య వై రాజ్ఞః ప్రహృష్టేనాంతరాత్మనా. 2

ఆ రోమపాదుఁడును, తనకు దశరథుఁడు పరమ మిత్రుఁడును, బంధువుడును గాన సంతుష్టాంతరంగముతో నా రాజునకుఁ దగిన గౌరవమును జేసెను.

రోమపాదేన చాఖ్యాత మృషిపుత్రాయ ధీమతే,
సఖ్యం సంబంధకం చైవ తదా తం ప్రత్యపూజయత్. 3

రోమపాదుఁడును బుద్ధిమంతుఁడగు ఋష్యశృంగునితోఁదనకు దశరథునకు నుండెడి మిత్రత్వమును, బంధుత్వమును దెలియఁజేసెను. అప్పుడు ఋష్యశృంగుఁడు దశరథుని నెక్కుడుగఁ పూజించెను. (ఇచ్చట రోమపాదునకు దశరథునకుఁ గల బంధుత్వ మేమనఁగా దశరథుని కొమార్తెయగు శాంతను దాను బెంచుకొని ఋష్యశృంగుని కిచ్చుట యని తెలియనగు)

అంగదేశమునుండి తీసికొని రాఁబడిన ఋష్యశృంగునిచేఁజేయింపఁబడిన యాగముచే నల్వురు పుత్రులు కలుగుదురని సనత్కుమారుఁడు చెప్పిన వాక్యమును సుమంత్రుఁడు చెప్పఁగా దశరథుఁడు విని వసిష్ఠానుమతి లేనిదే ఋష్యశృంగుని దీసికొనివచ్చుట న్యాయము కాదని తదనుమతి నొంది దశరథుఁడు ఋష్యశృంగుని దీసికొనివచ్చి వసిష్ఠ ఋష్యశృంగులచేఁ జేయింపఁబడిన యాగముచే సకల పాపక్షయపూర్వకమైన యభీష్టసిద్ధి నొందె ననునది యన్వయము. స్వర్గప్రాప్తి కొఱకు యజ్ఞమును జేయింపుఁడని త్రిశంకుడు తన గురువగు వసిష్ఠునిఁబ్రార్థింపగా, నమ్మునిచే తిరస్కరింపఁబడి గురుపుత్రుల జేరి వారలచే శపింపఁబడి నీచజాతినొంది విశ్వామిత్రుని శరణుఁబొంది యమ్మునిచే ప్రతిజ్ఞాపూర్వకముగ సశరీర స్వర్గమును బొందింపఁబడినవాడైనను దేవతలచేఁదలక్రిందులుగాఁ ద్రోయఁబడి యిప్పటికిని తలక్రిందులుగా నాకాశమునందు వ్రేలాడుచు నుండె ననునది వ్యతిరేకము పై విషయము విచారింపగా గురుశాపమునకుఁ బ్రతిక్రియ లేదని సూచింపఁబడినది. ఆ కారణము వలన పూర్వము నుంచియున్న ఋత్విజుని యనుమతిచేతనే మఱియొక ఋత్విజునిఁ దీసికొని రావలయునను ధర్మము సిద్ధము. యజమానుఁడు ఋత్విజుని [illegible]నట్లు ఋత్విజుఁడును యజమానిని విడువఁగూడదను విషయము మహాభారతమున అశ్వమేధపర్వమున, సంవర్తమరుత్తరాట్చరిత్రమున చెప్పఁబడినది. గ్రంథవిస్తరభీతిచే విరమింపబడుచున్నది. ఇచ్చట దశరథుఁడు భార్యలతోఁగూడ రోమపాదుని పట్టణమునకు వెళ్ళె ననుటచే జామాతయగు (అల్లుడైన) ఋష్యశృంగునకు సంతసమును గలిగించి శాంతనుగూడఁ దీసికొని వచ్చుటకని తెలియనగును. లేనిచో భార్యలతో వెళ్ళిన ప్రయోజనము లేదని యెఱుఁగనగు.

ఏవం సుసత్కృత స్తేన సహోషిత్వా నరర్షభః,
సప్తాష్టదివసా న్రాజా రాజాన మిద మబ్రవీత్. 4

ఇవ్విధముగ దశరథుఁడు రోమపాదునిచే సన్మానింపఁబడుచు వాని గృహమునం దేడెనిమిది దినములుండి, పిదప రోమపాదునితో నివ్విధముగఁ బలికెను.

*శాంతా తవ సుతా రాజన్ సహభర్త్రా విశాంపతే,
మదీయం నగరం యాతు కార్యం హి మహదుద్యతమ్. 5

---

*శాంతా తవ సుతేతి : నను శాంతా రోమపాదపుత్త్రికేత్యుపరితనవచనేన స్పష్టీక్రియతే. దశరథపుత్త్రీ శాంతేతి పూర్వం కథన మసమీచీన మితిచే దత్రోచ్యతే. శాంతా దశరథపుత్త్రికేత్యత్ర న కశ్చిదపి వివాదః. కుత ఇతిచే దుచ్యతే వాల్మీకి రామాయణే బాలకాండే తీర్థీయవ్యాఖ్యానే (అనేద మేఽనపత్యాయేతి) ఋష్యశృంగం ప్రతి రోమపాదవచనేన" భాగవతేః శ్లో|| రోమపాద ఇతిఖ్యాత స్తస్మి న్దశరథ స్సఖా, శాంతాం స్వకన్యాం ప్రాయచ్ఛ దృష్యశృంగ ఉవాహ తా||

ఇతి వ్యాసవచనేన చ, వాల్మీకి రామాయణే ఋష్యశృంగస్తు జామాతేతి దశరథంప్రతి సుమంత్రోక్త్యా చ|| కన్యాం దశరథో రాజా శాంతాం నామ వ్యజీజనత్, అపత్యకృతికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదావితి ప్రాచీన భవభూతిమహాకవివచనేన చ" వాల్మీకి రామాయణే, సఖ్యం సంబంధకం చైవేతి దశరథజామాతృత్వరూపసంబంధ నివేదక రోమపాదవచనేన చ "అపి చ"రోమపాదోఽనపత్యస్సన్ సుతాం దశరథస్య తు, స్వీకృత్యవైభాండకాయ దత్త్వాం స్తుష్టమానస ఇతి ప్రాచీనమహర్షి వచనేన చ దశరథ స్యౌరసీ శాంతారోమపాదస్య సుతేతి నిర్ణీతా కించ పురాతనేన తంజావూరు ప్రభుణా విద్వత్కవినా శహాజీసమాఖ్యేన విరచితే శాంతా కల్యాణేఽపి దశరథపుత్త్రీశాంతేతి నిశ్చి తేతి జ్ఞేయం. నన్వేతావతా శాంతాయాఃదశరథపుత్త్రీకాత్వే సిద్ధేఽపి దశరథాత్ కౌసల్యాయాముత్పన్నేతి వక్తుమవకాశః కథమితిచేత్ పురాతనకవినా గోపీనాథేన, స్వవిరచిత వచనరూప విచిత్ర రామాయణే, శాంతా కౌసల్యాయాం దశరథాజ్జాతే త్యాది కథావిశేషస్య వర్ణితత్వాత్ తత్కథా మనుసృత్య"ఇతర రామాయణేఽపి తథా దృష్టత్వాచ్చ తత్కథా మను సృత్యచ, ప్రమోదూతసంవత్సరాశ్వయుజ భారతీపత్రికావిమర్శిత శాంతావృత్తాంత మనుసృత్యచ, భవభూతినోత్తరరామచరితే కౌసల్యాయాం జాతా శాంతేతి సూచితత్వేన, తత్కథామనుసృత్య చ, పూర్వోక్తశాంతాస్వయంవర పర్యంతక కథాభాగో మయా గ్రథితః. అపి చ వాల్మీకి రామాయణే" పుత్త్రార్థం నాస్తివై సుఖ మితి దశరథవచనేనైవ పుత్త్రీయసుఖస్యాస్తీతి ద్యోత్యతే; కేచిత్తు కౌసల్యా శాంతాయాః జననీ న తు కౌసల్యా కౌసల్యానామ కుశలత్వవతీ యా కాచన భోగపత్నీ, దశరథస్య వర్తమాన సార్ధస పశతిభోగపత్న్యంతర్గతా" ఇతి వదంతి ఏతస్మిన్ విషయే యథారుచి విపశ్చితోఽనుమోదంత్వితి మయా విరమ్యతే.

*ఓ రోమపాదుఁడా! నీ కొమరితయగు శాంత, భర్తయగు ఋష్యశృంగునితో నా పట్టణమునకు వచ్చుఁగాక., నేనొక మహాకార్యము నారంభించితిని.

---

*వ్యా॥ శాంత రోమపాదుని పుత్త్రికయని పైవచనముచే స్పష్టీకరింపఁబడినందున శాంత దశరథ పుత్త్రికయని పూర్వము చెప్పుట సమంజసము కానేరదని పూర్వపక్షము రాఁగా సమాధానము చెప్పఁబడుచున్నది. శాంత దశరథుని పుత్త్రికయని చెప్పుటలో వివాద మేమియు లేదు. (ఎటన) వాల్మీకి రామాయణమున బాలకాండమున 11సరమున (తీర్థీయ వ్యాఖ్యానమున) ఋష్యశృంగునిగూర్చి రోమపాదుఁడు చెప్పునప్పుడు (సంతానము లేని నాకు దశరథుఁడు తన పుత్త్రికయగు శాంతను దత్తతనిచ్చెనని యర్థమిచ్చు (అనేన మే ఽనపత్యాయ) అను శ్లోకమును బట్టియు, భాగవతమున నవమస్కంధమునందు రోమపాదుఁడను రాజునకు దశరథుఁడు తనపుత్త్రిక నిచ్చినటును ఋష్యశృంగుఁడామెను వివాహమాడినట్లు నర్థమిచ్చు (రోమపాద ఇతిఖ్యాతః) అను శ్లోకమును బటియు, వాల్మీకిరామాయణమున బాలకాండమున, సుమంత్రుఁడు దశరథునితో బూర్వవృత్తాంతమును జెప్పునపుడు నీయలుడగు ఋష్యశృంగుడు నీచే యాగమును జేయించుటవలన పుత్త్రులు గలుగుదురను యరమిచ్చు (ఋష్యశృంగస్తు జామాతా)అను శ్లోకమును బట్టియు, దశరథమహారాజునకు శాంతయను కొమరిత కలదనియు నామెను రోమపాదునకు దత్తతగా నిచ్చెనని యర్థమిచ్చు (కన్యాం దశరథో రాజా) అను ప్రాచీనమహాకవియగు భవభూతిచే రచింపఁబడిన యుత్తరరామచరితమందలి శ్లోకమునుబట్టియు, రోమపాదుఁడు ఋష్యశృంగునితో దశరథునకుఁగల సంబంధ బాంధవ్యములను జెప్పినపుడు ఋష్యశృంగుఁడు దశరథుని యల్లుడను యరమిచ్చు (సఖ్యం సంబంధకంచైవ)అను వాల్మీకి వచనమునుబట్టియు, రోమపాదుఁడు సంతానహీనుఁడై దశరథ పుత్త్రికను దత్తతగా గైకొని ఋష్యశృంగునకు సంతోషముతో నిచ్చెనని యర్థమిచ్చు (రోమపాదో ఽనపత్యస్సన్) అను ప్రాచీనమహర్షివాక్యమునుబట్టియు, శాంత దశరథున కౌరసపుత్త్రిక యనియు రోమపాదునకు దత్తపుత్త్రిక యనియు నిశ్చయింపఁబడుచున్నది. మఱియు శాంతా కల్యాణమను ప్రాచీన గ్రంథమునం దివ్విధముననే యున్నది.

ఇందుపై నొక పూర్వపక్షము వచ్చుచున్నది. (ఏమన) పై వాక్యములచే శాంత, దశరథపుత్త్రికయని నిశ్చయింపఁబడినను దశరథుని వలన కౌసల్యయందుఁ బుట్టినదని చెప్పుటకుఁబ్రమాణ మేమియనఁగా "పురాతనకవియగు గోపీనాథుఁడు తనచేరచింపఁబడిన విచిత్రరామాయణమునందిటు వర్ణించెను. శాంత కౌసల్యయందుఁ బుట్టినటును శాంతాస్వయంవరకాలములో పరశురాములు వచ్చి ఋషిపుత్త్రునకు చెప్పినట్లును, అప్పుడే రోమపాదుఁడు దత్తత నిమ్మని తీసికొని వెళ్ళినట్లును మొదలగు నాశ్చర్యభూతమగు కథానకము వర్ణింపఁబడినది యగుటచేతను, ఇతర రామాయణములం దిట్లు కన్పడుటచేతను, ప్రమోదూత సంవత్సరాశ్వయుజమాసభారతి పత్రికలో శాంతా వృత్తాంతము విమర్శింపఁబడి యుండుటచే దాని నాధారముగఁ జేసికొనియు; భవభూతిమహాకవి, యుత్తరరామచరితమున కౌసల్యాపుత్త్రిక శాంతయని సూచించుటనుబట్టియు పైకారణములవలన శాంతా స్వయంవరపర్యంతకమగు కథావృత్తాంతము నాచే ఁగూర్పఁబడినది. మఱియు వాల్మీకి రామాయణమున దశరథుఁడు వసిష్ఠాదులతోఁ జెప్పినపుడు తనకు బుత్త్రసుఖము లేనట్లు చెప్పుటవలనఁ బుత్త్రికాసుఖము ధ్వనిత మగుచుండెను. కౌసల్య కొందఱు శాంత యొక్క తల్లి కావచ్చును. కౌసల్యయనఁగా కోసల రాజ పుత్త్రికయగు కౌసల్య కాదు. కౌసల్య అనగా కుశలతగల యొకానొక భోగపత్నియై యుండును. దశరథునకు ఏడువందల యేబది భార్యలుండిరి. గనుక వారిలో చేరిన కుశలత గల యొక భోగపత్నియందు శాంత జన్మించియుండవచ్చునని వాదించెదరు. కాని యవ్విషయమునఁ దగు బ్రమాణములు గానరావు. కాన పండితులు తమ యభిమతానుసార మామోదింతురు గాకయని విరమింపఁబడుచున్నది.

తథేత్యుక్త్వా రోమపాదః వచనం ప్రాహ వై ద్విజమ్. 5½

అవ్విధముననే యగుఁగాక యని రోమపాదుఁడు దశరథునితోఁజెప్పి యనంతరము ఋష్యశృంగునిగూర్చి యివ్విధముగ బలికెను.

[1]అనేన మేఽనపత్యాయ దత్తేయం వరవర్ణినీ,
యాచతే పుత్త్రతుల్యైషా శాంతా ప్రియతరాత్మజా
సోఽయం తే శ్వశురో బ్రహ్మన్ యథైవాహం తథా నృపః. 6-7

ఓ ఋష్యశృంగుఁడా! యీ దశరథుఁడు సంతానరహితుఁడనగు నాకు శాంతను దత్తతగా నిచ్చెను. కావున నీకు నే నెటుల మామనో యట్లే దశరథుడును మామ యగునని యెఱుఁగనగు.

తస్మాత్త్వం భార్యయా సార్థం గచ్ఛాయోధ్యాం పురీం ప్రతి,
ఋషిపుత్త్రః ప్రతిశ్రుత్య తథేత్యాహ నృపం తదా. 8

ఓ ఋష్యశృంగుఁడా! ఆ కారణమువలన నీవు భార్యతోఁ గూడ నయోధ్యాపురికి వెళ్ళుము. అని రోమపాదుఁడు ఋష్యశృంగునితోఁజెప్పగా ఋష్యశృంగుఁడు నటులనే చేయుదు ననెను.

సనృపేణాభ్యనుజ్ఞాతః ప్రయయౌ సహభార్యయా,
అంతఃపురం ప్రవేశ్యైనం పూజాం కృత్వాథ శాస్త్రతః
కృతకృత్యం తదాత్మానం మేనే తస్యోపవాహనాత్. 9½

పిమ్మట ఋష్యశృంగుఁడు రోమపాదుని యనుజ్ఞ నొంది భార్యాసమేతుఁడై దశరథునితో నయోధ్య కేగెను. దశరథుడును ఋష్యశృంగుని తన యంతః పురమునఁబ్రవేశపెట్టి యథావిధిగాఁపూజించి యా మహర్షి తన గృహమునకు వచ్చుటచే గృతార్థుఁడనయితి నని సంతసించెను.

[2]* అంతఃపురస్త్రియ స్సర్వాశ్శాంతాం దృష్ట్వా తథాగతామ్,
సహభర్త్రా విశాలాక్షీం ప్రీత్యానంద ముపాగమన్. 10½

---

*తథాగతాం శాంతాం దృష్ట్వా అంతపురస్త్రియ స్తుష్టా ఇతి కథనేన కన్యాత్వకాలేఽపి శాంతా తదా తదా సమాగతేతి ధ్వన్యతే. అపిచ శాంతాయాః దశరథపుత్త్రికా త్వాభావే కథం దశరథపత్నీనాం సర్వాసామపి తాదృక్సంతోష స్సంభవేత్ తస్మాదపి దశరథపుత్త్రీ శాంతేతి స్పష్టీభవతి.

---

1. వా॥ రా॥ 12 సర్గే ॥ తీర్థీయ వ్యాఖ్యానం. 2. వా॥ రా॥

*అంతఃపుర స్త్రీలందఱు నవ్విధముగా వచ్చిన (అనఁగా భర్తతో వచ్చిన)శాంతను జూచి బ్రహ్మానందము నొందిరి.

తతః కాలే బహుతిథే కస్మింశ్చి త్సుమనోహరే,
వసంతే సమనుప్రాప్తే రాజ్ఞో యష్టుం మనోఽభవత్. 11½

ఇట్లు కొంతకాలము గడచినపిదప మనోహరమైన వసంతఋతువు రాఁగా దశరథుడు యాగముఁ జేయ నుద్యుక్తుఁడయ్యెను.

అథ రాజా వసిష్ఠం తు నత్వా ప్రాంజలి రబ్రవీత్. 12

అనంతరము దశరథుడు వసిష్ఠునిఁ బిలిచి చేతులు జోడించి యివ్విధమున బలికెను.

[1]**యజ్ఞో మే క్రియతాం బ్రహ్మ న్యథో క్తం మునిపుంగవ,**
యథా న విఘ్నః క్రియతే యజ్ఞాంగేషు విధీయతామ్. 13

ఓ వసిష్ఠమహర్షీ! నేను చేయఁబోవు యజ్ఞమునందు తదంగములందును విఘ్నము లేకుండునట్లు యాగసంపూర్తిని చేయుదువుగాక!

*[1]**భవాన్స్నిగ్ధసుహృ న్మహ్యం గురుశ్చ పరమో భవాన్,**
వోఢవ్యో భవతా చేహ భారో యజ్ఞస్యచోద్యతః. 14

*[1] ఓ మునివర్యా! నీవు నాకు మిత్రుఁడవు మఱియు గురువరుఁడవు. కాన యజ్ఞభారమంతయు నీవే వహింపవలయును అని దశరథుఁడు వసిష్ఠుని ప్రార్థించెను.

---

*అవ్విధముగా వచ్చిన శాంతను జూచి యంతఃపురస్త్రీలు సంతసించిరని చెప్పుటచేత గన్యకగా నుండిన కాలమునం దప్పుడు శాంత వచ్చుచుండెడిదని తోచుచున్నది. మఱియు శాంత దశరథపుత్త్రిక కానియెడల దశరథుని యంతఃపురస్త్రీలందఱకు నట్టిసంతోషము గలుగుటకే కారణముండదు. కాన శాంత దశరథపుత్త్రికయని పై వాక్యమువలనను స్పష్టమగుచున్నది.

1*అనేన యజ్ఞాదిమహాకర్మారంభే నూతనేషు ఋత్విక్షు సత్స్వపి ప్రాచీన ఏవ సర్వజ్ఞే ఆస్తికే మహాబ్రాహ్మణే భారం వినిక్షిప్య తద్వచనానుసారేణ కర్మ కర్తవ్య మితి సూచితం.

2*పై వాక్యముచే యజ్ఞము మొదలగు మహాకర్మల నారంభించునపుడు క్రొత్తగా వచ్చిన ఋత్విక్కు లుండినను బ్రాచీనుఁడగు సర్వజ్ఞుడైన యాస్తికుడైన బ్రాహ్మణునియందు కార్యభారముంచి యతడు చెప్పిన విధముగ కర్మ నాచరింపవలయుననీ సూచింపఁబడుచున్నది.

---

1. వా. రా.

తథేతి చ స రాజాన మబ్రవీ ద్ద్విజసత్తమః,
కరిష్యే సర్వమేవైత ద్భవతా యత్సమర్థితమ్. 15

ఓ రాజా! నీవు కోరినటుల సర్వమును నేను చేయఁగలనని వసిష్ఠుడు దశరథునిగూర్చి పలికెను.

[2*] **తతో ఽబ్రవీద్ద్విజా న్వృద్ధా న్యజ్ఞకర్మ సునిష్ఠితాన్**
అవజ్ఞయా న దాతవ్యం కస్యచి ల్లీలయా ఽపి వా
అవజ్ఞయా కృతం హన్యాద్దాతారం నాత్ర సంశయః. 16½

[2*]అనంతరము వసిష్టుఁడు యజ్ఞకర్మయందు నియమితులగు వృద్ధబ్రాహ్మణులతో నివ్విధముగఁ బల్కెను. ఓ ద్విజోత్తములారా! యజ్ఞమునం దెవ్వనికైన నేదియైన నీయవలసివచ్చినపుడు విలాసముగాఁ గాని, యవమానపూర్వకముగాఁ గాని నీయగూడదు. అవమానపూర్వకముగా దానము జేసినచో దాతకు నష్టము కల్గుననుటకు సందియ మెంతమాత్రము లేదు.

[1*]**శుభే దివసనక్షత్రే నిర్యాతో జగతీపతిః,**
తతో వసిష్ఠప్రముఖా స్సర్వేవ ద్విజోత్తమాః
ఋష్యశృంగం పురస్కృత్య యజ్ఞకర్మారంభం స్తదా. 17-18

---

2 *అత్ర శ్రద్ధా పురస్సరమేవ దానం కర్తవ్యం అశ్రద్ధయా దానం నిష్ఫలమిత్యుక్తం తథా చ శ్రుతిః" శ్రద్ధయా దేయం ఇతి -భగవద్గీతాయామపి" అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తంకృతం చ యత్. అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ|| ఇతి

2 *ఈ శ్లోకమునందు శ్రద్ధాపూర్వకముగ దానముఁజేయవలయుననియుఁ నశ్రద్ధచే దానముఁజేయుట నిష్ఫలమనియుఁ జెప్పబడినది. శ్రద్ధచే నీయవలయునని శ్రుతియును జెప్పెను. భగవద్గీతయందును అశ్రద్ధచే హోమముచేసినను, దానము చేసినను, తపస్సు చేసినను, అదియంతయు వ్యర్థమగుననియు, ఇహమునకు గాని పరమునకుఁగాని యుపయోగించదనియు కృష్ణుఁడర్జునునితోఁ జెప్పెను.

1*అత్ర యజ్ఞాదికం కర్మ బ్రాహ్మణ పురస్సరం కర్తవ్యం. అయం ధర్మః సర్వేషాం సాధారణః రాజ్ఞాం తు విశిష్య బ్రహ్మముఖత్వం సర్వత్రాతిశయదాయకం. తథా చ శ్రుతిః "తస్మా ద్రాజన్యో బ్రాహ్మణవా నిత్యాది=గౌతమశ్చ, బ్రాహ్మణ్యం పురోదధీత. ఇతి=మహాభారతే ఆదిపర్వణి"పురోహితమతే తిషేద్య ఇచ్ఛే ద్భూతి మాత్మనః||ఇతి. అరణ్యకే యుధిష్ఠిర దాల్భ్యసంవాదే ఽపి" కుంజరస్యేవసం గ్రామే పరిగృహ్యాంకుశగ్రహమ్. బ్రాహ్మణై ర్విప్రహీనస్య క్షత్రస్య క్షీయతే బలమ్||ఇతి.

[1*] అనంతరము శుభనక్షత్రయుక్త దినమునందు దశరథుఁడు, యజ్ఞవాటికకు బయలుదేరెను. అతని వెంట వసిష్ఠుడు మొదలగు బ్రాహ్మణు లందఱు యజ్ఞవాటికకుఁ జేరిరి. అప్పుడు ఋష్యశృంగుని ముందిడుకొని యజ్ఞము నారంభించిరి.

అథ సంవత్సరే పూర్ణే తస్మి న్ప్రాప్తే తురంగమే,
సరయ్వాశ్చోత్తరే తీరే రాజ్ఞో యజ్ఞోఽభ్యవర్తత. 19

సంవత్సరము పూర్తియగుచుండ యాగాశ్వము తిరిగి వచ్చెను. సరయూనదియొక్క యుత్తరతీరమునందు దశరథుని యజ్ఞము ప్రారంభమయ్యెను.

ఋష్యశృంగం పురస్కృత్య కర్మ చక్రుర్ద్విజర్షభాః,
[2*]నచాహుత మభూత్తత్ర స్ఖలితం వాపి కించన
దృశ్యతే బ్రహ్మవత్సర్వం క్షేమయుక్తం చ చక్రిరే. 20 1/2

[2*] బ్రాహ్మణోత్తములు ఋష్యశృంగునిఁ బురస్కరించుకొని యాగమును జేయించుచుండిరి. ఆ యజ్ఞమునందు విధి నతిక్రమించి హోమముకాని తొట్రుపాటుగాని కొంచెమైనను లేకుండెను. బ్రాహ్మణులు హోమాదికమును విధ్యుక్తముగాను, యజమానికి క్షేమము కలుగునట్లుగాను జేసిరి

1*యజ్ఞాదికర్మలు బ్రాహ్మణ పురస్సరముగఁ జేయవలెననెడి విషయము పైవాక్యములచే స్పష్టమగుచున్నది. ఈ ధర్మ మందఱకు సాధారణమైనను రాజులకు విశేషించి బ్రహ్మముఖత్వము, అతిశయ విధాయకమని చెప్పనొప్పును. అటులనే శ్రుతియుఁ జెప్పుచున్నది. రాజు బ్రాహ్మణపురస్సరముగ ఁజేయవలయునని గౌతముడును, "బ్రాహ్మణుని ముందిడుకొని కర్మ నారంభింపవలయును" అని చెప్పియుండెను. మహాభారతమున ఆదిపర్వమున"ఐశ్వర్యమును గోరు రాజు, పురోహితుని మతము ననుసరించి యుండవలయునని చెప్పెను. భారతమున అరణ్యపర్వమును యుధిష్ఠిరదాల్భ్యసంవాదమున నిటులనే చెప్పఁబడినది. (ఏమన) యుద్ధభూమియందు మదపుటేనుగున కంకుశ మవసర మయినట్లు రాజునకు బ్రాహ్మణులట్లవసర మనియును, బ్రాహ్మణరహితుఁడగు క్షత్రియునకును బలము క్షీణించుననియుఁ జెప్పఁబడినది.

2* అనేన యజ్ఞకర్మణి విహితే కాలే యథావిధ్యనుష్ఠానకుశలై రభిజ్ఞై రాస్తికైః ఋత్విగ్భి రన్యూనాతిరేకేణ అనుష్ఠాతవ్యమితి సూచితమ్.

2* పైవాక్యముచేతను యజ్ఞకర్మమందు విహితకాలమున యథావిధిగా ననుష్ఠించుటయందు నిపుణులును, ఆస్తికులును, విధానమును బాగుగ ఁదెలిసినవారు నగు ఋత్విజులు తక్కువ యెక్కువ లేకుండగ కర్మను జేయింపవలయునని ధర్మము సూచితము.

1* న తేష్వహస్సు శ్రాంతో వా క్షుధితో వాపి దృశ్యతే,
అన్నపానైః స్సువిహితాః తస్మి న్యజ్ఞే మహాత్మనః. 21½

1* ఆ యాగ దినములయందు చూచుటకు వచ్చినవారలలో శ్రమను జెందిన వాఁడు కాని, క్షుద్బాధ నొందినవాఁడు కాని యొక్కడైన లేఁడు. దశరథుని యజ్ఞమున జనులందఱు అన్నపానాదులచే సంతుష్టినిఁ బొందిరి.

అన్నం హి విధివ త్స్వాదు ప్రశంసంతి మహాత్మనః,
అహో తృప్తాస్మ భద్రంత ఇతి శుశ్రావ రాఘవః. 22 ½

ఆ యజ్ఞమునందు మహాత్ములగువార లందఱును భక్ష్య భోజ్యాదులతోఁగూడిన యన్నదానముఁ గొనియాడు చుండిరి. తృప్తినొందితిమి. దశరథునకు శుభము కలుగుఁగాత యనెడి కేకలను దశరథుఁడు వినుచుండెను.

2* కర్మాంతరే తదా విప్రా హేతువాదా న్బహూనపి,
ప్రాహు స్సువాగ్మినో ధీరాః పరస్పరజిగీషయాః. 23½

2* మంచి వక్తలును, ధీరులునగు బ్రాహ్మణు లొకరి నొకరు జయింపవలయుననెడి కోరికచే, నవకాశము కలిగినపుడు సహేతుకముగ శాస్త్రార్థములను జేసిరి.

2* అథ ఋత్విక్తస్య వపాం శ్రపయామాస శాస్త్రతః,

1* అనేన అవిశేషేణాగతాః సర్వే బ్రాహ్మణాః మృష్టాన్నదానేన తోషణీయా ఇతి సూచితమ్

1* పై వాక్యముచేఁగర్మకాలమునందు సామాన్యముగా వచ్చిన బ్రాహ్మణు లందఱకు మృష్టాన్నాదులచే సంతోషమును చేయవలయుననెడి ధర్మము సూచింపబడినది.

---

2 * అనేన దిదృక్షుభిః సదసో బహిరాసీనైః ప్రయోగావిరోధేన అంతరాలకాలే స్వస్వవిద్యాతిశయ ప్రఖ్యాపనాయవాదకుశలై ర్భవితవ్యం న తు కర్మకాలే ఇతి సూచితమ్. తథా చ భారతే సభాపర్వణి కర్మాంతర సమాయత్తా జజల్పురమితౌజసః, ఇదమేవ నచాప్యేవ మేవమేవ న చాన్యథా. ఇతి

2 * పైనఁజెప్పిన వాక్యముచే, యాగమును జూచుటకై వచ్చి సభకు వెలుపల గూర్చుండిన పండితులు, యాగప్రయోగమునకు విరోధము కలుగకుండునట్లు, అవకాశము గలిగినప్పుడు తమవిద్యాకౌశలమును జూపవలయునేకాని, కర్మకాలమునందు వాదములను జేయఁగూడదను ధర్మము సూచింపఁబడినది. ఇవ్విధముననే భారతమున సభాపర్వమునఁ జెప్పబడినది. (ఏమన) గొప్ప తేజస్సుగల బ్రాహ్మణులు ధర్మరాజు యాగము చేయుకాలమున మధ్యమధ్య యందవకాశము కలిగినపుడు, ఇది యివ్విధముగానే యుండవలయు ననియు, నిది యివ్విధముగ నుండఁగూడదనియు, నిదియింతే యనియు, నిది మరియొకవిధమున నివ్విధముగ శాస్త్రార్థములను జేసిరి. (అని)

ధూమగంధం వపాయాస్తు జిఘ్రతిస్మ నరాధిపః,
యథాకాలం యథాన్యాయం నిర్ణుదన్పాపమాత్మనః. 24-25

2* అనంతరము దశరథుఁడు యాగపశువుయొక్క వపను దీసి శాస్త్రోక్తముగ నగ్నిసంస్కారము జేసి దాని ధూమగంధమును పాపక్షయమునకై యథావిధిగ నాఘ్రాణించెను.

క్రతుం సమాప్య తు తదా న్యాయతః పురుషర్షభః,
ఋత్విగ్భ్యోఽపి దదౌ రాజా ధరాం తాం క్రతువర్ధనః. 26

దశరథమహారాజు యథావిధిగ క్రతువును సమాప్తిచేసి యాగ సమృద్ధికై ఋత్విజులకు ఁదన భూమినంతయు నిచ్చెను.

ఋత్విజః :
న భూమ్యా కార్య మస్మాకం న హి శక్తాస్స్మపాలనే,
నిష్క్రయం కించి దేవేహ ప్రయచ్ఛ తు భవాన్నృప. 27

ఋత్విక్కు లిట్లు చెప్పిరి. ఓ దశరథమహారాజా! భూమితో మాకు బ్రయోజనము లేదు. భూమిని పరిపాలించుటకు మే మశక్తులము కాన నీవు భూమికి బదులుగా కొంచెము ద్రవ్యము నిచ్చెదవుగాక.

***గవాం శతసహస్రాణి దశ తేభ్యో దదౌ నృపః,**
దశకోటీస్సువర్ణస్య రజతస్య చతుర్గుణమ్. 28

2*అనేవ అశ్వవపాగంధాఘ్రాణస్య సమస్త పాపనివర్తకత్వ ప్రతిపాదనేనాంగినోఽశ్వమేధస్య ఫలాతిశయస్సూచితః. తథాచ మహాభారతేఽపి ధూమగంధాఘ్రాణం పావనముక్తం "తం వపాధూమగంధం తు ధర్మరాజస్సహానుజైః ఉపజిఘ్రుర్యథాశాస్త్రం సర్వపాపహం తదా," ఇతి॥

2*పై వాక్యముచే యాగీయాశ్వముయొక్క వపాధూమగంధము నాఘ్రాణించుట సమస్త పాపములను బోగొట్టునని చెప్పుటచే నంగియగు నశ్వమేధమునకు ఫలాధిక్యము చూపబడినది. అవ్విధముననే భారతమునందును, వపాధూమగంధము నాఘ్రాణించుట, పాపహరమని చెప్పబడినది. (ఏమన) ధర్మరాజు తమ్ములతో గూడ సర్వపాపహరమగు వపాధూమగంధము నాఘ్రాణించె నని."

---

* అనేన యజమానేన దక్షిణాకాలే విహితం పృథ్వ్యాదికం దేయమేన. ఋత్విగ్భిరపి భోగ్యమపి తద్రక్షణా శక్త్యా విష్క్రీయ నిష్క్రయో గ్రాహ్య ఇతి సూచితః. తథా అవిక్రేయ మపి గవాశ్వాదికం దక్షిణాద్రవ్యం వినిమయేన గ్రాహ్యమితి సూచితమ్.

*దశరథుఁ డప్పుడు భూమికి బదులుగా లక్షగోవులను, పదికోట్లసువర్ణ నాణెములను, నలుబదికోట్ల రూప్యములను ఋత్విజుల కిచ్చెను.

**తస్యాశిషోఽథ వివిధా బ్రాహ్మణై స్సముదీరితాః,
ఉదారస్య నృవీరస్య ధరణ్యాం ప్రణతస్య చ. 29

* ఉదారుఁడగు దశరథమహారాజు యాగాంతమునందు బ్రాహ్మణులకు నమస్కారమును జేసి వారియాశీర్వాదములను బొందెను.

[1]తతోఽబ్రవీ దృష్యశృంగం రాజా దశరథ స్తదా,
కులస్య వర్ధనం తంతుం కర్తుమర్హసి సువ్రత! 30

అనంతరము దశరథుఁడు ఋష్యశృంగునితో నివ్విధముగఁ బలికెను. ఓ ఋష్యశృంగమహర్షీ! వంశాభివృద్ధికరమగు సంతానతంతువును నాకుఁ గలుగఁ జేయుదువు గాక యని (పలికెను.)

తథేతి చ స రాజాన మువాచ ద్విజసత్తమః,
భవిష్యంతి సుతా రాజం శ్చత్వార స్తే కులోద్వహాః. 31

ఋష్యశృంగుఁడు నట్లేయని దశరథునితోఁ గ్రిందివిధముగాఁ జెప్పెను. ఓ రాజా! నీకు వంశోద్ధారకులగు నల్వురు కుమారులు కలుగఁగలరు.

---

* పై వాక్యముచే యజమానుఁడు దక్షిణలిచ్చు కాలమున శాస్త్రవిహితముగ భూమిని ఋత్విజులకు దానము చేయవలయుననియు, ఋత్విజులద్దాని ననుభవింపవలయుననియు, భూమిని రక్షించుట కసమర్థులైనచో దానిని మార్చి కొంత ధనమును గ్రహింపవలయు ననెడి ధర్మము సూచింపఁబడినది. అవ్విధముననే గోవులు మొదలగువానిని దక్షిణగా నిచ్చినపుడును వాని నమ్మఁగూడనప్పటికి వినిమయముచే కొంత ద్రవ్యమును గ్రహింపవలయు ననెడి ధర్మమును సూచింపఁబడినది.

**అనేన యజ్ఞాన్తే బ్రాహ్మణా న్నమస్కృత్య తేభ్యో యజ్ఞ సమృద్ధ్యై ఆశిషో గ్రాహ్యా ఇతి సూచితం

* పై వాక్యముచే యజమానుడు యాగాంతమునందు బ్రాహ్మణులకు నమస్కరించి యజ్ఞసమృద్ధికొఱకు బ్రాహ్మణాశీర్వాదములను బొందవలయుననెడి ధర్మము సూచింపబడినది.

---

1. వా|| రా||

ఇష్టిం తేఽహం కరిష్యామి పుత్రీయాం పుత్రకారణాత్,
అథర్వశిరసి ప్రోక్తై ర్మంత్రై స్సిద్ధాం విధానతః. 32

ఓ రాజా! నీకుఁ బుత్త్రులు కలుగుటకు యథావిధిగ బుత్త్రకామేష్టిని నథర్వణ వేదోక్తములగు మంత్రములచేఁ జేయించెద ననెను.

తతః ప్రాక్రమదిష్టిం తాం రాజా దశరథోఽనఘః. 32½

అనంతరము పుత్త్రార్థమై దశరథుఁడు పుత్త్రేష్టినిఁ జేయనారంభించెను.

తదా మహీ రావణముఖ్యరక్షో
భారం తు వోఢుం బహుధాఽప్యశక్తా,
ధృత్వాచ గోరూప మలం రుదంతీ
సమాససా దాబ్జభువం సురేశమ్. 33 ½

ఆ సమయమున భూదేవియు రావణుఁడు మొదలగు దుష్టరాక్షసుల భారమును వహించుట కశక్తురాలై గోరూపమును ధరించి రోదనము చేయుచు బ్రహ్మయొద్ద కేగెను.

బ్రహ్మాఽపి తాం సమాశ్వాస్య జగాద వచనం తదా,
ఉదంత స్తవ విజ్ఞాతః మయా ధ్యానేన చాచలే. 34½

బ్రహ్మయు నాభూదేవి నోదార్చి యివ్విధముగఁ బలికెను. ఓ భూదేవి! నేను యోగశక్తిచే నీ వృత్తాంతమును దెలిసికొంటిని.

కిం కుర్యాం రావణో దేవి మయా హంతుం న శక్యతే,
వక్ష్యామి వృత్తం ప్రాచీనం రావణస్యాచలే శృణు. 35½

ఓ దేవి! నేనేమి చేయుదును? రావణుని జయించుటకు నాకు శక్తి చాలదు. వాని పూర్వవృత్తాంతమును జెప్పెదను వినుము.

మహతా తపసారాధ్య రావణ శ్శంకరం పురా,
తస్మాద్వరాన్దుర్లభాంస్తు లబ్ధ్వా తిష్ఠతి దుర్జయః. 36½

పూర్వము రావణుఁడు శంకరుని గొప్ప తపస్సుచే సంతోషపఱచి, వానివలన నితరులకుఁ బొందశక్యముకాని వరములను బొంది యితరులకు జయింప నలవిగాకున్నాఁడు.

మత్తోఽ పి మానుషాదేకా దన్యేభ్యోఽవధ్యతావరమ్,
ప్రాప్తవా న్రావణ స్తేన జితా శ్శక్రాదయ స్తతః. 37½

నా వలనఁగూడ మనుష్యేతరములగు సమస్తభూతములవలన మృతిలేకుండగ వరములను బొందియున్నాడు. ఆకారణమున నతఁడు దేవేంద్రాదుల నందఱను జయింపఁగల్గెను.

మాలాకారో మహేంద్రశ్చ వరుణః పురసేచకః,
సంమార్జకో జగత్ప్రాణః రావణేన కృతో భువి. 38½

రావణుఁడు దేవేంద్రుని పుష్పమాలికలను గ్రుచ్చియిచ్చు వానినిగను వరుణదేవుని తనపురమును జలముచేతఁ దడుపువానినిగాను, వాయుదేవుని తన పట్టణ మూడ్చువానినిగాను జేసెను.

తస్మాన్మే రావణం జేతుం శక్తి ర్నాస్తి వసుంధరే,
తద్వ్రజేమ శివస్యాద్య సమీపం సత్వరం వయమ్. 39½

ఆ కారణమువలన రావణుని జయించుటకు శక్తి చాలదు. ఇదియును గాక సృష్టిచేయు పనియే నాదియై యున్నది. లయమును చేయుపని శివునిదై యున్నది. కాన వానిసమీపమునకు మనము వెళ్ళుద మనియె.

ఇత్యుక్త్వా తాం సమానీయ త్రిదశైస్సమ మాత్మభూః,
కైలాసమచిరేణాగా త్ప్రమథాది గణైర్వృతమ్. 40½

ఇవ్విధముగ బ్రహ్మదేవుఁడు చెప్పి భూదేవిని దీసికొని దేవతలతో గూడ ప్రమథగణసేవితమగు కైలాసమునకు శీఘ్రముగ వెళ్ళెను.

వేదవాగ్భిశ్శివం దధ్యు ర్బ్రహ్మాద్యా స్త్రిదివౌకసః,
నమో భవాయ శర్వాయ నీలగ్రీవాయ తే నమః,
నమః స్థూలాయ సూక్ష్మాయ బహురూపాయ తే నమః. 41-42

బ్రహ్మాదిదేవతలు వేదవాక్కులచే శివుని స్తుతించిరి. నీలగ్రీవ! భవా! స్థూలరూపుఁడవు, సూక్ష్మరూపుడవు, బహురూపుఁడవగు నీకు నమస్కారము.

ఇతి సర్వముఖేనోక్తాం వాణీ మాకర్ణ్య శంకరః
ప్రోవాచ నందినం దేవా నానయేతి మమాంతికమ్. 43

ఇవ్విధముగ దేవత లందఱిచేఁ జేయఁబడిన స్తోత్రమును శంకరుఁడు విని యాదేవతలను తనయొద్దకుఁ దీసికొనిరమ్మని నందీశ్వరునిఁ బంపెను.

ఏతస్మిన్నంతరే దేవాః ఆహూతానందినా ధ్రువమ్,
ప్రవిశ్యాంతఃపురే దేవం దదృశు ర్విస్మితేక్షణాః. 44

ఈ సమయమున దేవతలందఱును నందీశ్వరుఁ డాహ్వానింపగా వారు శంకరుని యంతఃపురము ప్రవేశించి శంకరునిఁజూచి విస్మయ మందిరి.

బ్రహ్మా ఽఽగత్య దదర్శాథ శంకరం లోకశంకరమ్,
ప్రణిపత్యాగ్రతః స్థిత్వా సహ దేవైః పితామహః,
ఉవాచ దేవ దేవేశం పశ్యావస్థాం దివౌకసామ్,
దుష్టదైత్యవధోద్యోగం త్వం విధేహి మహాప్రభో. 45-46

అనంతరము బ్రహ్మదేవుడు లోకసుఖంకరుఁడగు శంకరునిజూచి నమస్కరించి దేవతలతోఁగూడ శంకరునిముందు నిలిచి యివ్విధముగఁ బలికెను.

అహా!ప్రభో!శంకరా! దుష్టరాక్షసుఁడగు రావణుని సంహారమునకు దగినప్రయత్నమును జేయుమని బ్రహ్మాదిదేవతలు ప్రార్థించిరి.

తదా శంభూ రువాచేదం వచనం తా న్దివౌకసః,
భవదాగమవృత్తాంతః జ్ఞాత ఏవ మయా ఽధునా. 47

అప్పుడు శంకరుఁడు దేవతలతో నివ్విధముగఁ బలికెను. ఓ దేవతలారా! మీరువచ్చిన వృత్తాంతము నాకుఁ దెలిసినది.

వరప్రదో ఽహం తు రావణస్య పితామహా!
విషవృక్షో ఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తు మసాంప్రతమ్. 48

ఓ పితామహా! నేను పూర్వమున రావణునకు వరముల నిచ్చి యుంటిని. వరప్రదుఁడనగు నేనెట్లువాని సంహారమునకుఁబ్రయత్నింతును? విషవృక్షమునైనను జేతులతోఁ బెంచి ఛేదించుట యుక్తము కాదుగదా!

తస్మాద్విష్ణుసమీపంతు యూయం గచ్ఛత సత్వరమ్,
లోకరక్షావహః కుర్యాత్కార్యం వ స్సఫలం హరిః. 49

ఆ కారణమువలన మీరలు శీఘ్రముగా విష్ణుసమీపమునకు వెళ్ళుఁడు. లోకములను రక్షించుభారమును వహించు శ్రీహరి మీకార్యమును సఫలమునుఁ జేయును.

*ఏతస్మిన్నంతరే నందీవచనం ప్రాహ తా న్సునః,
ఏకదా రావణో మౌర్ఖ్యాత్కప్యాస్యం మాం శశాప సః. 50

ఈ సమయమున నందీశ్వరుఁడు దేవతలనుగూర్చి యివ్విధముగఁ బలికెను. ఓ దేవతలారా! పూర్వమునం దొక్కప్పుడు రావణుఁడు మూర్ఖత్వముతో నన్ను వానరముఖునిగా శపించెను.

శప్తోఽభవ న్మయా సద్యః రావణోఽపి భయావహమ్,
వానరాంస్తు పురస్కృత్య నరస్త్వాం హంతు సత్వరమ్. 51

---

*రావణ స్తు పురా నందినే కిమర్థం శాపం దత్తవా నితిచే దత్రోచ్యతే. ఏకదా దశాననే పుష్పక మారుహ్య సంచార్య చ దేవలోకా న్కైలాసోర్ధ్వ భాగా ద్విమానేనాగచ్ఛతి సతి తదా శంకరశ్చ కైలాసే తపశ్చరతిస్మ తదా నందీశ్వర శ్శంకరస్యోర్ధ్వ భాగా దాగచ్ఛంతం విమానం దృష్ట్వా స్వమాహాత్మ్యేన తం తత్రైవ స్థాపయామాస. రావణేన సర్వథా కృతేఽపి యత్నేన చచాల. తదా దశానన స్తస్మాదవరుహ్య నందీశ సన్నిధి మాగత్య స్వవిమానం తేనైవ నిరోధిత మితి జ్ఞాత్వా వానరాస్యో భవేతి తం శశాప-తదా నందీశోఽపి వానరానేవ పురస్కృత్య నర స్త్వాం హన్యాదితి రావణం శశాపేతి కథాత్రానుసంధేయా.

*రావణుఁడు నందీశ్వరునకుఁబూర్వము శాపమేల యిచ్చెననఁగా, నొకప్పుడు రావణుఁడు విమానారూఢుడై దేవలోకములందు సంచరించి తనపట్టణమునకు వచ్చునెడఁగైలాసపర్వతము మీద తపముఁజేయుచున్న శంకరుని పైభాగముగఁ దనవిమానము వచ్చుచున్న కారణముచే నందీశ్వరుఁడు రావణుని విమానమును దనమహిమచే నిలిపివేసెను. రావణుఁడెంత ప్రయత్నించినను విమానము కదలనందునఁగ్రిందిభాగమునకు దిగివచ్చి నందిచే విమానము నిరోధింపఁబడినదని తెలిసికొని నందిని వానరముఖునిగా శపింపఁగా నందీశ్వరుఁడు తిరిగి శాపమును రావణున కిచ్చెను. (ఏమన)ఓ రావణుఁడా! ఒకనరుడు వానరులనుఁ బురస్కరించుకొని నిన్ను సమూలముగా నశింపఁజేయుఁగాక"యని.

అప్పుడు నేనుగూడ రావణుని భయంకరముగ శపించితిని. (ఏమన) ఓ రావణా! శీఘ్రకాలములోనే యొక నరుఁడు వానరులను బురస్కరించుకొని నిన్ను సంహరించుఁగాక యని.

తస్మాల్లోకావనే దీక్షావహం శ్రీహరి మద్య వై,
గత్వా యూయం ప్రార్థయధ్వం కార్యం వ స్సఫలం భవేత్. 52

ఆ కారణమువలన లోకరక్షణమునకు దీక్షవహించిన శ్రీహరినిగూర్చి యిప్పుడు మీరలు వెళ్ళి ప్రార్థించిన, మీ కార్యము సఫల మగుననియెను.

ఇత్యుక్తా శ్శివనందిభ్యాం బ్రహ్మాద్యా దేవతా స్తదా,
క్షీరాబ్ధినికటం గత్వా స్తువంతిస్మ జనార్దనమ్. 53

ఇవ్విధముగ శివుఁడును నందీశ్వరుఁడును చెప్పఁగా బ్రహ్మాదిదేవతలు పాలసముద్రసమీపమున కేగి జనార్దనుని క్రింది విధముగ స్తవము చేసిరి.

జయ మాధవ దేవేశ జయ భక్తజనార్తిహన్,
కృపాం కురు మహాదేవ విలోకయ స్వసేవకాన్. 54

సర్వదేవాధీశుఁడవగు మాధవా! నీకు జయము కలుగుఁగాక, భక్తజనుల బాధలను నివారించు నీకు జయము కలుగుఁగాక. ఓ మహాదేవా! నీ సేవకులగు మమ్ములను గృపారసముతోఁ జూడుము.

వీరదుర్ధర్ష వర్మా చ క్రూరకర్మా దశాననః,
సర్వాన్నో బాధతే నిత్యం కింపున ర్మానుషాన్ప్రతి. 55

వీరుల కజేయుఁడును క్రూరకృత్యములు కలవాఁడు నగు రావణుఁడు మమ్ములను బాధించుచుండెను. మనుష్యుల సంగతి చెప్పునది యేమి?

సోఽయం బిడౌజసం కర్తుం నిస్తేజస మలం భవేత్,
తనూనపాతం చ తదాఽనూనపాతం కరిష్యతి. 56

ఆ యీ రావణుఁడు దేవేంద్రునిఁ దేజోహీనునిగాఁజేయ సమర్థుఁడగును అగ్నిహోత్రుని మిక్కిలి పతనముకలవానినిగాఁ జేయఁగలఁడు.

తదగ్రే సమవర్తి స్యాచ్చమవర్తి మహాప్రభో,
తదంతికే ప్రచేతాశ్చ విచేతాస్తు భవిష్యతి. 57

ఆ రావణునిముందు నిలుచుటకు యముఁడును శ్రమఁజెందును. వాని యెదుట వరుణుఁడు చైతన్యము లేనివాఁడై యుండును.

జగత్ప్రాణో గళత్ప్రాణః ధనేశో ఘనబాధితః,
రావణేన కృతో భూమ్యాం కారాస్థో తారకాపతిః. 58

వాయుదేవుఁడు రావణుని యెదుట కంఠగతప్రాణుఁడై యుండును. కుబేరుఁడు వానిచే బాధింపఁబడియున్నాడు. సూర్యుఁడు వానిముందు తేజస్సు తగ్గియున్నాడు. చంద్రుఁడు కారాగృహమున బంధింపఁబడినాడు.

ఏవం న బాధయత్యద్య సర్వావాస్మాన్దివౌకసః,
కిం పునర్మానుషాన్దేవ రక్షాస్మాన్ఛరణాగతాన్. 59

ఇవ్విధముగ మమ్ములం నందఱను రావణుఁడు బాధించుచున్నాడు దేవతల స్థితి యిట్లుండ మనుష్యులసంగతి చెప్పునదియేమి? కాన శరణాగతులగు మమ్ములను రక్షింపుము.

ఇతి దేవవచ శ్శ్రుత్వా పరిచింత్య హరి స్తదా,
జగాద దుఃఖశమనం వచనం త్రిదివౌకసః. 60

ఈ ప్రకారము దేవతలు చెప్పఁగా శ్రీహరి యాలోచించి యప్పుడు దేవతలనుగూర్చి దుఃఖోపశమనమగు వాక్యమును బలికెను.

భో బ్రహ్మాదిసురాస్సర్వే యూయం శృణుత మద్వచః,
జానే దశగ్రీవభయం భవతాం సముపస్థితమ్. 61

ఓ బ్రహ్మాదిదేవతలారా! మీరలందఱు నావాక్యమును వినుఁడు. మీ కందఱకు రావణుని వలన భయము సంప్రాప్తమైనదని నేనెఱుంగుదును.

విజ్ఞాపితోఽహం సమయే భవంత స్తద్వధం ప్రతి
ధృత్వాఽవతార మద్యైవ హనిష్యే తం సురోత్తమాః. 62

ఓ బ్రహ్మాదిదేవతలారా!మీరలు మంచిసమయములో రావణవధ విషయమై నాకు విన్నవించితిరి. ఇప్పుడే నే నవతరించి వాని వధోపాయ మాలోచించెదను.

పురీ త్వయోధ్యా సున్నపైః పాలితా సూర్యవంశజైః,
విరాజతే భూమితలే కృతయాగాదిసత్క్రియైః. 63

ఓ దేవతలారా! యాగాదులను బాగుగాఁ జేసిన సూర్యవంశీయులగు రాజులచేఁ బరిపాలింపబడిన యయోధ్యయను పట్టణము భూమియందొప్పు చున్నది.

తస్యాం దశరథో రాజా నిరపత్య శ్శ్రియాన్వితః,
యజత్యద్య సుతార్థం వై పాలయ న్ధర్మతః ప్రజాః. 64½

ఆ పట్టణమునందు దశరథమహారాజు తన ప్రజలను ధర్మముగఁ బాలించుచు మహాధైర్యవంతుఁడై సంతానార్థమై యిప్పుడు యాగము చేయుచున్నాడు.

***పూర్వం తు తపసా తేన తోషితోఽహం సుతార్థినా,**
తస్య పత్నీషు తిసృషు చతుర్ధా ప్రభవామ్యహమ్. 65½

పూర్వమునందు గశ్యపుఁడు పుత్రార్థియై నన్నుగూర్చి తపస్సుచేసి సంతోషపెట్టిన హేతువుచేతను నతఁడే యిపుడు దశరథుఁడుఁగా నవతరించిన హేతువుచేతను తన భార్యలగు కౌసల్యాసుమిత్రా కైకేయిల ముగ్వురియందును, నేను నాలుగువిధములుగా జన్మింపఁగలను.

భయం త్యజత భద్రం వో హితార్థం యుధి రావణమ్,
సపుత్రపౌత్రం సామాత్యం సమిత్ర జ్ఞాతిబాంధవమ్
హత్వా క్రూరం దురాత్మానం దేవర్షీణాం భయావహమ్,
దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని చ
వత్స్యామి మానుషే లోకే పాలయ న్పృథివీమిమామ్. 66-68

---

*పూర్వమితి-కశ్యప ప్రజాపతిః సుతార్థం శ్రీహరిం ప్రతి తపస్తేపే. తదా శ్రీహరి రపరోక్షీ భూయ వరం వృణ్వీతి కశ్యప మవోచత్. త్రిషుజన్మసు మమపుత్రో భవేత్యుక్తే హరిరపి తథేత్యంగీచకార. స్వవరానుసారేణ కశ్యపస్య పురా వామనరూపేణాజని. తస్య కశ్యపస్య దశరథత్వే నాద్య జాతత్వాత్ పునశ్చ స్వవరానుసారేణ తస్యపుత్ర త్వేనావతరితు ముద్యుక్త ఇత్యూహ్యం.

*పూర్వము కశ్యప ప్రజాపతి పుత్రార్థియై శ్రీహరినిగూర్చి తపస్సు చేయఁగా శ్రీహరి ప్రత్యక్షమై వరమును గోరుకొనుమనగాఁ గశ్యపుడిట్లు వరమును కోరెను. ఓ శ్రీహరి!నీవు నాకు మూడు జన్మలయందు పుత్త్రుడవుగా పుట్టుమని కోరఁగా శ్రీహరియు నట్లేయని వరమిచ్చెను. తన వరానుసారముగాఁ గశ్యపునకు మొదట వామనుఁడుగా బుట్టెను. ఆ కశ్యపుఁడే దశరథుఁడుగా బుట్టినందున తన వరానుసారముగా కశ్యపాంశజుఁడగు దశరథునకు బుత్త్రుడుగా బుట్టుటకు శ్రీహరి యుద్యుక్తుఁ డయ్యెనని యూహింపనగు.

ఓ దేవతలారా! మీరలు భయమును వదలుఁడు. మీకు శుభము కలుగుఁగాక! మీహితముకొఱకు పుత్త్రపౌత్త్రజ్ఞాతిబంధు సహితముగా దురాత్ముఁడగు రావణుని యుద్ధములోఁజంపి పదునొకండు వేల సంవత్సరములు మనుష్యలోకమునందు భూమిని బరిపాలించుచు నుండగలను.

భవంతో ఒపి స్వకై రంశైరవతీర్య చరంత్వితః,
ఋక్షవానరరూపేణ సర్వత్ర పృథివీతలే.
ప్రాజాపత్యం వరం తత్ర ప్రేషయాద్య పితామహ,
కరోతి పుత్త్రకామేష్టిం రాజా దశరథో భువి. 69-70

మీరలు మీ మీయంశములతో వానరరూపములను ధరించి నాకు సహాయార్థమై భూమిపై సంచరించెదరు గాక.

ఓ పితామహా! భూలోకమున దశరథమహారాజు పుత్త్రకామేష్టి నిపుడు చేయుచున్నాఁడు. కాన నచ్చటికి ప్రాజాపత్యపురుషునిఁ బంపుము.

అన్య ద్వక్ష్యామి భో దేవాః లంకాయాం యోగినీగణైః,
గౌరీనివాసం కురుతే తత్పురీ పరిపాలినీ. 71

ఓ దేవతలారా! మఱియొక సంగతినిఁజెప్పెదను. లంకాపట్టణమున గౌరీదేవి తన పరిచారికలగు యోగినీగణములతోఁగూడి లంకాపురినిఁ బరిపాలించుచున్నది.

***సుప్రసన్నా యథా గౌరీ తథా కుర్వంతు వై గతాః,**
ఇత్యుక్త్వా భగవా న్సద్యస్త్వంతర్ధానం గతో హరిః. 72

గౌరీదేవి, యెవ్విధమున మీకుఁ బ్రసన్నురా లగునో యవ్విధముగఁ బ్రయత్నింపుఁడు. ఇవ్విధమునఁ జెప్పి భగవంతుఁడగు శ్రీహరి వెంటనే యంతర్ధానము నొందెను.

తతస్తే ఒపి సురాస్సర్వే పితామహ పురోగమాః,
గౌరీనికట మాగత్య తుష్టువు ర్లోకమాతరమ్. 73

అనంతరము బ్రహ్మమొదలగు దేవతలందఱు గౌరీదేవియొద్దకు వచ్చి యాలోకమాతయగు గౌరీదేవిని స్తోత్రము చేసిరి.

1 జై॥ దే॥ భా॥

మాతః పౌలస్త్యతనయో రావణో రాక్షసాధిపః,
త్వదనుగ్రహదర్పేణ బాధతే సకలం జగత్. 74

ఓ తల్లీ! విశ్రవబ్రహ్మకుమారుఁడును రాక్షసరాజునగు రావణుడుని యనుగ్రహముచేతను సమస్తజగత్తును బాధించుచున్నాడు.

కరోషి వసతిం తస్య పురే త్రిదశవందితే,
విశేషత స్త్వమేవాపి స్వయం లంకేశ్వరీ శివే
దేవి త్వమపి సాహాయ్యం కురు లోకహితాయ వై. 75

ఓ దేవవందితురాలా! నీవు రావణుని పట్టణమున నివాసముఁ జేయుచుంటివి. నీవె స్వయముగా లంకేశ్వరివి, ఓదేవీ! లోకహితార్థమై నీవు రావణసంహార విషయమై సహాయముఁ జేయుమని ప్రార్థించిరి.

[1]*గౌరీ :*

హరౌ మానుషతాం యాతే కమలాఽపి మదంశజా,
మానుషం దేహమాశ్రిత్య సంభవిష్యతి భూతలే. 76

గౌరీదేవి యిట్లు చెప్పఁదొడఁగెను. ఓ దేవతలారా! శ్రీహరి మానుషరూపముతో నవతరించుటతోడనే లక్ష్మియును నాయంశముతో మానుషదేహము నాశ్రయించి భూలోకమున జనింపఁగలదు.

తాం దృష్ట్వా చాతిలోభేన హరిష్యతి స దుర్మతిః,
త్యక్ష్యామి వై తదా లంకాం వినాశాయ దురాత్మనః,
శంభు ర్వానరరూపేణ భస్మసాత్తాం కరిష్యతి. 77-78

ఆ దుర్మార్గుఁడగు రావణుఁడు లోభముతో నామెను హరింపఁగలఁడు. అప్పుడు నే నాదురాత్ముని వినాశనమునకై లంకాపట్టణమును విడువఁగలను. నేను విడుచుటతోడనే శివాంశ సంభూతుఁడగు నొకవానరుఁడు లంకను భస్మముఁజేయును.

***అయం పూర్వానువాద ఇతోఽచిత్**

*ఈ పైకథ పూర్వానువాదమని తెలిసికొనఁదగు.

---

1 బ్రై॥ దే॥ భా॥

ఇత్యాఖ్యాతా మహాదేవ్యా తదాజ్ఞాం ప్రాప్య దేవతాః,
వసుంధరాం సాంత్వయిత్వా స్వంస్వం లోకం గతా స్తదా. 79

ఇవ్విధముగా గౌరీదేవి చెప్పఁగా దేవతలు తదాజ్ఞ నొంది భూదేవి నోదార్చి తమతమ లోకముల కేగిరి.

దేవాశ్చ సర్వే హరిరూపధారిణో
స్థితా స్సహాయార్థ మిత స్తతో హరేః,
మహాబలాః పర్వతవృక్షయోధినః
ప్రతీక్షమాణా భగవంత మీశ్వరమ్. 80

*అనంతరము సమస్తదేవతలు శ్రీహరిసహాయార్థమై వానరరూపములను ధరించి మహా బలపరాక్రమశాలురై పర్వతములయందు వృక్షములయందు సంచరించుచు భగవంతుని సహాయమునకు నిరీక్షించుచుండిరి.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే నవమస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున బాలకాండ ప్రథమభాగమున తొమ్మిదవసర్గ ముగిసెను.

దశమసర్గః - దశమసర్గ

బ్రహ్మాఽథ పాయసం దివ్యం కల్పయిత్వా సువర్ణకే,
పాత్రే నిధాయ దత్వాఽఽహ ప్రాజాపత్యాయ తం ప్రతి. 1

అనంతరము బ్రహ్మదేవుఁడు దివ్యమగు పాయసము గల్పించి సువర్ణపాత్రమునం దుంచి ప్రాజాపత్యపురుషున కిచ్చి యా పురుషునితో నిటులఁ బలికెను.

ప్రాజాపత్యనర! క్షిప్రం గత్వాఽయోధ్యాం పురీం ప్రతి,
పాయసం దేహి రాజ్ఞే త్వం తత్పత్నీగర్భదాయకమ్. 2

ఓ ప్రాజాపత్యపురుషుఁడా! శీఘ్రముగ నయోధ్యకేగి దశరథపత్నులకు గర్భధారణకరమగు నీపాయసమును దశరథున కిమ్ము.

ఇత్యుక్త్వా పాయసం పాత్రం తస్మై దత్వా పితామహః.
ప్రాజాపత్యం నరం తత్ర ప్రేషయామాస సత్వరమ్. 3

అని బ్రహ్మ ప్రాజాపత్య పురుషునితోఁ జెప్పి సువర్ణ పాయసపాత్ర నతని కిచ్చి యా పురుషుని శీఘ్రముగఁ బంపెను.

సాకేతే నృపపుత్రేష్టిసమాప్తి సమయే పునః,
ప్రాదుర్భూతో వీతిహోత్రా త్ప్రాజాపత్యనర స్తతః,
తప్తజాంబూనదమయీం పాత్రీం పుత్రీమివ ప్రియామ్
ప్రగృహ్య విపులాం దోర్భ్యాం సమీక్ష్య నృపమబ్రవీత్. 4-5

ఆ ప్రాజాపత్యపురుషుఁడు నయోధ్యాపురికేగి దశరథుని పుత్త్రకామేష్టి సమాప్తమగు సమయమున, నగ్నిహోత్రము నుండి ప్రాదుర్భవించిన మేలిమిబంగారపు పాయసపాత్రను ప్రియపుత్రికను వలె చేతులతో గ్రహించి దశరథునిగూర్చి యివ్విధముగఁ బలికెను.

ప్రాజాపత్యం నరం విద్ధి మా మిహాభ్యాగతం నృప,
ఇదం తు పాయసం దివ్యం పత్నీభ్యో దేహి సత్వరమ్. 6

ఓ దశరథా! నేను ప్రజాపతిచేఁ బంపఁబడిన పురుషుఁడను; దేవనిర్మితమైన పాయసమును శీఘ్రముగ నీ భార్యల కిమ్ము.

తాసు త్వం ప్రాప్స్యసే పుత్త్రా న్యదర్థం యజసే నృప,
తథేతి నృపతిః ప్రీతః ప్రతిజగ్రాహ తాం తదా. 7

ఓ రాజా! నీవు పుత్త్రకామేష్టిని జేసిన దానికి ఫలముగ నీభార్యలందు పుత్త్రులను బడయఁగలవు అని చెప్పగా నవ్విధముననే చేయుదు నని దశరథుఁడు సంతోషముతో ఁబాయసపాత్రను గ్రహించెను.

ప్రాజాపత్యనరశ్చాథ తత్త్రైవాంతరధీయత. 7½
ప్రాజాపత్యపురుషుఁడును నచ్చటనే యంతర్ధానము నొందెను.
అథ రాజా ప్రవిశ్యాంతః కౌసల్యా మిద మబ్రవీత్,
పాయసం ప్రతిగృహ్ణీష్వ పుత్రీయం త్విదమాత్మనః. 8

అనంతరము దశరథుఁ డంతఃపురమును బ్రవేశించి కౌసల్యతో నివ్విధముగఁ బలికెను. ఓ ప్రేయసి! పుత్త్రప్రదమైన యీ పాయసమును గ్రహింపు మనెను.

***కౌసల్యాయై నరపతిః పాయసార్ధం దదౌ తదా,**
అర్ధా దర్ధం దదౌ చాపి సుమిత్రాయై నరాధిపః,
కైకేయ్యై చావశిష్టార్ధం దదౌ పుత్రార్థకారణాత్. 9-10
ప్రదదౌ చావశిష్టార్ధం పాయసస్యామృతోపమమ్,
అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః. 11

*అప్పుడు దశరథమహారాజు సంతానార్థమై యా పాయసములో సగ భాగమును గౌసల్య కిచ్చెను. మిగిలిన సగములో సగమును సుమిత్ర కిచ్చెను. సుమిత్రకీయగా మిగిలిన సగభాగములో సగమునుఁ గైకేయి కొసగెను. పిదప సుమిత్రాదేవి, కైకేయికంటె నెక్కుడుగా దిన దగినదియని యాలోచించి తిరిగి యా కైకేయి కివ్వగా మిగిలిన పాయసభాగమును సుమిత్రాదేవి కిచ్చెను.

పాయస విభాగ విచారః

*కౌసల్యేతి-నరపతిః దశరథః కౌసల్యాయై (ప్రాయసార్ధం)పాయసస్యార్ధం దదౌ. అత్రార్ధ శబ్దః సమప్రవిభాగవాచీ. సుమిత్రాయై (అర్ధాదర్ధం) చతుర్భాగం దదౌ - అవశిష్టస్య చతుర్థాంశస్య అర్ధం. అష్టమాంశం. కైకేయ్యైదదౌ. పునరవశిష్టార్ధ మష్టమాంశం సుమిత్రాయై దదావితి పర్యవసితం - నన్వేతత్పాయస విభాగస్త్వితర పురాణ రామాయణాదీనాం విరుధ్యతే, కుత ఇతి చేదుచ్య తే. తత్త్వ సంగ్రహ రామాయణే దశరథం ప్రతి విష్ణోర్వచనే-తస్మాత్త్వ జనిష్యేహం మాం విభాజ్య చతుర్విధమిత్యుక్త్వా చతుర్ధా విభాగ ఏవ సూచితః. అపి చాగస్త్య రామాయణే, చతుర్థాంశస్తు

రామస్స్యాదిత్యుక్త్వా సర్వేషాం రామాదీనాం సదృశ భాగ ఏవ నిశ్చీయతే. కించ పాద్మే ఽపి, తథైవ వర్తతే. అపిచ స్కాందేఽపి. ఆత్మానం చతుర్థాభాగానితి దేవాన్ప్రతి హరే రుక్త్వా చ చతుర్ణాం సమానభాగత్వమేవ స్పష్టీభవతి. కించాధ్యాత్మరామాయణే ఽపి. కౌసల్యాయై స కైకేయ్యై అర్ధ మర్ధం ప్రయత్నతః. తతస్సుమిత్రా సంప్రాప్తా జగృధ్నుః పౌత్రికం చరుం. కౌసల్యా తు స్వభాగార్ధం దదౌ తస్యై ముదాన్వితా. కైకేయీ చ స్వభాగార్ధం దదౌ ప్రీతిసమన్వితా.

ఇత్యాదినా చ స్పష్టతయా సమానభాగత్వం ప్రతిపాదితం. అపి చ భోజకృత చంపూరామాయణే "కౌసల్యాయై ప్రథమ మదిశద్భూపతిః పాయసార్ధ" మిత్యాదినా సమానభాగతైవ ప్రతిపాదితా - ఏవం చ చతుర్ణాం రామాదీనాం పూర్వోక్త రీత్యా సమానాంశతా పర్యవసితా - నన్వేవం వాల్మీకినా పూర్వోక్త గ్రంథ విరోధేన కథం పాయసవిభాగః కృత ఇతి సమాగతే పూర్వపక్షే కేచి ద్వాల్మీకికృత పాయస విభాగ రూపశ్లోక త్రయస్యార్థ మిత్థం వర్ణయంతిస్మ. కౌసల్యాయై పాయసార్ధం (దదౌ) విభజితవా నిత్యర్థః. సుమిత్రాయై అర్ధాదర్ధం దదౌ. కౌసల్యాయై యదర్ధం విభక్తం తాస్మై దేవార్ధం దదా విత్యర్థః. కైకేయ్యై అవశిష్టార్ధం అవశిష్టే అర్ధేఅర్ధం చతుర్థాంశం దదావిత్యర్థః సుమిత్రాయై పునరవశిష్టార్థం అవశిష్టం చ తదర్ధంచ చతుర్థాంశం దదావితి -ఏతేన విష్ణో పుత్రత్వమాగచ్ఛ కృత్వాత్మానం చతుర్విధ మితి దేవోక్తిశ్చ సంగచ్ఛత ఇతి అపిచేత్తరత్ర లక్ష్మణశత్రుఘ్నౌ విష్ణోరర్ధ సమన్వితావితి కథనంచ" భరతః సాక్షా ద్విష్ణో శ్చతుర్భాగ ఇతి కథనం చ సంగచ్ఛత ఇత్యాహుః" తన్నసమంజసతయా భాతి-విష్ణోరర్ధ మిత్యుత్తరత్ర వక్ష్యమాణ గ్రంథాసంగతేః - చతుర్ణాం సమానభాగవత్వే సమానశక్తి ప్రతిపత్త్యాదిక మేవ స్థాతవ్యం న తథా వర్తతే. రామావతార ఇతి ప్రతీతిరివ ఇతరేషామపి తథా ప్రతీతే రభావా త్తస్మిన్భాగాధిక్యం వర్తత ఇత్యేవాంగీకర్తవ్యం.

నను పూర్వోక్త వాక్యానాం కావాగతిరితి చేత్ ప్రతికల్పం భవేద్రామ ఇత్యాది కాళి కాపురాణవచనేన, తేషు భేదః క్వచిత్క్వచిత్, ఇతీతరపురాణ వచనేన చ, తేషాం కల్పాంతరీయ త్వేన సమాధాతుం శక్యతే - నను తథాపి సాక్షాద్విష్ణో శ్చతుర్భాగ ఇత్యుత్తరగ్రంథవిరోధ ఇతిచేన్న. చతుర్భాగ ఇత్యత్ర విష్ణోరర్ధస్య రామాంశస్య చతుర్థభాగ ఇత్యర్థః వర్ణనీయః యద్వా చతుర్థస్యభాగః చతుర్భాగః అష్టమాంశ ఇత్యర్థః -అర్ధసమన్వితా విత్యత్ర అర్ధ శబ్దః ఏకదేశవాచీతివర్ణనే న కాపి క్షతిః.

. అపి చ వాల్మీకి రామాయణస్థ పాయసవిభాగ శ్లోకత్రయ సాధారణీభూత దదావిత్యేక జాతీయ పద స్యాతిక్లిష్టార్థ కల్పనే పాయస విభాగ విషయక విరోధ పరిహారేఽపి పాయసప్రదాన కర్తృత్వాంశే విరోధో దుష్పరిహార ఏవ కుతః అధ్యాత్మరామాయణే, కౌసల్యా కైకేయీద్వయస్యైవ దశరథః పాయసం దత్తవానితి. వాల్మీకిరామాయణే దశరథ ఏవ తిస్రూణాం పాయసం దత్తవా నితి విరోధోదుష్పరిహారేవ. దదావిత్యత్ర ణిజంతార్థకల్పనాపి న. భార్యాణామను రూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛవై, ఇతి తిస్రూణా మవిశేషేణ పాయసప్రదానస్య ప్రాజాపత్యపురుషవిహిత త్వాత్. అన్యథాకరణే ప్రాజాపత్యవచనోల్లంఘనదోషాపత్తిశ్చ స్యాదితి తస్మాద్యథాశ్రుత వాల్మీకి ప్రతిపాదిత పాయస విభాగ క్రమ ఏవ సమ్యగి త్యలం శాఖాచంక్రమణేన.

పాయసవిభాగవిచారము

*పైవాక్యముచే దశరథుఁడు భార్యలకు పాయసము నిచ్చుటలో కౌసల్యకు సగమును, సుమిత్రకు నాల్గవపాలును, కైకేయికి ఎనిమిదవపాలును, మిగిలిన యెనిమిదవపాలును తిరిగి సుమిత్రకు నిచ్చెనని పర్యవసానము తేలినది.

వ్యా॥ఈ పాయసవిభాగ మితర పురాణ రామాయణములకు విరుద్ధముగా నున్నదని కొందఱు శంకించెదరు. (ఎట్లు)తత్త్వ సంగ్రహ రామాయణమున దశరథునిగూర్చి విష్ణుమూర్తి చెప్పుటలో "నన్ను నాలుగు విధములుగ విభజించుకొని నీకు పుట్టఁగలను. అని చెప్పుటచే రామాదుల నల్వురకు సమానభాగము సూచింపఁబడుచున్నది. మఱియును, అగస్త్యరామాయణమున రాముఁడు చతుర్థాంశమని చెప్పుటచే రామాదులు నల్వురకు సమానభాగము నిశ్చితమగుచున్నది. మఱియు పాద్మమున నవ్విధముననే యున్నది. మఱియు స్కాందమునందును దేవతలనుగూర్చి శ్రీహరి చెప్పుటలో తన్ను నాల్గుభాగములుగ విభజించుకొని పుట్టెదనని చెప్పుటచే సమానభాగము స్పష్టమగుచున్నది. మఱియు నధ్యాత్మరామాయణమునందును దశరథుఁడు కౌసల్యకు సగభాగ మిచ్చినట్లును కైకేయికిని సగభాగ మిచ్చినట్లును పిదప సుమిత్రయు పుత్త్రప్రదమగు పాయసమును తానును భుజింపవలెననెడి యాశతోఁ గౌసల్యాకైకేయిల సమీపమునకురాఁగా వారలిద్దరు తమతమభాగములలో సగము సగము కౌసల్యాకైకేయిలు సుమిత్ర కిచ్చిరని చెప్పుటచే రామాదులు నల్వురకు సమానభాగమే ప్రతిపాదింపఁబడుచున్నది. మఱియు భోజుఁడు చేసిన చంపూరామాయణము నందును కౌసల్యకు ముందుగా సగభాగ మిచ్చినట్లు పిదప కైకేయికి మిగిలిన సగభాగ మిచ్చినట్లు వార లిద్దరు సుమిత్రాదేవికి తమతమ భాగములలో సగముసగ మిచ్చినట్లును చెప్పియుండుటచే రామాదులు నల్వురు పూర్వోక్తరీతిచే సమానభాగవంతులని స్పష్టమగు చుండఁగాఁ బూర్వోక్తగ్రంథవిరుద్ధముగా వాల్మీకి మహర్షి పాయస విభాగమును జేసెననుట యసంగతమని యాశంక రాఁగా గొందఱివ్విధముగ సర్వసామరస్యముగా వాల్మీకికృతపాయసవిభాగ శ్లోకముల కర్థమును వర్ణించిరి. (ఏమన)దశరథుఁడు కౌసల్యకొఱకు పాయసములో సగము దదౌ అనఁగా నిచ్చుటయని కాకుండగా విభజించె నని యర్థమనియు, సుమిత్రకు సగములో సగము నిచ్చె ననఁగా గౌసల్యకు నిచ్చుటకు విభజింపఁబడిన సగభాగములో సగభాగమని యర్థమనియు నిట్లు చెప్పినఁ గౌసల్యకు నాల్గవభాగము సుమిత్రకు నాల్గవభాగమని పర్యవసానము తేలినదియనియు, అవశిష్టార్థమును గైకేయి కిచ్చెనను నప్పుడు మిగిలినదానిలో సగమును గైకేయి కిచ్చెనని యర్థము గాన నాల్గవభాగమే కైకేయి కిచ్చెనని తేలినదియనియు, మిగిలిన నాల్గవభాగమును సుమిత్ర కిచ్చెననియు నివ్విధముగ నర్థమును వర్ణించిరి.

ఇట్లు చెప్పుటచే దేవతలు విష్ణుమూర్తినిఁబ్రార్థించుటలో, ఓ హరీ! నీవు నాలుగుభాగములుగ దశరథునకుఁ బుత్త్రుఁడుగాఁ బుట్టుమని చెప్పుటకూడ సంగత మగుననియు మఱియు నుత్తర గ్రంథములో లక్ష్మణశత్రుఘ్నులిద్దరు విష్ణుమూర్తియొక్క సగభాగముతోఁగూడిన వారలను వాక్యమును సంగత మగుననియు, భరతుఁడు సాక్షాద్విష్ణుమూర్తియొక్క నాలుగవ భాగమను నర్థమిచ్చు సాక్షాద్విష్ణోశ్చతుర్భాగః అనువాక్యము సంగత మగుననియు చెప్పెదరు. కాని యది సమంజసమైన యర్థము కానేరదు. ఏలయన రాముఁడు విష్ణుమూర్తియొక్క సగభాగమును నర్థమిచ్చు విష్ణోరర్ధం అను వాక్యమునకు విరోధము సంభవించును.

ఏవం తాసాం దదౌ రాజా భార్యాణాం పాయసం పృథక్
తా స్త్వేతత్పాయసం ప్రాజ్యం నరేంద్రస్యోత్తమా స్త్రియః,
సంమానం మేనిరే సర్వాః ప్రహర్షోదితచేతసః. 12½

ఈ ప్రకారము దశరథుఁడు తన భార్యలు ముగ్గురకు వేఱ్వేఱుగా బాయసము నీయగా వారలు పూజనీయమగు పాయసమును భుజించి దశరథపత్నులు ముగ్గురు సంతుష్టాంతరంగలై సమానముగ గౌరవించెనని తలఁచిరి.

ఆ వాక్యమునకు వేఱువిధముగ నర్థకల్పన జేసినను రామాదులకు నల్వురకును సమానభాగకల్పనయందు సమానమగు శక్తియు సమాన పూజ్యతయు సమానజ్ఞానము మొదలగునవియే యుండవలె ననెడి దోషాపత్తి గలుగును. అట్లైనచోఁ బూర్వోక్తములగు నితరపురాణ రామాయణాది వాక్యములకు గతియేమియన, ప్రతి కల్పమున రామావతార ముండునను కాళికాపురాణవచనమువలనను, ఆ యవతారములలో కొంచెము భేదముండునను నితర పురాణవచనమువలనను, నితర పురాణ రామాయణాదులలోని పాయసవిభాగము కల్పాంతరములకు సంబంధించినదని సమాధానము చేసికొనఁదగినది. ఇవ్విధముగా వర్ణించినచో విష్ణుమూర్తి యొక్క నాల్గవ భాగము భరతుఁడను నర్థమిచ్చు "సాక్షాద్విష్ణోశ్చతుర్భాగః" అను నుత్తరవాక్యమునకు విరోధముకదా యని శంకవచ్చును. కాని యా శంకకు సమాధానమిట్లు చెప్పవచ్చును. చతుర్భాగ మనఁగా విష్ణుమూర్తియొక్క సగభాగమైన రామావతారములో నాల్గవభాగము "అనఁగా నెనిమిదవభాగమని" యర్థము చెప్పిన దోషము పోయినది.

లక్ష్మణశత్రుఘ్నులు విష్ణుమూర్తియొక్క సగభాగము గలవారని యర్థమిచ్చు "విష్ణోరర్థసమన్వితౌ" అను నుత్తరవాక్యమునకు విరోధపరిహారమెట్లనఁగా, అర్థమనఁగా ఏకదేశమని యర్థముచెప్పిన కుదురును. మఱియు వాల్మీకి రామాయణమునందలి పాయసవిభాగశ్లోకత్రయములో సాధారణమైన దదౌ, అను నేకజాతీయ పదమునకు నొకచోట విభజించెనను నర్థమును గల్పించుటయు, వేఱొకచోట ఇచ్చెనను నర్థమును గల్పించుటయు, నతిక్లిష్టముగా నుండును. అట్టి క్లిష్టార్థమును గల్పించినను పాయసవిభాగవిషయకమగు విరోధము పరిహారమయినను పాయసప్రదానకర్తృత్వాంశమున విరోధము దుష్పరిహారమే. (ఎట్లన) అధ్యాత్మరామాయణమున కౌసల్యాకైకేయిల కిద్దరకు దశరథుఁడు పాయసము నిచ్చినట్లుండెను. వాల్మీకి రామాయణమున దశరథుడే ముగ్గురు భార్యలకు పాయసమిచ్చినట్లుండెను. కాన తద్విరోధము దుష్పరిహారమే యైయున్నది.

దదౌ, అనుచోట ఇప్పించెనని ప్రేరణార్థమును గల్పించుటయు కూడదు. (ఏలయన) ప్రాజాపత్యపురుషుఁడు దశరథునకుఁ బాయసపాత్రమిచ్చి నీ భార్యలకు ముగ్గురకు భేదము లేకుండగ భుజించుటకు నిమ్మని చెప్పిన హేతువువలన నని యెఱుఁగునది. ప్రాజాపత్యపురుషుఁడు చెప్పిన దానికి విరుద్ధముగఁ జేసిన తద్వచనోల్లంఘన దోషాపత్తి కలుగును కాన యథాశ్రుత వాల్మీకి ప్రతిపాదిత పాయసవిభాగక్రమము సమంజసమని తెలియనగు (శాఖాచంక్రమణము చాలును.)

తతస్తు తాః ప్రాశ్య తదుత్తమస్త్రియో
మహీపతే ర్ఘుత్తమపాయసం పృథక్,
హుతాశనాదిత్యసమానతేజస
శ్చిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా. 13½

అనంతరము దశరథుని యుత్తమభార్యలగు కౌసల్యాసుమిత్రా కైకేయిలు ముగ్గురు నుత్తమమైన పాయసమును వేఱ్వేఱుగా భుజించి సూర్యాగ్నులతో సమానమగు తేజస్సుగల గర్భములను వెంటనే చిరకాలమునకు ధరించిరి.

తతస్తు రాజా ప్రసమీక్ష్య తాః స్త్రియః
ప్రరూఢగర్భాః ప్రతిలబ్ధమానసః,
బభూవ హృష్టస్త్రిదివే యథా హరి
స్సురేంద్ర సిద్ధర్షి గణాభిపూజితః. 14½

అనంతరము దశరథుఁడు గర్భవతులగు భార్యలనుజూచి తన మనోరథము సఫల మైనది యని సంతోషముతో స్వర్గమున దేవర్షి సిద్ధసాధ్యాదులచే సేవింపఁబడుచున్న యింద్రుఁనివలె నుండెను.

కౌసల్యాయా స్స్వప్న కాలే సాక్షాత్కృత్య జనార్దనః,
పీతాంబరధర శ్రీమాన్ బహుభూషణభూషితః.
శ్రీవత్సకౌస్తుభోరస్కః వనమాలావిభూషితః,
పద్మపత్రవిశాలాక్ష శ్చతుర్బాహు రుదారధీః.
వరదోఽస్మీతి తామాహ కౌసల్యాం భక్తవత్సల. 15-17
తం దృష్ట్వా సర్వలోకేశం కౌసల్యా హర్ష సంయుతా,
వవందే దేవదేవేశం ప్రహృష్టేనాంతరాత్మనా.
ప్రాంజలిః ప్రణతా భూత్వా హర్షగద్గదయా గిరా,
పుత్రత్వం భజ మే దేవ ప్రహృష్టేనాంతరాత్మనా
తతః ప్రసన్నో భగవాన్ కౌసల్యాం ప్రాహ వై హరిః. 18-19½

పీతాంబరధారియును, ననేకములగు సువర్ణరత్నాభరణాదులను ధరించినవాఁడును, శ్రీవత్సమను పుట్టుమచ్చయు, కౌస్తుభమణియు వక్షః స్థలమునందుఁ గలవాఁడును, పాదముల పర్యంతము వ్రేలాడు వనమాలచే నలంకరింపఁబడిన వాఁడును, పద్మపత్రములవలె విశాలమగు నేత్రములు

గలవాఁడును, నాలుగు బాహువులు గలవాడును, ఉదారబుద్ధి గలవాఁడును భక్తవత్సలుఁడు నైయుండిన శ్రీహరి యొకదినమున కౌసల్యకు స్వప్నములో సాక్షాత్కరించి నీకు వరము నిచ్చెదను వేఁడుకొనుమనగా కౌసల్యయును సర్వలోకేశ్వరుఁడగు నా శ్రీహరినిఁ బూజించి సంతుష్టాంతరంగముతో చేతులు జోడించి గద్గదస్వరముతో నిటులఁబల్కెను. "ఓ దేవా! నీవు నాకు పుత్త్రుఁడవుగా జనింపు మని కోరఁగా భగవంతుఁడును కౌసల్యకు తిరిగి యిటులపల్కెను.

ఉత్పత్స్యేఽహం తథైవాద్య లోకకల్యాణ హేతవే,
ఇత్యుక్త్వాఽంతర్దధే విష్ణుః కౌసల్యా జాగ్రతీ తతః
స్మరంతీ స్వప్నవృత్తాంతం విస్మితాఽభూచ్ఛుభాననా. 20-21

ఓ దేవి!నీ కోర్కె ప్రకారమే లోకకల్యాణార్థమై నేను నీ కవతరింప గలవాఁడనని చెప్పి భగవంతుఁడు అంతర్ధానము కాఁగా కౌసల్య మేల్కొనినదై, స్వప్న వృత్తాంతమును దలఁచి యాశ్చర్య మొందెను.

తాసాం గర్భేషు వృద్ధేషు క్రమా త్పద్మభవాదయః,
అవతారోన్ముఖే శ్రీశే సమాగత్యాస్తువన్హరిమ్. 22

కౌసల్య మొదలగు దశరథపత్నుల గర్భ చిహ్నములు క్రమముగా వృద్ధినొందఁగా భగవానుఁడవతారాభిముఖుఁడు కాఁగా, బ్రహ్మాదిదేవతలు వచ్చి గర్భస్థుఁడగు శ్రీహరిని స్తుతించిరి.

*చైత్రేమాసి సితే పక్షే నవమ్యాం చ పునర్వసౌ,
మధ్యాహ్నే కర్కటే లగ్నే ఉచ్చస్థే గ్రహపంచకే
కౌసల్యా జనయామాస రామం రాజీవలోచనమ్.
కౌసల్యాయాః పురస్సోఽయం సూతికాభవనేఽచిరమ్
ఆవిరాసీ జ్జగన్నాథః నిజరూపం ప్రదర్శయన్. 23-24½

చైత్రశుద్ధనవమీదినమున, పునర్వసూనక్షత్రమున, మధ్యాహ్న సమయమున, కర్కటలగ్నమున నైదుగ్రహములు స్వోచ్చస్థానమందుండగ, కౌసల్య లోకాభిరాముని గనెను. లోకనాథుడగు పరమాత్మ, వెంటనే తనదివ్యరూపమును జూపదలచి సూతికాగృహమున కౌసల్యయొక్క పురోభాగమున దివ్యరూపముతో బ్రత్యక్షమయ్యెను.

---

*శ్రీరామావతార ఘట్టః

అత్ర సంవత్సరముఖోత్తరాయణవసంత చైత్రమాస శుక్లపక్ష దేవనక్షత్ర దివాభిజిల్లగ్న పుణ్యానక్షత్రాద్యుత్కృష్టకాలే కర్కటలగ్నే ఉచ్చస్థగ్రహపంచకే గురుచంద్రయోగే శ్రీరామోత్పత్తి, తస్య సర్వోత్కృష్టతాం సకల గుణాభిరామతాం సకల శిష్టాదరణీయసంపత్తిం మహా పరాక్రమం చ సూచయతి.

వా॥ అథ ప్రశస్తఫలాని తత్ర సంవత్సరముఖస్యప్రశస్తతాచ "చిత్రాపూర్ణమాసే దీక్షేర న్ముఖం వా ఏతత్సంవత్సరస్య"ఇతిశ్రుత్యా చిత్రాపూర్ణమాసస్య సంవత్సరముఖత్వేన ప్రశస్తతా ప్రతిపాదనా త్సిద్ధా-ముఖంవా ఏతదృతూనాం యద్వసంతః ఇతి శ్రుత్యావసంతస్య"యం కామయే తేతిశ్రుత్యా పూర్వపక్షస్య. "యాన్యేవదేవ నక్షత్రాణి తేషు కుర్వీ తేతిశ్రుత్యా" దేవనక్షత్రస్యచ ప్రశస్తతా సిద్ధా "పుణ్యాహేషు కార్యాణి" ఇతి సూత్రేణ మధ్యాహ్నకాల పుణ్యనక్షత్ర సంగ్రహ కృద్భి రాపస్తంబాచార్యై ఉదగయనపూర్వపక్ష ఇతి వదద్భిస్సూత్రకృద్భిః ద్రాహ్యాయణాచార్యైశ్చ ఉక్తానా ముదగ. యన మధ్యాహ్న శుక్లపక్ష రూపాణాం సర్వోత్కృష్టకర్మను నియమనా త్ప్రశస్తతా సిద్ధా అతఏవ, ఏతద్వ్యతిరిక్త కాలోత్పన్నస్య దుష్టఫలం. ఉక్తకాలోత్పన్నస్య ప్రశస్తం ఫలం ప్రతిపాదయద్భిర్జ్యోతిషైః రప్యుక్తకాలానాం ఫలముఖేన ప్రాశస్త్యమేవ ప్రతిపాద్యతే ప్రశస్తఫలాని జ్యోతి శ్శాస్త్రియజాత కాభరణరీత్యా ప్రతిపాద్యంతే. తత్రోత్తరాయణస్య-శ్లో॥ నరస్సదాచారపరో ఒత్యుదారో ధీర శ్చ సౌమ్యాయన జాతజన్మా.

వసంతస్య -కందర్పరూపో మతిమా న్ప్రతాపీ వసంతజన్మామనుజః ప్రసన్నః -చైత్రమాసస్యాపి -సత్కర్మ విద్యావినయోపపన్నః భోగి నరస్స్యా న్మధురాన్నభోక్తా సత్పాత్రమిత్రానురత శ్చ మంత్రీ చైత్రోద్భవ శ్చాపి విచిత్రమంత్ర :- శుక్లపక్షస్య -సదా సదానందవినీత కాల శ్చేజ్జన్మకాలస్తు వళక్షపక్షే -నక్షత్రస్య "దాతాప్రతాపీ వసుధా వసుశ్చ పునర్వసూ యస్య భవేత్ప్రసూతిః".

దివాజననస్య-తేజస్వీ పితృసాదృశ్యః శుభదృష్టిర్నృప ప్రియః, బంధుపూజ్యో ధనాఢ్యశ్చ దివాజాతో నసంశయః. కర్కాటకలగ్నస్య-మృష్టాన్నభు క్సాధురతో వినీతో విలోల. బుద్ధి ర్జలకేళిశీలః, ప్రకృష్టసారో ఒతితరా ముదారో లగ్నే కుళీరేహి నరో భవేత్సః-ఉచ్చగ్రహ యోగస్య-నభశ్చరాః పంచనీచోచ్చసంస్థాః యస్య ప్రసూతౌ సతు సార్వభౌమః. గురుచంద్రయోగస్య-పరోపకారాదరణైకచిత్తః సితద్యుతౌ వాక్పతినా సమేతే. మేషగతసూర్యస్య క్షితిపతి స్సుహితశ్చ సదాశుచి స్సు మహసాం మహసా మధిపే క్రియే - బలవతాం శుభగ్రహాణాం - పుష్పాంబరోత్తమవిభూషణసాదరాశ్చ సౌమ్యగ్రహై ర్బలయుతైః పురుషా భవంతి " ఇతి-తస్మాదేతేషాం కాలానాం జననే ప్రశస్తత్వాత్. సాధారణానా మస్మిన్కాలే జననాసంభవాత్. అస్య చ శ్రీరామస్య తాదృశకాలే సముత్పన్నత్వాత్ సర్వోత్కృష్టత్వం సకల లోకాదరణీయా చారవత్వం చ సిద్ధం.

శ్రీరామచంద్రజన్మపత్రికా లిఖ్యతే

స్వస్తిశ్రీ వైవస్వతమన్వంతరాంతర్గతాష్టావింశతి మహా యుగాంతర్భూత త్రింశత్సహ స్రావశిష్ట త్రేతాయుగే విళంబిసంవత్సరే మేషసంక్రమణే చైత్రమాసే శుక్లపక్షే నవమ్యాం బుధవాసరే పునర్వసునక్షత్రే మధ్యాహ్న సమయే కటకలగ్నే రవికుజగురుశుక్రశనిరూప పంచగ్రహేషు స్వోచ్చస్థానగతేషు శ్రీరామ చంద్రావిర్భావః-

తత్కాలగ్రహసంపత్తిః

అశ్వనీ	3	రవిః	రేవతీ	4	శుక్రః
పునర్వసు	4	చంద్రః	స్వాతీ	4	శనిః
శ్రవణ	3	కుజః	పుబ్బా	4	రాహుః
ఉ.భా	3	బుధః	పూ.భా	2	కేతుః
పుష్యమి	4	గురుః			

గురుదశాశేష సంవత్సరాః - 4, మా - 0, ది - 0

శు బు	ర		
కే	రాశి చక్రం		గుచల
కు			రా
		శ	

శ శు		కే	ర కు
	అంశ చక్రం		చం
			గు
	రా	బు	

వ్యా॥*ఇచ్చట సంవత్సరారంభము, ఉత్తరాయణము, వసంతఋతువు, చైత్రమాసము, శుక్లపక్షము, దేవనక్షత్రము, పగటిజననము, అభిజిల్లగ్నము, పుణ్యనక్షత్రము, కర్కటలగ్నము మొదలగు నుత్కృష్టసమయమున గ్రహపంచకము స్వోచ్చస్థానములం దుండఁగా గురుచంద్రయోగము గలిగియుండఁగా శ్రీరామోత్పత్తి యయ్యెను. ఇట్టిమహత్తరమగు సమయమునఁ బుట్టిన జాతకుఁడు సర్వోత్కృష్టుఁడగుననియు, సర్వగుణాభిరాముఁడగుననియు సకలశిష్టాదరణీయసంపత్తి కలవాఁడనియు. మహాపరాక్రమవంతుఁడనియు సూచింపఁబడుచున్నది. ప్రశస్తఫలములు తెలుపఁబడుచున్నవి.

సంవత్సరారంభమునకు ప్రాశస్త్యము "సంవత్సరమునకు ముఖముగాన చిత్రానక్షత్రయుక్తమగు పూర్ణిమతోఁ గూడిన మాసమందు (అనఁగా, చైత్రమాసమున) యాగాది శుభకర్మదీక్షలను పొందవలయునని శ్రుతిచేఁ జెప్పబడెను. (అనఁగా చైత్రమాసము సంవత్సరారంభము గనుక ప్రశస్తమని పర్యవసానము.)

సమస్తఋతువులకు వసంతఋతువు ముఖము (అరంభము)కాన "శుభప్రదము" అను శ్రుతిచే వసంతఋతువునకు ప్రాశస్త్యము చెప్పఁబడినది. "యం కామయేత"అను శ్రుతివలన శుక్లపక్షమునకు ప్రాశస్త్యము చెప్పఁబడినది.

"ఏ దేవనక్షత్రములుండెనో యా నక్షత్రములందే శుభకర్మలను జేయవలయు"ననెడి శ్రుతిచే దేవనక్షత్రమునకు ప్రాశస్త్యము చెప్పఁబడినది. -"పుణ్యాహములందు శుభకర్మలను జేయవలయు"ననెడి

సూత్రముచే మధ్యాహ్నకాలపుణ్యనక్షత్ర సంగ్రహమును జేసిన యాపస్తంబాచార్యులును, ఉత్తరాయణము శుక్లపక్షము మధ్యాహ్నకాలము సర్వోత్కృష్టములని శుభకర్మలందు ముఖ్యమని చెప్పిన సూత్రకారులగు ద్రాహ్యాయణాచార్యులును, పై యుత్తరాయణ మధ్యాహ్న శుక్లపక్షాదికాలము లుత్కృష్టమని చెప్పుటచే వానికి ప్రాశస్త్యము సిద్ధము. కావుననే పూర్వోక్త శుభ కాలములందుఁ బుట్టినవానికి ప్రశస్తఫలమును జెప్పిన జ్యోతిష్కులచేతను పైన జెప్పబడిన కాలములకు ఫలముఖముచే ప్రాశస్త్యము చెప్పఁబడుచున్నది. ప్రశస్త ఫలములు జోతిశ్శాస్త్రాంతర్గతజాత కాభరణ గ్రంథరీత్యా ప్రతిపాదింపఁబడుచున్నవి. ఉత్తర రామాయణమునకు ఫలము : ఉత్తరాయణమునఁ బుట్టినవాఁడు సదాచారము కలవాఁడును ధీరుఁడు నగునని -

వసంతఋతుఫలము : వసంతఋతువునందు పుట్టిన జాతకుడు-మన్మథునితో సమానమగు రూపము గలవాఁడును ప్రతిభాశాలియును, ప్రతాపవంతుడును, ప్రసన్నుఁడును అగునని. చైత్రమాస ఫలము: చైత్రమాసమునందు జన్మించిన మనుజుఁడు సత్కర్మాసక్తియు, విద్యయు, వినయము గలవాడును, భోగవంతుఁడును, మధురాన్నమును భుజించువాఁడును, సజ్జనులయందు, మిత్రులయందు దయగలవాఁడును ఆలోచనపరుఁడగునని -

శుక్లపక్షఫలము : శుక్లపక్షమున జన్మించిన జాతకుఁడెల్లప్పుడును బ్రహ్మానందముచే కాలము గడుపువాఁడగునని -

నక్షత్రఫలము : పునర్వసునక్షత్రమునందు జన్మిచినవాఁడు ధనము గలవాడును, ప్రతాపవంతుఁడునగునని

దివాజననమునకు ఫలము: పగటియందు పుట్టిన జాతకుఁడు తేజస్సు గలవాఁడును, పితృతుల్యుఁడును, శుభదృష్టి కలవాఁడును రాజతుల్యుఁడు ధనాఢ్యుఁ డగునని.

కర్కాటకలగ్నఫలము : కర్కటకలగ్నమందుఁ బుట్టినజాతకుఁడు మృష్టాన్నమును భుజించువాఁడును, సాధువులయందనురాగము కలవాఁ డునగును.

ఉచ్చగ్రహయోగమునకు ఫలము : ఐదుగ్రహము లుచ్చయందున్నను నైదుగ్రహములు నీచయందున్నను నట్టిసమయమునఁ బుట్టిన జాతకుఁడు సార్వభౌముఁ డగునని,

గురుచంద్రయోగములకు ఫలము : చంద్రుఁడు బృహస్పతితో కలసియుండఁగా బుట్టినజాతకుఁడు పరోపకారచిత్తము కలవాడుఁను పరుల నాదరించువాఁడు నగునని,

మేషగతసూర్యునకు ఫలము : సూర్యుఁడు మేషమునందుండఁగా ఁబుట్టిన జాతకుఁడు భూపాలకుఁడును, మంచి మిత్రులు కలవాఁడును, శుచిత్వము కలవాఁడు నగునని.

శుభగ్రహబలఫలము: శుభగ్రహములు బలయుతములుగా నున్నప్పుడు పుట్టిన జాతకుఁడుపుష్పములు, వస్త్రములు, అలంకారములు మొదలగువానియం దాదరము కలవాఁడగునని.

పైకాలములు జననమందు ప్రశస్త మగుట వలనను, సాధారణమైన మనుజుల కీకాలమున జననము సంభవింపదు కావునను, శ్రీరాముఁడిట్టికాలమునఁబుట్టుటవలన సర్వోత్కృష్టతయు, సర్వలోకాదరణీయత్వము సిద్ధ మయ్యెను.

నీలోత్పలదళశ్యామః, కోటికందర్ప సన్నిభః, 25
పద్మపత్రవిశాలాక్షః సర్వాభరణశోభితః,
అనేకసూర్యసంకాశః తేజసా మహతావృతః. 26
ఈశాన స్సర్వలోకానాం యోగిధ్యేయ స్సనాతనః,
ఏతాదృశగుణోపేతం ప్రాదుర్భూతం పురస్తదా
కౌసల్యా సంనిరిక్ష్యాథ నత్వా ప్రాంజలి రబ్రవీత్. 27½

నల్లకలువరేకులవలె శరీరచ్ఛాయ గలవాఁడును, కోటిమన్మథులతో సమానమగు సౌందర్యము గలవాఁడును, పద్మపత్రములవంటి విశాలమగు నేత్రములు కలవాఁడును, సమస్తాభరణములచేఁ బ్రకాశించుచున్నవాఁడును, కోటిసూర్య ప్రకాశమానుఁడును,

---

శ్రీరాముని జననపత్రిక

స్వస్తిశ్రీ వైవస్వతమన్వంతరమున, నిరువ దియెనిమిదవ మహాయుగమున, ముప్పదివేల సంవత్సరములు మిగులుగాగల త్రేతయుగమున విళంబిసంవత్సరమున, చైత్రమాసమునందు, శుక్లపక్షమున నవమీ బుధవారమున పునర్వసు నక్షత్రమున మధ్యాహ్నసమయమున కర్కాటక లగ్నమున రవి కుజ గురు శుక్ర శను లుచ్చదశయం దుండఁగా శ్రీరామచంద్రమూర్తియొక్క జనన మయ్యేను.

తత్కాలగ్రహసంపత్తి

అశ్వని	3 పాదమున	సూర్యుఁడు	పుష్యమి	4 పాదమున	గురుఁడు
పునర్వసు	4 పాదమున	చంద్రుఁడు	రేవతి	4 పాదమున	శుక్రుఁడు
శ్రవణ	3 పాదమున	కుజుఁడు	స్వాతి	4 పాదమున	శని
ఉత్తరాభాద్ర	3 పాదమున	బుధుఁడు	పుబ్బ	4 పాదమున	రాహువు
			పూ.భా	2 పాదమున	కేతువు

జనన కాలమునకు గురుదశాశేష సంవత్సరములు 4, నె-0, ది-0.

బు శు	ర		
కే	రాశి చక్రము		చగుల
కు			రా
		శ	

శ శు		కే	ర కు
	అంశ చక్రము		చం
			గు
	రా	బు	

సమస్తలోకాధీశుఁడును, యోగులచే ధ్యానింపఁదగినవాఁడును, సనాతనుఁడును, ఇట్టి బహుగుణములతో గూడి తనపురోభాగమున నావిర్భవించి దివ్య రూపముతో నొప్పుచుండిన యాభగవానుని కౌసల్యచూచి చేతులు జోడించి స్తుతించెను.

ధన్యాఽస్మి దేవదేవేశ లబ్ధ్వా త్వాం తనయం ప్రభో
ప్రసీద మే జగన్నాథ పుత్రస్నేహం ప్రదర్శయ.
సంసారగర్తపతితాం మహామోహాంధకారతః,
దీనభావం గతాం మాం త్వం సముద్ధర మహాప్రభో.
లోకసంమోహినీం మాయాం త్వదీయాం మయి కేశవ,
మా ప్రసారయ విజ్ఞానం దేహి మే త్రిజగద్గురో. 28-30 ½

మహాప్రభూ! నిన్ను పుత్త్రునిగాఁ బొందుటచే నేను ధన్యాత్మురాలనైతిని. ఓలోకనాయకా! నాయం దనుగ్రహముంచి పుత్త్రస్నేహమును జూపింపుము. మోహాంధకారమువలన సంసారమను గోతిలో పడియున్నట్టియు, దైన్యమును బొందియున్నట్టియగు నన్ను నీ వుద్ధరింపుము. లోకములను మోహింపఁజేయు నీమాయను నాయందుఁబ్రసరింపఁ జేయకుము. ఓ జగద్గురూ! నాకు విజ్ఞానమును గలుగఁజేయుము.

భక్తవత్సలతా తేఽద్య దర్శితా మయి మాధవ,
త్వన్మాయయా మోహితాఽహం తత్త్వంతే వేత్తు మక్షమా. 31½

ఓ మాధవా! నీయొక్క భక్తవాత్సల్యమును నాయందిపుడు చూపితివి. నీమాయచే నేను మోహితురాలను. నీతత్త్వమును దెలిసికొనుటకు సమర్థురాలను గాను.

అలౌకిక మిదం రూపం హిత్వా దర్శయ శైశవమ్,
యచ్ఛిశుక్రీడనాలాపాలోకాపేక్షి చిరం మనః. 32½

దివ్యరూపమును విడిచి బాలభావమును జూపింపుము. నామనస్సు చిరకాలమునుండి బాలక్రీడలను తత్సంభాషణములను జూడనపేక్షించుచున్నది.

[1]ఇతి స్తుతోఽథ భగవా న్కౌసల్యా మాహ మాధవః,
రూప మేతత్త్వయా దృష్టం ప్రాక్తనం తపసః ఫలం
మద్దర్శనం విమోక్షాయ కల్ప్యతే హ్యన్యదుర్లభమ్. 33-34

1 అ॥ రా॥

ఇవ్విధముగఁగౌసల్యచే స్తుతింపఁబడి భగవంతుఁడామెతో నివ్విధముగఁ బలికెను. ఓ దేవి! నీవు నా దివ్యరూపమును జూడ గల్గుట నీ పూర్వజన్మతపః ఫలము. ఇతరులకు దుర్లభమగు నాదర్శనము మోక్షకారణ మగును.

త్వయా దశరథేనాహం తపసారాధితః పురా,
మత్పుత్ర త్వాభికాంక్షిణ్యా తథా కృత మనిందితే. 35

నీవును, దశరథుఁడును బూర్వమందు నన్ను పుత్త్రునిగా కోరి తపమును జేసియుంటిరి. నేను మీకు వరమిచ్చిన కారణముచే నవ్విధముగ నాచరించితిని.

భూభారహరణార్థాయ బ్రహ్మాద్యై రమరై రపి
హంతుం దశాననం పూర్వం ప్రార్థితో మర్త్యతాం గతః.
ఇత్యుక్త్వా మాతరం రామః బాలో భూత్వా రురోద హ.
అథ రాజా దశరథః శ్రుత్వా పుత్త్రోద్భవోత్సవమ్,
ఆనందార్ణవమగ్నో ఽసా వాయయౌ గురుణా సహ. 36-37½

మఱియు రావణుని సంహరించి భూభారమును తొలగింపుమని బ్రహ్మాదిదేవతలు పూర్వము నన్నుఁ బ్రార్థింపగా, నేను మనుష్య భావము నొందితినని యివ్విధముగ కౌసల్యతోఁజెప్పి శిశురూపుఁడై యేడ్చుచుండెను.

రామం రాజీవపత్రాక్షం దృష్ట్వా హర్షాశ్రుసంప్లుతః,
పురోధసా వసిష్ఠేన జాతకర్మ తదా ఽకరోత్. 38½

అనంతరము దశరథుఁడు పుత్రోత్సవమును విని యానందసముద్రమున మునిగి గురువగు వసిష్ఠునితోఁగూడ నచ్చటకు వచ్చెను.

జగన్నాథే సముత్పన్నే దేవదుందుభయో దివి,
వినేదుః పుష్పవర్షాణి వవృషు స్సురసత్తమాః. 39½

పద్మపత్రములవలె విశాలమగు నేత్రములుగల యా శిశువునుజూచి యానందబాష్పములను విడుచుచు పురోహితుఁ డగు వసిష్ఠునిచే జాతకర్మను జేయించెను.

ప్రజాపతిముఖా స్సర్వే తుష్టువు శ్చ నభఃస్థలే,
జగు ర్గంధర్వపతయో ననృతు శ్చాప్సరోగణాః. 40½

భగవానుఁడు పుట్టినపుడు దేవదుందుభులు మ్రోగినవి. పుష్పవర్షములను దేవతలు వర్షించిరి. బ్రహ్మాదిదేవత లాకాశమునుండి యనేకవిధములుగ స్తవములఁ జేసిరి. మఱియు గంధర్వరాజులు గానములను, నప్సరఃస్త్రీలు నృత్యమును జేసిరి.

తతః పుణ్యాశ్శివా వాతాః సుప్రభో ఽభూ ద్దివాకరః,
జజ్వలు శ్చాగ్నయ శ్శాంతాః విమలాశ్చ దిశోదశ. 41½

మలయమారుతము వీచెను. సూర్యుఁడు దివ్యమైన తేజస్సు గలవాఁడయ్యెను. అగ్నులు ప్రజ్వరిల్లెను. దశదిక్కులు నిర్మలము లయ్యెను.

కైకేయీ చాథ భరత మసూత కమలేక్షణా,
సుమిత్రాయాం యమౌ జాతౌ పూర్ణేందుసదృశాననౌ. 42½

అనంతరము కైకేయియును భరతునిఁ గనెను. పిమ్మట పూర్ణచంద్రునితో సమానమగు ముఖములు గల కవలలగు లక్ష్మణశత్రుఘ్నులను సుమిత్రకనెను.

పుష్యే జాత స్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః,
సార్పే జాతస్తు సౌమిత్రిః కుళీరే ఽభ్యుదితే రవౌ.
తేషాం పురోధసా రాజా జాతకర్మాణ్యకారయత్. 43-44

భరతుడు దశమిదినమున పుష్యమీనక్షత్రమున మీనలగ్నమున జన్మించెను. ఏకాదశిదినమున ఆశ్లేషానక్షత్రమునందు మధ్యాహ్న సమయమున కర్కటకలగ్నమున లక్ష్మణశత్రుఘ్నులు జన్మించిరి. వారలకు దశరథుఁడు, వసిష్ఠునిచే క్రమముగా జాతకర్మలను జేయించెను.

***రామాదిజన్మకాలే తు బ్రాహ్మణేభ్యో ముదా నృపః,**
గోభూమిస్వర్ణ దానాని చకార విధినా పృథక్
ప్రదేయాంశ్చ దదౌ రాజా సూతమాగధవందినామ్. 45½

ప్రత్యేకముగ రామాదుల జన్మకాలమున దశరథుఁడు బ్రాహ్మణులకు గో భూమి సువర్ణదానములను యథావిధిగఁ జేసెను. మఱియు బంధుమిత్రాదులకు సంతోషపూర్వకముగ గౌరవములను జేసెను. వందిమాగధులు మొదలగు వారికి నీయ దగినవాని నన్నిటి నిచ్చెను.

*అన్యత్రపుణ్యకాలః ఉత్సవకాలో న భవతి. ఉత్సవ కాలః పుణ్యకాలో న భవతి పుత్త్రోత్పత్తి కాలస్తు పుణ్యోత్సవోభయాత్మకః తథాచ వ్యాసః దేవాశ్చ పితరశ్చైవ పుత్త్రేజాతే ద్విజన్మనామ్ ఆయాన్తి తస్మాత్తదహః పుణ్యం పూజ్యం చ సర్వదా తత్ర దద్యా త్సువర్ణం చ భూమిం గాం తురగం రథమ్. ఇతి -అత్ర. పుణ్యపూజ్యశబ్దాభ్యా ముభయరూపత్వం స్పష్టం. తస్మిన్కాలే దేవానాం పితౄణాం చ జాతేష్టి వృద్ధి శ్రాద్ధాదినా తృప్తిః కార్యా -తథాచ బోధాయనః వైశ్వానరం ద్వాదశ కపాలం నిర్వపేత్పుత్త్రే జాతే ఇతి, విష్ణుపురాణేऽపి, సచేలస్య పితుః స్నానం జాతే పుత్రే విధీయతే జాతకర్మ తదా కుర్యా చ్ఛ్రాద్ధ మాభ్యుదయం చరేత్ -త్రివిధాని చ దానాని దేయాని -అదృష్టార్థం బ్రాహ్మణేభ్యో గవాదిదానం, ఉత్సవ ప్రయుక్తతయా బాంధవానాం ప్రియశంసినే జనాయ చ యత్ప్రీతిదానం కీర్త్యర్థం నట నర్తకాదిభ్యో దానం, ఇతి -ఏవం శ్రౌతస్మార్తోత్సవయోగ్యః పుత్త్రోత్పత్తి దినసదృశోऽన్యో దివసో నాస్తి, కిం బహునా, పుత్త్రస్తే జాతః ఇతి శబ్దోచ్చారణం ప్రియసత్యహితరూపత్వాత్ వాఙ్మయతపోరూపం -తథాచ గీతాయాం -అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్, స్వాధ్యాయాభ్యసనంచైవ వాఙ్మయం తప ఉచ్యతే ఇతి-భాష్యకారా అపి సత్యప్రియహితవచనత్వేన, పుత్రస్తే జాతః ఇతి వాక్యముదాజహ్రుః. ఏతాదృశవాక్యవక్తురపి సర్వం దేయమిత్యాహ కాళిదాసః. శ్లో॥ జనాయ శుద్ధాంతచరాయ శంసతే కుమార జన్మా ऽమృతసంమితాక్షరమ్, అదేయ మాసీ త్త్రయమేవ భూపతేః శశిప్రభం ఛత్రముభే చ చామరే. ఇతి-అతో దశరథేన దానాని దత్తాని ఇతరై రపి పుత్త్ర జన్మన్యేవం సమాచరణీయ మితిసూచితమ్.

*మఱియొక స్థలమున బుణ్యకాలము ఉత్సవకాలము కానేరదు, ఉత్సవకాలము పుణ్య కాలము కానేరదు. పుత్త్రోత్పత్తి కాలమైతే పుణ్యోత్సవోభయరూపకమైనది. వ్యాసుఁడు నవ్విధముననే చెప్పెను.

దేవతలు పితృదేవతలు ద్విజాలకుఁ బుత్త్రోత్పత్తి కలుగు నెడ వచ్చెదరని యున్నందువలన, ఆ పుత్త్రోత్పత్తి దినము పుణ్యము పూజ్య మనియును తత్సమయమున సువర్ణ గోభూమిదానముల జేయవలయు ననియు ఁజెప్పఁబడినది. ఇచ్చట పుణ్యపూజ్యశబ్దముల జేయవలయు ననియు జెప్పబడినది -ఇచ్చట పుణ్యపూజ్య శబ్దములవలన పుత్త్రోత్పత్తి దినము పుణ్యపూజ్యోభయరూపమని స్పష్టమయ్యెను. ఆకాలమున దేవతలకును పితృదేవతలకును జాతేష్టియు వృద్ధిశ్రాద్ధము మొదలగు వానిచేఁ దృప్తిని చేయవలయునని చెప్పఁబడినది. పుత్త్రోత్పత్తి యగుటతోడనే పండ్రెండు పెంకులయందు హవిస్సునుంచి హోమమును జేయవలయునని బోధాయనుఁడు చెప్పెను. పుత్త్రుఁడు పుట్టుటతోడనే తండ్రి సచేలస్నానముచేసి వృద్ధిశ్రాద్ధముఁజేయవలయునని విష్ణుపురాణమునందుఁ జెప్పఁబడినది. మఱియుఁబుత్త్రోత్పత్తికాలమున త్రివిధములగు దానములఁ జేయవలయునని యున్నది. త్రివిధదానము లేవియన. 1. పుణ్యముకొఱకు బ్రాహ్మణుల కీయఁబడు గోస్వర్ణభూమిదానము 2. ఉత్సవములకు సంబంధించినట్టియు, సంతోషముతో బాంధవులకు; బ్రియవార్తను జెప్పువారలకు నీయఁబడు ప్రీతిదానము, 3. కీర్తి కొఱకు నటనర్తకాదులకీయఁబడు కీర్తి దానము, అని.

ఇవ్విధముగా శ్రౌతస్మార్తోత్సవములకుఁ దగినట్టియుఁ బుత్త్రోత్పత్తితో సమానమైనట్టిదినము మఱియొకటి లేదని స్పష్టము. అధిక ప్రసంగమేల? నీకు పుత్త్రుఁడు పుట్టెనని వచనము నుచ్చరించుటయును ప్రియసత్యహిత రూపముకాన వాగ్రూపమగు తపస్సని చెప్పఁబడినది. అవ్విధముననే గీతయందుఁజెప్పఁబడినది. భీతిని గలుగఁజేయునదియును ప్రియము సత్యము

హితమునగు వాక్యము, స్వాధ్యాయము నభ్యసించుటయు, వాఙ్మయమగు తపస్సని చెప్పఁబడినది. భాష్యకారులును నీకుఁ బుత్త్రుఁడు పుట్టెను అనువాక్యమును సత్యప్రియహితవచనమునుగా నుదాహరించి ఇట్టివాక్యమును జెప్పినవానికిని సర్వము నీయఁదగునని కాళిదాసుఁడు చెప్పెను. (ఏమన) దిలీపమహారాజుతో నీకు పుత్త్రుఁడు పుట్టెనని యంతఃపురజనము చెప్పఁగా నా వాక్యమును విని దిలీపుఁడు ప్రియవార్తను జెప్పిన జనులకు ఛత్రచామరములు తప్ప మిగిలిన యావత్తుధనము నిచ్చెనని చెప్పెను. ఈ కారణమువలన దశరథుఁడు దానముల నిచ్చెను. పైదానివలనఁ దెలిసికొనఁదగిన నీతి యేమన గా నితరులును పుత్త్రోత్సవమునం దివ్విధముగ నాచరింపవలయునని సూచితము.

రామనామ నిర్వచనం

*రమంతే యోగినోఽస్మి న్నితి రామః సమాధికాలే సచ్చిదానందరూపే తస్మి న్యోగినః క్రీడంతీతి భావః. రమయతీతి రామః సౌలభ్య సౌశీల్యాదభిస్స్వాశ్రితాన్సంతోషయతీతి భావః. అథవా రామః అభిరామః లోకోత్తర దివ్యమంగళవిగ్రహ సౌందర్యవానితిభావః . తథాచారణ్య కాండేః జితేంద్రియా అపి మహర్షయస్తస్యదివ్య మంగళవిగ్రహ రూపం దృష్ట్వా మోహితాః ఏకవార మాలింగన భాగ్యం దేహీతి రామం ప్రార్థయామాసుః" తదా రామః కృష్ణావతారే భవతా మభీప్సితం సఫలం భవేదిత్యాహ. యద్వా రామః శ్యామఇత్యర్థః. అథవా వైకుంఠవాసీ భగవాన్ రాతి రాజతే మహీతల ఇతి రామః. యద్వా నామైకదేశే నామగ్రహణ మితిన్యాయేన, రకారః రాక్షసవాచకః మకారః మరణవాచకః ఏవం చ రాక్షసా యేన మరణం యాన్తి స రామ ఇతి.

యద్వా రకారోఽనలబీజం స్యాత్, భస్మకర్మ కరోతి చ, అకారో భానుబీజం స్యా దవిద్యాం నాశయేత్తమః, మకార శ్చంద్రబీజం స్యాత్తాపం హరతి వై సదా. ఇత్యగ్నే ర్దాహకత్వశక్తిః భానో రంధకారనివర్తకత్వ శక్తిః, చంద్రస్య తాపనివారకత్వ శక్తి ర్వర్తతే. ఏతత్త్రితయం రామనామ్ని వర్తత ఇతి. తథా చ పాపదాహక త్వాజ్ఞానాంధకార నివర్తకత్వ తాపత్రయ నివారకత్వ రూపశక్తిత్రయవ ద్రామనామేతి పర్యవసితం. అపిచాగ్ని వంశే పరశురామ, సూర్యవంశే శ్రీరామః. చంద్రవంశే బలరామశ్చ సంబభూవుః, అగ్నేః కలాత్రయం, చంద్రకస్యైకకలా సూర్యస్య ద్వాదశకలా, స్సంభూయ షోడశకలా స్సమభవన్, తాదృశషోడశకలాపరిపూర్ణః రామ ఇతి. యద్వా నామైకదేశన్యాయేన రాజ్ఞాం మహీస్థితానాం నీతిబోధకత్వా ద్రామ ఇతి అయమర్థస్స్వయోధ్యాకాండే రామః భరతముద్దిశ్య కుశలప్రశ్నవ్యాజేన లోకే సర్వరాజన్యానాం ధర్మాన్బోధయామాస, అథవా పూర్వోక్తన్యాయేన రాకారః రావణవాచకః మకారః మారణవాచకః తథా చ రావణ మారకత్వా ద్రామ ఇతి. యద్వా పురా మహర్షయః లోకోపకారాయ సప్తకోటిమహామంత్రమధ్యే మంత్రద్వయం పంచాక్షర్యష్టాక్షరీ రూప మైహికాముష్మిక ఫలప్రదత్వేన సర్వమంత్రసారభూతత్వేన చాగణయన్-వసిష్ఠస్తు కౌసల్యా సుతస్య నామకరణే సప్తకోటి మహామంత్రసార భూతాష్టాక్షరీపంచాక్షరీ రూపమంత్రద్వయం యదస్తి, తద్వయే సారభూతం రా, మ, ఇతి. వర్ణ ద్వయం సంయోజ్య రామ ఇతి నామ చకారేతి. తథా చ రామనామత్వై హికాముష్మిక ఫల ప్రదమితి పర్యవసితం ఏవం చ, రామో హరిహరాత్మక ఇత్యుక్తిశ్చ సంగచ్ఛత ఇతి అథవా రకార స్తత్పదార్థ స్స్యాత్ మకార స్త్వం పదార్థకః, తయో స్సంయోజన మసీ త్యేత తత్త్వవిదో విదురితి "శ్రుత్యా ప్రతిపాదిత మహావాక్య లక్ష్యార్థరూపః రామశబ్దార్థః. అథ నామైకదేశే

నామగ్రహణమితి న్యాయేన, సత్యభామాయాః భామేతివత్ పరశురామస్య రామఇతివత్ శ్రీరామస్యాపి రామ ఇతి నామ. పూర్వోక్తన్యాయేన కృతం వసిష్ఠేన "ఏవంచ" శ్రియా రమత ఇతి శ్రీరామః యథాపరశునా రమత ఇతి పరశురామః "తథాచ లక్ష్మీపతి రేవాయమిత్యర్థ స్సంభవతి-అథవా శ్రీశబ్దాప్రయోగేఽప్యయమర్థ స్సమాయాతి, కథమితిచేత్, రమయా సహితః రామ ఇతి వ్యుత్పత్త్యా లక్ష్మీ పతిరేవాయమతి - తథా చ పాద్మే=శ్రియః కమల వాసిన్యా రమణోఽయం మహాప్రభుః తస్మాచ్ఛ్రీరామ ఇత్యస్య నామ సిద్ధం పురాతన మితి ||-నను క్షత్రియస్య ద్వాదశాహం సూతకమితి న్యాయేన త్రయోదశదినే శుద్ధేః ద్వాదశదినే నామకరణం కథ ముపపన్నం భవేదితిచేన్న, లక్ష్మణజననాదారభ్యేతి జ్ఞేయం. అత్ర దశరథస్తు స్వపుత్రాణాం నామాన్యకృత్వా పురోహితేన కిమర్థం కారితవా నితిచేత్, క్షత్రియాణాం నామ పురోధా ఏవ కుర్యాదితి సంప్రదాయానుసారేణ వసిష్ఠ ఏవ కృతవా నిత్యలం పల్లవితేన.

రామనామ నిర్వచనము

పైన చెప్పిన విధముగ సచ్చిదానందరూపునియందు సమాధికాలమున యోగులు క్రీడించెదరు. కావున రాముఁడనియు, లేక, సౌలభ్యసౌశీల్యాదిగుణములచే స్వాశ్రితులను సంతోషపెట్టువాఁడు గాన రాముఁడనియు చెప్పఁబడును. లేక రాముఁడనఁగా, అభిరాముఁడని యర్థము. (లోకోత్తర దివ్యమంగళ విగ్రహ సౌందర్యముగలవాఁడని భావము.) అరణ్యకాండలో నీవిషయము స్పష్టమగును. రాముఁడు దండకారణ్యమున కేగినపుడు జితేంద్రియులగు మహర్షులు రాముని దివ్యమంగళవిగ్రహమును జూచి మోహితులై యొక పర్యాయము మాకు నీశరీరాలింగనభాగ్యమును గలుగఁజేయుమని ప్రార్థించిరి. అప్పుడు కృష్ణావతారకాలములో మీకోరిక నెరవేర్తునని రామచంద్రమూర్తి సమాధానము జెప్పెను. కాన జితేంద్రియులను గూడ మోహింపఁజేయు దివ్యసౌందర్యము గలవాఁడనిభావము.

లేక రాముఁడనఁగా శ్యామవర్ణము గలవాఁడనియు శ్రుతిలోఁ జెప్పబడినది. లేక, వైకుంఠవాసియగు విష్ణుమూర్తియే మహీతలమునందు ప్రకాశించుచున్నాఁడు కాన రాముఁడనియర్థము -అనఁగా "రా" యనఁగా ప్రకాశించువాఁడని, "మ" అనఁగా మహీతలమునందని నామములో నేకదేశమును గ్రహించినను, ఆ నామమంతయు వచ్చుననెడి సంస్కృత న్యాయము చేతను రా అనఁగా రాక్షసులనియర్థము అనఁగా మరణము చేయువాఁడు, అనఁగా రాక్షసమారకుఁడని యర్థము. లేక రామ , అను పదములో రకారము-అకారము-మకారము మూఁడు వర్ణములున్నవి. రకారమ్ అగ్నిబీజము, దానిలో పాపములను భస్మముచేయుశక్తిగలదు-అకారము సూర్యబీజము. ఆ బీజములో తమస్సును బోఁగొట్టు శక్తి గలదు. మకారము చంద్రబీజము, దానియందు తాపమును బోఁగొట్టు శక్తి కలదు. పైవాక్యమువలన, అగ్నికి దాహకత్వశక్తియు, సూర్యున కంధకారనివర్తకత్వశక్తియు, చంద్రునకు తాపనివారకత్వశక్తియు కలదు;అమూఁడుశక్తులు, రామయనునామమునందు కలవు. కాన రాముఁడన పాపములను దహింపఁజేయువాఁడును తాపత్రయమును నివారింప శక్తిగలవాఁడును, అజ్ఞానాంధకారమును పోఁగొట్టువాఁడునని పర్యవసానము.

మఱియు, అగ్నివంశమునఁ బరశురాముఁడును, సూర్యవంశమున శ్రీరాముఁడును, చంద్రవంశమున బలరాముఁడును పుట్టిరి. అగ్నికి మూఁడు కళలును, చంద్రున కొకకళయును, సూర్యునకుఁ బండ్రెండుకళలును గలసి షోడశకళ లయ్యెను. (పదునారు కళలయ్యెను) అట్టి

షోడశకళాపరిపూర్ణుఁడు రాముఁడని పర్యవసానము. లేక, నామైకదేశన్యాయముచే (అనఁగా నొక నామములో నొక మొదటియక్షరము నుచ్చరించిన నామమంతయు వచ్చునను న్యాయముచేతను,)మ అనఁగా మహీతలమునందున్న రా, యనఁగా రాజులకు నీతిబోధించువాఁడు గాన రాముఁడని యర్థము. ఈ విషయమయోధ్యాకాండమున రాముఁడు భరతునిఁ గుశలప్రశ్న లడుగుట యను మిషచే, సమస్తరాజులకు నీతిని బోధించుట సూచింపఁబడినది. లేక పూర్వోక్తన్యాయముచే, రా, అనఁగా రావణుని, మ, అనఁగా మారణముచేయ నవతరించిన వాఁడు గాన రాముఁడని, లేక పూర్వకాలమున మహర్షులు లోకోపకారము కొరకు సప్తకోటిమహామంత్రములను బరిశీలించి వానిలో శివపంచాక్షరీనారాయణాష్టాక్షరీరూపమగు మంత్రద్వయము నైహికాముష్మిక ఫలప్రదమునుగా సమస్తమంత్రసారముగాఁబరిగణించిరి. వసిష్ఠుఁడు కౌసల్యాపుత్త్రునకు నామకరణము చేయునెడ సప్తకోటి మహామంత్రములసారమైన యష్టాక్షరీ పంచాక్షరీరూపమగు మంత్రద్వయములో సారమగు రా, మ, అను వర్ణద్వయమునుగూర్చి రామయను నామకరణమును జేసెను. కాన రామ నామమైహికాముష్మిక ఫలముల నిచ్చునదియని పర్యవసానము. కావుననే రాముఁడు హరి హరోభయస్వరూపుఁడనుమాట సంగత మగుచున్నది మఱియు రకారమునకు జీవబ్రహ్మైక్యమును బోధించు తత్త్వమసి అను మహావాక్యములోని తత్పదార్థమగు పరబ్రహ్మయని యర్థము. మ అనఁగా జీవుఁడు, రామ, అను రెండువర్ణములయొక్క కలయికయే జీవబ్రహ్మైక్యమును బోధించు "అసి" అనుపదార్థము కాన మహావాక్యలాక్ష్యర్థమే రామశబ్దార్థము.

కౌసల్యాపుత్త్రునకు రాముఁడని నామకరణమును జేసినను నామైకదేశ న్యాయముచే (అనఁగా నామములోఁగొంతభాగమును జెప్పినను నామమంతయుఁజెప్పినట్లగు నను న్యాయమున) శ్రీరాముఁడనియే వసిష్ఠుని యాశయము. సత్యభామను భామయని పిలిచినట్లును, పరశురాముని, రాముఁడని పిలిచినట్లును, బలరాముని రాముఁడనినట్లును నిచ్చటఁగూడ రాముఁడనఁగా పైన్యాయముచే శ్రీరాముఁడనియే వసిష్ఠుని యాశయము. అట్లు కాకపోయినచో రాముఁడను నామము పూర్వమే పరశురామున కుండగ నా రామ యనునామము కౌసల్యాపుత్త్రునకు బుట్టుటలో విశేషమేమియుండును! పైవిధముగనైతే "శ్రీ" అనఁగా లక్ష్మిచే రాముఁడు-క్రీడించువాఁడు, అనఁగా వైకుంఠవాసుఁడగులక్ష్మీపతియే యితఁడని తెలును. (ఎట్లన)(పరశు)గండ్రగొడ్డలిచే రాముఁడు క్రీడించువాఁడుగాన పరశురాముఁడని యెట్లయ్యెనో "బల" బలముచే రాముఁడు క్రీడించువాఁడుగాన బలరాముఁడని యెట్లయ్యెనో యటులనే "శ్రీ" లక్ష్మిచే రాముఁడు క్రీడించువాఁడు, అనఁగా లక్ష్మీపతియే యీ రాముఁడని యభిప్రాయముతోనే వసిష్ఠుఁడు నామకరణమును జేసెను. పద్మపురాణమునందు నవ్విధముననే చెప్పఁబడినది. (శ్రీ) లక్ష్మీ దేవికి (రామ)రమణుఁడుగాన శ్రీరాముఁడనునామము పురాతన మైనదియు, సిద్ధ మయనఁదనియు చెప్పబడినది.

ఇచ్చట నొక యాశంక కలుగుచున్నది. ఏమన క్షత్రియులకు పండ్రెండు దినములు సూతకమనియుఁ బదుమూఁడవ దినమున శుద్ధియనియు శ్రుతియందుఁజెప్పఁబడి యున్నందున పండ్రెండవ దినమున నెట్లు నామకరణము చేయఁబడినది యనఁగా లక్ష్మణజననము మొదలుకొని యని తెలిసికొననగు. దశరథుఁడు పుత్త్రులకు నామకరణములను జేయకుండగ వసిష్ఠునిచేఁ జేయించుటకుఁ గల కారణ మేమనఁగా క్షత్రియులకు నామకరణమును బురోహితుఁడే చేయవలయుననెడి సంప్రదాయానుసారముగా వసిష్ఠుఁడే నామకరణము జేసెనని తెలియనగు - శాఖాచంక్రమణము చాలును.

***కారయామాస గురుణా తేషాం నామాని భూపతిః**
యస్మి న్రమంతే మునయో విద్యయాఽజ్ఞానవిప్లవే
తం గురుః ప్రాహ రామేతి రమణా ద్రామ ఇత్యపి. 46-47

అనంతరము దశరథుఁడు గురువగు వసిష్ఠునితో బాలురకు నామకరణమునుఁ జేయించెను వసిష్ఠుఁడు కౌసల్యాపుత్త్రునకు రామయను నామకరణముఁ జేసెను. (వానిభావ మేమన) అజ్ఞాననాశన మైనపుడు జ్ఞానబలముచే యోగులు సమాధికాలమున నితనియందు రమించెదరు. (క్రీడించెదరు) కావునను, లేక, సౌందర్యాదులచే జనులను సంతోషపెట్టువాఁడు కావునను రాముఁడనుభావముతో నామకరణముచేసెను.

భరణా ద్భరతో నామ లక్ష్మణం లక్షణాన్వితమ్,
శత్రుఘ్నం శత్రుహంతార మేవం గురు రభాషత. 48

కైకేయీ పుత్త్రునకు భరతుఁడని వసిష్ఠుఁడు నామకరణముఁ జేసెను. భరతుఁడనఁగా రాముఁడరణ్యమునకు వెళ్ళినపుడు రాజ్యమును భరించువాఁడగునని తెలిసికొని వసిష్ఠుఁడు నామకరణమట్లు చేసెనని భావము. సుమిత్త్రాపుత్త్రులలో జ్యేష్ఠునకు లక్ష్మణుఁడని నామకరణముఁజేసెను. (లక్ష్మణుఁడనఁగా భగవత్స్వరూపమగు లక్ష్మి గలవాఁడగునని వసిష్ఠ డావిధముగ నామకరణము చేసెనని భావము.) సుమిత్త్రాపుత్త్రులలో రెండవవానికి శత్రుఘ్నుఁడని నామకరణముచేసెను. (శత్రుఘ్నుఁడనఁగా నిత్యశత్రువులగు కామక్రోధాదులను జయించువాఁడగునని యివ్విధముగ నామకరణము చేసెను.)

ఏవం వసిష్ఠో బాలానాం కృత్వా నామాని వై పృథక్,
రాజ్ఞా సంపూజిత స్సమ్య గ్జగామ స్వాశ్రమం పునః. 49

ఈ విధముగ దశరథపుత్త్రులకు వసిష్ఠుఁడు నామకరణములను జేసి దశరథానుమతిచేఁ దన నివాసమున కేగెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమభాగే దశమస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున పదియవసర్గము ముగిసెను.

ఏకాదశసర్గః - ఏకాదశసర్గ

పార్వతీ పరమేశ్వరంప్రతి :

కౌసల్యాజసుతాభ్యాం తు కిం తప్తం తప ఉత్తమమ్,
యతో హరి స్స్వయం జాత స్తయోర్వద మహాప్రభో. 1
సుమిత్రా కైకయీ వాసి పూర్వజన్మని కే వద,
ఇతి దేవ్యాఽ ను యుక్తోఽథ ప్రాహ తాం శంకరప్రభుః 2

పార్వతీదేవి పరమేశ్వరునిగూర్చి యివ్విధముగ బ్రశ్నించెను. ఓ పరమేశా కౌసల్యాదశరథుల గర్భమున శ్రీహరి జన్మించుటకు బూర్వము వారలిర్వురెట్టి యుత్తమ తపస్సును జేసిరో యనుగ్రహించి చెప్పుము. మఱియు సుమిత్రా కైకేయిలు పూర్వజన్మమున నెవ్వరో యదియును జెప్పుమని పార్వతి పరమేశుని బ్రశ్నింపగా పరమేశ్వరుడు పార్వతితో నిట్లు చెప్పదొడగెను.

కశ్యపేన సదారేణ పుత్త్రార్థం తప ఉత్తమమ్,
కృతం వర్షసహస్రం చ తత స్సాక్షా దభూ ద్ధరిః.
మత్తో వరం వృణీష్వేతి మునిం తం ప్రాహ వై హరిః 3½

ఓ ప్రేయసీ పూర్వమునందు గశ్యపప్రజాపతి, భార్యాయుతుడై పుత్రార్థము బహుసంవత్సరములు తపస్సుచేయగా వెయ్యిసంవత్సరములు గడిచిన పిమ్మట భగవంతుడగు శ్రీహరి, ప్రత్యక్షమై వరమును గోరుమని కశ్యపునితో పలికెను.

మునిః :

పుత్త్రత్వం భజ దేవేశ త్రీణి జన్మాని చాచ్యుత,
త్వాం పుత్త్రలాలసత్వేన భజామి పురుషోత్తమమ్.
ఇత్యుక్త స్తేన లక్ష్మీశః ప్రోవాచ సుమహాగిరా,
భవిష్యతి మునిశ్రేష్ఠ యత్తే మనసి కాంక్షితమ్. 4-5½

అప్పుడు కశ్యపు డివ్విధముగ జెప్పెను. ఓ శ్రీహరి మూడు జన్మములలో నాకు బుత్త్రుడవు కమ్ము. పురుషోత్తముడ వగు నిన్ను బుత్త్రునిగా గోరి సేవించుచుంటిని నని చెప్పగా శ్రీహరియును గంభీరమగు వాక్కుతో నీయభీష్టము సిద్ధింపగలదని చెప్పెను.

---

1 స్కాందే||

మమైవ చ మహాప్రీతి స్తవ పుత్రత్వహేతవే,
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి తవానఘ.
ఏవం దత్వా వరం తస్మై తత్రైవాంత ర్దధే హరిః. 6-7½

మఱియు భగవంతుఁ డిటులఁ జెప్పెను. ఓ కశ్యపుఁడా! నీకు బుత్త్రుఁడనుగాఁ బుట్టుటలో నాకును మిగుల సంతసమే యైయున్నది. సజ్జనులను రక్షించుటకును దుర్మార్గులను శిక్షించుటకును ధర్మసంస్థాపనమునకును నీకుఁ బుట్టుచుందును అని కశ్యపునకు వరమిచ్చి భగవానుఁ డంతర్ధాన మయ్యెను.

అస్యాఽభూత్ప్రథమం జన్మ మునే ర్వామనరూపిణః,
కశ్యపోఽద్య త్వజసుతో జాత స్తస్యాద్య వై హరిః.
పూర్వదత్తవరం స్మృత్వా రామత్వేనావతీర్ణవాన్. 8-9

ఈ కశ్యపునకు మొదటి జన్మలో శ్రీహరి వామనుడుగా ఁబుట్టెను. ఆ కశ్యపుడే యిపుడు దశరథుఁడుగా జన్మించెను. ఆ దశరథునకు నిప్పుడు శ్రీహరి పూర్వమిచ్చిన వరము ననుసరించి రాముఁడుగా నవతరించెను.

కౌసల్యా సమభూ త్పత్నీ కశ్యపస్యాదితి స్తు సా,
మాతృభావం హరే రద్య గతా పూర్వతపోబలాత్. 10

మఱియు పూర్వము కశ్యపుని భార్యయగు నదితి యిప్పుడు కౌసల్యగా నయ్యెను. కౌసల్య, పూర్వజన్మమునఁ జేసిన తపోబలముచే శ్రీహరికి మాతృభావము నొందెను.

సుమిత్రా కైకయీ పూర్వవృత్తాంతం వచ్మి సంశ్రుణు,
వినతాయాం కశ్యపేన సంగతాయాం కదాచన. 11

ఓ పార్వతి! శ్రీహరి, నిజాంశములతో సుమిత్రా కైకేయిల గర్భమున జన్మించుటకుఁ గల వారల పూర్వజన్మ చరిత్రమును జెప్పెదను వినుమని శంకరుఁ డనియె.

కద్రూ స్సమాగతా దృష్ట్వా వినతా మశపత్తదా,
నియతే మమ కాలే త్వం యతో భర్త్రా ఽసి సంగతా,
తత స్తే గర్భగోళేఽగ్ని సర్పౌ నూనం జనిష్యతః. 12½

కశ్యపునకు, దేవమాతయగు నదితియు గరుత్మంతుని తల్లియగు వినతయు, సర్పమాతయగు కద్రువ మొదలగు భార్య లనేకముగ నుండిరి. వారలలో నొక్కొక్క దినమున నొక్కొక్కరితో నియమము జేసికొని కశ్యపుడు గ్రీడించుచుండును. ఇట్లుండ నొక దినమున వినత కశ్యపునితో గలసియుండఁగా, కద్రువయను భార్య తత్సమయమున నచటికి వచ్చి చూచి వినత నిటుల శపించెను. ఓ వినతా! నీవు నాకు నియమితమైన కాలములో భర్తయైన కశ్యపునితోఁ గలసినందున నీగర్భమునందు నాగర్భమునందువలె సర్పమును, మఱియు అగ్నిజ్వాలయును పుట్టుఁగాక.

వినతా తద్వచ శ్శ్రుత్వా శాపం తస్యైదదౌ పునః.
లోకేఽపకీర్తి ర్భవతా చ్ఛాశ్వతీ తవ తామసి. 13½

వినత, యాకద్రువ వాక్యమును విని యాకద్రువకుఁ దిరిగి ప్రతిశాపమిచ్చెను. (ఏమన) ఓ తామసీ! నీకు లోకమున శాశ్వతమైన యపకీర్తి కలుగుఁగాక"యని.

ఏతస్మి న్సమయే జ్యేష్ఠాఽదితి శ్చాఽగత్య తత్ర హి,
వినతాపక్ష మాశ్రిత్య కద్రూమేవ చుకోప తామ్.
ఆదిత్యాః పక్షమాశ్రిత్య పతిః కద్రూ మదూషయత్. 14-15

ఈ సమయమునందుఁ గశ్యపుని జ్యేష్ఠభార్యయగు నదితి యచటికి వచ్చి వినతపక్షము ననుసరించి కద్రువనే కోపగించెను. కశ్యపుఁడును అదితి ననుసరించి కద్రువనే దూషించెను.

అథ కద్రూః కశ్యపం చాదితిం చాప్యశప ద్రుషా,
నరజన్మ యువాం భూమ్యాం భజతం సత్వరం త్వితి. 16

అప్పుడు కద్రువ, కోపముతో వినతపక్షముగా మాట్లాడుచున్న తన సవతియగు నదితిని, అదితిపక్షము నవలంబించి తన్ను దూషించుచున్న

తన భర్తయగు కశ్యపుని "మీరు శీఘ్రముగ నరజన్మమును బొందు"దని శపించెను.

పశ్చాత్తాపయుతా కద్రూర్వినతా చ హరిం ప్రతి,
స్వస్వశాపవిముక్త్యర్థం తేపతుః పరమం తపః. 17

కద్రువ పిదప పశ్చాత్తాపము కలదియై తన శాపవిముక్తికి శ్రీహరిని గూర్చి తపము చేయుచుండెను. వినతయు నా శ్రీహరిని గూర్చి శాపవిముక్తికై గొప్పతపమును జేసెను.

ఏవం బహుగతే కాలే ప్రాదుర్భూయ హరి స్తతః,
తయో ర్ద్వయో స్సపత్న్యోశ్చ దత్వా దర్శన మాహ సః
స్వస్వశాపో ఽచిరా న్నస్యా త్ఫలకారీహ జన్మని.
జన్మాంతరే ద్వయోర్గర్భే భూత్వాఽహం స్వాంశతః పృథక్
శాపం నివారయిష్యామి త్యజతాం శాపజం భయమ్. 18-19½

ఇవ్విధముగ బహుకాలము గడచిన పిదప శ్రీహరి ప్రత్యక్షమై యా సవతులగు వినతాకద్రువలకు నివ్విధముగఁజెప్పెను. ఓ వినతా కద్రువలారా! మీ శాపములు వెంటనే యీ జన్మమున ఫలకారులు కానేరవు. జన్మాంతరమున మీగర్భములందు స్వాంశములతో నేను వేర్వేఱుగ జన్మించి మీ శాపములను నివారింపఁ జేయఁగలవాఁడను. శాపజన్యమగు భయమును మీరలు వదలుఁడనియె.

ఏవం దత్వాఽభయం శ్రీశ స్తయో స్సద్య స్తిరోహితః,
చిరాయ కశ్యపాంశేన జాతో దశరథో భువిః,
అదితి శ్చాభవ ద్దేవి కౌసల్యారూపతోఽధునా. 20-21

ఈ ప్రకారముగఁ బరమేశ్వరుఁడు వినతాకద్రువలకు వరముల నిచ్చి యంతర్ధానము నొందెను. చిరకాలమునకు కశ్యపుడే దశరథుఁడుగా జన్మించెను. ఆ యదితియే కౌసల్యగా జన్మించెను.

వినతాఽభవతాం కద్రూ ర్ద్వే సుమిత్రాఽద్య కైకయీ,
కద్రూశాపవశా త్తస్యా శ్శేషాంశో లక్ష్మణోఽజని
సుదర్శనోఽగ్ని రూపోఽస్యాశ్శత్రుఘ్నోఽప్యభవచ్ఛివే.
కైకేయీ వినతాశాపా దప కీర్తింప్రాప వై భువి. 22-23

ఓ పార్వతి! ఆ వినతాకద్రువ లిర్వురును క్రమముగా సుమిత్రా కైకేయిలైరి. కద్రువ శాపమువలన సుమిత్రాగర్భమునందు శేషాంశముతో లక్ష్మణుఁడును, అగ్ని రూపమగు చక్రాంశముతో శత్రుఘ్నుఁడు నుదయించిరి. కద్రువయొక్క యంశముతో జన్మించిన కైకేయియును వినతాశాపమువలన నపకీర్తిని బొందెను.

అవదానం తు తాసాం తే యత్పృష్టం చ త్వయా శివే,
కథితం విస్తరాత్పశ్చాత్కథాం శృణు సమాహితా. 24

ఓ పార్వతి! కౌసల్యా సుమిత్రా కైకేయిల ముప్వురి చరిత్రమును నీకు విస్తరించి చెప్పితిని. అనంతరకథను సావధానమనస్కురాలవై వినుమని పార్వతితోఁ బరమేశ్వరుఁడు చెప్పెనని సూతుఁడు శౌనకాది మహర్షులకుఁ జెప్పెను.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమభాగే
ఏకాదశసర్గస్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున
ఏకాదశసర్గము ముగిసెను.

ద్వాదశసర్గః - పన్నెండవసర్గ

ఏకదా డోలికాయాం తు నిక్షిప్య స్వశిశుం ముదా,
మహానసగతా దేవీ కౌసల్యా దేవమందిరమ్.
గత్వా దేవం సమభ్యర్చ్య భక్ష్యభోజ్యాదికం బహు,
నివేదనాయ సంస్థాప్య తత్రాగచ్ఛద్మహాంతరమ్. 1-2

ఒకప్పుడు కౌసల్యాదేవి శిశువుగా నుండిన రాముని నుయ్యాలలో బరుండఁబెట్టి నిద్రపుచ్చి వంటయింటిలోనికి వెళ్ళి పాకమును సిద్ధముజేసి, దేవతాగృహమునకు వెళ్ళి, దేవునకు షోడశోపచారపూజలు చేసి భక్ష్యభోజ్యాదులను నివేదనము చేయుటకు నచ్చటనుంచి వంటయింటిలోనికి వెళ్ళి తిరిగి వచ్చెను.

ఏతస్మి న్నంతరే బాలః భక్షయం స్తాన్యదృశ్యత,
విస్మితా డోలికాం గత్వా తత్రాపశ్య త్స్వబాలకమ్
ఏవం చ బహువారం సాఽగత్వా దృష్ట్వాఽత్ర తత్ర చ
విభ్రమా సా త్వభూ త్తస్యాః విశ్వరూపం ప్రదర్శయన్,
మోహయిత్వా చ కౌసల్యాం తిరోభూత స్తతో హరిః. 3-4½

ఈ సమయమున శిశురూపుఁడుగా నున్న రాముఁడు నివేదనముకై దేవతాగృహమునందుంచఁబడిన భక్ష్యభోజ్యాదుల నన్నిటిని భక్షించుచుండెను. కౌసల్య యాశ్చర్యమునొంది, యుయ్యెలలో ఁబరుండఁబెట్టిన బాలుఁడిచ్చటి కెటుల వచ్చెనని యూయెలదగ్గరకు వెళ్ళి చూడఁగా నుయ్యెలయందును బాలుడుండెను. భ్రాంతి నొందితి నేమోయని యనేక పర్యాయములు వెళ్ళి యచ్చట నిచ్చటనుగూడ శిశువును జూచి కౌసల్య విభ్రమమును జెందియుండ నాశిశువు దివ్య రూపమును జూపి వెంటనే యంతర్ధాన మొందెను.

అథైకదా దేవతా స్తు బ్రహ్మాద్యా స్తం దిదృక్షవః,
సరయూస్నాననామ్నా తే సమాజగ్ము శ్ఛలేన హి. 5
విమానేభ్యోఽవతీర్ణాస్తే స్నాత్వా వాసాంసి పర్యధుః,
తస్మిన్కాలే వశిష్ఠోఽపి విధేః పార్శ్వం సమాగతః.
అనామయం తదాపృచ్ఛద్రాజ్ఞో రామస్య సర్వశః. 6½

అనంతర మొకానొకప్పుడు, బ్రహ్మాదిదేవతలు రామచంద్రమూర్తిని

జూడఁదలచి సరయూనదిలో స్నానము చేయుట కనెడు నెపముతో బయలువెడలి యయోధ్యకు వచ్చి తమ తమ విమానములనుండి దిగి సరయూనదిలో స్నానముచేసి వస్త్రములను ధరించుచుండఁగ, వసిష్ఠ మహర్షి బ్రహ్మసమీపమునకు వచ్చెను. బ్రహ్మదేవుఁడు దశరథ తత్పుత్త్రుల క్షేమసమాచారముల నడిగెను.

వసిష్ఠః :

యేషాం కుశలకామోఽసి భవ్యం తేషాం తు విద్యతే,
ఆగమిష్యతి రాజాఽపి పుత్త్రైస్త్వా మభినందితుమ్. 8

వసిష్ఠుఁడు బ్రహ్మతో నిట్లు చెప్పెను. తండ్రీ! నీవెవరి క్షేమమును గోరుచుంటివో వార లందఱును క్షేమముగానే యున్నారు. దశరథుఁడును మీరలు వచ్చినారని తెలిసికొనిన హేతువుచే మిమ్ములను గౌరవించుటకుఁ దన పుత్త్రులతోఁగూడ నిచటికిఁ రాగలఁడనియె.

బ్రహ్మా:

అహమేవాఽగమిష్యామి గృహం రాజ్ఞో మహాత్మనః,
దేవైస్సహ మునే యాహి బ్రూహి బ్రూహి మమాజ్ఞయా. 9

బ్రహ్మ వసిష్ఠునితో నిట్లనియెను. ఓ పుత్రా! నేనే దేవతలతోఁగూడ దశరథుని గృహమునకు వచ్చెదనని నా యానతిచే వానితో ఁజెప్పుము.

రామో నారాయణ స్సాక్షాత్ మమోపాస్యస్సదా ద్విజ,
ఏవం న జ్ఞాయతే పుత్త్ర త్వయా కిం మమ చోచ్యతే.
సంగోపనీయమస్మాభిః రామతత్త్వం చ సాంప్రతమ్,
వసిష్ఠం ప్రేషయిత్వా తే రాజగేహం గతా స్తతః. 10-11

పుత్త్రా! రాముఁడు సాక్షాన్నారాయణమూర్తియని యెఱుఁగుదును. మఱియు నేను సేవింపవలసిన వాఁడనని నీకుఁ దెలియదా? నీవు నాకు జెప్పవలయునా? కాని రామచంద్రతత్త్వమును మన మెప్పుడును వెల్లడిచేయఁగూడదని బ్రహ్మదేవుఁడు వసిష్ఠునితోఁ జెప్పి య మ్మునిని ముందుగా దశరథుని గృహమునకుఁ బంపి దేవతలతోఁగూడ రామునిఁ జూచుటకు దశరథుని గృహమునకు వచ్చెను.

ప్రణనామ మహారాజో బ్రహ్మాణం చ సురాం స్తథా,
పాదయోః పాతయామాస రామచంద్రం చ వేధసః. 11

మహారాజగు దశరథుఁడు సంతోషముతో బ్రహ్మాది దేవతలకు నమస్కరించి బాలుఁడుగా నున్న రామునిచే బ్రహ్మపాదములకు నమస్కరింపఁ జేసెను.

రాజానం వర్ధయిత్వా తు రామం చాఽంకే న్యవేశయత్
ఏతస్మి న్నంతరే తత్ర నారదోఽపి సమాగతః.
జనకాంకగతం రామం దృష్ట్వా వినయసంయుతః,
తుష్టావ పరయా భక్త్యా మానసే ధ్యానమాస్థితః.
జ్ఞానానందం జ్ఞానగమ్యం జ్ఞానరూపం సనాతనమ్
కారణం భుక్తిముక్తీనాం నరకార్ణవతారకమ్. 13-14

బ్రహ్మయు దశరథు నాశీర్వదించి రామునిఁ తనయొడిలో గూర్చుండఁబెట్టుకొని ముద్దులాడుచుండఁగా నీ సమయమున నారదుఁడును నచటికి వచ్చి, తన తండ్రియగు బ్రహ్మచే, నరకోద్ధారకుఁడు నగు రామచంద్రుని మనస్సులో పరమభక్తితో ధ్యానించెను.

నారదో ఽపి మహాయోగీ విరక్తానాం శిరోమణిః,
పస్పర్శ బాలం పాణిభ్యాం రక్షావ్యాజేన మస్తకమ్. 16

దేవర్షియగు నారదుఁడు వైరాగ్యవంతులలో నుత్తముఁడయ్యును, రాముని దివ్యసౌందర్యమును జూచి మోహితుఁడై యెత్తుకొనవలెనని తలంపు గలిగి రక్షయనెడి మిషచే బాలుని శిరస్సును చేతులతో స్పృశించెను.

ధాతాఽపి పునరుత్థాయ రక్షార్థం బాలకస్య చ,
చతుర్భి ర్వదనై స్తాత తాతతాతేత్యువాచ హ. 17

బ్రహ్మదేవుఁడు తిరిగి లేచి బాలరక్షయనెడి మిషచే నాలుగు ముఖములచే తాత, తాత, తాత, తాత యనుచు బాలునిఁ దలయొద్దకుఁదీసికొని ముదులాడుచుండెను.

ఏవం చ నిఖిలాదేవాః స్పృష్ట్వా తం బాలకం పునః,
అహో రాఘవ తే రూపమిత్యాశ్చర్యం గతాశ్చ తే.
దేవా బ్రహ్మాదయ స్సర్వే స్వం స్వం స్థానం గతాశ్చ తే. 18½

ఇవ్విధముగ బ్రహ్మాది దేవత లందఱును, బాలకుని స్పృశించి, ముద్దులాడి, రామచంద్రుని రూపమున కాశ్చర్యము నొందుచుఁ దమతమ స్థానముల కేగిరి.

భిక్షురూపధర శ్శంభు రాయయౌ రాఘవాంతికమ్,
దృష్ట్వా శిశుం రాఘవం తం బ్రహ్మానందగతో உవ్రజత్. 19½

శివుఁడు భిక్షురూపము ధరించి రామునియొద్దకు వచ్చి దివ్యమంగళ విగ్రహమును జూచి సంతోషించి యతని గుణములను గొనియాడుచు గైలాసమున కేగెను.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే
ద్వాదశ సర్గస్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ
ప్రథమభాగమున ద్వాదశసర్గము సమాప్తము.

త్రయోదశసర్గః - పదమూడవ సర్గ

తస్మిన్కాలే నారదస్తు లంకాం గత్వా దశాననమ్,
దృష్ట్వా సన్మానిత స్తేన విశేషాం స్తన్ముదేఽవదత్. 1

శ్రీరామచంద్రమూర్తి జననాంతరము నారదుఁడు లంకాపురికేగి రావణునిఁ జూచి యతనిచే సన్మానింపఁబడి విశేషము లేమి యని యడుగఁబడి వాని సంతసమునకై కొన్ని విశేషములను జెప్ప నారంభించెను.

కౌసల్యాయాం దశరథా జ్జాత స్తేమారకో హరిః,
రామనామ్నా రఘో ర్వంశే జాగృహి త్వం దశానన.
ఇత్యుక్త్వా దేవలోకం తు గతవా న్నారదో మునిః. 2½

ఓ రావణుఁడా! శ్రీహరి నిన్నుఁజంపుటకు రఘువంశమున దశరథునకుఁ గౌసల్యయందు రాముఁడను పేరుతో జన్మించెను. కాన నీవు జాగ్రత్తగా నుండు మనియెను. ఇవ్విధముగ నారదుఁడు రావణునితోఁ జెప్పి దేవలోకమున కేగెను.

దశాననోఽథ తం రామం పరీక్షితు మనాద్రుతమ్,
భిక్షురూపేణ చాగత్య రుదంతం వీక్ష్య రాఘవమ్.
నినింద నారదమునిం స్తావకోఽనృతవా నితి. 3-4

అనంతరము రావణుఁడు శ్రీరామునిఁ బరీక్షించుటకు వెంటనే భిక్షురూపముతో దశరథుని గృహమునకు వచ్చి తన్నుఁజూచి యేడ్చుచున్న యాశిశురూపుఁడగు రాముని జూచి నారదమహర్షి మూలకముగ వ్యర్థముగ వచ్చితి నని యనుకొనుచు స్తోత్రపాఠకుఁడనియు నన్నృతవాది యనియు నారదుని నిందించెను.

భిక్షురూపం దశాస్యం తం జ్ఞాత్వా రామ స్తదా పునః,
స్వమాయయా మోహయితుం అరుదత్ప్రాకృతో యథా. 5

వాస్తవ మేమనఁగా" బాలుఁడగు రాముఁడు భిక్షురూపముతో వచ్చిన వానిని, రావణుఁడని తెలిసికొని తనమాయచే వానిని మోహింపఁజేయుటకు సామాన్యశిశువువలె నేడ్చుచుండెను.

తాదృశం బాలకం రామం మత్వా సామాన్యబాలకమ్,
దశాననోఽథ గతవాన్ లంకాం మాయావిమోహితః. 6½

అవ్విధముగ నేడ్చుచున్న బాలకుడగు రాముని సామాన్యబాలకునిగఁ దలచి మాయామోహితుడై తన లంకాపట్టణమున కేగెను.

రామరూపేణ భగవా నవతీర్ణ స్సతాం ముదే,
ధర్మసంస్థాపనాయేతి మునయో ద్రష్టు మాగతాః,
దృష్ట్వా తదద్భుతం రూపం గాయన్తస్స్వాశ్రమం యయుః. 7½

భగవంతుఁడగు శ్రీహరి శిష్టరక్షణమునకై ధర్మస్థాపనమునకై రామ రూపముగ నవతరించెనని మునులు తెలిసికొని రామదేవునిఁ జూచుటకు వచ్చి రామచంద్రుని దివ్యమంగళ విగ్రహరూపమును జూచి రాముని గుణములను గొనియాడుచు బ్రహ్మానందము నొంది తమ యాశ్రమముల కేగిరి.

నరభావం దశాస్యస్య స్వపిత్రోస్సుతభావనామ్,
మునీనాం దివ్యరూపం చ దర్శయన్రాఘవోఽప్యభూత్. 8½

రామచంద్రమూర్తి తనదర్శనమునకు వచ్చిన మహర్షులకుఁదన దివ్యరూపమును జూపి యానందింపఁ జేయుచుఁదన మాతాపితరులకు బుత్త్రభావమునే చూపుచు, రావణుఁడు పరీక్షార్థమై వచ్చినపుడు సామాన్యమానవ శిశురూపముఁ జూపుచుండెను.

పురస్త్రియ స్సమాగత్య దృష్ట్వా రామం మనోహరమ్,
శ్లాఘయంతో గతాః కాశ్చి త్కౌసల్యా నియతిం ముహుః.
శాయయిత్వా చ డోలాయాం లాలయిత్వా చ కాశ్చన,
రామం శిశుం హస్తతాళై ర్మోదమానా యయుః స్త్రియః. 9-10½

పురస్త్రీలు కొందఱు వచ్చి లోకాభిరాముఁడగు రామునిఁ జూచి యానందించి కౌసల్యాదేవి యొక్క పూర్వపుణ్యమును కొనియాడుచు వెళ్ళుచుండిరి. మఱియుఁ గొందఱు స్త్రీలు వచ్చి రాముని నుయ్యెలలోఁ బరుండఁబెట్టి కరతాళధ్వనులు చేసి యాడించి సంతోషించుచు వెళ్ళుచుండిరి.

సర్వదా జలసంస్థం స్వం దేవ మంతఃపురస్త్రియః,
జలేన స్నాపయంతీశ్చ శ్రమం దృష్ట్వా జహాస సః. 11½

ఎల్లప్పుడును జలమున శయనించెడి దేవుఁడగు తన్ను నంతః పురస్త్రీలు జలముచే స్నానమును జేయించుచుండగా వారిశ్రమను జూచి యా శిశురూపముతో నున్న రాముఁడు నగుచుండెను.

రామః క్రీడ న్మాతు రంకం గత్వా స్తన్యం పిబం స్తదా,
ఊ శబ్దేన చ భ్రాతౄణాం స్తన్యం దేహీ త్యబోధయత్. 12½

రాముఁడు విలాసముగ నాడుకొనుచు తిరిగి తల్లియొక్క ఒడిలో గూర్చుండి స్తన్యపానమును జేయుచు, తన సోదరులకుఁగూడ స్తన్యము నిమ్మని ఊ, ఊ, యని సంజ్ఞను జేయుచుండును.

మకర్యా వశగో భూత్వాఽవాఽవేతి రుదితం గజమ్,
పురా రరక్షయో దేవో ఽద్యాఽవాఽవేతి రురోద సః. 13½

పూర్వము మొసలిచేఁ బట్టుకొనబఁడి కావుకావుమని రోదనముఁ జేసిన గజేంద్రుని నే దేవుఁడు రక్షించెనో, యా దేవుఁడగు రాముఁడు కావుకావుమని యేడ్చుచుండెను.

స్తన్యపానస్య కాలేఽపి సాపత్న్మి మాతృమందిరమ్,
నయేతి సంజ్ఞాం కృత్వా వై రురోదాజసుతాత్మజః. 14½

శిశురూపుఁడగు రాముఁడు స్తన్యపానముఁ జేయుకాలమునను సవతితల్లి యింటికిఁ దీసికొనివెళ్ళుమని సంజ్ఞజేసి యేడ్చుచుండెను.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమ భాగే

త్రయోదశస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున బాలకాండ ప్రథమభాగమున

పదుమూఁడవ సర్గము సమాప్తమయ్యెను.

చతుర్దశసర్గః - పదునాల్గవ సర్గ

*కాకో నామ్నా భుశుండ స్తు కదాచి చ్చాఽఽజగామ సః,
రామభక్తాగ్రణీ రేత్య రామం తం సందదర్శ హ. 1

రామభక్తాగ్రేసరుఁడగు కాకభుశుండుడు రామచంద్రునిఁ జూచుటకు వచ్చి రాముని సందర్శించెను.

రామం శష్కులిహస్తం తం ఖాదంతం చ పునః పునః,
తం దృష్ట్వా బాలకం కాక ఇతి సందిగ్ధమానసః,
కథ మేష పరం బ్రహ్మ వేదేన పరిగీయతే.
ఇతి సందిహ్య మనసా రామహస్తా చ్చ శష్కులీమ్,
ఆకృష్య రభసోడ్డీనో రామో మాం కిం కరిష్యతి. 2-3½

బాలుఁడగు రాముఁడప్పుడెట్లుండె ననఁగా చక్కిలము నోటిలో పెట్టుకొని తినుచుండెను. చక్కిలములు దినుచుండిన యా రామునిఁ గాకభుశుండుఁడు చూచి యిత డెట్లు వేదవేద్యుఁడగు పరబ్రహ్మ మగునని సందేహము కలిగి, యీ రాముఁడు నన్నేమిచేయునో చూచెదనని వానిచేతిలోని చక్కిలమును లాగుకొని పైకి ఎగిరి పారిపోవుచుండెను.

సర్వాత్మా రామచంద్రోఽపి తస్య విజ్ఞాయ మానసమ్,
యత్ర యత్ర భుశుండోఽపి తత్ర తత్ర రఘూద్వహః. 4½

సర్వాంతర్యామియగు రామచంద్రుఁడును కాకభుశుండుని మానసమును దెలిసికొని, కాకభుశుండుఁడు పారిపోవుచుండఁగాఁ దానును వెంబడించి యదలించుచుండెను.

---

*కాకభుశుండో నామ పురా కశ్చనమహర్షిః "హేత్వంత రేణ కస్యచిన్మహర్షేశ్శాపా త్కాకోఽభవత్." తథాపి రామభక్తాగ్రణీ రనేకకల్పేభ్య స్తిష్ఠతీత్యనేక రామావతార పారదృశ్వేతి చ వాసిష్ఠరామాయణే దరీదృశ్యతే.

*కాకభుశుండుఁడు పూర్వ మొక మహర్షియై యుండెను. కాని "కారణాంతరముచే మఱియొక మహర్షిచే కాకియగునట్లు" శపింపఁబడెను. ఆ కారణమువలన కాకిరూపముతో నుండెను. అట్లయ్యును రామ భక్తిగలవాఁడును, ననేక కల్పములనుండి యున్నవాఁడును, అనేక రామావతారములను జూచినవాఁడని వాసిష్ఠరామాయణమునఁజెప్పఁబడినది.

రామం నిశామ్యకాకోఽపి శమనస్య గృహం గతః,
అంతకో రామచంద్రస్య పురతో భాతి దండధృత్. 5½

కాకభుశుండుఁడును తన్ను వెంబడించుచు వచ్చుచున్న రామునిఁ జూచి భయపడి యముని గృహమున కేగెను. అచ్చటను రామచంద్రమూర్తి సింహాసనమునం దుండెను. యముఁడా రామునిముందు దండధరుఁడై నిల్వఁబడియుండెను.

శూలినో నగరం గత్వా రామం దృష్ట్వాఽతివేగతః.
ఉత్పపాత తత శ్చోర్ధ్వం స్వర్గలోకాయ వాయసః.
తత్ర చాగ్రే హి గచ్ఛంతం బాలకం సందదర్శ సః.
సత్యలోకం మనశ్చక్రే గంతుం కాకో భుశుండకః,
తత్ర గత్వా శిశుం రామ మజరపార్శ్వే దదర్శ సః. 6-7-8

అక్కడనుండి కాకభుశుండుఁడు కైలాసమునకు వెళ్ళుచుండఁగా నచ్చటను రాముఁడుండెను. అక్కడనుండి పైభాగమున స్వర్గమున కేగెను. అచ్చటను తనకు ముందుభాగమున నడచుచున్న రామునిఁజూచి దిగ్భ్రమమును జెంది సత్యలోకమునకు వెళ్ళగా నా లోకమునందు బ్రహ్మదేవుని పార్శ్వమున రాముఁడు కన్పడెను.

స్వయం తు పర్వతాకారో దీర్ఘతుండో భయానకః,
తదా రామో మహాతేజాః తార్క్ష్యం సస్మార వాహనమ్. 9

అప్పుడు కాకభుశుండుఁడు పర్వతాకారమును ధరించి పొడుగైన ముక్కు గలిగి భయంకరాకారుఁడై పరుగిడుచుండఁగా మహాతేజస్సుగల రాముఁడును తన వాహనమగు గరుడుని స్మరించెను.

స్మరణా ద్రామదేవస్య సంప్రాప్తో వినతాసుతః,
ఖగాధిపం సమారుహ్య రామో ధావతి వాయసమ్. 10

గరుడుఁడు రామస్మరణమాత్రముచేత రాఁగా, గరుడుని నెక్కి రాముఁడు కాకభుశుండుని వెంబడించెను. గరుడుఁడు కాకభుశుండునిఁ దన పాదములతోఁ దన్ని పడవేయఁగా కాకభుశుండు డప్పుడు భయమంది రామచంద్రుని స్తోత్రము చేసెను.

గరుడేన పునః కాకః పాతితః పృథివీతలే,
భుశుండో ౾పి భయావిష్టః స్తోతుం సముపచక్రమే. 11

ఓ రామచంద్ర ప్రభూ! నీవు సమస్త జగత్కారణ భూతుండ వనియు, పరమపురుషుఁడ వనియు, లోకముల కాదిభూతుఁడ వనియు, నిష్కలంకుఁడవనియు నెఱఁగితిని. అట్టి నీకు నమస్కారము. నీ మహిమనుజూడ గలందులకు నీచేతిలోని చక్కిలమును నేను లాగుకొని పరుగిడితిని.

నమ ఆద్యాయ బీజాయ శుద్ధాయ పురుషాయ తే,
దర్శనార్థం మహిమ్న స్తే శష్కుల్యాకర్షణం కృతమ్. 12
అహో భాగ్యం హి మే భూరి పాదస్పర్శో హి తే కిల
ముచ్యతాం ముచ్యతాం రామ దీనో ౾హం కరుణానిధే
ఇతి విజ్ఞాపితో రామః భుశుండం ముముచే ప్రభుః. 13½

ఓహో! నీపాదస్పర్శము నాకయ్యెను. ఏమి నాభాగ్యము రామప్రభూ! నేను దీనుఁడను, నీవు కరుణానిధివి. నాతప్పును మన్నించి నన్ను విడిచి పెట్టుము. విడిచి పెట్టుము అని కాకభుశుండుఁడు తన్నుఁ బ్రార్థింపగా రాముఁడు కరుణించి తన భక్తుఁడగు కాకభుశుండుని విడిచెను.

ఆశ్చర్యరామాయణే బాలకాండే ప్రథమభాగే
చతుర్దశస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున బాలకాండ
ప్రథమభాగమున పదునాల్గవసర్గము ముగిసెను.

పంచదశసర్గః - పదునైదవ సర్గ

రాజా దశరథో రామం శ్యామసుందరవిగ్రహమ్,
పాదయో స్స్వర్ణకటకం దధానం మణినూపురమ్. 1
కంఠాభరణసంయుక్త ముక్తాహారవిరాజితమ్,
కరయో ర్వలయద్వంద్వం దధానం చాంగదే భుజే. 2
తథా వ్యాఘ్రనఖం చోరఃస్థలే స్వర్ణపరిష్కృతమ్,
గజముక్తాం చ నాసాయాం కర్ణయోః కుండలే శుభే. 3
అలకై రావృతముఖం బిందునా చాంజనేన చ,
ఈ దృశం బాలకం చాంకే నివేశ్యానందవాం స్థితః. 4

పాదములయందు బంగారపు కడియములును, మణులగజ్జెలును, కంఠమునందు ముత్యాలహారములు, చేతులయందుఁ గంకణములు, బాహువులయందు భుజబందులు, వక్షఃస్థలమునందు బంగారపు పులిగోరు, ముక్కున మంచిపెద్దముత్యము, కర్ణములయందుఁ గుండలములు, ముఖమున ముంగురులు, కస్తూరీతిలకమును - ఈ మొదలగు నాభరణములచే నొప్పుచు దివ్యమంగళ విగ్రహము గలిగియున్న రామునిఁ దనఒడిలో గూర్చుండఁ బెట్టుకొని యొకదినమున దశరథుఁడు సంతోషముతో నుండెను.

ఏతస్మి న్నంతరే దేవగంధర్వస్తు సమాగతః,
స్త్రియో దశరథస్యాపి స్వస్వపుత్త్ర సమన్వితాః
తేన గానం కారయిత్వా ముముదు స్సకలా స్తదా. 5½

అట్టి సమయమున నింద్రలోకమున గానము చేయు నొక గంధర్వుఁడు దశరథుని గృహమునకు రాఁగా దశరథపత్నులు మువ్వురును తమ పుత్త్రులతో గూడినవారలై యా దేవగంధర్వునిచే సంగీతమును బాడించి యందఱును సంతోషించిరి.

కించిత్కాలం తు గంధర్వః గానం కృత్వా దివం పునః,
గంతుకామో ఽభవత్తే చ బాలకా రురుదు ర్భృహుః. 6½

అనంతరము దేవగంధర్వుఁడు కొంతకాలము సంగీతమును బాడి వెళ్ళిపోగా, బాలురు సంగీతమును జాలించిన కారణముచే నేడ్వనారంభించిరి.

తదా తం కైకయీ క్రుద్ధా వాక్య మేత దువాచ సా,
బాలకా న్మోహయిత్వా నః కుత్ర యాస్యపి కైతవ.
ఇంద్రో ఽస్మాకం గృహే గాతుం త్వాం నిషేధ్యతి నో కదా,
తథా కుర్యా ద్యది మదా త్వ్రీడితో ఽథః పతిష్యతి.
అథ సా బాణ మానీయ ప్రక్షిప్య నృపతేః పురః,
బాణే పత్రం సమావేష్ట్య చేంద్రలోకం చ ప్రేషయ,
గంధర్వో ఽత్ర యథా తిష్ఠేత్ తథా కుర్యాచ్చ వృత్రహా. 7-10

అప్పుడు కైకేయి కోపించినదై దేవగంధర్వునితో నిట్లు పలికెను; ఓ ధూర్తుఁడా! మా పిల్లలను నీసంగీతముచే మోహింపఁజేసి, యెచ్చటికి వెళ్ళెదవు? మీ ప్రభువగు దేవేంద్రుఁడైనను మాగృహమునందు నీవు గానముచేయుటకు నెప్పుడును నడ్డుపెట్టఁడు. ఒకవేళ మదముచే నతఁడు నిషేధించినచో నథః పతితుఁడు కాగలఁడని దేవ గంధర్వునితో కైకేయి చెప్పి యనంతరము ధనుర్బాణములను దెచ్చి దశరథుని ముందుంచి యోనాథా! దేవేంద్రుఁ డీగంధర్వుని నిచట నుండునట్లు చేయవలసినదిగా నొక యుత్తరమును వ్రాసి, బాణమునకుఁ జుట్టి యింద్రుని సమీపమునకుఁ బంపుము.(ఈ విధముగ కైకేయి దశరథునితోఁజెప్పెను.)

వాక్యం రాజ్ఞా స్సమాశ్రుత్య తథా చక్రే చ తద్వశః,
శక్రస్య చ పపాతా ఽగ్రే సురాణాం పశ్యతాం చ సః
బాణాక్షరం విలోక్యా ఽశు దూత మప్రేషయ చ్చ సః. 11½

దశరథుఁడు కైకేయియొక్క వాక్యమును విని యవ్విధముగ పత్రికను వ్రాసి బాణమునఁగట్టి యా బాణమును విడువఁగా నాబాణము వెళ్ళి యింద్రుని సమీపమున దేవతలు చూచుచుండఁగఁ బడెను. ఇంద్రుఁడును బాణమునకుఁ జుట్టఁబడిన పత్రికలోని సమాచారమును జూచి వెంటనే దూతను దశరథుని సమీపమునకుఁ బంపెను.

అయోధ్యామాగతో రాజ్ఞా ప్రాహ దూతో శచీపతేః.
సర్వే త్వదీయా గంధర్వా దేవా శ్చాపి మహాప్రభో,
యది వాఽజ్ఞా భవే ద్రాజన్ ద్వారపాలా భవేమ హి
ఇతి త్వయా వదే త్యద్య ప్రేషయామాస మాం పునః. 12-13½

దేవేంద్రుని దూతయును శీఘ్రముగ నయోధ్యకు వచ్చి దశరథునితో దేవేంద్రుని వాక్యములను జెప్పెను. ఓ రాజా! దేవతలు గంధర్వులు మేమందఱము నీపరిచారకులము. నీ యాజ్ఞయైనచో ద్వారపాలకులుగ కూడ నుండెద మనియు దేవగంధర్వుని నిచ్చటనే యుంచుకొనుమనియు మా దేవేంద్రుఁడు మీతో జెప్పుమని నన్నుఁ బంపెను.

ఇత్యుక్త్వా దేవదూతోఽపి దివం గత్వాఽవదచ్చ తమ్,
బాలకా న్లాలయన్నాస్తే గంధర్వస్తు తదాజ్ఞయా. 14½

ఇవ్విధముగ దేవదూత దశరథునితోఁ జెప్పి స్వర్గమునకు వెళ్ళి యావద్వృత్తాంతమును దేవేంద్రునితోఁ జెప్పెను. ఇంద్రుని యాజ్ఞాప్రకారము దేవగంధర్వుఁడును గానముచేయుచు బాలకులను సంతోషపెట్టుచు దశరథుని గృహమునందే యుండెను.

అథ క్రీడంతి తే సర్వే మాతృభిః పరిరక్షితాః,
శ్రీరామో బాలరూపేణ భ్రాతృభి స్సహ సుందరః,
జానుభ్యాం సహ పాణిభ్యాం ప్రాంగణే విచచార హ. 15-16

అనంతరము బాలురందఱు తమ తల్లులచే రక్షింపఁబడుచు నాడుకొనుచుండిరి. సుందరుఁడైన శ్రీరాముఁడు బాలరూపముతోఁ దనసోదరులతోఁగూడ మోకాళ్ళతో ప్రాకుచుఁ జేతులతో దేకుచు ముంగిలియందు విహరించుచుండెను.

రత్నస్తంభేషు మత్వా స్వం ద్వితీయం ప్రతిబింబితమ్,
తస్యాఽననే స్వం సంయోజ్య చోచ్చైః కూజతి రాఘవః. 17

రాముఁడు రత్నవికారమైన స్తంభములయందుఁ దన ప్రతిబింబమును జూచి యా ప్రతిబింబమునందు ముఖమునుంచి బిగ్గరగా కేకవేయుచుండెను.

జలపాత్రే రాఘవస్తు చంద్రబింబం విలోక్య సః
గ్రహణే తస్య హస్తం తు జలే చ కురుతే ప్రభుః. 18

శ్రీరాముఁడు జలపాత్రయందుఁ బ్రతిఫలించిన చంద్రబింబమును జూచి దానినిఁ బట్టుకొనుటకుఁ దన హస్తమును నీటిలోఁ బెట్టుచుండెను.

పంజరస్థం శుకం దృష్ట్వా కురుతే తత్ర తర్జనీమ్,
సారికా యత్ర రణతి కర్ణం దత్వా శ్రుణోతి సః. 19

పంజరములో నున్న చిలుకను జూచి రాముఁ డాపంజరములోఁ దనవ్రేలిని పెట్టుచుండెను. గోరింక మధురముగ ధ్వనిచేయఁగా జెవి నుంచి రాముఁడు వినుచుండెను.

రామచంద్రం తు కౌసల్యా చాలనం శిక్షతే ముహుః,
రామస్య దక్షిణం బాహుం పాణినా గృహ్యా భామినీ. 20

కౌసల్య రాముని కుడిచేతిని తన హస్తముచే గ్రహించి నడకను మాటిమాటికి నేర్పుచుండెను.

మాతృపాణిం సమాలంబ్య మందం మందం చచాల సః. 20½

రాముఁడును తన తల్లిచేతి నాధారముగాఁ జేసికొని మెల్లమెల్లగ నడచు చుండెను.

కౌసల్యా తస్య రామస్య దంతపంక్తిం నిరీక్ష్య సా ,
కుందముక్తాసమాకారాం జిహ్వాం బంధూకసన్నిభామ్. 21½
ఓష్ఠం సిందూరసంకాశం కపోలౌ చేంద్రనీలభౌ,
తిలకం మృగనాభస్య ముఖే వీక్ష్య ముమోద సా. 22½

మల్లెమొగ్గలవలెను, ముత్తెములవలెను నొప్పుచున్న రాముని దంతపంక్తిని, బంధూక పుష్పములవలె నెఱ్ఱగా నున్న రాముని నాలుకను, గంగసిందూరముతో సమానముగా నున్న పెదవిని, ఇంద్రనీలముతో సమానమైన కాంతి గలిగియున్న చెక్కిళ్ళను, రాముని ముఖమునందలి కస్తూరీతిలకమును కౌసల్య చూచి యానందము నొందుచుండెను.

లక్ష్మణో రామచంద్రేణ శత్రుఘ్నో భరతేన చ,
ద్వంద్వీభూయ చరంతౌ తౌ పాయసాంశానుసారతః. 23½

లక్ష్మణుఁడు రామునితోడను శత్రుఘ్నుడు భరతునితోడను పాయసాంశానుసారముగ జంటలుగా సంచరించుచుండిరి.

ఇంద్రనీలనిభో రామః చిక్రీడే బాలకైః స్సహ ,
కందుకం చ కరే గృహ్య వీథీం వీథీం చ సంచరన్.
ఉచ్చాల్య కందుకం ప్రోచ్చైః బిభర్తిస్మ స్వపాణినా,
దూరే నిక్షిప్య వేగేన పతంతం ధావతి ద్రుతమ్.
గృహీత్వా కందుకం వేగాత్ శీఘ్రం రామాయ చార్పయన్,
కోలాహలం తు బాలానాం శృణ్వంతి జనతా స్తదా. 24-26½

ఇంద్రనీలమణితో సమానమైన యాకారము గల రామచంద్రమూర్తి, బాలురతోఁగూడి నాడుకొనుచుండెను. బంతినిఁ దనచేతితోఁ బట్టుకొని ప్రతివీథిని సంచరించుచు బంతిని నొకప్పుడు పైకి నెగుఱవేసి తన చేతిలో దానిని బట్టుకొనుచు నొకప్పుడు బంతిని దన చేతితోఁబట్టుకొని ప్రతివీథిని సంచరించుచు నొకప్పుడు బంతిని దూరముగా విసరి క్రిందపడుచున్నబంతినిఁ బట్టుకొనుటకుఁ దాను గూడ వేగముగఁ బరుగిడుచుండెను. మఱియుఁ రామునిచే నెగుర వేయఁబడిన బంతిని బాలురు పట్టుకొనివచ్చి రామున కిచ్చుచుండిరి. ఈ బాలుర కోలాహలమును పురవాసులు వినుచు నానందించుచుండిరి.

క్రీడిత్వా నగరే బాలాః పునరాయాన్తి బాలకాః,
తదా బాలా శ్చ తే సర్వే ప్రాత రుత్థాయ వై పునః.
రామస్య నికటే సర్వే సమాయాంతి స్మ నిత్యశః. 27-28

ఈ ప్రకారముగఁ బ్రతిదినమును, రాముఁడు మొదలగు బాలురు, ఇతర బాలురతోఁగూడి నాడుకొనుటకు వెళ్ళి తిరిగివచ్చుచుండిరి. ఇతరబాలురందఱును ప్రాతఃకాలముననే లేచి రాముని సమీపమునకు వచ్చుచుండిరి. (ఇవ్విధముగ బాలక్రీడలలో రామాదు లుండిరి.)

ఉపనీతావసిష్ఠేన గురోరాశ్రమవాసినః,
అవిప్లుత బ్రహ్మచర్యా శ్చత్వారో రాఘవాదయః,
* చతుర్దశసు విద్యాసు కుశలా శ్శీఘ్రకాలతః,
స్నాతకవ్రతకర్మా ఒపి తే సర్వే చక్రు రంజసా. 20-30

రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు క్రమముగ వసిష్ఠునిచే నుపనయనము చేయింపఁబడినవారలై గురువుగారి యాశ్రమములోనే యుండి బ్రహ్మచర్యమును జరుపుచుఁ గొలదికాలములోనే *పదునాలుగు విద్యల యందు సంపూర్ణ పాండిత్యమును సంపాదించి స్నాతకవ్రతము చేసికొని తమ భవనమున కేగిరి.

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే ప్రథమభాగే పంచదశసర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణ బాలకాండ ప్రథమభాగమున పంచదశసర్గ సమాప్తము

శ్లో|| మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.

మహనీయ గుణగరిష్ఠుడగు కోసలేంద్రునకు మంగళమగుఁగాత! చక్రవర్తి దశరథుని పుత్రుఁడగు సార్వభౌమునకు మంగళమగుఁగాత!

---

*చతుర్దశ విద్యాస్వరూపమాహ మనుః - పురాణన్యాయ మీమాంసా ధర్మశాస్త్రాంగమిశ్రితాః వేదాఃస్థానాని విద్యానామ్. ధర్మస్యచ చతుర్దశ ఆయుర్వేదం ధనుర్వేదం గాంధర్వం చార్థశాస్త్రకమ్, మిళితాష్టా దశా ఒ భూవన్విద్యా ఇతి వదంతి చ. ఉపపురాణాని పురాణేష్వంతర్గతాని, పూర్వమీమాంసా, మీమాంసాంతర్గతా. వేదాంతశాస్త్ర మహాభారత రామాయణాదికం సాంఖ్య పాతంజల్యాదికం చ భిన్నమార్గతః పురుషార్థసాధకత్వాద్ధర్మశాస్త్రేష్వంతర్భావ ఇతి జ్ఞేయం.

*చతుర్దశ విద్యలస్వరూపమును మనువు చెప్పెను. (ఏమన) పురాణము, న్యాయము, మీమాంస, ధర్మశాస్త్రము, షడంగములు మొత్తము 10; వేదములు నాలుగు, మొత్తము 14 విద్యలని చెప్పెను. ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము, అర్థశాస్త్రము పై నాలుగు కలసి పదునెనిమిది విద్యలని వ్యవహరించెదరు. పూర్వమీమాంస మీమాంసాశాస్త్రములోను, మహాభారతము రామాయణము సాంఖ్యము యోగము భిన్నభిన్న మార్గములతో పురుషార్థసాధకములుగాన ధర్మశాస్త్రములో అంతర్భూతములని తెలియఁదగును

T.T.D. Religious Publications Series No. **675** Price : **Rs. 25/-**

"జయంతి తే సుకృతినో ...."

శ్రీ లక్కావఝుల వేంకట కృష్ణశాస్త్రి (1887 - 1963)

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన **శ్రీ లక్కావఝుల వేంకట కృష్ణశాస్త్రిగారు** ధన్యులు వీరు చిన్నతనంలోనే పంచ కావ్యలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు భారత దేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు సంస్కృత భాషవ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు 'రామాయణకేసరి', 'రామాయణతీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు

రామాయణకథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము'గా పొందుపరిచారు ధర్మసూక్ష్మాలను పాఠకులకు బోధించారు తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండాలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణజిజ్ఞాసువులు కవులు, పండితులు విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష

Published by Sri A P V N Sharma - Executive Officer,
Tirumala Tirupati Devasthanams and
Printed at Vijayavani Printers, Chowdepalle - 517 257
on behalf of T T Devasthanams, Tirupati